శ్రీ రస్తు.

శ్రీరాధాకృష్ణపరబ్రహ్మణేనమః.

భోజునివలెఁ బండితసార్వభౌముఁడును, [illegible] విశేషభూషణు

లగు మందారమాలాది కాంతామణులకు నాయకుఁడు

నగు రోచనమహారాజు చరిత్రమునైన

చమత్కారకథాకల్లోలిని (౨)

ద్వితీయ భాగము.

ఇది

చిలకపాటి - వేంకటరామానుజశర్మగారిచే

రచియింపఁబడినది.

చిలకపాటి - తిరుమలాచార్యులవారిచే

“హిందూరత్నాకర” ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రచురింపఁబడి[illegible].

చెన్నపురి.

1929.

 [వెల. 12 అణాలు.

చెన్నపురి:
పిడుగు - వేంకటకృష్ణారావు పంతులవారి
"హిందూరత్నాకర" ముద్రాక్షరశాలయందు
ముద్రాంకితము.

శ్రీ రాధాకృష్ణపరబ్రహ్మణేనమః.

చమత్కారకథాకల్లోలిని.

తృతీయతరంగము.

క. శ్రీనారదమునిసన్నుత,
సూనపతీపంచబాణ మధుదైత్యహరా,
సూనశరజనక సత్యా,
జ్ఞానానందస్వరూప జలజాతాక్షా.

అవధరింపు మట్లు తదనంతర వృత్తాంతం బరయం గోరి యున్న మంత్రి కుమారునితోఁ జిలుక యిట్లనియె. అప్పుడా మదనమాలయును.

సీ. పతిపేరురముపైకి బాళిమీఱఁగ నెక్కి కులుకుచన్గుబ్బలఁ గ్రుమ్మిగ్రుమ్మి,
నాథుమోమున మోము నర్మిలిఁ గదియించి నునుమోవి మొనపంట నొక్కినొక్కి,
పెనిమిటియూరులఁ బేర్మితోఁ గదియించి యందంపుఁదొడలచే నదిమియదిమి,
మోహనాంగునియంగములయందుఁ గలయంగఁ జెలువున మైదీఁగెఁ జేర్చిచేర్చి,
గీ. సుందరాంగునిచెయ్యుల సొక్కిసొక్కి। కాంతుఁడింపొందులీలలఁ గాంచికాంచి,
సురతచాతుర్యముల వేడ్కఁ జూపిచూపి। సలిపె మగలీల లాబాల సరసలీల.

ఇట్లొకింతతడవు వినోదంబుసలిపి తద్రతాంతంబునందు.

చ. పులకలు గ్రమ్మఁగా మెయినిఁ బువ్వులు వేనలినుండి రాలఁగాఁ,
బలుమఱు నూర్పుగాడుపులు బర్వఁగ తేఁజెమటల్ దొరంగఁగాఁ,
గలికియు తేఁతవ వ్వాలయఁ గాంతునికన్నులు మూసి సిగ్గునన్,
సొలుపులు పైకొనంగఁ బతి సొక్కఁగ వక్షముపైన వ్రాలినన్.

సరసుండును దాని బిగ్గకవుంగలించి మోవితేనియలానుచెలిచ్చుచుండె. అట్టిసమయమున మందారమాలమాత్రము లతాసికుంజమునకుందరిసి వచ్చుచుండెను. మదనమాల రతిచతురతఁ గనుచు నవ్వం బొకింతసేపు మఱచియున్న దానంగానఁ గమలవతి మందార మాల నెడబాసి యాకుంజపు ద్వారమునకు వచ్చుచుండుట యెఱుంగదయ్యె. అట్లు

భగవతినాయెుగంబైనజూఁడనొల్లదుగదా. ఆమహోత్కురాలికప్రియమైబ్రతుకుటకంటె ప్రాణములు పరిత్యజించుటమేలు. అనియనిన రాజకుమారుండు దానితో మదనమాలా కమలవతులనట్టివిప్రియురాండ్రని యెంచకుము; మందారమాల మగుడగావునను తాను నిట్టిదియగాననునీకు విప్రియం బొకప్పుడైనఁ జేయనొల్లదు; ఇదిసాంఖ్యాయని చెవికెక్కుటకు విధంబులేదు; కమలవతి నాకు రెండవ హృదయంబుగాని యన్యురాలుగాదు. మదనమాల తప్పు కనిపట్టినందుకై నీతప్పు నీయొడిం గట్టి చూపిపోవచ్చినది. అంతె కాని విప్రియంబొనరింప వచ్చినది కాదు. కమలవతీ కళావతులకును నాకునుదప్ప నితరులకీయుద్యానవనమునకువచ్చెడు మార్గము సయితము తెలియదు కాన నితరులువత్తురేమో యనుభయము మానుము. మనమిరువుర మీరాత్రి యిచ్చట వసియించుట ముందె కమలవతి నావలన నెఱింగియున్నది. అందుకై చింతింపకుము అని యిట్లనేకవిధముల సరసాలాపములు సలుపుచు దానిమనోగతంబగువంతం గొంతదొలగించి చిఱునగవుతో ప్రాణవల్లభా! శుకంబు మందారమాలరాక యెఱింగింప నీవు భయసంభ్రమంబులతోఁ దలిరులశయ్యఁదిగిన విలాసం బిప్పటికిని మనంబు నెడబాయదు.

సీ. గురుతరకుచకుంభకోరకాగ్రంబుల నొకహస్తమున నంద మొప్పమూసి,
కరఁగినకనకంపుకాంతులీనెడునూరుమూలంబు పెరచేత లీలఁగప్పి,
వీడియంసంబుపై వ్రేలాడుకచభార మగవదమీరంగ గుదురుపఱచి,
సంత్రస్తహోయనసారంగశిశులీల బెలుకువాల్చూపులఁ బెదరిచూచి,
గీ. వీఁడమని నన్నుఁ గనుసైగ వేడుకొనుచు । నాదుకొసరుల నునుతేఁటనవ్వుదోప,
వేగ యుపరతిఁ జాలించి విరులశయ్యఁ । దిగిననీనీటు తమి మఱి దీటుకొలిపె.
చ. కలికి పునారతంబునను గబ్బిచనుంగవ యుబ్బుసూపఁగాఁ,
గులుకుమిటారి లేనడుము కొంచముగా ననియాడ లజ్జయుఁ గ్రాఁ,
వలపును బైకొనంగ వరవర్ణిని ప్రేమ సెలంగ నన్నుఁగా,
వలసి యొకింత నీకులుకుపై ఖరులన్ మగబాడిఁ జూపవే.
చ. వరతరవీరసంగరము వర్ధిలిమున్మరమై చెలంగఁగా,
సరగునవింటినారి తెగుచాడ్పుననయ్యెనుమున్ను తంబు ను,
స్మరుఁడయియే చెడిన్మరుఁడుచారువిలాసిని వేగవచ్చియా,
దరమునఁ గంతులీలల ముదం బొనగూర్పుము సేర్పు పెంపునన్.
క. రమ్మా విరిశయ్యకుఁ గర। మిమ్మా పట్టుకొన నొక్క నిమ్మా యధరం,
బిమ్మా బిగికౌఁగిలి గయి। కొమ్మా మగబాడిఁ గూడుకోరిక మరలన్.

అని యిట్లు తమిదాళలేక యారాకొమరుండు తనచేతఁ దానికరంబు పట్టికొనం బోయిన నామదనమాల చుఱుకుమిటారిచూపులం జూఱచుఱం జూచుచు నొండుచోటికిం

బోయిన నాసరసుండు దానివెన్నంటి యడుగులు ద్రొక్కుకొనుచుఁబోవుఁడు నాని కుంజంబులోఁ నలుప్రక్కలందిరిగి యొదిగియుం నతండు ననుసరించుచుంబోవ నింక నితండు విడువండనియెంచి యొకచోట నిలువంబడి చీరెగట్టుకొనంబోయి యాతనిచే నాకృష్టచేలయై యాలీలావతి రాజకొమారుంజూచి యిట్లనియె.

ఉ. వంచనఁ గోడ నన్ను వెలివారలు సూడఁగ మానవానిఁగా,
వించఁదలంచియే యిటకు వేడ్కఁ గళావతిచేత మున్ను ర,
ప్పించి రహస్యభూమి మఱిభీతిలి చేయునదేమిలేక యొ,
క్కించుక సంభ్రమించునను నీవు గ్రహించి హసించు చాత్మలోన్.

క. తప్పించుకొనునుపాయం। బొప్పమిచే మిన్నకున్నయువిదను వలపుల్,
జొప్పడ శయ్యకుఁదారిచి। మెప్పుగ రతికేళిగూడి మించెదుతమిచేన్.

క. పలుమరు విడుమనివేడఁగ। నలయించుచు నుపరతంబు నాశసలుప న,
న్వలపునఁబైకొని పలదనఁ। గళలంటుచుఁ మూరుకేళిఁ గలఁచితివి వెసన్.

అప్పుడు.

క. వెలివారిజాడ లాలసి। బిలబిల లేవంగఁ దలఁచి బీతు గదుర నెం,
దుఱు మసియాడఁగ శయ్యకు। నొఱఁగఁబడంబోయి నేను నుపరతి వీడన్.

క. వదలక బిగికౌఁగిట నీ। వదయత నను జేర్చిపట్టి యదుముకొనఁగ నె,
మ్మదిఁ గదురుభయము దోపఁగ। విదితంబుగ వేడుకొనుచు విన్నదనమునన్.

క. వెనుకకు నీడిగిలంబడి। యనువున బిగికౌఁగిటికిని నంతట వెలియై,
తనహస్తమునం బట్టిన। నినుఁ జేత విదిర్చి లేచి నేర్పుచెలంగన్.

ఉ. ఇంతకుమున్ను చీరె యొకయించుక దవ్వులఁ ద్రోచియుండు టా,
క్కంత యెఱింగి తత్తరము నేడ్తెఱ సిగ్గును మేరమీఱఁగాఁ,
జెంతలఁ జూచి చేలమును చేతుల నంటెడునంతలోన న,
భ్యంతరసీమ కాచెలువ యల్లన నవ్వుచు వచ్చెఁ జెచ్చెఱన్.

క. నన్నువవలసినమాటల। నన్నింటిని బల్కెఁ జెలియ యనుకూలముగాఁ,
జిన్నతనంబున మేలగు। కన్నెతికంబునకు హానిగలిగెనునాకున్.

క. ఇంతటితో విడువక ని। శ్చింతగతిఁ బునారతంబు సేయఁగ మదిలో,
సంతసపఱచెదు హాహా। క్రాంతుఁడవై తగవు మాలి కౌతుకమొప్పన్.

క. నను నిర్బంధ మొనర్చెదు। విను నీచేఁజిక్కికొన్న వెత్తినయితి నే,
యనువున దప్పించుకొన। న్గను జాలదటంచు నన్ను నలపఁదలఁచితో.

గీ. ఏమి సేయఁగలను సామి నీయిష్టంబు । చెడకయుండునట్లు చేసికొనుము,
చిన్నదాన నీకుఁ జేతికిఁజిక్కితి । నేకతంబు కొంచె మేమఱితిని.

గీ. ఇంక నీవు నేను నేకమై రతులలో । పెనఁగులాడువిధముఁ జేర్మితోడ,
మగువలకును జూపి మానంబు హరియింపఁ । గోర్కియున్నదేమొ కోడెకాఁడ.

క. ఊరక యడిగెద నింతయె । నేరవొ మోసంపుఁగతుల నేర్పున గూడన్,
జేరుట కేరాకుండిన । దారిచికొని గాఢరతులఁ దనియఁగలేవో.

క. జారులు తమకార్యములకు । గారడములు చేసి కన్యకలఁ గలఁచి మహా,
క్రూరమదనార్తి యడఁగం । జేరరె యాచేడెగతులు చింతిలక మదిన్.

క. సమరతి సేయఁగ జూడం । దమకించునొ లేక యుపరతం బాచెలి యు,
త్తమముగఁ గాంచునొ రతిబం । ధములం జూడంగ మదిని తత్తరపడునో.

క. నీతో సమరతి యుపరతి । బాతిగ సలుపంగలేనిభామామణికిం,
జాతుర్యము నేర్పెడుసం । కేతమునను సలిపితివి నికృతి నీచెయువుల్.

అని యివ్విధముగా నడిగిన నారాజకుమారుండు తనమనంబున నిట్లు వితర్కించె. ఈమదనమాల తన తప్పుఁ గనిపెట్టుటకు కమలవతి నికుంజములోనికి వచ్చుటవలనను, ఈరేయి యానికుంజమునసుండుదునని యాకమలవతి రొమ్ముతెంగియుండునట్లు నేనిప్పుడు చెప్పుటవలనను వీరందఱు కృతసంకేతులై తనకిట్లు మానహానిఁగావించిరి అని తన మనమునందు కోపభారమువహించి యున్నది. మంచిది? చతురములగు వచనముల దీనికోపం బడంచెదను అని నిశ్చయించికొని యిట్లనియె.

ఉ. వంచనసేయనీకగునె వల్లభ యంటివి నిక్కమేసుమీ,
పంచశరార్తి పెల్లగయ బాళి మనంబున నేయడంచి యు,
క్కించుకతోపనీక మదినెక్కుడుసిగ్గునఁ గుందుకన్నెలన్,
వంచనలేనిచోఁ గలయవచ్చునె సూనశరుండు మెచ్చునే.

అది యట్లుండనిమ్ము. పెఱచేడియలు వచ్చుచున్న జాడలరసికౌఁగిలి వీడుమన్న వీడకపోతివనియంటివి. అందుకుఁ బ్రత్యుత్తరంబు వినుము.

క. ననుఁ దొలుతఁ జూచి సంభ్రమ । మును సిగ్గును గదుర నీవు మొఱఁగిచనఁగ నే,
య్యానఁ జేరవచ్చి నేసాం । పున నీకరముం గ్రహింపఁ బూనినయపుడున్.

ఉ. పాదరసంబురీతి బహుభంగులఁ జేతికిఁ జిక్కి కాత్మ సం,
మోదము మీరఁగాఁ దిఱుగు మోహనగాత్రిని నిన్నుఁ జూచి నే,
నాదటఁ బట్టి పోవఁ దమినప్డు చుఱుక్కున నొక్క నాభికిం,
మీఁదుగఁ జేయిఁ దార్పఁగను మీనవిలోచన కేళి నప్పుడున్.

చ. ఘనమగులజ్జ నీవు సముఖంబున నిల్వక వేతొలంగ నే,
ననువునఁ జేయివట్టి తమి నప్పుడు కౌఁగిటఁ జేర్చి యున్నత,
స్తనయుగళంబు చేత సరసంబుగ నంటుచు నేర్పుమీఱ నీ,
విని వడి పీడ్చి యూరులకు వేడ్కఁ గరంబుఁ దెమల్చునప్పుడున్.

చ. స్తనములఁ బైటఁ జార్పఁగను జక్కఁగ నీవును నొత్తుకొంచు నుం,
డిన వడినీవిఁ జార్పఁగ మది న్ననుసిగ్గుదయింపఁగాఁ దొలం,
గనుగమకించి చేలమునుగట్టిగఁబట్టికొనంగ జార్చి నే,
ననువునఁ జేయిపట్టుకొని యప్పుడు కౌఁగిటఁజేర్పఁ బోవుదున్.

ఉ. చేలము నేహరించుకొనఁ జేడియ నీవు వివస్త్రవైన నేఁ,
దాళఁగలేక సెజ్జకును దారిచి వద్దని నీవు పల్కఁగా,
లాలితరీతి మన్మథవిలాసరసైకవిముగ్ధచిత్తతన్,
మేలిమితో రతిక్రియకు మెల్లన నిన్బతిమాలునప్పుడున్.

చ. అదె యిదె వచ్చె నెచ్చెలి యటంచును వంచనచేతఁ బల్క నే,
మదిభయమంది తత్తరిలి మానుచు నవ్వలికేగ నీవు స,
మ్మదమున మోము వంచుకొని మాటికి లేనగ వంకురింప నా,
యదనున నీవు నన్ను పరిహాసమొనర్పఁగలేదె? నెచ్చెలీ.

చ. పలుమరు కేళిమై నిటు లబద్ధపుమాటల బేలుపోతి నీ,
వలన నొయారి యల్లియని వైళమ నమ్మక యూరకుంటి యూ,
చెలువయు వచ్చెము న్నీదచెప్పినవన్నియుఁ దప్పులైనచో,
నలనిజమైన నమ్మదురె యాత్మల నావగలాడివాక్యముల్.

అదియునుంగాక యుపరతిఁగూడునప్పుడు పెఱచేడియలజాడలారసి నీవు తద్ర
ంబు సాలించి శయ్యకు నొఱఁగినను వదలని యపరాధంబు బొక్కటి గలదు. అది
రింపుము.

సీ. ముద్దులుగుల్కు నెమ్మోముదామరయందుఁ గులుకు లేనవ్వులు మొలకలెత్త,
బటువుచన్గుబ్బలభార మోర్వఁగలేక యలఁతిలేనడుము మసియాడుచుండ,
లజ్జాతిరేకవిలాసభాసురమగు లౌకన్నుల నరసౌకు వన్నెగుల్క,
విరులమాలికలతో వీడి పెందురుము నాయురముపై వ్రేలాడు చొప్పుమిగుల,
గీ. తమిని మగబాడి సల్పునీతనువిలాస । మప్పుడొకచిత్రమైన నే నాశఁ జూడ,
కున్నఁ బ్రాణమువోవునట్లున్న నిన్ను । విడువలేనైతి నీవు నన్నేడిపోనిన.

ఇది తప్పుగాఁ గ్రహించినను సరే? లేక సూక్ష్మంబారసి తప్పు గాదని యెంచినను సరే?

చ. కలికి రతాంతమందు వలిగబ్బిచనుంగవ ఱొమ్మునఁ గ్రుమ్ముచున్,
వలపున నొక్క మోవి బలవంతముగాఁగ నొసంగి నాకు నీ,
వలఁతిగ నవ్వుచుం బయిన నందము మీఱఁగ వ్రాలి నాథ నీ,
వలసితి వేమొ వీడవలదంచు వచింపుచు నుంటి వల్లనన్.

అది యలఁతిగానుండియును నాకు బలుచింతయగుచు గురూపదేశమువలె నపరిత్యాజ్యమై యుండెడి. అని చెప్పిన మదనమాల యాతనిచతురవచనంబుల కలరి యావగకానిం బైకొని కమ్మనిమోవి పానకమ్ములిచ్చి ప్రాణనాథా జరిగిన సందర్భవిశేషమునుబట్టి యాలోచింపక నిన్నిట్లు విడనాడితిని. స్త్రీబుద్ధి యెల్లప్పుడు మీఁదటివిషయంబుల నెఱుంగక తత్కాల సంప్రాప్తములగు శోకమోహక్రోధాదుల బయలుపఱచి తుదకు యథార్థంబు దెలిసిన యనంతరమ్ము బాఁ జేసినవానిం దలంచుకొని యనుతపించుచుండునది గదా? ఏఁ జెప్పిన వచనములకు మనస్సున సంతపింపకుము. నీయిచ్చవచ్చినట్లు నాతో సుఖంబులు వడయుము. అని వేడుకొనుచుం బలికిన నారాజకుమారుండు సంతసించుచు నావన్నెలాడితో ననేకవిధసరసాలాపంబులు సేయుచుఁ బునారతి సలుపఁ గడంగి యాబాలికామణిని శయ్యకుం దారిచి తత్కాలసముచితం బగుసిగ్గుచే చీరసవరించుకొనం బోయిన యాచారుకేశిని కటీతటంబున నుండువలిపెంపుదుకూలము నుపాయంబుమీఱ నపనయించి దానియనవద్య సౌందర్యలక్ష్మీవిలాసభాసురంబు లగుమనోహరాంగంబులం గని మెచ్చుచుం బచ్చవిలుకాని పనులకుం గొన్ని తచ్చనలు సేయుచుండె. ఆమదనమాలయు రాజపుత్రుండు నిట్లన్యోన్యానురాగంబులెచ్చి యనేక సురతోపచారంబుల నానందమహాంబుధిం దేలుచుండుటం గాంచి యిట్టి సౌఖ్యము మన కింవరకు లేక పోయెఁ గదాయని యెంచుచు నాప్రాణవల్లభుం దలంచుకొని విరహవేదన కోర్వంజాలక సంతపించుచు నాతమాలవృక్షపుఁ గొమ్మలనడుమ నొకయెడ నాకులు దట్టమై గుబురులు గొనియుండుచోట వసియించి వారల విలాసంబులు గాంచుచు నలుదిక్కులును గలయఁ బరికించుచుంటి.

అట్టి సమయంబున నొక యాఁడుచిలుక యాచెట్టు కొమ్మకు వచ్చి చేరెను. మంత్రికుమారుఁడా! ఆచిలుక ముద్దు పల్కులును, దాని సింగారంబును, దానిమేని నిగనిగలును, దానిసీటును గాంచిన నారతిదేవి ముద్దుచిల్కయేయని చెప్పవచ్చు. వేయి మాటలేల? దానిం గాంచినది మొదలు నాహృదయంబు మోహసాగరమున మునింగి దరిగానకయుండె. అప్పుడు నేను తిర్యగ్జాతిసులభం బగునతిచాపలంబుచేత దానిసమీప

మునకుంబోయి యాచిలుకముక్కుతో ముక్కుఁజేర్చి ముద్దుగొనంబోతిని. అప్పుడా యాఁడుచిలుక మొగమియ్యక యొదిగినిలచి నన్నుంగాంచి యోరాచిలుకా నేను బహు దూరమునుండి యాకాశమార్గమున వచ్చుటంబట్టి నా రెక్కలు నొప్పిఁగొనియున్నవి అంగములన్నియుఁ బిగిలిపోవునట్లు సలుపుచున్నవి; దప్పియధికమై నాలుక లోనికీడుచు కొనిపోవుచున్నది; ఇంక నాలుగైదుమాటలధికముగా మాటలాడుటకుఁగూడ శక్తి లేదు నేను బహుదేశములం జుట్టిచూచుచు నస్తమయమగుచోట నితరపక్షిసంచారము లేని స్థలమునుగనిపట్టి యచ్చట రాత్రులు వసించుచు మఱునాఁడు బయలుదేరిపోవుట నియతము అట్లేజరుపుకొనివచ్చుచు నీదినము ఈనగరమున ననేకస్థలములు వెదికి చూచియు నట్టిచోటుదొరకక తిరిగితిరిగి యలసి యీ పొదరింటికి వచ్చితిని ఇచ్చట నీవతికామాతురుండవై ననుఁగూడవచ్చుచున్నావు. లోకమునందు మార్గాయాసముచే బడలివచ్చువారికి నింటివారు ఫలమూలాదుల నాతిథ్యము సేయుదురు గాని రాఁగానే యిట్టిపనులకు బలవంతము సేయరు. అదియునుంగాక బహుదినముల నుండి శరీర సౌఖ్యములుమాని విరక్తిచే దేహధారణకుమాత్రమె యాహారాదులు భుజియించుచు దినమున నొకయామముగాఁ దిరుగుచు దుఃఖవేగమున నుల్లాసములేక పరులతో మాటలాడుట కిష్టపడకయుండునట్టి నాతో సుఖము లనుభవింపవచ్చుచున్నావు! నీవలె రాజాంతఃపురమునందు రసికలగు నృపకాంతామణులకరకమలములచే లాలింపం బడుచు వారలుచేయు పోషణములచే సుఖముగఁ బెరిగి వారుచెప్పిన చమత్కార పద్యాదులను నేరుచుకొని యితరుల కాహ్లాదావహముగఁ గులుకు పలుకులుపలుకు నాఁడు చిలుకలతో గదా నీవు పొందు చేయవలసినవాఁడవు. నన్నుఁగోరుట నీకుందగునా? అనిచెప్పఁగా దాని మాటలకాశ్చర్యపడి నేను నతిత్వరితముగఁబోయి కొన్ని దొండపండ్లును కొన్ని మదర బండినమాదీఫలములును సమీపవృక్షముల నుండి వానిని గొనివచ్చి యాచిలుకకిచ్చి యవి భుజియించిన యనంతరము జంబూఫలంబులం గొన్నిటి నొసంగి తద్రసం బాయాఁడు చిలుక యాస్వాదించి మార్గశ్రమను బరిహరించుకొని యాచెట్టు కొమ్మపైఁ గూరుచుండఁగా నేను దానిసమీపమునకుంబోయి ఓచిలుకా నిన్నుంగాంచినం దొల్లిరాజ కుమారికలయొద్దఁ బెరిఁగినదానివిగాఁ దోచుచున్నది; లేనియెడల నిట్టి వాక్చాతుర్యమును మనుష్యవచనములును బట్టుపడవు. అట్టినీకిట్టి దుఃఖకరమగు దశ సంభవించుటకుం గారణం బేమియొ? తెల్పుము. నిన్నుంగాంచినది మొదలు నాహృదయంబు మిగుల ప్రేమార్ద్రంబై యున్నది. అనియడుగుచుంటిని. మాసల్లాపములు రాజపుత్త్రుండును మదనమాలయును విని యీచిలుకలు పరస్పరమేమో మాటలాడుకొనఁ బోవుచున్నవి; ఈకథవిందము అని జాగరూకతతో నాలకించుచుండిరి. అప్పుడు చిలుక నన్నుంగాంచి యోరాచిలుకా నాకు నీవు సకలోపచారములును జేసి సేదదేర్చి బహువిధముల స్నేహితునివలె నాకష్టసుఖములను

ఖేదమోదములొందుచున్నావు. నీకుఁజెప్పక నావృత్తాంతంబు మఱియెవ్వరికిం జెప్పఁబోదు? అయినను నిన్నువారలకు విశేషసంతాపకరమగు నాచరిత్రంబు మీవంటివారికిం దెల్పి యాయాసముఁ గల్పించుటం జేసి యేమియుపయోగమని తలంచి యూరకుండుటకు నామది తలంచుచున్నను నీనిర్బంధము నన్నిట్లు చెప్పఁజేయుచున్నది.

మదనమాల చరిత్రము.

ఇంతకు బహుదూరమునఁ బాంచాలదేశమందు ధారావంతంబను నగర మొక్కటి గలదు. ఆనగరమును శూరబాహువను వాఁడు సంరక్షణము సేయుచు నాదేశమునకంతకు నధిపతియగు కాంపిల్యనగరాధిపతికి నేఁటేఁటం గప్పంబుగట్టుచు జనులను విశేషాదరముతోఁ బోషించుచుండును. అతనికి జయచంద్రుండును, ప్రతాపచంద్రుండును నిరువురుకుమారులును మదనమాలయను కూఁతురును గల్గిరి. ఆకుమారు లిరువురును వసువయస్సున నుపనీతులై సాంగవేదాధ్యయనంబుచేసి ధనుర్విద్యయందు రామలక్ష్మణులవలె నొప్పుచు బాహువీర్యముచేత శత్రుభయంకరులై యుండిరి. మదనమాలయును గురువులయొద్ద వినయంబుతో సంగీతసాహిత్యములను ధర్మశాస్త్రంబులు నెఱింగి నాటకాలంకారాదులయందు శారదయేయనియు రూపమునందు నింద్రాదేవియేయనియు నాదేశమునందు బ్రసిద్ధికెక్కెను.

ఉ. పల్కులు చిల్కపల్కు లలబంగరుబొమ్మ యొయారి మాపులా,
చిల్కల కేని తళ్కడిపజీరచిమల్కులు మేనికాంతులా,
కల్కపసిండితళ్కులు నిగారపుబున్నను చందమామయా,
కుల్కుమిటారిబోటి తెలిగోము మొగంబు నిజంబు సెప్పెదన్.

సీ. కనులెత్తి చూచెనా కలశపయోనిధియల లటు నీటినయట్లులుండు,
రక్తిమై బల్కెనా రాజకీరావలుల్ చెలఁగి పల్కినయట్లు వెలయుచుండు,
సరసత నవ్వెనా శారదచంద్రికావళులు పర్వినయట్లు పన్నుగుల్కు,
లీలమైనడిచెనా బాలమరాళంబు లనురక్తి నడచినయట్లులుండు,

గీ. నంగకాంతులుపర్విన నచటనచట । హాటకద్రవములునల్కినట్లులుండు,
కన్నెసింగారమెన్న నాకమలగర్భు । నకును శక్యంబుగాదని నమ్మవచ్చు.

మఱియును వాకన్నియ యష్టాదశవర్షయయ్యును యనన్యసామాన్య రూపరేఖావిలాసంబుచే జూపరులకత్యాశ్చర్యంబుఁ గల్పించుచు నఖిలములగు నలంకారభేదములందును

ఛందశ్శాస్త్రమునందును, నాటకములయందును, రసనిభేదములలోను, తనతో సాటి భూలోకమున లేదని సకల విద్వజ్జనులు స్తుతియింపఁ [illegible] రాజనందనలందఱు నందు ప్రసిద్ధికెక్కెను.

అనతికాలమునంగాక తనభక్తి [illegible] వశగతులై పెక్కండ్రు పెక్కు దేశములనుండియే తెంచి [illegible] కాంతల మిగుల వృద్ధలగు వారును పరిచారికలును [illegible] చూపనందుఁ [illegible] పుణ్యాదుల [illegible] తెలిసికొనుచుండెను.

ఇట్లుండ నొక్కనాఁడు [illegible] యొక్క కాపాలికకాంతం గాంచి భక్తిప్రపన్నుఁడై నమస్కరించి [illegible] పానాదులఁ బరితృప్తుం జేసి [illegible] తొడల పైనిడికొని యొత్తుచు నామె [illegible] యిట్లనియె. ఓయమ్మా మీరు సకలదేశములు సంచరించుచు నచ్చటచ్చటనుండు భూపాలకుమారికల శౌర్యధైర్యాది సంపన్నులనుగాంచి యుండుదురు [illegible] నాసాహిత్యవిద్యాపారం [illegible] యని ప్రార్థించిన నాకాపాలిక యిట్లనియె. ఓ [illegible] నీచేయు పరిచర్యకు మిక్కిలి ప్రియంబంది [illegible] యొక రాజకుమారుని నీకుం జెప్పఁగోరి [illegible]. [illegible] వినుంచి దయ్యె. ఇదిగో యీచిత్రఫలకంబు జూడుము. ఇదియె యారాజకుమారుని యాకార రూపరేఖాదులకు నద్దంబై యున్నది. అని [illegible] సంతృప్తుం జై యున్న యొకచిత్రఫలకంబుం జేసి చూపెను.

సీ. తరుణాబ్జపత్ర [illegible] మోహన [illegible],
ఆపీనపృథుల బాహాంతర [illegible] భుండు,
[illegible] బాహాచుంబి [illegible] యుతుండు,
[illegible] కాంతి [illegible] లక్ష్మి [illegible] తనుండు,

గీ. లలిత సౌభాగ్య రేఖా [illegible] శౌర్య [illegible],
నభిన [illegible] భూపతికుమారుండొకఁడు [illegible] చుండె.

అప్పుడతివ మనోహరం [illegible] గాంచి యామదనమూర్తిని తనహృదయంబున నిచ్చెలు [illegible] నాచిత్రఫలకము [illegible] యిది యెద్దేశపు రాజకుమారుండు? [illegible] మువ్వురు

ముద్రితంబగు ధరామండలము నేలంగలఁడని తోఁచెడిని; సవిస్తరముగ నాకుం దెలుపుమన నాకాపాలికియుఁ నో మదనమాలా యితఁడు చిత్రకేతననగరమునకు రాజైన శత్రుంజయుని కుమారుఁడు. మదనమోహనుఁడని యితనికిఁ బేరు. ఈతని గుణగణంబులు వర్ణింప సహస్రముఖుండగు నాదిశేషుండైనను శక్తుండుగాఁడు ".ఆకారసదృశప్రజ్ఞః" అన్నట్లు బుద్ధిచాతుర్యమునుగూడ నాకారమున కనుగుణమయి యుండును. అవియన్నియు నట్లుండ నఖిలవిద్యాపారంగతుండై యుండు నితనికి సాహిత్యకళారహస్యంబు ముంగొంగు బంగారము నిన్నుంగాంచిన యప్పుడె యీరాజకుమారుండును నాకు హృదయసన్నిహితుండయ్యె నేను దేశములు పెక్కులు చుట్టి చూచుకొనుచుం బోవుచుండి యీనగరమున కేగి యీనాగరికులవలన నతని సౌందర్యాదులు విని యొకనాఁడు తద్గృహంబునకుం జని సత్కృతులఁ బడసి యాతని యెడం గలిగిన ప్రీతిచేత నీపటంబున నారాజకొమరుని యాకారంబు వ్రాసియుంచుకొని యప్పుడప్పుడు గాంచుచున్నాను. అని చెప్పిన మందారమాల యేమియు ననక కుచకుంభంబులపయిం బులకలు గ్రమ్మ నానందబాష్పంబులు కన్నులనిండి పర్వ మైదీవెఁజెలు చెమటలుగలుగ నూరకచూచుచుండఁగా నాకాపాలికి తనలో నీరాజపుత్రి యీకుమారునియందాసక్తిఁ జెందియున్నట్లు తోఁచెడిని; దీనియొద్దనీపటంబుంచి పోవుటయే మంచిది; యని యాలోచించి యామదనమాలతో నిట్లనియె. ఓకన్యాకామణీ నీవు కనుఱెప్పవేయక యీరాజకుమారునాకారంబుం గాంచుచుండుటంబట్టి యీతనియందు నీకనురాగంబు విశేషించినట్టులవగతంబైనయది. ఇది యెల్ల శ్రేయంబులకు మూలంబు. ఈఫలకంబు నీయొద్దనయుండనిమ్ము. ఇది నేను నీయెడలనచ్చియిచ్చినది; గానఁగైకొనుము. నిషేధింపకుము. అని చెప్పి యాకాపాలికి మదనమాలకుఁ దాఁగొని తెచ్చినచిత్రఫలకం బిచ్చి యారాజపుత్రిచేతఁ బ్రార్థింపబడి యానగరంబున వసించుచు ననుదినమును గన్యాంతఃపురమునకు రాకపోకలు సేయుచుండె.

ఇట్లుండ నొకనాఁడు శూరబాహువు సమస్త సామంత మంత్రి పురోహిత పౌరవర్గంబుతోడఁ గొలువుకూటమునం బేరోలగంబున్నయవసరమున నచ్చటికిం బ్రతీహారి వచ్చి జోహారుచేసి దేవా? కాంపిల్యనగరాధిపతి యగుజయవర్మమహారాజుగారియొద్ద నుండి తత్పురోహితుండగు బ్రాహ్మణవరుండు వచ్చి తమదర్శనంబుకొఱకు మోసలయందు గాచియున్నవాఁడు. ఆజ్ఞానుసారముగఁ బ్రవర్తింతుననఁగా శూరబాహువును మిగుల భయభక్తులతో నాసనంబువిడిచి లేచి నిలువంబడి సమీపముననుండెడి విప్రవర్యునిం జూచి అయ్యా మీరలేగి యాజయవర్మమహారాజుగారిపురోహితునిం దగువిధంబున సత్కరించి సభాస్థలంబునకుం గొనిరండు అనిన శూరబాహుని పురోహితుండును వల్లె యని లేచి యాప్రతీహారితోఁజని యగ్నివలెం బ్రజ్వలించుచుండు బ్రహ్మతేజంబున

నొప్పుచున్న పాంచాలాధిపతిపురోహితునిం గాంచి నమస్కరించి యాతిథ్యమిచ్చి గోవు నొసంగి కైదండ యిచ్చి తోడుకొనివచ్చి తనకిసమీపమున నమర్పంబడియున్న మణిమయాసనంబుపైఁ గూరుచుండ నునిచిన రాజు నమస్కరించి తదాజ్ఞచే నుపవిష్టుండయ్యె. అనంతరము మంత్రి మొదలగువారును తత్తదుచితస్థలంబులం గూరుచుండిరి. ఇట్టులో కొంత తడవు జరిగిన యనంతరము శూరబాహు వాపురోహితునిం గాంచి యిట్లనియె. ఓవిప్రవర్యా కాంపిల్య నగరాధిపతియగు జయవర్మమహారాజు సేమంబుగనున్నవాఁడే? అతండు మాయెడల దయారసంబుతోఁ బ్రవర్తించుచున్నాఁడుగదా? సకలసామంతరాజులు నాయనకుఁ బ్రతిసంవత్సరము నంపవలసినకప్పములు సమయముతప్పక పంపుచున్నారే? దేశమునం బ్రజలు నిరుపద్రవంబుగ సుఖించుచుండుదురుగదా? ఇప్పుడు నాయొద్దకుం దమరి నంపుటకుం గారణంబేమియో? తేటపడ నెఱింగించిన నవ్విధానంబునం బ్రవర్తింపంగలవాఁడను. అని చెప్పఁగా నాపురోహితుండును సంతసంబుతో నోరాజా జయవర్మ క్షేమంబుతోడ నయున్నవాఁడు! సామంతరాజు లాయన పేరువలఁచినయంత మాత్రమున నులికి తమ తమ కప్పముల మును మున్న పంపుచున్నవారు. తదీయబాహుసాలంబున మహాగుప్తి నొంది జనులు నిత్యసంతోషమున నొప్పుచున్నవారు. ఆజయవర్మమహారాజు నీతో బహుదినముల నుండి సఖ్యంబు పాటించుచు నిప్పుడు సంబంధమును బాటింపఁగోరి యున్నవాఁడు. మీయిరువురసంబంధము సర్వజనశ్లాఘనీయంబై యుండు ననుటకు మీమీయభిజనంబులును సుగుణసంపత్తియును శౌర్యధైర్యాదిగుణగణనీయతలు నొండొరులకు సమానంబులై సాధుజనశ్లాఘనీయంబులుగనుండుటయె నిదర్శనంబు. సంపదయన్ననో యఖిలదేశవిభులసంపద కధికమయి కుబేరునికి సాటియయి యొప్పుచున్నయది. అదియునుం గాక మీయింటికివచ్చి యతిథిసత్కారంబులువడసి యప్పుడప్పుడు కాంపిల్యనగరమునకేతెంచిన విప్రవర్యులవలన నీతనూజాత యగుమదనమాలరూపరేఖాతిశయములు విని తనకు నా కన్యారత్నమును సర్వాంతఃపురప్రధానమహిషిఁగా జేసికొనందలంచియున్నవాఁడు. ఈ సంబంధమునుగుఱించి మేము మీకు విశేషముగ నుగ్గడించవలసిన దేమియు లేదు. సర్వంబు నీవ యెఱుంగుదువు. చక్రవర్తియగు నాతనితో సంబంధమునప్పిన నీకు పాంచాలదేశపు రాజులందఱును వశగతులయి ప్రవర్తింతురు. నీవును స్వతంత్రరాజవగుటయుఁగాక యా చక్రవర్తికి సమానుఁడవు కాఁగలవు. శ్లో॥ కన్యా కామయతే రూపం మాతా విత్తం పితా శ్రుతం। బాంధవాః కులమిచ్ఛంతి,, యన్నట్లు కన్యక చూచి కామించందగిన నవయౌవనమనోహరమగు రూపసంపత్తియు; తమకూఁతురు సౌఖ్యపడవలయునను కోరికతో మాతృజనము మనోరథించెడి ధనసంపదయు; తనకంటె నధికునితో సంబంధము చేసితిమి గదా యనునభిమానము పాటింపందలంపు

గలవాఁడగుటవలన తండ్రిగోరెడి గొప్ప ప్రసిద్ధియు; బంధుజనములు శయనాసన భోజన లీలాసల్లాపప్రముఖములు తమకంటెఁ జక్కనయగు వానితో సలిపిన సన్మానంబు దప్పక గలుగునని జాతిజనంబును ముఖ్యముగఁ గోరుచుండుట సిద్ధముగదా? అట్టిమహా కుల ప్రసూతియగు నా జయవర్మకు గలవనువిషయంబు నేనుపన్యసించి మీకుఁ జెప్పనక్కర లేదు. అయిన నిప్పుడు శ్లో॥ వృత్తాన్తమిత్యేతన్నాశః,, అన్నట్లు మీరు మావారును సం బంధము చేసికొని యొకరికొకరు సంబంధం జేయుచుండఁ దల్పోగ్రహణ మహో త్సవంబుం గాంచనే తెంచి మీరుండినఖడక్కభోజ్యాదిసంపన్నంబగు వృత్తాన్తంబు భుజి యింప మావంటివారలనిసదు లెల్ల మిక్కిలిమక్కువ గల్గియున్న నా యనుపమయం బె యిప్పుడు మీతోఁ బ్రసంగింపవలసియున్నది. అని చెప్పఁగా విని శూరబాహుపు పురో హితుసింగాంచి ఓ బ్రాహ్మణవర్యా మీరు పన్యసింపుమనిన సన్నియము నుపన్యసించితిరి. జయవర్మతను మాకును సంబంధముకలిగనేసియున సకల జనశ్లాఘనీయంబైయుండునను టకు సందియంబులేదు. లోకమునం గొందఱు తమతమ కన్యకలు పసితనంబున నుండఁ గానే యభిజనరూపవిద్యాసంపన్నులగునని యెంచక కుమారులకిచ్చి వివాహము చేయు చున్నారు. అటుకాక కన్యకలు బుద్ధి [illegible] నొప్పుచుఁ దారుణ్యమునిండారి యయోగ్యాజ్ఞానపదములవలన నానారాజకుమారుల శౌర్యధైర్యాది గుణములెఱింగి ప్రమాణాంతరంబులచే వానినిక్కంబు తెలిసికొని తామెన్నరించి రేని పిదప వివాహంబుచేసియిచ్చుట మాకుంగల క్రమాగతంబు. కాన నాకూఁతు నభి ప్రాయం బెఱుంగక జయవర్మకిచ్చెదనని యేను నిశ్చయముగఁ జెప్పంజాలను. అతనియందు నాకొమార్తెయభిప్రాయంబు కలిగెనేని మిక్కిలి సంతోషము. కేవలమొదల నిందుకు మమ్ము నిర్బంధించుట యొక యుపయోగము లేదు. ఆమె యభిప్రాయం బెట్టిదియో? మీరు నాతోఁ గన్యాంతఃపురమునకేతెంచెదరేని వెల్లడియగును. అని చెప్పి సభ చాలించి యా పురోహితునింటోడ్కొని కన్యకాంతఃపురంబునకుఁ జనియెను. అంతకుమున్నె చెలికత్తెలసమా హూతయై వచ్చియున్న యా శూరబాహుని పట్టమహిషి యనుజయమాలిని యెదురేగు దెంచి భక్తిపురస్సరంబుగ నా పురోహితునకు నమస్కరించి యాతిథ్యంబొసంగి ప్రాణ నాథునింగైదండయిచ్చికొనిపోయి యున్నతంబగు స్వర్ణాసనాసీనులంగావించి యొక చేటికనా బ్రాహ్మణునికి వస్త్రపటపీవనచే విసరుమటంచు నియమించి తానును వనపేసిమియె సమీపమున సల్ప నవరత్నములు చెక్కిన యొకకాఁడిగలయొక పీఁటగొని విసరుచుండెను. అప్పుడు మదనమాలయును సర్వాభరణభూషితయై తనకుం బ్రాణపదంబగు నన్నుంచెలిపై కెక్కించుకొని యక్కడకువచ్చి భక్తిపురస్సరంబుగ బ్రాహ్మణునికి దండముకిని నమస్క రించినిలచె. అప్పుడు శూరబాహుఁడు తనకూఁతులో నిట్లనియె. ఓకుమారీరత్నమా మన

పాంచాలదేశప్రభు [illegible] యాచన్న [illegible] నిన్నుంబలికి యంబుచేసికొనం [illegible] ఇంచుక నీయభిప్రాయం [illegible] అయ్యా [illegible] మాతెలుగు [illegible] శాస్త్రము స్త్రీలను [illegible] యనంతరము [illegible] చెప్పుచున్నాను [illegible] స్త్రీలను [illegible] అట్టుండనట్లు [illegible] మనస్సులోని. ఓరాజా! [illegible]

సీ. బాల్యంబు [illegible]
దంతు [illegible]
[illegible]
శౌర్య [illegible]

గీ. [illegible]
[illegible]
కాన [illegible]

క. [illegible]
[illegible]
[illegible]

గీ. [illegible]
[illegible]
[illegible]

సీ. [illegible]
[illegible]
[illegible]
[illegible]

గీ. నభినవ [illegible]
నది [illegible]

గాన నీసుతారత్నంబునకు నంతరంగంబునం గాంతవిషయానురాగంబు పసం బడి యున్నయది. అభిజనవిద్యావిశేషవినయగాంభీర్యాదిగుణయుక్తగావున నీయమయను రాగం బేకాలంబనంబై యుండును. ఆయాలంబనంబైన పురుషుండు నతిమనోహరుం డగును రూపయౌవనలక్ష్మీవిభాసురుండును గులీనుండునై యుండునని తలంపుము. వినుమీ యింతి కి,

సీ. రాగంబు హృదయాంతరంబునఁ జూపట్టె గండపాళుల హెచ్చెఁ బాండిమంబు,
మది మనోరథము లమందమై పర్విడ నడలలో మాంద్యంబు గడలుకొనియె,
మగనిపై వాంఛలు తగురీతిఁ బెంపొందఁ గార్శ్యంబు దేహానఁ గ్రమ్ముకొనియె,
సంకల్పములయందు సరసునిరతిగల్గ విషయాంతరంబుల విరతి గల్గె,

గీ. నభినవాగతతారుణ్యాభివధూత । గళితధైర్యహృదంతరగహ్వరమున,
నళినబాణుఁడు దాఁచియున్నాఁడు రాచ । కొమరు నొక్కనిగాంభీర్యగుణవిభూష.

చ. జనకుఁడు చూపునట్టిపతి సారసబాణుఁడు చూపినట్టియా,
ఘనుఁడగుభర్త కంటె నధికత్వముఁ జెందఁడు గానఁ దండ్రియున్,
సునిశితబుద్ధియే యయిన సూనశరుం డెఱిఁగించినట్టివా,
నినిఁ గొనితెచ్చి పెండిలి వినిశ్చితరీతిసఁ జేయమేలగున్.

అనియిట్లు సెప్పిన నప్పుంగాంచి నావచనముల కచ్చెరువందుచు నాకూరబాహావు మందహాసంబుతో నోచిలుకా నీవు సెప్పినమాటలన్నియు యుక్తియుక్తంబులయి వెలయుచున్నవి. ఇంతవరకు నుపన్యసించినరీతి నింకొక్క విషయంబును నిస్సంశయంబుగ నుడివెదవేని చాల మేలుచేసినదాన వౌదువు. అదియేమంటివేని మన మదనమాల హృదయాంతరవర్తి యగుకుమారుం డెవ్వరుండో యెఱుంగుదువేని తేటపరచునది. అని యడిగిన నేను నారాజచంద్రునితో నిట్లంటిని. ఓమహారాజా నన్నింతదూరంబడిగెదవు. తెలిసినంతదనుక విన్నవించెదను. మన మదనమాల యొకకాపాలికియిచ్చిన చిత్రఫలకంబుఁగాంచుచుండుటవలనం జిత్రకేతననగరాధిపతికింగుమారుండైనమదనమోహనునిపై యాశఁగొనియున్నది. యని సూచితంబైయుండెడిని. ఆకాపాలికి యిచ్చినచిత్రఫలకంబును ఆరాజకుమారునిరూపమమరియుండుదాని నొకనిమిషంబైన నెడబాయదు. అది యీమెచేతికందినది మొదలు.

గీ. చెలులతో మాటలాడదు కలువకంటి । చిలుకలకుఁ బద్యములు సెప్పఁజేర రాదు,
రాజహంసములకు నడల్ రక్తిఁగఱప । దెంత యడిగిన నుత్తర మిడదు మాకు.
అదియునుంగాక.

సీ. ఒకవేళఁ గుచకుంభయుగము పైనిడుకొను నొకవేళ మోమున నొత్తుకొనును,
ఒకవేళ ననిమేషయుక్తిమైఁ గనుగొను నొకవేళఁ గౌఁగిటనుంచుకొనును,

నీవిషయంబునం దామసించినఁ గార్యంబు చెడును. శత్రుంజయుని కుమారుండగు మదన మోహనుని కీవృత్తాంతము విన్నవించి యతిత్వరితగతి నాతని నీనగరమునకుం దోడ్కొని రావలయును, ఇందుకుం దగినవారలెవ్వారో? మనంబునకు రాలేదు. ఏమి సేయుదును అని చెప్పఁగా నప్పుడు నేనిట్లంటిని. ఓమదనమాలా భవదీయ ప్రాణనాయకుని దోడ్కొని వచ్చుటకు నన్నుఁ బంపుము. వేగిరంబ చని యతనికి నీవృత్తాంతం బెఱింగించి తోడి తెత్తును. అనఁగా నా రాజకూఁతురు చిలుకా నీవు మదనమోహనునికిం దగినసమయోచితాలాపములు వచించి యాతనికి నాయెడలఁ గరుణ జనియింపం జేసి యిచ్చటకుం గొనివచ్చుటకు సమర్థురాలవే? అయినను ఒంటరిగా నిన్నింత దూరము పంపుటకు నామనం బొల్లదు. సకల జననయనవిలోభనీయంబగు నీయాకృతిం గాంచిన నెల్లవారును నిన్ను పట్టికొని బంధింపఁ దలంపకమానరు. నీవిల్లువిడిచి పోయినది మొదలుకొని మరల నాచేతికి దొరకువరకును ప్రాణంబులు తల్లడపడుచుండును. అనఁగా నందుకు నేను రాజపుత్రీ నీవు చెప్పినది సత్యమే? అయినను నేను నా చాతుర్యము మెఱయ నెవ్వరికి నగపడకుండం జని యాతనికి వృత్తాంతము విన్నవించి వేగిరంబ వచ్చెద. అని చెప్పిన నందుకొడంబడి యారాజకొమారిక యనుంగటి? నీవితరులచేతఁ జిక్కకుండఁ దప్పించుకొని రాఁగలదానవనుటకు సందియంబు లేదు. అయినను స్త్రీజాతి యొంటరిగాఁ జనఁగూడదు గాన బహుదినములనుండి నీకు భర్తఁగాఁ జేయవలయునని నేనత్యాదరముతోఁ బ్రాణపదంబుగఁ బెంచుచు వచ్చుచున్న కలకూజితం బను రాజకీరమును నీకు సహాయముగాఁ బంపెదను. దానితోఁగూడ నేగి నీవీ కార్యంబును నెఱవేర్చుకొని రమ్ము. అని చెప్పిన నేను సిగ్గుచే నేమియు ననక యూరకుండఁగా నామదనమాల ప్రాణసఖి యగు మకరికయను నది యామెతో నిట్లనియె. ఓప్రియసఖీ నీవాలోకించుకయైన నాలోచించక పల్కుచున్నావు. మన కలకూజితము ఈచతురిక చక్కఁదనమును చాతుర్యంబును మనముగ్గడింపఁగానిని దీనియందు మరులుఁగొనియున్నది. అంతియకాదు! దీనినెప్పుడెప్పుడు కనుఁగొందునాయని దినమొక్క యుగముగాఁ గడపుచున్నయది. అదియట్లుండ నీవు కొన్నిదినములకు ముందొకనాఁడు సాయంసమయమునఁ గలకూజితము ఉండుపంజరమునకు సమీపించి యనేకవిధములగు చమత్కారవచనములు చెప్పినను అదియేమియుఁ బలుకక కేవలము చింతాక్రాంతంబై యుండుటఁ గాంచి సమీపమున నుండు నావలన నీకీర మహారాదులయం దిచ్ఛమానియుండుట యెఱింగి విరహాపాండురం బగు నారాజకీరము శరీరమును గాంచి నాతో ఓమకరికా ఈశుకము చతురికయందత్యంతానురాగంబు జెంది మదనవేదనఁ దాళఁజాలక యున్నట్లుతోఁచెడిని. మన్మథునికి బాణంబులు మాత్రమే విషమంబులు కావు. చర్యలును విషమంబులే కాన నుపేక్షింపందగదు. ఈకీరంబులకుం బరస్పరానురాగంబు కలుగుటకై కదా మనము కలకూజి

నతిమనోహరముగఁ గట్టంబడియుండు దేవాలయంబుఁ గాంచి యద్దాని వాకిటను సువర్ణఘటంబులం దత్సరోవరనీరంబులు గొనితెచ్చువారును పుష్పఫలపత్రసముదయంబులు గొనియందిచ్చువారును మఱియు ననేకవస్తుసంభారములు మోచుకొని వచ్చువారునై తిరుగుచున్న కన్యకామణులం గాంచుచు నాగుడిలోనం బ్రవేశించితిమి.

అచ్చోట నొకరాజమహిషి నిందుధరసుందరికిం బురోభాగంబునం గూరుచుండి బ్రహ్మాసనస్థితయై నేత్రములు ముకుళించి స్ఫటికాక్షమాలికను హస్తంబునం బూని జపియించుచుండు దాని నొక్కతెం గాంచితిమి. కొంతసేపటికి ఆయమ నేత్రములు దెఱచి గౌరీదేవికి మ్రొక్కి యుత్తరకాంతాకరానీతము లగుసువర్ణఘటోదకముల నాభవానికి మజ్జనంబు నేసి ధౌతవస్త్రములచేఁ దడియొత్తి జాంబూనదాంబరాభరణాదుల నలంకరించి ఫలపుష్పాక్షతాదుల నర్పించి కర్పూరనీరాజనాదులు సమర్పించి ప్రదక్షిణనమస్కారము లొనరించి భక్తిపురస్సరంబుగ నంజలిబంధంబుఁ గావించుకొని యనేకవిధములఁ బ్రార్థించె. ఓ హైమవతీ నాయందుఁ గరుణించి యనేకదేశవిలోకనోత్కంఠచే నగరంబుం బాసిపోయిన కృతబుద్ధి సహితుండగు నాకుమారునికి నెవ్వరివలనను భయంబు లేకుండునట్లును సర్వకార్యంబు లనుకూలమగునట్లును శరీరారోగ్యంబు తప్పకయుండునట్లును భ్రమప్రమాదంబులు సంభవింపక యుండునట్లును శాకినీఢాకినీప్రముఖపిశాచంబులవలనను మహోరగంబులవలనను భయంబు లేకుండునట్లును అనుగ్రహింపుము. అని మఱియు ననేకవిధముల వేడికొనియె. ఇట్లు ప్రార్థించెడియాయమ మదనమోహనుని తల్లి యగుమణిమాలయనియు నాకుమారుండు నీపోయినరేయియె యిల్లు వెడలి పోయెననియు నచ్చటి వారిపరస్పరసంభాషణాదుల నెఱింగి వచ్చినకార్యంబునకు విఘాతంబు సంభవించెనని తలంచి చేయునదిలేక చింతాక్రాంతహృదయులమై కుమారునిం దీసికొనక పోతిమేని మదనమాల మనమొగంబైనం గాంచనొల్లదు; రాజపుత్రుఁ డూరలేఁడని తెలియుచున్నది; అనేకదేశములు కనుంగొనందలంచి పోయియున్నవాఁడు ఏయూరనుండునని యెక్కడెక్కడ వెదుకవచ్చును. ఇది యసాధ్యమగుపని గాని సుకరంబుగాదు. మనరాక కెదురుసూచుచుండి యామదనమాల తుదకు మనల సఖిద్రోహులనుగాఁ దలంచి తనకింక నెవ్వరు నేకాంతసఖులును దూరదేశగమన సమర్థులును లేమి నేమియుందోఁచక చింతాసముద్రమునమునింగి దరిగానలేకయుత్తలపడఁ గలదు. రాజపుత్రునిం దీసికొనక మనముమాత్రము పోయినను దానివలవంతఁ దొలంగింపంగలమా? దానిపడుపాట్లుగాంచుచు మనమును బహువిధములఁ బరితపింపవలసి యుండును. పోకపోతిమేని మనము రాజపుత్రునిం దోడ్కొనివత్తుమను ప్రత్యాశతోఁ గొన్నిదినములు బ్రతికియుండును. మనము మాత్రము పోతిమేని నిరాశచేఁ దక్షు

ణంబున మృతిఁజెందినను జెందు. కాన మన కా రాజకుమారుని శక్తిగలకొలఁది [illegible] కర్తవ్యము. అందుకు సకలదేశములనుగలయంగనుంగొనుటకు [illegible] యున్నది. కార్యభారము దేవునియందుంచి శక్తివంచన లేక [illegible] చేనేతం గలుగకమానదు. అని నిశ్చయించుకొని మేముచోట్లను [illegible] ములు నుపవనంబులనుగడచి యాకుమారుని [illegible] రణ్యామధ్యముంజేరితిమి. అట్లుచేరి తదీయమధ్యంబున నుండునొక [illegible] మొలిచియున్న ఫలవృక్షబృందములం గలుగు [illegible] చుకొని యాకొలనికిం గొంచెముదూరమున నుండునొక [illegible] యాసముఁదీర్చుకొనుచుండఁగా నక్కడి [illegible] ధైర్యగాంభీర్యాదిగుణోపేతులు [illegible] వరో తెలిసికొనవలయునని తలంచుచుండ [illegible] క్రిందం దిగిరి. అందొక్కరుండు [illegible] నుండి జలములుగొని తెచ్చుటకు మఱియొక్కఁ [illegible] తెచ్చియిచ్చినచిత్రఫలకములోని [illegible] రునియాకారమును సరిగనుండుటవలన [illegible] సమీపమున నుండునొకబానిస చెట్టునుండి [illegible] కొనిపోయి యాకుమారునిచేతనిడ [illegible] పిసికి రసాస్వాదనంబొనరించిన నదియడంగును ; [illegible] రసావహ మగుకథ సెప్పెదుననిన నామాటల [illegible] భుజియించి గతతృష్ణుండై యాచిలుక రసావహ మగునొకకథ [illegible] నుడువుమనిన, నేను నారాజకుమారునితో నిట్లంటిని. [illegible] గుణములును జగన్మోహనమగునాకారమును [illegible] చున్నయది. అయినను నిశ్చయముగ [illegible] వలసియున్నది. అదియెఱింగి కాని వృత్తాంతము [illegible]; [illegible] తండు నేనె మదనమోహనుండనని చెప్పఁగా సంతసించి [illegible] పాంచాలదేశాధిపతికూఁతురు మదనమాలయనుకన్యకనీగుణగణములు [illegible] జెంది యావిషయము నీకెఱింగించి తోడ్కొనిరమ్మని [illegible] బంపియున్నది. నీప్రేమనము నిలిపి [illegible] నీతో [illegible] పించుచుం దడసితి నేని యా [illegible] కంపరప్పఁడు [illegible]. అయిననొకింత నీకు విశదీకరింతు వినుము.

శ్లో. *అధివసతివసంతేమర్తుకామాదురంతే నవకిసలయతల్పంపుంజితాంగారకల్పం,
విరహమసహమానాచక్రవాకీసమానా చకితవనకురంగీలోచనాకోమలాంగీ.

[టీ. *చకితవనకురంగీ లోచనా = భయపడినదియు నరణ్యమునందునదియు నగు నాఁడుజింకయొక్క కన్నులవంటికన్నులుగల, కోమలాంగీ = కాంత, చక్రవాకీ సమానా = ఆఁడుజక్కవపులుఁగువలె నాయకునియందుఁ బ్రేమయతిశయించినదియు అందువలన, విరహమసహమానా = విరహవేదనను సహించనిదియునై, దురంతే = మలయానిల కోకిలాలాపాది కామోద్దీపనములు కలిగియుండు నదియగుటచే విరహిజనులకు దుస్తరమయియున్న, వసంతే = వసంతఋతువునందు, మర్తుకామాసతీ = చచ్చుటకిచ్ఛగించినదియై, పుంజితాంగారకల్పం = గుంపుగాఁ జేయఁబడిన నిప్పుతోనొప్పగు, నవకిసలయతల్పం= క్రొత్తచిగురుటాకులపానుపును, అధివసతి=ఆశ్రయించుచున్నయది. మనుష్యులతోఁ బరిచయములేమిచే విశేషించిన బెదురుగల యడవిలేడికన్నులవంటికన్నులుగల యా సుకుమారాంగి ఆఁడుజక్కవపులుగువలె ప్రియానురాగముగలదియై నాయకుఁడు సమీపమునలేమిచే కరమతిశయించి మలయానిలకోకిలాలాపచంద్రాతపాదికామోద్దీపకములచే వియోగిజనులకు దుస్తరమయియున్న వసంతకాలమునందు మన్మథావస్థలను తొమ్మిదియు ననుభవించి తాళఁజాలక ప్రాణపరిత్యాగము సేయుటకు యత్నపడుచు విరహిణులకు నుద్దీపనమగుటచేత రాశిగాఁజేయబడిన నిప్పుకణికల కొప్పయి నట్టుతోఁచెడి లేఁజిగురుటాకులపానుపునందుఁ బరుండుచున్నయది]

ఓ రాజకుమారుఁడా ఆ కన్యక విరహతాపము నే నేమనివిన్నవింపఁగలను. అని నేనుచెప్పుచుండఁగా నాతోఁగూడ వచ్చియున్నకలకూజిత మను కీరము తటాలునమా సమీపమునకువచ్చి యిట్లనియె. ఓ కుమారుఁడా !

శ్లో †నవకిసలయతల్పంకల్పితంతాపశాంత్యై । కరసరసిజసంగాత్కేవలంమ్లాపయంత్యాః,
కుసుమశరకృశానుప్రాపితాంగారతాయాః। శ్శివశివపరితాపంకోవదేత్కోమలాంగ్యాః.

టీ †[తాపశాంత్యై=దేహతాపనివృత్తికొఱకు, కల్పితం=సఖులచేఁ గల్పింపబడిన, నవకిసలయతల్పం = లేఁజివురుటాకుపానుపును, కేవలం = కేవలము, కరసరసిజసంగాత్ = పాణిపద్మముయొక్క సంబంధముచేత, మ్లాపయంత్యాః=మ్లానమగునట్లుచేయు నదియు, కుసుమశరకృశాను=మన్మథాగ్నిచేత, ప్రాపితాంగారతాయాః = దేహమున సెగలెగయు చున్నదియునగు, కోమలాంగ్యాః =సుకుమారాంగియొక్క, పరితాపం = విశేషమగు దేహతాపమును, కోవదేత్ = ఎవఁడు ఉపన్యసింపఁజాలును. శివశివ = కటకటా ! ఆ కాంతామణికి విరహతాపముశమించుటకొఱకు సఖులు నూతనములయిన లేఁజివురుటాకులుగొని తెచ్చిపడకవేయఁగా నది దానిహస్తపద్మము సోకినంతమాత్రనయా పానుపు వాడిపోవు

పురము పరస్పరసంభాషణము సేయువిధముగ మదనమోహనుండు మనకుం బ్రాప్తప్రాయుండే. ఇఁక మన రాజకుమారికకు నితనికిని జరుగువిచిత్రంబులఁ గాంచుటకు మనము పోవుదము అని చెప్పికొనుచు నా చెట్టునుండియెగిరి రాజకుమారుండు చనిన త్రోవంబట్టి యతివేగమునం బోతిమి. బహుదూర మరిగియు నా రాజకుమారునిం గానక సూర్యుండస్తమించు సమయంబున మార్గాయాసంబు పైకొనఁగా విక్లబంబులగు నవయవములతో నొకించుకయైనఁ గదలలేక మనము రాజపుత్రియొద్దఁ గాని మదనమోహనునిఁ గాంచలేము అని యనుకొని రేపు తక్కిన త్రోవ నడచిపోవచ్చునని నిశ్చయించుకొన్నవారమై యొకయరణ్యమధ్యంబుననుండు రమణీయమగు సరోవర సమీపమునఁ బూవులు పిందెలు కాయలు నిండియుండు రెండుమామిడిచెట్లు వికసించిన పుష్పమంజరులపరిమళము నలుగడల వెదచల్లుచుండ వానిం గాంచి వాని మనోహరత్వమున కచ్చెరువునొందుచుఁ జేరి యొకవృక్షముపై కెక్కి యతివిశాలములగు దానికొమ్మలయందలి కోటరములలో నారాత్రి వసించియుండ నిశ్చయించుకొని తత్సమీపమునను౦డు వృక్షపుఫలములు భుజియించి యాకలియడంచుకొనుచుం గొంతసేపు; తత్సరోవరనీరంబులాస్వాదించి దప్పియడఁగించుకొనుచు గొంతసేపును; ఆమామిడిచెట్లకొమ్మలపై సుఖంబుగా వసించుచుఁ గొంతసేపును; బరస్పరప్రాప్తిమనోరథంబులఁ గొంతసేపును జరుగ నర్ధరాత్రసమయమునకు మేమా తరుకోటరముల యందు శయనించి నిద్రగూరితిమి.

ఇట్లునిదురించి తెల్లవారుటకు నాలుగుగడియలు మిగిలియుండఁగా మేలుకొని యేను నామనంబున నీదినము మనరాజపుత్రియొద్దకుం బోయి నానాయకునితోఁ గూడఁ జేరఁగలను. తోడనె నన్నుం గాంచి తనభర్తం దోడ్కొనివచ్చినదని యతిప్రేమతో నన్ను మన్నించి ముద్దిడుకొని మార్గాయాసంబు వోవనుపచరించి తాను ప్రతిజ్ఞ చేసియున్న యాభరణంబులచే నన్నలంకరించి యీ కలకూజితంబునకు నన్నుఁ బత్నిఁగాఁ జేయును. ఆయుత్సవంబుసూచువారలకును నాకును మనోహరంబయియుండఁగలదు. రాజపుత్రుండు నింతలో మదనమాలయొద్దకుం జేరియుండవచ్చును. రాజపుత్రి మారాక కెదురు సూచుచుండును. ఎప్పుడెప్పుడు తెల్లవారును. ఎప్పుడెప్పుడు నామనోహరునిం గాంతును. ఎప్పుడెప్పుడు మదనమాలచే నాయకునితోఁ గూర్పఁబడి సుఖంబులఁబడయుదును. అనియివ్విధంబున ననేకవిధములగు మనోరథంబులందలంచుకొనుచు నాకోటరద్వారమునకువచ్చి నా నాయకుఁడు వసియించు మామిడిచెట్టువలనికి దృష్టులు నిగుడించితిని. ప్రతిదినము నాకంటె ముందు నిద్రమేల్కాంచి నాయుండుచోటికి రాను భయపడుచు పట్టఁజాలని ప్రేమమున నాతో లీలావిలాసంబులుసల్ప యత్నించియు మదనమాల యిడిన యొట్టుకు బిట్టదరుచు మదీయముఖవీక్షణంబునకు వేచియుండునట్టి నా ప్రాణనాయకుండు సూర్యో

దయసమయంబయ్యెను కనంబడకుండుటచే నా మనంబున నొకవేళ యాకీకూజితంబు
నాయెడంగలుగు ననురాగంబుచే నన్నుంగలయంగోరి తన్ను వెదకవచ్చునన్నం బుట్టిభోగిం
పందలంచి తనకోటరంబందుకుంపగినచోటని యచ్చోటువిడిచి రాకయున్నదేమో?
కామాతురులు కాంతల నెవ్విధినైన వశపఱుచుకొని కలయందివురుట సహజమేకదా?
అని యనుకొని మదనమాలవచనముం దలంచి యచ్చటికింబోవనొల్లక కొంతసేపు
నాయుండుతావునఁ యుండితదాగమనంబు నిరీక్షించుచుండ నాయాశలు బూరుగు
కాయ కాశింబివేచినట్లయ్యె. బహుకాలమయ్యెంగలకూజితము కనబడకపోవుటచే నేను
సంతోషంబులేక తద్విషయమున ననేకము లగు ననిష్టశతంబులు చింతించుచునదియున్న
చోటికిం బోయి యా కోటరంబునం బ్రవేశించి యంతయుంగలయం గాంచి నాథుండు
పొడగానమికి వగచుచుం బైపై భర్తృవియోగతాపంబు నంతరంగంబు దహింపం జింతా
సాగరంబున మునింగి దిక్కుదెలియక పెక్కుతెఱంగుల విలపించుచు ఓ ప్రాణనాథా నన్ని
ట్లొంటిగా నీనిర్జనవనంబున విడిచిపోవుట నీకుచితంబగునా? నీయందనురక్తురాలనైయున్న
నాలోచింపకపోతివే? ఓనాథా నేనప్పుడప్పుడు చుంబనాదులకుద్యుక్తుండవగు నీ కను
కూలముగఁ బ్రవర్తింపకపోతినని కోపగించుకొని యిప్పుడు నన్ను వదలిపోతివో? లేక
నామనంబున నుండు ననురాగంబుఁ బరీక్షింపనెంచి యెచ్చటనైన దాగియున్నాఁడవో?
కాక మదనమోహనుని వృత్తాంతంబు నాకంటె ముందుగ రాజపుత్రికెఱింగించి తత్ప్రి
దత్తంబులగు బహుమతులం బడసి నన్నెదుర్కొనం దలంచి ముందుగ ధరావంతంబున
కేగితివో? అట్లుగాక పాపిష్ఠులగు బోయలచేతంబడి ప్రాణములు గోలుపోతివో?
ఎక్కడనున్నాఁడవో? ఏవిధముగనున్నాఁడవో? మదనమాలయానమీఁద నీతో నేను
మొగమిచ్చిమాట్లాడకుండితిగాని నేను నాహృదయమున నెప్పుడెప్పుడు రాజపుత్రిక
కార్యము నెఱవేరు? ఎప్పుడు భవత్సంగమసౌఖ్యము సమకూరు అని తలంచుకొనుచు
నున్నస్తకమగు మోహాతిశయము నడంచుకొని భవన్మయమైన మనముతోఁ బ్రవర్తించు
చుండుదును. దయితా! కాముకులమన మతిచంచలమగుటచేఁ బ్రతిజ్ఞాహానికలుగునని
నీకు నామనోగతము ప్రకటింపనైతిని. మనకు రక్షకురాలగు రాజపుత్రికయభీష్టంబు సమ
కూర్చి సుఖసాగరంబు నీదంగలననియుంటిని. ఇంక భవద్విరహంబు సైరింపంజాలను.
తొల్లింటి నా యపరాధంబులు మన్నింపుము. నీకభీష్టంబగునేని నాతో సురతసుఖంబు
లనుభవింపుము. నామనస్తాపంబపనయింపుము. నీముద్దుమొగంబుఁగానిపింపుము. నీ మనో
రథంబుపగిదిం బ్రవర్తింపుము. ఇఁక నిట్లొకింతతడవు నన్నుఁగరుణింపవేని యేను దేహంబు
నిలుపుకొనంజాలను. ఎన్నివిధంబుల వేడికొనినను నీకుంగరుణలేకయున్నది. ఇట్టి కఠిన
గుణంబెప్పుడు నీకుంబట్టువడియె. నీమీఁదిమక్కువచేత నింతదనుక నాహారంబు కనిగాట్లు

గాఁదినుచుంటిని. ఇంకనదియునుమాని ప్రాణంబులువిడువనిద ప్రయత్నపడుచున్నాను. ఆ ర్త త్రాణంబు త్తములకత్యంతకీర్తిప్రదంబుగాదె? అనియిట్లనేకవిధములుఁగ దుఃఖించుచు;

సీ. మగనితోఁ గూడనిమానవతీమణి కిలలోన సుఖలాభ మేమి లేదు,
వరసునికౌఁగిట సమ్మదమందనిపడతికి జన్మసాఫల్య మేమి,
రమణుతో సౌఖ్యసామ్రాజ్యమేలనియట్టికాంతకు లావణ్యగరిమ యేల,
నాథుతో రతులనానందంబుఁజెందని నళినాక్షిజాణతనమ్ము వమ్ము.

గీ. సరసుఁడౌ ప్రాణనాథుండు సమ్మతించి । యొంచి మోహంబునను గారవించ మించి
యుఁగ ముత్పటిగాఁగఁ గడపనియువిద బ్రతుకు। విశ్వగర్హితపుగునని వింధుఁగాదె.

అనితలపోయుచు నాదురవస్థందలంచి పరితపించుచు; మగనిసడియెఱుంగ మికి వెఱఁగందుచు; నేను గొంతతడ వామామిడిచెట్టుకొమ్మలయందంతట వెదకుచును; గొంత కాలమాకోటరపువాకిటనిలువంబడి ప్రలపించుచును; గొంతసేపు ప్రాణనాయకుని విరహాగ్నికిసహింపలేక వెచ్చనూర్చుచుం; గొంతవడియితరకీరంబులఁగాంచి నానాయకుండని భ్రమించుచు నయ్యెడకుంజని చూచుచుఁ; గొంతసేపటికినామనస్సునందు నేను నాయకుని విడబాసి రాజపుత్రిదగ్గఱకుంబోయిన నన్నుంగాంచి కలకూజితంబెక్కడనునియడిగిన నేమి చెప్పంగలను; తన ప్రాణంబులకు సమానమునఁజెందిన యాపంచశరునివాహనం బును గాంచనినాఁడు రాజపుత్రినన్నుందూఱుచుఁ దన ప్రాణంబులువదలునేమొ? భర్తృవిరహశోకంబొకప్రక్క దేహంబుదహియింపనలుగురిలోనిది మగనిఁబోగొట్టుగొన్న మానహీనయనిదూఱువడుచు రాజపుత్రికకు నసూయాపాత్రంబై చెలికత్తెలు నేయునిందలకుఁ గొందలంబందుచు ధరావతంబునకుంబోయి విధవనై జీవించుటకంటెనీయరణ్యమధ్యం బునందిరుగుచుఁ బ్రాణధారణంబునకుం గించిన్మాత్రాహారంబుఁగైకొనుచుం గొంత కాలంబున శరీరంబువాయుట యుత్తమముగాఁ దోఁచుచున్నయది. ఒకవేళ ధరావంతంబు నకుంబోతినేని నాభర్తృవియోగవ్యథంగాంచి యందఱు నుజేరి మఱియొకకీరంబునకు నన్నుఁగూర్తురేమొ? అట్లు నేయుందురేని యేమియుం నేయలేనుగదా? నాకుంగలకూజితం బుపయింగాక యితరంబు పైయించుకేనియు నాసజనించినది కాదు. ఎన్నివిధములనాలోచించినను పట్టణంబున కేగుట సరికాదు అనినిశ్చయించుకొని యచ్చటనదిరుగుచు నిఱుచున్నచోట నిలుకడగాఁబండుకొన్నచోటుపడకగా నాయకునిధ్యానించుచు బహు దినంబులు సంచరించుచుంటిని. ఇట్లు చూచువారలకు దైన్యాధిదేవతవలెఁ దోఁచుచు నానేకారణ్యములు సంచరించుచుండి యొక్క నాఁడొకయరణ్యమునకుంబోయి దాని యందుఁగొన్ని పండులుభుజించి క్షుధయడంచుకొని మహావ్యసనాక్రాంతనగుటచేత నా వృత్తాంతంతయుంగాంచి కుతూహలంబుఁ గొనక యామాతామముండనట్టి యొక

కొండచరియలోఁ గనంబడుచున్న గుహాముఖంబుం గాంచి యాచోటు ఏకాంతస్థలంబుగనుండునుగాన నొకింతసేపు విశ్రమించి మార్గాయాసముఁ బోఁగొట్టుకొందును అని తలంచి యాగవివాకిటి కరిగితిని. అచ్చట విషమస్థలంబున నాఁడుదియొకతె భూమిపయింబడియుండఁగాఁ గాంచి సమీపించి యాకాంత నా రాజపుత్రిక ప్రాణసఖియగుమకరికగా నిశ్చయించి సమీపించి యాచేడియకుంగలిగినదుర్దశా విశేషమునకు దుఃఖించుచు నక్కన్నియహస్తంబుపయి వ్రాలి మృతప్రాయయైయుండు నామకరిక గాఢమూర్ఛాక్రాంతయని నిశ్వాసాదులనెఱింగి యేమియుందోఁచక యందుకు సమీపమునుండు నొక కొలనికరిగి యా సరోవరజలంబులచే నా చెక్కులు తడుపుకొని వచ్చి యాచేడియపైన నీటితుంపురులువిదిలించితిని. కొంచెము మూర్ఛదేరి యామకరిక యొకప్రక్కకుం బొరలిన నేనుమఱియుఁ బూర్వోక్తప్రకారంబుగ శైత్యోపచారంబుసేయం గనువిచ్చిచూచి యో మదనమాలా శూరబాహువును జయమాలినియు నిన్ను భూమిపైయడుగువెట్టనిచ్చినం గందిపోదువేమోయని యతిగారాబమునం బెంచుచుండిరే? అట్టినీకిట్టికష్టఁపుదశసంభవించెనే. కటకటా! విధివిపర్యాసంబు నేమందు. ప్రాణసఖీ తొల్లి యొకత్రుటికాలంబైనను మమ్మునెడబాసియుండఁజాలవే? ఇప్పుడు మమ్ముఁ బాసిపోవలసివచ్చెఁగదే? అక్కటా నిన్ను మదనమోహనునితోఁ జేర్చి నీసుఖంబులం జూచి సంతసించవలయునని యెన్నెన్నోమనోరథంబులు మనోరథించుచుంటిమే? అవి యన్నియు నొక్కగడియలోపల నశించిపోయెనుగదే? అయ్యయో! శృంగారరసాధిదేవత యస్తమించిపోయినట్లయ్యెనే? కటకటా! సౌందర్యసారములసంకేతనికేతనంబు అడవిపాలైపోయెఁగదే? హా! రామణీయకనిధి రాళ్లం గలసిపోయెసుమా! యని ప్రలపించుచు మూర్ఛపోయెను. ఏనుమరల నాసరోవరజలంబులు చెక్కలచేఁగొనివచ్చి పూర్వపువిధమునం జల్లితిని. మరలసేదదేరి యామకరిక కనువిచ్చిచూచి యో భగవతి మందభాగ్యా! నీకు రెండవప్రాణంబనందగియుండు నీమదనమాలకట్టియాపదసంభవించెనే? హా దైవమా ఈ సుకుమారాంగిని నిట్టిబెట్టిదంపుబాధలు పెట్టెదవు. ఇందున నీకైనఫలమేమిరా? అయ్యో? నీయంతనిర్ఘృణుఁడు లేఁడురా? ఓ మదనమోహనుఁడా! రాజపుత్ర! నీవెక్కడ నిర్బాధంబుగ బాములుబడుచున్నావురా? నిన్నుఁ దలంచినమాత్రముననె యామదనమాలచందురునింగనుగొన్న చకోరకాంతయనువున నుప్పొంగుచుండునురా కుమారా! ఓ కలకూజితా! ఓచతురికా! మీరెక్కడువత్తురోయని ప్రతీక్షించుచుండి గడియ యొకయుగంబుగాఁ గడపుచుండెనే? మదనమాలవిషయమందు మీరలెంత క్రూరత్వముఁ జూపితిరే? చిన్ననాటనుండి ప్రాణపదంబుగ మిమ్ముం బోషించినవిషయంబైనను మనంబుననుంచుకొనకపోతిరిగదే? అని యిట్లు ప్రలపించు నామకరికతో నేను ప్రియసఖి అతిదౌర్భాగ్యశాలినినగు నన్నేలవలంచెదవు. అనిన చక్కఁగాఁగనువెత్తిచూచి యామకరిక ఓ చతురికాయని మరలమూర్ఛ

పోయెను. నేనును దానిమాటలవలన నామనంబునందు మదనమాలకు మహావిపత్తుసంభవించియున్నదని నిశ్చయించుకొని సంతపించుచు మకరికకు ననేకవిధములగు శైత్యోపచారంబులు సేయుచు బాష్పాయమానంబులగు నీక్షణములతో డగ్గుత్తికపడు నెలుంగుతో నూరార్చి మూర్ఛదెలిపి కూరుచుండంబెట్టిన నామకరికనన్నుంగాంచి వెక్కి వెక్కి యేడుచుచు మనమదనమాలగతి యిట్లయ్యెంగదా చతురికా! యని యెలుంగెత్తి పెద్దపెట్టున నేడిచెను. నేనును దానింగాంచి శోకంబుపట్టంజాలక ప్రముక్తకంఠంబుగ నేడిచి కొంతసేపటికి దుఃఖవేగంబునణంచుకొని కొన్ని వచనంబులు చెప్పి దానినూరార్చిన నామకరికయుం బైటకొంగుతోం గన్నులుదుడుచుకొని వెక్కుచుం జతురికా నిన్ను మదనమోహనుని బిలుచుకొనిరానంపి యెన్ని దినంబులయ్యె; ఇన్ని దివసంబు లెచ్చోటనుంటివి; నీసహచరుడు కలకూజితం బెక్కడ అని యడిగిన నావృత్తాంతంబునంతయుం జెప్పితిని. అందువలన నాయనుకు శోకంబగ్గలంబై పెదవులదఱుచుం గన్నులంగాలువలై బాష్పంబులు ప్రవహించుచు హృదయంబు తటతటంగొట్టుకొనుచుం దేహంబునంగంపంబువొడము చుత్తరింపంగా నేనును మకరికతో లోకంబునం గర్మపరిపాకంబున కభిముఖంబగు జంతువునకు సంప్రాప్తములగు కష్టసుఖంబుల నడ్డగించుటకు సమర్థుండుగలండా? ఏలయింతవంతంగుందెదవు? కొంచెమాశ్వాసమునొంది మదనమాలవృత్తాంతంబు [illegible] శోకవేగంబధికంబగునప్పుడు సమానసుఖదుఃఖులకు [illegible] దెలిపిన నది విభాగించుకొని సగబడిపోతిని గొంచెము సహ్యవేదనంబై యుండునుగాదె? అని చెప్పిన నామకరిక యాశ్వాసమువొంది కన్నులనీళ్లు దుడుచుకొని ఓచతురికా మనమదనమాల వృత్తాంతంబు చెప్ప నానోరాడదే? ఏమి సేయుదుననియిట్లనియె. అప్పుడు రాజకుమారునిం బిలుచుకొని రానిన్నంపి యా మదనమాల నీపోవుమార్గంబుంగనుంగొనుచుం గొంతతడవుండి నీవు దృష్టిపథంబతిక్రమించినయనంతరము భవద్విరహంబుం దాళలేకననుంగాంచి యోమకరికా యీచతురికను నేనేలపంపితి నే? దీనిమాటలునమ్మి యారాజకుమారుండు వచ్చునటే? రాకున్న నేయుపాయము [illegible]? ఆరాజకుమారునినగరం బిక్కడకతిదూరంబుగాన మఱియు నెవ్వరును బోంజాలరుగదా? అని యిట్లనేకవిధములగు తద్విషయాలాపములం బ్రొద్దులు పుచ్చుచున్;

సీ. ఎప్పుడు నాచిల్క యీకిమానికడ కేగు? నెప్పుడు నాగతుల్ జెప్పం బలికి,
నెప్పుడు నానాథు నిప్పుడో దోడ్తెచ్చు? నెప్పుడు బహుమతు లియ్యంగాంచు,
నెప్పుడు నాతోడ వెలమిమచ్చటలాడు? నెప్పుడు దననాథు నేలుకొనును,
ఎప్పుడు మాపాలయల్క తీర్కొని తాం దీర్చు? నెప్పుడు సఖియల నెచ్చరించు,
నెప్పుడు నాచేతి పైకెక్కి నృపకుమారుంగన్న వృత్తాంతమంతయుం గ్రమముగాంగ
[illegible] చును తన్మయ్యంగలికిం బంధువులను | నల్పు నని కోరుచుండె నాసాదసాత్త్వి,

మఱియును,

సీ. శుకము వచ్చెడుజాడ జూపట్టదింగాక మదిలోన నాచెల్మి మఱచెనొక్కొ,
నృపకుమారుఁడు దాని నేర్పుమాటలఁ జూచి పలుమరు వేడి తా నిలిపెనొక్కొ,
త్రోవఁ బోవుచునుండ దుష్టకిరాతులచేఁ జిక్కి కష్టముల్ జెందెనొక్కొ,
నానావిధోపవనవిలోకనోత్కంఠ భూమిపైఁ దిఱుగంగఁ బూనెనొక్కొ,

గీ. కాకసుమబాణబాణనిర్ఘాతదీర్ణ । హృదయుఁడై యున్న తనభర్త యెలమి సేయఁ,
ప్రబలనిర్మంథములఁ జిక్కి పతికిఁ దక్కి । తాను సుఖవార్ధిఁ దేలంగఁ దలఁచెనొక్కొ,

అని యిట్లు చింతించుచుం గొన్ని దినంబులు యుగంబులపగిదిం గడపుచుండి యొకనాఁ డుదయమునఁ దనకన్యాకాంతఃపురపు సౌధంబునం బై మేడమీఁది కెక్కి నాతోఁ గూడ చతురికరాకం గాంక్షించుచు నలుదిక్కులు బరికించుచుండి యాహర్మ్యము దిగువ ననేకయోధవీరులు మహాజవంబు లగునశ్వవరంబుల నెక్కి కవచంబులు దొడిగి యొఱ వెఱికిన కత్తులును ఖేటకంబులును ధరించి మించిన శౌర్యంబున మాయందునంతిపురంబు నాక్రమించుటకుం గడంగుచుండం జూచి వారలచేతి కత్తుల తళతళలు వియత్తలంబుఁ హత్తుకొనంగాంచి యుత్తలపడుచు నేమియో? యీయసమయంబున నిందఱు యోధవీరులు వచ్చి కన్యాంతఃపురంబు నిరోధించుటకుం గారణంబని చింతించుచు నేమియుం దోఁచక కొంతతడవు నివ్వెఱపడి తత్తఱించుచుంటిమి. అప్పుడా రాజగృహంబున నొకచోట మహాకలకలంబు వినంబడుచుండె. మేమది వినుచు భయభ్రాంతలమై యేమి యిది యకాలంబున నిట్టియొడరు సంభవించినది! కటకటా యనుకొనుచుండ నక్కడకుం గొందఱు దాసికలు వచ్చి యిట్లనిరి. ఓమదనమాలా పాంచాలదేశాధిపతి యగుజయవర్మ నీతండ్రి యగు శూరబాహువుండు గృహంబులోనం జొచ్చి దేవీసహితుండైన యాతనిం జెఱవట్టి నీయన్నలగు జయచంద్ర ప్రతాపచంద్రులతో నొక గడియకాలము క్రూరయుద్ధంబు సలిపి యేమరుపాటున యుద్ధము సంప్రాప్తమైనందున నాయుధంబులు లేక కేవలము బాహుబలంబున ననేక యోధవీరులం జంపుచుండ నారాజకుమారుల ననేకవిధమాయోపాయంబులం బట్టి నిగళబద్ధులం జేసి విజయలక్ష్మీవిలాసభాసురుండై నీవుండు కన్యాకాంతఃపురంబున కేగుదెంచుచున్నవాఁడు. తొల్లి పురోహితునితో నిన్నుం దనకు వివాహంబు చేసియియ్యవలెనని నీజనకుండు సెప్పిపంపినందున నాతండు కోపగించుకొని మనపట్టణంబుపై దండెత్తుటకు నిశ్చయించి చతురంగబలసమేతుండై వచ్చి నీయన్నలగు జయచంద్రప్రతాపచంద్రుల బాహువీర్యంబునకులికి యేమరుపాటునఁ దనమనోరథంబుఁ దీర్చుకొనం దలంచి ధర్మయుద్ధంబు మాని నిద్రావిశ్రాంతజనంబై యున్న రాజవీథిం జొచ్చి యీవేకువ నగరు చుట్టుముట్టడించి కావలివారలం బట్టి వధియించి యతివేగంబున రాజగృహంబుం బ్రవేశించెను. అతర్కి-తోపనతం బగునీమహాసంకటంబునం జేయునది లేక నీతండ్రి పట్టువడెను. యుద్ధసన్నా

నానందబాష్పంబులు నిండ నాయాఁడు దానిం బిలిచి యోసీ నీకీపటంబిప్పు డియ్యంజనదు. కొన్నిదినములు నాయొద్ద నుండుదువేని యనంతరమాలోచింతము. నీకిచ్చుట నన్నపోనాడులకు మఱియియ్యఁడక్కఱవయ్యెడునని చెప్పిన నామె వచన మతిక్రమింప నసువులేక యామనుగువచ్చు దీనమగు వదనముతో నర్ధాంగీకారము చేసినయది. అంత నేను నామందపాలకితో నో భగవతి మదనమాలకు స్నానసమయంబు సమీపించినయది. దానికంగసంస్కారంబు సేయ నతిత్వరితముగ నేనక్కడ కేగవలసినదాననుగాన నాకుత్తరువు దయసేయుమని వేడికొనన దానికామె సమతించి పంపించిన నచ్చోటు వాసి వచ్చుచు సమీపమార్గమని యీనగరమధ్యమున నంతఃపురోద్యానపు నడిత్రోవన వచ్చుచు నచ్చట నొక మామిడిచెట్టుక్రింద గూరుచుండినవాని నొక్క రాజకుమారుని గంటిని. ఆతని రూపరేఖావిలాసంబులు గాంచిన నావసంతుండే మూర్తిధరియించి యిట్లు పొడసూపుచున్న వాఁడనియు, నీశ్వరానుగ్రహంబు కలిమి నభినవమనోహరాంగంబు వడసిన మన్మథుఁడు రతిదేవిని వెదకుకొనుచుం దిరుగుచు సిద్ధుఁడగు జనుదెంచియున్నవాఁడేయో, గంధకంటి నతిసుందరాకారయగు కాంతామణిం బడయంగోరి నలకూబరుండు తపంబు సేయ నీయిల కవతరించియున్న వాఁడేమో యనియును నాకుఁదోచెను. అంతకుమున్ను దాచిత్రపటంబున నంతు రాకారంబుఁ గాంచి యిది యనల్పశిల్పనైపుణంబున నూహించి వ్రాసినదే కాని యిట్టి జగన్మోహన మగు నాకారంబు ఏ రాజకుమారులయందుఁగాని యే దేవతాకుమారుల యందుఁగాని యుండదనియే తలంచియుంటిని. ఆపురుషోత్తముని యాకారంబుఁ గాంచినది మొదలు ఈయుత్తమునిరూపంబుం జూచి యతిసమర్థుండగు శిల్పి తన సామర్థ్యమునంతయును వినియోగించియును గించుకతదీయలావణ్యలేశంబు మాత్రమైన ననుకర్తంబు సేయలేక పోయెనని యనుకొనుచుంటిని. అయిన నాకుమారునిరూపంబె యాచిత్రపటంబున వ్రాయంబడియున్నదియనుట నిక్కంపంబు. అభినవయౌవనప్రాదుర్భావంబుం గాంచిన నిరువదిసంవత్సరముల వాఁడని తెలియుచున్నది. ఆనవయౌవనునిం గాంచి యిట్టి యభినవమన్మథునికిం దగినరతి నెక్కడ విధి సృష్టిచేసియున్నాఁడో యని తలంచుచుండగా మనోరథడోలికా విహారంబు నీవొక్కతవె కొంచెము సేపు సలిపితివి. పాంచాలాధిపతి చెట్టపట్టంబోవు నిన్ను నితరరీతిగఁ దలంపంగూడదని యెంచి యాతని శరీరలావణ్యపంకంబునం బడంబిడి పైకలించుకొనలేక మునుంగుచుండు నామనంబున భవదీయదాస్యశ్వార చేయూతయిచ్చి నతికష్టంబున నుద్ధరించుకొని వచ్చితివి; అనియిట్లు రతిమాలిని చెప్పఁగా విని మదనమాల యోసీ యితరపురుషప్రసంగంబు మనకేల యనిన నానాని యాసైరంధ్రియుఁ దత్కాలోచిత క్రియాకలాపంబులు జరిపించెను. ఓచతురికా ముకత్కృతికాలమయిన నారాజవిముక్తలగు కాంతలు మదనమాల నేమఱి యుండరుగావ మేమిరువురము

మాటలాడికొన ననువుపడకయుండె. రతిమాలిని యీసంగతిఁదెలిసిన మూఁడవదినం బులకుఁ బెండ్లిపనులు రాచనగరునఁ జరుగుచుండెను. ఎంతెంత త్వరగా పనిజరుగు చుండునో యంతంతత్వరగా మదనమాలకు దుఃఖమునధికమై వ్యసనంబును మనంబునకు వేదనంగంబునవివ్వాలత్వంబును మించుచుండె. పరిజనులతో నేమియుంబలుకదు. సఖులకు సంగతులేమియు విశదీకరింపదు. వసిగాఁబట్టుగా నాహారంబు భుజింపదు. సుంది సొమ్ములలంకరింపదు. చిలుఁగువలువలుగట్టఁబోదు. కేవలము కన్నులనీరుకాలువలుగట్టు చింతించిచింతించి నిట్టూరుపులు నిగుడ్చుచుండు. ఇట్లుండఁగా నాదాసీజనులు దాని విధంబుగాంచి తమమనులయందేమైన గొలంతయుండి యది చెప్పలేక యిట్లువ్యాకులి కంబుం జెందుచున్న దేమోయని యెంచి భయంబునొంది యొకనాఁడు నన్నడిగిరి. అందుకు నేను నీమదనమాల తన లీలాశుకము తన్నుఁబాసిపోయె ననునది గాని యిట్లు పరితపించుచున్నది యంతెకాని యుండదేమియు నెరుఁగనిచెప్పితిని. వారలందరును సమ్మతించిరి. ఒకనాఁడుదయమున నారాజపురోహితునిభార్య యొకనొకవిప్రకాంతసహితయై వచ్చి మాచేయుగౌరవంబునకుసంతసించుచు నది తానమ్మసీనమదనమాలం గాంచియిట్లనియె. ఓ కన్యకారత్నమా యీ దినము రాత్రి మూఁడవయామమున జరుగుచున్నది. నప్పుడు ఈ నగరాధిపతియగు జయవర్మమహారాజు మహాబ్రాహ్మణులు నిశ్చయించియుండు శుభలగ్నమున నిన్నుం బాణిగ్రహణంబు సేసికొనం బోవుచున్నాఁడు. నీ వీయుదయమున మంగళస్నానంబుఁజేసి ధవళాంబరంబులుధరియించి మంగళసూత్రభూషణంబు లలంకరించికొనియుపవసించుచునీదినంబంతయు దేవతాసన్నిధియందుండవలయును; పట్టమహిషీ పదంబునకువచ్చునట్టికన్యకలు పరిణయదినమున నిట్లనుష్ఠించుట యీ రాజకులాచారము; నీవునట్లొనర్పవలయును అని చెప్పఁగా నారాజకన్యక తనహృదయంబునసుండు దుఃఖసాగరంబువొంగి వేలాతిక్రమణంబుసేయంబూనిన నది యడంచుకొని యా బ్రాహ్మణివాక్యంబులకు సమ్మతించిన నప్పుడు తదాజ్ఞచేతఁ బనికత్తెలు మంగళస్నానంబుసేయించి యమృతఫేనధవళంబులగు దుకూలంబులుగట్టనిచ్చి కొన్నియాభరణంబు లలంకరించి యాకన్యకను మణిమయమగు చతురంతయానమున నెక్కించి సమీపమున నుండు మహాలక్ష్మి సన్నిధానంబునకుంగొనిపోయిరి. నేను దానితోఁగూడఁబోతిని. పల్లకిఁ దిగి యాపల్లవపాణియు నుల్లంబుననుడుకుచు నచ్చటికావలివారల దాసీజనుల నచ్చల నుండనియమించి భక్తివినయంబుల నాహరివల్లభకు ప్రణామంబులు ప్రదక్షిణంబులు చేసి యనేకవిధంబులనుతియించి యా యాలయంబున నుపవసించియుండెను. మేమును రమణీయములగు వివాహకథాలాపములఁ బ్రొద్దులు పుచ్చుచుంటిమి. మదనమాల యనుభవించుమనస్తాపంబులంజూచి సహింపలేకయేమొ? సూర్యుండును నడచుటిమను ప్రశ్నంబునందూఁకె. పాంచాలాధిపతికన్యభాగ్యపాగాఁ! యనంగనగి కటికచీఁకటులు వ్యాపిం

బునంగలయంబర్వె. గాఢాంధకార మదదంతిదంతకుంతంబులకాంతిలతాంకురంబులనం దగి తారకలు నభంబున వెలింగెను. విరహపాండురంబగుచు విలాసవిధురంబయియుండు మదనమాల మొగంబుతో నిష్పాడైన సరిపోలంగలనాయని పరీక్షింప నెంచియేమో చంద రుండునుదయించెను. అనేకవీరభటరక్షితంబైయుండు నామహాలక్ష్మీమందిరంబునందు మదనమాలయు నేనునుమాత్రము దేవీసన్నిధానంబుననుంటిమి. పరిజనంబులెల్లం బరిణ యకార్యతత్పరతం బ్రవర్తించుచుండిరి. కన్యాజనరక్షణంబుననియుక్తులగు కొందఱు మందయానలు కొంతదూరంబున నచ్చటచ్చటంగుంపులుగూడి యాయాచరిత్రంబులు మాటలాడుకొనుచుండిరి. అప్పుడు మదనమాలనన్నుంగాంచి యోమకరికా పంజరంబు నందగులుకొన్న చిలుకచందంబున నేమియు నేయ నేరకయున్న దానను; వివాహలగ్నం బును సమీపించుచున్నయది; ఈజయవర్మను బెండ్లాడ నించుకేనియు నాకు సమ్మతి లేదు; తప్పించుకొనిపోవుటకు మార్గంబునుగనంబడదు; ఇన్నిదినములుగ నీతో నీసంగతి నందలించుటకొకించుకయైన నవకాశంబుదొరికినది కాదు. కేవలముమందభాగ్యయగు నన్నుంగన్నందున నాతల్లిదండ్రులకున్ గష్టదశసంప్రాప్తంబయ్యె. నన్నువివాహంబు చేసికొనినయనంతరముగాని జయవర్మనాజననీజనకులం గారాగారవిముక్తులంజేయండని తోంచెడిని. విషంబుండిని ప్రాణంబులువిడుతునాయనియన్ననో యదిగొనితెచ్చి యిచ్చువారలును లేరు. కటకటా! దైవంబునాయెడల నింత క్రూరతరంబైయుండుట నాజన్మాంతర కృతపాపఫలంబుగాదె? ఇందు కేమందు? లోకమునంగలకష్టంబులకెల్ల యునికిపట్టు లేదనియేమొ? యీమదనమాలను చతుర్ముఖుండుసృజియించె! నీవు నాకుం బరమాప్తసఖివైతివేని నాప్రార్థనంబొకటియంగీకరింపుము. ఇతరదాసీజనంబులు రాక ముందె కార్యంబునకనుకూలింపుము. నాఖేదంబపనయింపుము. ప్రియసఖీ ధర్మంబుం బాటింపుము. వేగిరంబనామనవియంగీకరింపుము. అనియిట్లనేకవిధములుగ బతిమాలు కొనంగా నేనునుదానిపరితాపంబుంగాంచి మనంబునదుఃఖించుచు నోమదనమాలా నీ యిష్టంబేమి యని యడిగితిని. అప్పుడు రాజపుత్రియుం బ్రియసఖి యీనాశరీరము మదనమోహానునికి మన్మథునిచేనివేదితంబైయున్నది. ఇట్టిదీని నితరవినియోగంబుంజేసి యామహాభాగునికి విప్రియంబుసేయుటకంటెం దక్షిణంబుననుజ్జగించి యాతనితోంగల యంటమేలు. నేను శరీరంబుందొరంగిన నాపంచభూతములయందుం బృథివి యాతని మార్గసంచారభూమియందును, జలంబా మోహనాంగుండు స్నానముచేయు వాపికా జలంబులందును, తేజంబుమదనమోహనుని యుదరంబనందును వాయువామహాబాహుని నిశ్వాసంబులందును ఆకాశంబాతనిమన్మథునివంటిరాంగణమునందును గలయునట్టు లీతపోనామయగు దేవినింగూర్చి ప్రార్థించి ప్రాణంబులువదలుదును. ఇందుకు నీ తోడంబడుదుపనినమ్మి నీతోంజెప్పితిని. ఇప్పుడు నాకమరణంబుగాని వేఱుశరణంబు

లేదు. ఇతరులువచ్చిరేని యదియుదుర్లభంబు. ఇట్టిసమయంబునం గదా ప్రియసఖులుపకరింపవలసియుండు. అనియిట్లనేకవిధముల నాచుబుకంబుఁబట్టుకొని వేడికొనియె. ఇఁకనిన్నుఁ గౌఁగిలించుకొనుట లేదుగదాయని యాలింగనముఁ జేసికొనియె. నీమధురములగువచనములను వినఁబోనుగదాయని మొగంబుముద్దిడుకొనియె. ఈ మదనమాలయందుఁ బ్రీతిఁ బాయకుమని కేలుకేలంగీలించె; మద్విరహంబున కోర్చుకొనుచుని తన పయింటచేఁగన్నీరుదుడిచె. నామనవిగా మదనమోహనునికిం దెల్పుమని ప్రార్థించె. నా జననీజనకులకు తీరనిదుఃఖంబాయనిసైతినేయనివగచె. ఏమినామాట కుత్తరమియ్యవే యని యూసడించుకొనియె. ఇదియేనా? స్నేహధర్మమనిదూఱె. నన్నుబాముఁబెట్ట నీకిష్టమాయనియడిగె. ఇట్టివారలే ప్రియసఖులు అని విసికికొనియె. నాయందుంగరుణించి తనువుఁదొరంగనియ్యవేయని పాదంబులువట్టుకొనియె. నేనునామదనమాల పరితాపంబుంగాంచి యేమియుంజెప్పలేక కేవలబాష్పాయమాననేత్రనై యంతర్గాఢంబగుశోకవేగంబునడంచుకొనలేక పయింటకొంగున మొగంబుమూసికొని యేడుచుచుంటిఁగాని దానితో నేమియుఁజెప్పఁజాలకయుంటిని. మదనమాలయు నన్నుబహువిధములవేడుకొనుచుండె. ఇట్లుకొంతసేపుజరఁగఁగా నేను మదనమాలతో "ఓ ప్రియసఖి నీవుపరితపించువిధముంగాంచిన నీయభీష్టంబునెరవేఱనియ్యకయుండుట యుక్తంబుగాదనితోఁచెడిని. నీమరణానంతరమొకనిమిషంబైన నేనుజీవించియుండలేను. మనమిరువుర మొక్కటిగాఁ బ్రాణత్యాగంబుఁజేసికొందము. ఇది నీకుసమ్మతమేని నీయభీష్టమునెఱవేర్చుటకు నాకునుసమ్మతమే" అనిన రాజపుత్రియుం గొంచెము కోపగించుకొనుచు ఓసీ నాయభీష్టము సమకూరంపన్నమాట ప్రకారాంతరముగఁ జెప్పితివంతియకాదటే. నేనుశరీరమునుజ్జగించుట యిప్పటికిభావ్యముగుఁగాని మీకిట్టియమంగళంబేలనే? హరిహరీ! మీతో నేనుజెలిమిఁజేసినందుకు మీప్రాణములువోఁగొట్టుటయే నా ఫలంబు? కడుపుచెడంబుట్టినందుకుఁ గన్నవారికిఁగారాగృహప్రాప్తిఁజేసితిని. చెలిమిఁజేసినందుకుం జెలికత్తెలకుఁ బ్రాణపరిత్యాగంబుఁజేయించవలయునా? చాలుంజాలు. మదనమాల నీకుఁ బ్రాణసమానయగుసఖియయ్యు నేనిదాని బాధలుదప్పించుట యుచితము. అనియిట్లు బహుకరుణంబుగఁబల్కుచుండఁగా ననతిదూరంబున నొక సన్యాసి మఱియొకసర్వానవద్యాతిసుందరియగు సుందరీమణినితనవెనువెంటం దీసికొనివచ్చుచుండెను. అదిగాంచిరాజపుత్రి మహావ్యసనాక్రాంతయై యీమదనమాలమరణనిర్యాణంబునకుంగూడ నోచుకొనలేదుగదేయనిచెప్పి "యాయమఁజూచి యేమిదియనియడిగిన నుత్తరమేమి చెప్పంగల" ననికన్నులబాష్పములుదుడుచుకొనుచుండెను. ఆ యమ్మయు నతిశీఘ్రముగసమీపించి మదనమాలా యేమినీకన్నులు బాష్పచ్ఛన్నములైనట్లు తోఁచుచున్నవి; కపోలములయందుఁ గన్నీటిదారలుగారుటవలన మకరికాపత్రంబులు

మాసిపోయినవి; సౌభాగ్యసదనమగు నీమొగంబు విన్నబాటుఁజెందినయది; వెగచుటంజేసి కుచతటంబుకంపంబునొందుచున్న యది; అని యడిగిననాకాంతభయంబుతోఁ ప నేమియులేదనిన నాసన్న్యాసినియు సమీపముననుండువారలనవ్వలికంపి యాయాలయపుఁదలుపులుమూసివేసి నిర్జనంబగునాగుడిసెలయఁజూచివచ్చి మదనమాలనుడగ్గఱి దాని చుబుకంబుంబట్టి యెత్తిముద్దిడి తొడపయింగూరుచుండంబెట్టుకొని కురులుచక్కనొత్తుచునిట్లనియె. ఓ మదనమాలా యేనెవ్వతెనైనదియు నీవెఱుంగవుగదా? తొల్లి నీకు మదనమోహానుని చిత్రపటంబిచ్చిన మందపాలకినిగానాయేను? నీవునన్ను నిరూపించి చూడుమనిన మేమిరువురమును చక్కఁగాఁజూచి లేచి ప్రణామంబుచేసి భగవతియనవధానంబుననైనయపరాధంబు సైరింపుము; నిష్కారణవత్సలత నియ్యెడకు మీరలేతెంచుటంబట్టి మాకుమహాప్రమోదంబయినయది; ఈ మహాదేవియనుగ్రహంబునంజేసి కాదె మీ సన్నిధానంబుమాకయ్యె; మీరలిప్పుడియ్యెడకు విజయముచేయుటకుంగతంబేమి? కల వృత్తాంతంబువినిపించి మమ్ముంగాపాడుము. అని ప్రార్థించిన నాయమయిట్లనియె. ఓ రాజపుత్రి నేనునాతపశ్శక్తిచేత భూతభవిష్యద్వర్తమానంబులు బాగుగనెఱుంగుదును. నేనుసంసారంబుంబరిత్యజించి బాల్యము మొదలుకొని యాకలంబులుభుజించి శరీరధారణంబుసేయుచు వీధులయందుంబడియుండుచింపి పేలికలు ధరించుకొనుచు చంద్రచూడచరణకమలధ్యానానందంబున నన్యంబులుమఱచియుండు హృదయంబుతోఁ దపంబునలుపుచుండి యాపార్వతీకాంతుండు కాంతాసమేతుండై వెలసియుండుశ్రీపర్వతాదిపుణ్యక్షేత్రంబులదర్శింపనెంచి గురుజనానుమతివడసి పెక్కుదేశములుతిరిగి చూచుచు మదనమోహానుని సౌందర్యంబును నీరూపాతిశయంబునుగాంచి మీయిరువురసమాగమంబు రసావహంబై యుండునని యెంచి సంసారపాశబద్ధమానసనై యారాజపుత్రుని యాకారంబుతోనొప్పు చిత్రఫలకంబుఁగానిపించి నీకుఁదదనురాగంబుంగల్పించి మీఁద నీకుంగలుగు నర్థంబులు చింతించి యీకాంపిల్యనగరంబునం జేరి యీరాజచంద్రుని వశగతునింజేసికొని యీయూరనుండువారికి నాపద్బంధువువిధంబునను గురుజనమురీతిని పరమమిత్రురాలివలెను ప్రవర్తించుచున్నదానను. ఈపౌరులు నన్నడుగక యేపనులైనఁజేయఁజాలరు. గురుభక్తినాయెడలవారు చేయుచున్నారు. అదియట్లుండ నీకాంపిల్యనగరాధిపతి జయవర్మయును నాకుశిష్యప్రాయుండై తననగరునందు జరగంగల సమస్తకార్యములు నాయనుమతిలేక చేయఁగూడదని యుత్తర్వుచేసియున్నవాఁడు. ఇచ్చట నామాటకుంబ్రతిగా నెవ్వరును పడవరు. నీకీసమయంబున ఆనుకూల్యంబు సేయుటకే యేనునీనగరంబున వాసముచేయుచు వీరినివశగతులుఁగఁ జేసికొనియున్నదానను. ఇప్పుడీకాంపిల్యనగరాధిపతియగుజయవర్మ నిన్నుం బరిణయంబుచేసికొనం గోరి మౌహూర్తికులవలన నీరాత్రి మూడుజాములకు మంచిలగ్నంబున్నదనినిశ్చయించి

దేవతాసన్నిధానమున నుపవసించియుండు పెండ్లికూఁతు బ్రాహ్మణముత్తైదువు లగ్ని సన్నిధికిందోడితెచ్చుట యీరాజకులాచారంబుగాన నట్లువారలచేఁజేయింప నన్నుం బ్రార్థించి యిచ్చటికంపియున్నవాఁడు. ముత్తైదువులను ఇంకొకగడియ కిచ్చటికి రాఁబోయెదరు. అగ్నిసన్నిధికిం గొనిపోఁబడినయనంతరము నీవుజయవర్మకు భార్య వగుటతప్పదు. ఇప్పు డిందుకొకయుక్తిచేసెద వినుము. ఇదిగో యీకాంతం జూచితివే? ఇది నీ జనకుండగుశూరబాహువు మిగులఁబ్రీతితో వివాహంబుచేసికొనిన యాతనిమాతులునితనూజ యగుకలావతికిఁ జనియించి యతిగారాబముగాఁ బెరుఁగుచువచ్చిన మోహనవతి. ఇదియాకారముచేతను రూపముచేతను వయస్సుచేతను కలాకుశలత్వంబుచేతను నీకుసమానయైయున్నది. విశేషపరిచయముగలవారలుగాని మీయిరువురకు భేదంబుగని పట్టఁజాలరు. అనినమదనమాలయులేచి యత్యాదరంబుతో మోహనవతి నాలింగనంబుం జేసికొని యాదలమూర్కొని ఓచిన్నిచెలియలా యెన్నిదినములకునిన్నుగాంచితిని. అని యానందబాష్పంబుల నామోహనవతియాదలఁ దడపుచు మందపాలకింగాంచి యోభగవతీ యీచిన్నది యిక్కడకెట్లువచ్చెనో యెఱింగింపుమని వేడికొనగా నాయమయిట్లనియె. ఈచిన్నదిమాత్రమేకాదు! నీప్రాణనాయకుండు మదనమోహనుండునువచ్చియున్నవాఁడు. వీరిరాకకుంగారణంబు వివరింతువినుము. నీవుపంపించినచిలుకలు మదనమోహనునినగరంబునకుంజని యచ్చట నతండులేమి ననేకవనంబులవెదకుచు నొకచోటంగనిపట్టి స్మరసందేశంబుం జెప్పిన నతఁడును మంత్రికుమారునికిం దనదూరదేశప్రయాణంబుసూచింప నాచిలుకలనొకింతసేపు నిలిచియుండంబనిచి తానుముందర బయలువెడలి ధరావంతంబుఁజేరెను. అది నష్టభర్త్రియగునంగనవిధంబుననుండుట తన మనంబునకురాఁగాఁ గొందఱువలన నీజనకునికి కాంపిల్యనగరాధిపతిచేనైన కారాగృహప్రాప్తియు జయవర్మనిన్నుఁ దనయంతఃపురకాంతఁగాఁ జేసికొనుటయువిని దుఃఖాకులుండై చేయునదిలేక యాయూరిబయిటిదేవాలయంబులోఁబరుండి. కేవలముచింతాక్రాంతుండైయుండఁగా మధురిక యనునీ చెలికత్తెలలోనొకతె యాదృచ్ఛికంబుగ నచ్చటకేగియాతనింగాంచి వృత్తంబువిచారించి తెలిసికొనియిట్లనియె. ఓరాజకుమారుఁడా యేనుమదనమాలకుం బ్రియసఖిని. నాపేరుమధురిక. ఆమదనమాల నున్నట్టుండి కాంపిల్యాధిపతిపట్టుకొనిపోఁగా నారాజపుత్రిక తనప్రాణపదమగునొక చిత్రపటంబును తద్గృహాంతరంబున నునిచియుండుటంజేసి తీసికొనిపోవనువుపడకపోయెను. ఈపటంబుంగానకయుండెనేని యారాజపుత్రిక యాహారంబుపైఁగూడ ఆశమానును. దీనినెవ్విధినైన నాకన్నియయొద్దకుంజేర్చుట ప్రియసఖినైననాకుముఖ్యకర్తవ్యంబు. ఆకాకన్నియ కనుంగుంజెలియలు మోహనవతియనుకన్యక తనజననీజనకులఁ బట్టుకొనునట్టి జయవర్మచేతికింజిక్కక యొకరహస్యప్రదేశమున డాగియుండి దిక్కులేక

యిప్పుడు పరితపించుచున్నయది. శూరబాహుండు రాజగృహంబును పెరరాజభటులాక్రమించుకొనియుండుటం జేసి యామోహనవతి ప్రచ్ఛన్న వేషయై తిరుగుచున్నయది. కాంపిల్యనగరమునకేరి నేని యెవ్విధమననైనఁ దనయక్కదగ్గఱకేగి సుఖపడును. ఆర్తసంరక్షణంబు రాజకుమారులకుం గర్తవ్యంబుగాన నిందుకునీవొడంబడవలయునని యనేకవిధముల వేడికొనెను, అప్పుడా రాజకుమారుండు దానిం గాంచి యోమధురికా యిప్పుడా మోహనవతి యెక్కడనున్నది. ఇక్కడకుం బిలుచుకొనిరానువుపడునా యని యడిగిన నామధురిక యిదె పిలుచుకొనివత్తునని చెప్పి మాసినచీరె ధరించి యొకభిక్షుకి చందంబుననుండు కన్నియను బిలుచుకొనివచ్చి రాజకుమారునికిం జూపి యోయయ్యా యిదియె మోహనవతి; అన్యులెఱుంగుదురేమోయని యీవేషంబుతోఁ దిరుగుచున్నయది యని యవకుంఠనంబు దీసి చూపిన నతఁడు సౌభాగ్యాధిదేవతవలె నుండు నాకన్నియం గాంచి దానిరూపరేఖాతిశయంబుల కచ్చెరువందుచు నిట్టిశుభలక్షణంబులమరియుండు నీకన్నియకుంగూడ యీ వ్రాఁత వ్రాసియున్నవాఁడుగదా విధాతయని తలయూఁచి మధురికా నీవు వేడికొనినవిధంబుగ మిమ్మిరువురను గాంపిల్యనగరంబుం జేర్చెదనని చెప్పి యానాఁడు మధ్యాహ్నమంతయు నాగుడిలో వసియించియుండి సూర్యుండస్తమింపఁగా నాయిరువురం దీసికొని నడుమ నడుమ నరణ్యంబులో నాహారనిద్రాదులు దీర్చుకొనుచుఁ గొన్ని దినములకు ముందె యీనగరమునకుం జేరెను. నూతనచిత్రపటంబుం జేతఁబట్టుకొని యా మధురిక యంగడివీధిలోనుండఁగా రాజభటులు నాయొద్దకుం గొనితెచ్చిరి. ఆమధురిక వలన రాజకుమారుని వృత్తాంతంబు విని యితరులకుఁ దెలియకుండ నతని నాపర్ణశాలయందు యునిచి యీ మోహనవతినిఁ దగువిధంబులఁ గాపాడుచుంటిని. ఈమోహనవతిసంప్రాప్తికై యిన్నిదినములు రాజుకు వివాహంబు జరుగనీయక యభ్యంతరము చేయుచుంటిని. ఇదియుఁ బట్టమహిషీపదంబునకుం దగినయది గాన నీజయవర్మను వివాహము చేసికొనందగును. అతండు మీయిరువుర భేదంబుఁ దెలిసికొనంజాలఁడు. ఇప్పుడు చేటి వేషంబు ధరియింపం జేసి తీసికొనివచ్చియున్న దీనికి భవదీయాలంకారంబు ధరింపం జేసి వివాహవేదిక కడ కంపవలయు. ఈచేటివేషంబు ధరియించి నీవీమధురికతోఁ గూడ మదనమోహనుండు వసియించు నాపర్ణశాలకేగి యాతనితోఁ గూడ నీరాత్రి యీ పాంచాల దేశంబు దాటిపోవలయు. అని చెప్పఁగా మదనమాల "భగవతీ మందపాలకి యీరహస్యంబు భేదింపంబడదేని నాచెలియలికి ననేకకష్టంబులు సంప్రాప్తంబులగు నేయని నా మనంబు సంతపించుచున్నయది." అని యడుగఁగా నాయమ నేనీ విషయంబులఁ జక్క పెట్టంగలను వెఱరంబనీవు పొమ్ము అనఁగా నేను నామందపాలకి సాహసంబునకును మంత్రాలోచనంబునకు నచ్చెరువందుచుం దదాజ్ఞచేత మోహనవతికిఁ బెండ్లికూఁతురివేషంబును మదనమాలకుం జేటివేషంబును నలంకరించి యాకపటచేటికను వెంటబెట్టుకొని యా

దేవాలయంబుం దాటితిని. మధురికయు మాకెదురుపడి యాభగవతి పర్ణశాలకుం బిలుచు కొనిపోయె. వివాహకార్యంబులకై యనేకదాసీజనులా మందపాలకియుండు చోటికిం బోకరాకలు సేయుచుండుటం గలదు గాన మేము మువ్వురము నచ్చటికేగుట సందేహాస్పదంబుగాకయుండుటచే రక్షకభటులు మమ్ము నడ్డగించుటకుం బ్రవర్తించరైరి. పర్ణశాల సమీపమునకుం బోవుచుండఁగాఁ దనచేతనున్న చిత్రపటంబు మధురిక మదనమాల చేతి కందిచ్చిన నారాజపుత్త్రి దానిం దీసికొని యో ప్రియసఖి యీపటంబు నాకుం బ్రాణపదంబని తెలిసికొని బహుదూరప్రయాణాయాసంబునకు వెఱవక యిది తెచ్చి నాకిచ్చిన నీకు నేనేమియుపకారంబు సేయఁజాలుదును; నాయెడల మీకుంగల ప్రేమాతిశయం బిట్లు మిమ్ములయించుచున్నయది. నీవు నాప్రాణములకంటెం బ్రియురాలవు" అని యగ్గించుచు నాకుటీరంబునం బ్రవేశించియుందు గంధర్వతుల్యుండై యుండు రాజకుమారునింగాంచి భయసంభ్రమంబులతో వెనుకకొదిగి నిలిచి నన్నుం జూచి రహస్యంబుగ నో మకరికా మనము స్త్రీస్వభావసులభమగు నజ్ఞానముచేతఁ గార్యాకార్యములు విచారింపక ప్రవర్తించితిమిగదే? ఈయతిగంభీరుఁడును మహానుభావప్రకృతియు నగుపురుషసత్తముండెక్కడ? మనమెక్కడ? ఈతనిదాస్యమునకుం గూడ నేను తగనే? మనమా? యీతని నిచ్చటకు రప్పించెడువారము. మహోదారస్వభావము కలవారగు నృపకుమారులు శరణార్థులను దనరు సమస్తవిధములఁ బోషించుచు వారికభీష్టసిద్ధిఁ జేయు ప్రకృతిగలవారుగాన నీగుణహీననగు నావాక్యమాదరించి వచ్చియున్నవాఁడు. అని చెప్పఁగా నేను నారాజకుమారునియంతికంబున కరిగి వినయముగఁ జేయి మోడ్చి యో కుమారకా నాప్రియసఖి మదనమాల సహజప్రేమపరవశహృదయయై విన్నవించుచున్నయది! బహుదూరంబుగ నొకదేశమునుండి మఱియొకదేశమునకు మిమ్ము రప్పించి మీయతిసుకుమారమగు దేహమునకు పరిశ్రమంబుఁ గలుగంజేసితి; ఈయపరాధంబు క్షమియింపందగును. ఇదియునుంగాక భవదాగమనంబునకు సంతసించి నాజనకుఁడును సహోదరులును మహోత్సవంబు నడుపుచు నెదుర్కొని నగరునకుం దోడి తెచ్చునట్లు లేకపోయెగదా యని తనహృదయంబునం బరితపించుచున్నయది. అని సఖి చెప్పఁగా నామహానుభావప్రకృతియగు కుమారుండు పావనవాక్యోపన్యాసంబుల మానసపంకంబుం గడిగివేయునట్లు నాతో నిట్లనియె. ఓసీ మీరాజకూతురు మమ్మింతటి ప్రేమచేఁ బిలిపించుట వలననైన సంతోషము దూరదేశగమనాయాసంబుం గణింపనియ్యదు. మీరలిపుడు పరిపూర్ణానురాగముచేత నాయెడ కేతెంచి నన్ను విచారించుటవలన శూరబాహువు నన్నెదుర్కొననంత సంతసము గలిగె. ఇప్పుడిచ్చోట నేతత్ప్రసంగంబుల ప్రొద్దుజరిగిన నేమేమిసంకటములు ఘటిల్లించునో యెఱుంగము. తక్షణంబ బయలువెడలి యీపాంచాల దేశమును దాటిపోవలయును. మధురిక మందపాలకి యాజ్ఞాప్రతీక్షురాలై యచ్చ

టనయుండవలయు. భగవతి యింతకుముందసర్వాయత్తము చేసియుంచియున్నయుత్తమాశ్వంబుపై నీవును మీరాజకూఁతురు నారోహించి యీవనమునకుం జేరువనయుండు నరణ్యంబునం బ్రవేశించి క్రమక్రమంబుగ నీదేశము దాటవలయునని చెప్పఁగా నేను నల్లకానిమ్మని యాకుమారుండు చూపినయశ్వంబుపై మదనమాలతోఁ గూడ నారోహించి యాతనిగుఱ్ఱంబుతో వెనువెంట నేయచ్చటి చెట్లసందున నితరులకుఁ దెలియకుండ మెల్లమెల్లనఁజని యడవిలోఁ బ్రవేశించితిని. ఇట్లు రాజకుమారుండును మేమును బ్రవేశించి గుఱ్ఱంబులనతిజవంబునం బరుగులెత్తించిన మరునాఁడుదయమునకుఁ బాంచాలదేశంబుఁ దాటి యాయశ్వవరంబులు వాయువేగంబునం జనిచని యొకచోట సింహశార్దూలఖడ్గ గవయ శరభాది క్రూరమృగనిబిడంబయి యనేకవిధములగు సాలతాలకపిత్థాశ్వత్థపిచుమందచందనతిందుక ఖర్జూరవేణునింబకదంబ ప్రముఖములగు వృక్షములు క్రిక్కిరిసి యెడతెఱపిలేక సూర్యకిరణ ప్రసరణంబునకైన నవకాశంబియ్యనియతిభయంకర మగు నొకగహనంబునం బ్రవేశించెను. రాజపుత్రుండును మాతో తొల్లితానుమధురికను మోహనవతినిం బిలుచుకొని ధరావంకంబునుండి కదలి చక్కనిమార్గమునం జనక యీగహనంబునం బ్రవేశించి దీనిగుండ కాంపిల్యనగరమునకుం జేరితిని. అనిచెప్పుచుం బూర్వపరిచితములగు[illegible]చోటులఁజూపుచు మాత్రోవకడ్డంబై పైకుఱికి మమ్ము హింసింపంబోవు శార్దూలాదిమృగంబుల నతిచాతుర్యంబునం జంపి భయంబుడుపుచు; మఱియు రాజపుత్రు లేయాస్థలంబుల నీయామృగంబుల నీయావిధంబుగ వేఁటాడుదురని యాప్రకారంబభివర్ణించి చెప్పుచు; మాకుమార్గప్రదర్శకుండై ముందుఁబోవుచుండెను. సూర్యుండునాకాశమధ్యంబుం జేరె; భూమియు నడుగిడనీయకలలాటతపంబులై యాతపంబులు బిట్టుడికెను; మృగకులంబులు మందలుమందలుగఁ జేరుకొని చెట్లక్రిందం బరుండి నెమరుపెట్టుటకుపక్రమించె. ఎండమావులు పథికులకు జలభ్రాంతిఁ గల్పించియలయింపసాగె. పక్షికులంబులు చెట్లనీడలకుం జేరె. అట్టికఠోరాతపంబున కశ్వంబులు పరిశ్రాంతినొంది నడవలేకచిక్కిన మేము నత్యంతతృషార్తులమయి జలకాంక్షచే నెక్కడనైన జలాశయంబుండుదనుక మెల్లగ నేఁగవలయునని ప్రయత్నపడుచుఁ బ్రతిచెట్టుక్రిందను బ్రతిపొదరింటను నిలువఁబడుచు నతిప్రయాసంబుతో నరుగుచుంటిమి. అప్పుడు నల్లనిశరీరంబులును పల్ల[illegible]లును కౌపీనంబులును మిడిగ్రుడ్లును దడవిండ్లును గలవారు కొందఱు బోయలు మా దారి కడ్డంబువచ్చి యిటునటుం దిరుగుచుండిరి. రాజకుమారుండు వారిం గాంచి యో చెంచులారా యిక్కడకు నీటిపట్టు లెంతదూరంబుననున్నవియని యడిగిన వారును [illegible]వమునకువచ్చి యోసామి మీరు విశేషముగ దప్పిగొనియున్నారని తోఁచుచున్నది. [illegible] వనేతలు ఎడారిత్రోవలోఁ జలువపందిరులుంచి పథికులకు శీతోదకంబు [illegible]ంబులును శుంఠీ జంబీరరసాదియుక్తంబగు తక్రంబును చందనంబును

తాళవ్రతంబులు నోసంగి మహాపుణ్యఫలంబులం బడయుచున్న వారు. అట్లుండ మేము మీకు నీటి పట్టులైన జూపలేమా? మీ యనుగ్రహంబుం బడయనియ్యకొనమా? మీరలింతటి గంబోదురేని యాచోటులుగనిపట్టి బహుకాలంబు సెల్లు. ఈయూడు వారు ఎండకోర్వక విశేషంబుగం బరితపించెదరు. ఈయశ్వంబులును శ్రాంతంబులై యున్నవి. గాన కొంచెము దవ్వులనున్న జలాశయంబు వఱకు నడవలేవు. ఈగుఱ్ఱంబులను ఈకాంతలను ఇక్కడ చెట్లక్రింద నిలిపి పాదచారివై నీవు వత్తువేని యొకింత సేపటికి జలాశయంబుం జేరి దప్పిందీర్చుకొని నీరంబులం గొనిరావచ్చును. అని చెప్పంగా రాజకుమారుండును “ఓ బోయలారా యిట్టి మహారణ్యంబున నాఁడువారి నొంటిగ సడలి బోఁగూడదే” యని యనంగా వారలు సామీ యిట మేము వసియించియుండుఁదావు; మంచెఱుకలేక యీఁగయైన నిందుం జొరలేదు; భయపడక మీరు మాలోఁ గొందఱతోఁ గూడ చెఱువున్నచోద్దకుం బొండు. కొందఱము వీరికి మీరు వచ్చునంతవఱకుఁ గావలియుండెదము. లోకమునకుం బరోపకారమునకుంగాని యీకాయము దోషనికాయంబు కాదా యని పల్కిన నతఁడు వారిపల్కులకు సంతసించి మమ్మునడిగి, గుఱ్ఱంబులను మమ్ము నక్కడనునిచి యాబోయలలోఁ గొందఱం బిలుచుకొని యాయరణ్యమధ్యంబున నొకత్రోవం జనియె. మేము తృష్ణార్తలమగుటం జేసి మతిభ్రంశంబుం జెంది యాతని నొంటరిగం బోవ ననుమతించితిమి యంతయుం గాని వేరు కాదు. విధి విపాకంబు త్వరచేయంగా నెట్టి దిట్టలకయిన బుద్ధిపెడతలం బట్టును గాదె? అట్లు రాజకుమారుండరిగిన యనంతరము మేమువ్వల్లని యొకవృక్షక్రిందం గూరుచుంటిమి. ఒకింత సేపయ్యెను. మఱియును నొకబోయ యచ్చటికి వచ్చి మాకుం గావలియున్న వారినడిగి మావృత్తాంతం బెఱింగి కటకటా జలంబునకంతదూరంబు చననేల? సమీపమున నయున్నవే యని మమ్ముం దోడ్కొనిపోయి సమీపస్థలంబునన జలంబులు గానిపించె. మేమిరువురము నాజలంబులు ద్రావి యీగుఱ్ఱంబులకు దప్పికందీర్చి తొల్లిటిస్థలంబునం గూరుచుంటిమి. రాజకుమారునితోఁ బోయియున్న బోయలం గొందఱు బిట్టువాపోవుచు మాయొద్దకు వచ్చి మాపాదంబుల బయింబడి బాష్పజలం భూమిం దడుపుచుం బరితపింప మేము నుదిగులుపడి యోబోయలారా రాజకుమారుఁ డెక్కడనున్నాఁడు; ఆతని విడిచి మీరు పరువిడి వచ్చుటకుం గారణ మేమి? మీరలిట్లు దుఃఖించుట వలన మాహృదయంబులు ఆతని విషయంబున; ననేకానిష్టంబులు చింతించుచున్నయవి; అని యడిగితిమి. వారు ఓయమ్మలారా మేము చెరువుత్రోవం బట్టిపోవుచుండఁగా మామార్గమున నొకసింగం బెదురుగా వచ్చెను. ముందరుగుచున్న రాజకుమారుండు మేము వలదు వలదని చెప్పుచుండఁగా దానినదలించెను. అదియుం క్షుధాతురంబై యున్నదిగాన నతని యపరింపవశం గనలి మొగంబు దెఱచుకొని నటలు నిక్కించుకొని యత్యాగ్రహంబున నెగిరి ముందటికాళ్ల గోళ్ల వ్రాద

యంబున గ్రుచ్చుకొనునట్లు క్రూరప్రహారంబునలిపిన మన రాజు భూమిపయింబడియె పడునంతలో నామృగరాజంబు నాతనిశరీరమున ననేకవ్రణములు గలుగునట్లు బహు ప్రకారంబుల మోదుచుండ మేమందఱమునుజేరి యార్భాటంబులు కొన్ని సలుపఁగా విడిచిపోయెను. రాజకుమారుండు పూర్వమె తృషార్తుండై యుంకటచేతను సింహనఖర ప్రహారంబుచేతను సొమ్మవోయి యిలపయింబడియె. మేమెంత బిలిచినం బలుకక పొర లాడుచున్నవాఁడు. శీఘ్రముగఁ బ్రాణములు వదలిపెట్టుననితోఁచి మీకీవృత్తాంతము దెలుపవచ్చితిమి. ప్రాణములుండఁగా బంధుజనంబులు చూచి కన్నీళ్లుపెట్టుకొని మాట లాడలేని యది జీవముండువరకు మనశ్శల్యంబయి బాధించుచుండునని పెద్దలు వచింప దురుకాద? యనిచెప్పఁగా మేమును పిడుగువడ్డట్లు వినబడిన యామాటకు మూర్ఛ వోయి యొడలు దెలిసి లేచి విలపించుచు నోయయ్యా రాజకుమారుఁడా మమ్మునిట్లు నట్టడివినిడించిపోవుట న్యాయమే నాయని వాపోవుచు మాకై నీకిట్టి యాపద సంభవిం చెగదాయని ప్రలపించుచు నచ్చటనుండలేక యోయయ్యలారా ఆమహాభాగుఁడు పడియుండుచోటికి మమ్ముంగొనిపొండు ; ఈయనాథలయందుఁ గనికరముంచుఁడు ; అని వేఁడికొనఁగావారును అట్లనే కానిండు. మావెంట రెండు. మీకు ఋణానుబంధం బున్నఁ బ్రాణంబుతోనుండఁగా నాతనింజూడఁగలరు. అందుకై కదా మేమతిత్వరితగ తింబరువిడివచ్చితిమి; అనఁగా మేమును శోకవేగంబు సహింపంజాలక యాయుధంబు లను గుఱ్ఱంబులను మఱచి వారివెంటసంటి భూమిపైఁబడుచు లేచుచుం బోవుచుంటిమి. కొంతదూరంబరుగునంతకు మేము ఏయేచోటులు దాటితిమో యేయేగుట్టలు మెట్టితిమొ ఏయేచెట్లుచుట్టితిమొ ఏయేమిట్టలనరిగితిమొ భూమిపైనుంటిమొ ఆకసంబున కెగరితిమొ ఏవిషయంబు నెఱుంగక కేవలము రాజపుత్త్రాపహృతమానసల మై బహుదూరం బరిగి తిమి. సూర్యుండస్తమించె. అప్పటికిని రాజపుత్త్రునింగానక యాబోయలతో యోరీ మారాజకుమారుఁడేడీ? ఒకవేళ ముందుపోయినతోవ తప్పిపోయెదరో? ఇంత వఱకాతండు జీవించి యుండునా యని యడిగిన వారును మమ్ముంగాంచినవ్వి మారా జకుమారుండిచ్చటికి సమీపముననుండు బోయపల్లె యందున్నవాఁడు ; తోవతప్పక యెపిలుచుకొని పోవుచున్నారము రండు. ఈరాజపుత్త్రిక వేగిరంబ తనదగ్గరకురాకిచో మదనబాణంబులచేతఁ బ్రాణంబులు పరిత్యజించును. అతివేగంబునం బోవుద మేని మేలుగలుగు అనిచెప్పిరి. అప్పుడు వారిమాటలకు సంశయించుచు మేము నిలువఁ బడి మనలవీరు వంచించి యింతదూరంబు గొనితెచ్చిరి ; వీరలచేతం దగులుకొంటిమి. ఇంకేమి సేయనగునని దిగులుపడుచుఁ గాళ్లుతడఁబడ హృదయంబు తటతటనదరవద నంబులు శుష్కంబులై దేహంబులు పడపడవడంక నొండొరుల మొగంబులు గాంచు కొనుచుంటిమి. అప్పుడు ఆబోయలు ఓబాలామణులారా మీరు మాసంగీతంబునకు

హృదయంబు గరఁగివచ్చి మృగంబులు వలలందగులుకొనురీతి మా నయవంచకంబులగు వచనంబులకేమరి మాచేతం జిక్కుకొంటిరి. ఇఁకదప్పించుకొన మీకుఁదరంబుగాదు. ఇంతకుం గొన్ని దినములకు ముందు ఆ రాజకుమారునితో వచ్చిన యీకన్నియంగాంచి మాయధిపతి మోహించి మమ్ముంబిలిచి యెట్టికపటోపాయంబుననైని నాతనివంచించి యామించుఁబోఁడిని నామంచంబునొద్దకుం గొనిరావలయుం; రాజకుమారుండు మహాపరాక్రమశాలిగాన నతనితోఁబోరాడి మీరుగాని మీతోఁగూడిన నేనుగాని జయించలేము; తుదకు ఆయాఁడువారుగూడ క్షత్రియకాంతలుగాన ధనుర్విద్యాభ్యాసంబునం గడిదేరినవారై యుందురు. వారియొద్దనైన నాయుధంబులుండఁగా మీరుపోఁగూడదు. వారలతో రాజపుత్రు నెడవాపి వంచనమెయి నాకాంతల నిరాయుధులం జేసి పట్టుకొనితెచ్చునది అనిమాకాజ్ఞఁజేసియున్నవాఁడుగాన మేమిన్నివిధముల మిమ్ము వంచించికొని తెచ్చియున్నారము. ఇదిగో యెదురనుండునది మారాజు వసియించు బోయపల్లెయని చెప్పఁగా విని మేము మనంబుల ఖేదంబు నొందుచు, శ్లో॥ అన్యథా చింతితంకార్యం దైవమన్యత్రచింతయేత్॥ అన్నలోకోక్తి యప్రయోజకంబు గాదు. కాంపిల్యాధిపతికిఁ బట్టమహిషియై యుండుటకు సమ్మతించని యీమదనమాలకుందుదకుబోయల పాలంబడి కాయంబుచెడుపుకొన వలసినట్లయ్యెఁగా ఆహా ఏమిదైవచిత్రము! అఘటితఘటనా సమర్థుఁడగు విధికిందుష్కరంబును గలదే? శూరబాహుపునకుం గూఁతురై పుట్టుటయెక్కడ! బోయవానింజెట్టపట్టుట యెక్కడ! కటకటా ఏమి యీభాగ్యవైపరీత్యంబు! అనివగచుచుం జేయునదిలేక యూరకుంటిమి. ఇట్లు చింతించుచునుండు మమ్ముంగాంచి యాబోయలు ఓకాంతలార యిఁక వగచియుపయోగము లేదు. వంటింటిలోఁ బ్రవేశించిన కుందేళ్లవలెనైతిరి. మారాజు దీనిపై మక్కువచేతఁ బ్రబలతరముగ నస్వస్థశరీరుండైయున్నవాఁడు. దైవము మాపాలనుండి మిమ్మును మాకులభ్యలగునట్లొనరించి మా ప్రాణంబులు నిలిపినదయ్యెను. వేగిరంబ రండు నేను వలచియుండు కాంతామణింగొనిరాక మీరు మీ మీకాంతలం గాంచితిరేని కృతాంతుని మొగంబును గాంచఁగలరు. అని మాయేలిక యతికఠినంబుగ నాజ్ఞచేసి యుండుటంబట్టి మేము గృహంబులువదలి యన్నాదులుమాని పరిభ్రమించుచున్నారము. మాపెండ్లాల మొగంబులు చూడ మనంబుసంభ్రమించుచున్నయది. మిమ్మతనిచేతికొప్పగించి యాతండిచ్చుపసదనంబులుగైకొని మాయిండ్లకేగెదము. అనిచెప్పుచు మమ్ముబహునిర్బంధ పూర్వకముగఁ గొనిపోయిరి. మేమునుచని శబరబాలకనిహత నానావిధశకుంతతతిపోత్రికసిరామయతోరణ ఘోరగృహద్వారంబును, క్రూరసారమేయమాత్రపరిజనకిరాతనివహానిబిడంబును, నానామృగనికాయ మృతకళేబరదుర్గంధంబు నగుబోయపల్లియం బ్రవేశించితిమి. మాతో నరుగుదెంచుచున్న చెంచులు

మమ్ము నొక గుడిసె యొద్దకుం గొనిపోయి వాకిట నిలిపి యందులోనికిం బ్రవేశించి యొక
ముసలివానిం గొని తెచ్చిరి. వాఁడు మమ్ముం గాంచి మించిన యాశ్చర్యంబునం దన పెం
డ్లముకు బిలిచికొని వచ్చి కూరుచుండి యోసీ వీరిని గాంచితివే? ఇట్టి యతిసుకుమారు
లగు మనుష్యులు కూడ నున్నారుగదా. ఈ కాంత యే సుందరమునియో మనవాఁడు రాజ
కన్యక రాజకన్యక యని తలంచుకొనుచున్నాఁడు; వీరికి దేహమున నేమైన బలమున్నదా?
మనవలె నడవులయందు దూఁటి యెగిచి యెగిచి తతిమి పిట్టలను బట్టుకొనఁగలరా? ఏ
మేమొ బెదరి బెదరి చూచుచున్నారు; ఇసిరో ఈ నాలిలేని బాలలు మనకేలా? కొన్ని
దినములనుండి వాని మాటలు విని వీరున తికట్టి తోవలు కొట్టి ధనము సంపాదించుటలు
మాని, మృగంబులం బొరిగొని మాంసంబులు గడించుటలు వదలి, వేటకుక్కలం గొని
వరాహాదులం జంపున పులభ్యసించుట విడిచి, వలలొడ్డి పులుగులం బట్టి కట్టి తెచ్చుటం
బరిహరించి యీ పనికిమాలిన పనులకుం గడంగిరి. బళాబళా బాగుబాగు! ఓసీ ముసలీ
మనబిడ్డం డీపిండిబొమ్మలవలె నుండు కొమ్మలం గాంచెనేని మమ్మరంబగు మన్మథవేద
నచే నిమ్ములు వదలి దిమ్మవట్టి వానివిధమున వీరితో దిరుగుచుండు నంతియ కాని నెమ్మ
దితో దాఁబాడవలసిన పనులు చూడఁడు. మృగహింసకుం బోక వలలొడ్డి పులుగులు
పట్టుకొనం జనక కన్నములు పెట్టి ద్రవ్యంబులు దొంగిలించుట కలుగక కేవలము వీరి
తోనే కాలంబు గడపుచుండు. అట్లయ్యోనేని మనకులధర్మంబు చెడును. ఎన్ని విధములఁ
నైన వానికీ కాంతల నందకుండం జేయుట మంచిది. ఎవ్విధముగ నీకార్యంబు సమకూర్ప
వలయు. అని పల్కెను. ఇంతలోన నొక బోయ యచ్చటికి వచ్చిన నా ముసలిబోయ
వాఁడు నాబిడ్డని సేమంబుఁ జెల్పుము; పోయిన కార్యం బే విధముగ ముగిసెను? అని
యడుగఁగా నాకిరాతుండు సామీ మీకొడుకును మేమును బ్రయత్నించిన పని చెడి
పోవుట కూడఁగలదా? మీ యానతిఁ గైకొని యిల్లు విడిచి బయలుదేరి యీ కొండగవిలో
నుండు చండికాదేవళంబునకుం జని మేమందఱము నేలం బడి మ్రొక్కి యో తల్లీ యీసారి
మాకు గొప్ప ధనసంచయము దొరికెనేని యప్పుడె నీకు మంచి మానిసిని బలియిచ్చెదమని
వేడికొని బహుదూరం బరిగితిమి. ఆ తల్లి వరంబెట్టిదో తెల్పలేము. మేము యీ హిమవం
తంబు దగ్గఱ నుండు నొక రాజధానిని గొల్లగొట్టి యెన్నరాని ధనంబులును వస్త్రంబులును
భూషలును దొంగలించుకొని నిరుపద్రవంబుగా దాగియున్నారము. రహస్యముగ మీకీ
వృత్తాంతంబుం దెల్ప నన్ను తమకుమారుండంపినవాఁడు. అనఁగా నావగ్గు బోయ బహు
సంతోషపడుచు మన కింత మేలు చేసిన యాతల్లికిం బ్రార్థన చెల్లించుటకు జాగుసేయఁ
గూడదు. అది నెరవేర్చనంగాని మనబిడ్డఁడు రాజోపద్రవము లేక మనయుండుచో
[illegible] కాదు ఇప్పుడ దేవతాబలి నిర్వర్తింపంబడవలయు, జాగుసేయక యీ యిరు
[illegible] నుండెడి దానిం బట్టి తీసికొనిపోయి యీ కొండలరాయని

పట్టికి బలిపెట్టుఁడు. మఱియొకదానిఁ దఱిమఁగొట్టుఁడు. అనియుత్తర్వు చేసెను.
అంతట నేను వానిమాటలువిని మదనమాలకుఁ బ్రాణములుపోవునట్లు సంభవించిన
కట్టెండిసేగికి ననేకవిధముల వగచుచుండ నన్నువదలి యాకిరాతులు మదనమాలంబట్టు
కొని యాకొండగవియొద్దకుం గొనిపోయిరి; నేనును దానివెనువెంటం బెనురోదనం
బుసేయుచు నురంబుమోదుకొనుచు భూమిపయింబడుచు లేచుచు వాపోవుచు నచ్చ
టికింబోతిని. ప్రళయకాలంబునం బదునాలుగులోకంబులు నములందెఱచి కొన్న
యమునినోటి దంష్ట్రిలవలె నుండు పెద్దకత్తులుగొని యిరువురి కిరాతులు మదనమాలను
దత్సమీపముననుండు మడుగులో ముంచియెత్తి నన్నుంగాంచి యొకపలుకైనం బలుక
నియ్యక నన్నింతకుపైన రాకూడదని నిరోధించి యాగుహాలో నుండు నాలయములో
నికిం గొనిపోయిరి. మనరాజపుత్రికిం గలిగిన యీవిధివైపరీత్యంబుం దలంచుకొని
యప్పుడు మూర్ఛపోయి భూమిపయింబడితి. ఇప్పుడు నీవచనంబులచేత దేహంబుం
దెలిసికొంటిని, ఓచతురికా వింటివషే! మనమదనమాలగతి! ఏమయ్యెనో? ఆ సుకు
మారాంగికిం గలిగినయతికఠినపు మరణముంజూప నన్ను దేవుఁడుదానితో వెంటబెట్టు
కొనివచ్చెను వింటివషే! అనియిట్లామకరిక నాకుందెల్పిన నేను మదనమాల ప్రాణంబుల
యందు నిరాశనయ్యెఁ దొల్లి జ్యోతిష్కులు ఇది మహామండలేశ్వరునింబెట్టపట్టి యఖి
లభూమండలంబు నేలుచుఁ బతికిఁ బ్రాణసమానురాలై యనేకవత్సరంబులు సుఖించు
చుండును, అని చెప్పియున్నవారు గాన నొకించుక ప్రత్యాశతో నా మకరికం గాంచి
యో ప్రియసఖి ఇఁక మనము చింతించుచుం జేయునదేమున్నయది. ఇచ్చోటనుండు
టవలన నుపయోగములేదు. మెల్ల మెల్లగఁబోయి కాంపిల్యనగరముంజేరి మోహనవతి
నైనఁజూచుచుఁ గాలముఁగడపుచుందము పోదము రా అనిచెప్పితిని. అందుకామకరిక
సమ్మతించి అచ్చోటువాసికదలి క్రమక్రమంబుగ నాచూపునట్టి మార్గమునవచ్చుచు
కాయలును పండ్లను జలంబులు నాహారంబుగాఁ గొన్నిదినములకు కాంపిల్యనగర సమీ
పమునకుంజేరెను. ఆనాటిరాత్రి నేను నానగరంబునం బ్రవేశింప నిచ్ఛలేనిదానఁగాన
దానికిఁ దెలియకుండ నచ్చోటువిడిచికదలి తొల్లింటిపగిది ననేకస్థలములయందు సంచ
రించుచున్నదానను. మారాజపుత్రికకుఁ బ్రియసమాగమంబగుదనుక నేనును బ్రహ్మ
చర్య వ్రతంబు నలుపవలసినదాననై యుండుటంజేసి యితరులతో మాటలాడనొల్లను.
మనోహరములగు నుద్యానవనములయందు సంచరింపనమ్మతింపను. రాజగృహముల
యందు విహరింపను. ఓరాజకీరమా నీవు నాకుఁ బ్రియసుహృత్తువని నీతో వృత్తాం
తము విన్నవించితిని. అని యిట్లాయాఁడుచిలుక పల్కుచుండఁగా మాయుండు పొద
రింటికి సమీపంబున ఓచతురికా తొల్లియారాజపుత్రి తనకుం బ్రియసమాగమంబు
కాకముంద నీకుం బ్రియసంగమమహోత్సవంబుఁ గావించునట్లు చెప్పి యిప్పుడుతాను

క్రమంబుమాని ప్రవర్తించెను. ఈకిటుకు నీకెరుకపడదాయెఁగదా అని యొకపలుకు వినంబడియె. అందు కాయాఁడుచిలుక మహాహర్షంబుతో నోరాజకీరమా యిప్పుడు వినంబడిన వచనము నాకుంజెవులయందు సుధావర్షము గురిసినట్లయ్యెను. ఆమదనమాల జీవించిసుఖంబుగఁ దన యభీష్టనాయకునిం గలసినదా ? శ్లో॥ అథవాభవితవ్యానాం ద్వారాణిభవంతిసర్వత్ర॥ అనునట్లు శుభములుగాని యశుభములుగాని సంభవించ వలసివచ్చినపుడు అన్నియును వానికిం ద్రోవలై యుండును. రానికాలములో నన్నియుఁ బ్రతిబంధకములుగానగును. ఆమదనమాల తానెన్నివిధములఁ బ్రయత్నించినను తుదకుఁ దనప్రయత్నములు విఫలంబులై పోవుటమాత్రమేగాక ప్రాణములు పోఁగొట్టుకోవలసినట్లయ్యెను. జీవితనిరాశయైన యనంతరము ప్రియసంగమసౌఖ్యంబు సమకూరె. అఖిలజంతువులకును వానివానికర్మములు ఫలములియ్యఁదలచియైనచో సుఖదుఃఖములు సంప్రాప్తములగుచుండుటను దర్కించిచూడ నెవ్వనికి దరంబుగాదు. ఓరాజకీరమా యావచనామృతమును నాచెవులకు వర్షించినదియెవరు ? దానిం దెలుపుము ; అనఁగా నేను ఓచతురికా యీవచనముం దెల్పినయది యామదనమాలప్రియసఖి యగుకళావతి. అని చెప్పఁగా నది యిట్లయిన నారాజపుత్రిక యింతకు సమీపమున నుండునట్లు తోఁచుచున్నది. లోకమునం బ్రియజనము ప్రవృత్తిదెలియక బహుదినంబులుగడపినను కుశలవృత్తాంతమును వినినయనంతర మాయిష్టజనముంగాంచునంతలోపల మనంబత్యుత్సుకంబై తత్తరించుట సాధారణంబుగాదె? కాననేను నాప్రియసఖింజూడ నత్యుత్కంఠితనై యున్నదానను. అదియుండుచోటు దెలుపుము. అని ప్రార్థింపఁగా కళావతి మరలనిట్లనియె. ఓచతురికా నీప్రియసఖియగు మదనమాల యీపూఁబొదరింటం దననాయకునింగూడి నీవృత్తాంతంబు వినుచున్నయది. నీప్రియసఖుండగు కలకూజితంబును భవత్సంగమౌత్సుక్యంబుతో నీతో మాటలాడుచున్నవాఁడు. ఇదియు నీవెఱుంగలేకపోతివి. అనిననాయబ్జాక్షి వచనములువిని యాచతురికననుంగాంచి సిగ్గుపడుచుండటాలున నాపొదరింటిలోనికింజని యా మదన మోహనుఁడును మదనమాలయు నుండుటంగాంచి సంతసించి యారాజపుత్రిక ముంజేతిమీఁద వ్రాలిన నామదవతి యత్యనురాగంబుతో నోచతురికా నీకష్టంబులెల్లవింటిని ; కేవలము తిర్యగ్జంతుసాధారణ మగుచాపలమువదలి స్నేహధర్మమును బాటించుచు సర్వసుఖంబులకువెలియై యిట్టిదైన్యాకరమగు కఠినవ్రతమునసుష్ఠింప నీకుఁదరంబుగాని యితరులవలనఁ గాదు. ఇందుకు నేనేమి నీకుపకారంబు సేయఁగలను. అనుచుం దనకష్టంబులం దలంచుకొనుటంజేసి పయింబయి నతిశయించు శోకంబువలనం గలిగిన బాష్పంబులచే నాచతురిక యొడలుదడుపుచుండ నాచిలుకయుఁ బ్రియసఖి మనమిరువురము నిట్టివిపదంబునిధిం గడచితిమి ; రాజకుమారుండును నీకు సంప్రాప్తుం

డయ్యె; ఇఁకనవియెల్లం దలంచుకొని యేల దుఃఖింపవలయు; పూర్వదుఃఖస్మరణంబును విడిచిపెట్టుము; ఆమాయాకిరాతులచేతం జిక్కికొన్న నిన్నుం గాపాడిన వారెవరు! ఎట్టులా చండికాలయంబు నుండి యిచ్చటకుం జేరితివి? సంగ్రహంబుగఁ దెల్పుమన నామదనమాల యిట్లనియె. ఓచతురికా వినుము. నన్నుఁగొనిపోయి యాకిరాతులు చండికాసమీపమున నిలువంబెట్టిరి. ఇంతలోపలంగొందఱు క్రూరాత్ములు భయంకరంబు లగుకత్తులుధరించి నాయిరుప్రక్కల నిలిచి యాదేవికిఁ జేతులెత్తి ప్రణామంబులుచేసి యోతల్లీ యీపల్లవపాణి నిప్పుడు నీకుఁబలిపెట్టెదము. మాయేలిక యేవిఘమగు రాజోపద్రవంబు లేక సుఖముగ తాఁదొంగలించికొన్న ధనంబులతో మానెలవునకుం జేరున ట్లనుగ్రహింపవలయును. అని ప్రార్థించి యేకకాలంబున నా రెండుకత్తులను బైకెత్తి ప్రహరింపంబోయిరి. ఓచతురికా యప్పుడు నేను ప్రాణములుపోఁగొట్టు కొనవలసినట్లు తటస్థించిన నాదురవస్థకు సంకటపడక యాబోయవానిబారికింబడక తప్పించుకొనువచ్చి తన కుపహారముగాఁ జేసికొన్నదని యాజగన్మాతం దలంపున స్తుతియించుచుంటిని. ఇట్లు మహోద్ధతంబులుగఁ బైకెత్తంబడిన యాకత్తులు రెండు నేకారణంబుననో చేయిజారి భూమిపైఁబడియె. నిరపరాధినైన నన్నువధింప నుద్యుక్తులయిన పాపంబువలన నేమొ యాయిరువురకును గన్నులుగానంబడవయ్యె. వారలకట్లగుటకు నేను మనంబున నింకనెన్నికష్టంబుల ననుభవింపఁ జేయుటకో వీరినిట్లుకన్నులుకానని వారలనుగాఁ జేసెను? దైవంబు దుఃఖదానంబున నతినిపుణముగం బ్రవర్తించుచున్నయది. అనితలంచుచువగచుచుండ వారలకధిపతియై యచ్చటికివచ్చినవాఁడు నన్నుంగాంచి యీ కన్యక దేవోపహారంబున కింకఁబనికిరాదు; దీనింగొని యతిరహస్యమార్గంబుగ మనయేలికకుమారుం డుండుచోటికిం గొనిపోండు; అతఁడు దీనిపైవిశేషముగ మరులుగొని యున్నవాఁడని యిరువురి కిరాతులచేతికినన్నప్పగించి వారలతోఁగూడ నన్నాయాలయంబువెలిచెను. నేనును నావిధివైపరీత్యంబు మానక మరలనాకిరాతుని బారికింబట్టిదోఁచెనేయని వగచుచుం జేయునదిలేక యాచెంచులతోఁ జనుచు నొక రహస్యస్థలంబునకుం జేరితిని. సూర్యుం డస్తమించె. నా భాగ్యాధిదేవత ప్రత్యక్షమైనట్లు ఈకళావతి నాకుంగనంబడి యచ్చటినుండికొని తెచ్చె. ఇదియనావృత్తాంతంబనినఁ జతురికసంతసించి రాజకుమారునింగాంచి యో కుమారకా మీరలీ మదనమాలామకరికలంబాసి యరణ్యమధ్యంబునం గిరాతులు చూపు మార్గంబునంబోతిరిగదా? మీ తరువాతి వృత్తాంతం బేమయ్యె మీ రెట్టిస్థలంబునకుం జేరితిరి. కల వృత్తాంతంబుం దెల్పి నాహృదయసంశయంబుం దీర్పుమని యడిగిన రాజకుమారుండును ఓచతురికా వినుమనియిట్లనియె. అట్లాకిరాతులచేఁ జూపంబడు త్రోవను బహుదూరంబరిగి నీళ్లుగానక తృషచేఁ బ్రాణములు వెడలిపోవునట్లయిన ఓరీ

జలాశయం బిక్కడకొంతదూరంబుననున్నది. దేహముబహుదూరంబగు శక్తిచాలక మూర్ఛిల్లునని తోఁచెడిని ; అదియునుంగాక యాఁడువారినొంటరిగా వదలివచ్చితిని ; వారును తృషార్తలయి నేనింతదనుక తమయొద్దకుంజేరమికి దుఃఖాక్రాంతలై భయము నొందుదురు ; వేగిరంబజలంబులుచూపితి రేని మీకు మంచిరత్నంబులు బహుమానం బుగ నర్పింతును ; అనినేను వేడుకొనఁగా నాదుష్టాత్ములు ఓరీరాజా మాకునీయొసంగు రత్నంబులేల ? నీవుకొనివచ్చిన కామినీరత్నంబు మాయేలికకుం గావలసియుండి నిన్నుమోసంబుచేసి దానితోనెడబాపి యిచ్చటకుం గొనితెచ్చినారము. ఆకామినీ రత్నంబు మాయేలికయొద్దం జేరియుండును అని చెప్పికొనుచు నాచెల్లసందున మూల కొక్కరుఁడుగాఁ బరువులిడిరి. నేనును వారిమాటలువిని యాహా! మోసపోతిని గదాయని తలంచుచు నీకాంతామణులగతి యేమైయుండునో ? యనిదుఃఖించుచు నతివేగమునం బూర్వమరిగినమార్గముగుండఁ దొలుతటిచోటికివచ్చితిని. అచ్చట నే మాకోహించికొనివచ్చిన యశ్వవరంబులుమాత్రముండెను. అదిగాంచి యావామా క్షులకుం గలిగినకిరాతులవలని మహాసంకటంబునకు వగచుచుం జేతిమీఁదుగ నీబాలా మణినిబోయలచేతి కప్పగించితి నేయని వాపోవుచు నొకింతసేపచ్చట నున్మత్తుని విధం బుగందిరిగి దిక్కుగానక యిట్టిదౌర్భాగ్యశాలికి సుకుమారరూపోదారంబగు కామినీ రత్నంబుదక్కునేయని ప్రలపించుచుండి సూర్యాస్తమయమగునప్పటి కచ్చోటు వాసి యాయశ్వవరంబులలో నొకదానినెక్కితిని. మదనమాలకుం గలిగినమహాసంకటమును దలంచుచు నొడలెఱుంగకయుంటిని గాన నాయశ్వోత్తమం బెక్కడెక్కడకేగెనో యెఱుంగను. ఆనాఁడురాత్రి జాము ప్రొద్దుపోయినసరికిం జంద్రభాగం బనునేపాళ దేశపునగరముసమీపమున నొకజలాశయంబుగట్టున నాగుఱ్ఱంబునిలిచె. నేనును నా గుఱ్ఱంబుదిగి రెండవయశ్వంబును వెంబడించి వచ్చుచుండుటంజూచి యారెండిటికిని జలంబులు ద్రాపించి నేనును జలావగాహనంబుచేసి యంధకారంబుచేఁ గన్నులేమియుం దెలియకున్నను క్షుద్బాధకోర్వఁజాలక సమీపవృక్షములకుంజని దొరకినన్నిపండులు కోసికొనిభక్షించి యాచెరువునందలి యాస్వాద్యంబులగు జలంబులు ద్రావి యచ్చటికి సమీపమున నుండునొకభైరవునిగుడికిం జేరువనఁ బఱపియుండు విశాలమగు శిలాఫల కంబుపయిం బరుండి మార్గాయాసపరిశ్రమంబును దీర్చుకొని యచ్చోటువాసిపోవ నుద్యుక్తుండనైతిని. నాకునప్పుడు తగుసహాయం బొండుదొరికెను. అట్లుక్రమక్రమం బుగ దేశంబులంగాంచుచు నీనగరంబునకుం జేరితిని. ఇదియనావృత్తాంతంబు అని చెప్పఁగా నాయాఁడుచిలుకవిని ప్రియసఖియగుమదనమాలం గాంచినవ్వుచు నేనేమియు యెఱుగంబోయి సిగ్గుచేనన్నుం గ్రీఁగంటఁజూచుచు నూరకున్న నాసైగయెఱింగి మదన మాల ఓచకోరికా నీవు నీమగనివృత్తాంతంబు తెలిసికొనవలయునని యాశగలిగియున్నది.

నిద్రచేత నడుగలేకయున్నావు. కాన చెప్పెదను వినుము. నేనీ యూరికిం జేరంగానే యీ కలకూజితంబును గొన్నిదినంబులకు నాసమీపంబుజేరినయది. నేనత్యాదరంబుతో దీనింగారవించి యీరాచిలుకా మీరిరువురును నా ప్రాణనాయకునిం బిలుచుకొనిరా నేగితిరి. అంతియకాని మరల మిమ్ముంగానను. నేను కాంపిల్యనగరమున నుండు నప్పుడు మదనమోహనుండు చెప్పినమాటలవలన మంత్రికుమారునికి వృత్తాంతంబు విన్న వించుటకుఁదడసి నిలిచినంతవఱకు మీ వృత్తాంతంబువింటిని. మీరు వచ్చి నగరము చేరకపోవుటకుంగారణం బేమియో యాయుఱుంగననియడిగిన నీరాచిల్కయిట్లనియె. ఓమదన మాలా వినుము. మంత్రికుమారునికి వృత్తాంతంబు దెలిపవచ్చుచు నడుమ నొకయరణ్యం బున నస్తమయమగుటయు నచ్చటియొక సరోవరసమీపముననుండు తియ్యమామిడిచెట్ల తొఱ్ఱలలోఁ జేరియొకచోటఁ బ్రత్యేకముగ నివురముఁ బరుంటిమి. మరునాఁడు ప్రాతఃకాలముననిదుర మేల్కాంచి నేనుజతురికాకుశలంబరయఁగోరి యాచెట్టుతొఱ్ఱవాకిటి కేగుదెంచి కాలభటప్రతిమానుండగు నొక కిరాతుఁడు నాయుండు వృక్షంబు నారోహించుచు సమీపమునకుంజేరుచుండఁగాఁగాంచి యీదినము యమునిపాలంబడితినిగదా యనితలంచి యించుకయైన సవ్వడిసేయక వెనుకవెనుకగా నరిగి యాకోటరంబునంతరం బున నొకయెడ నణఁగియుంటిని. ఒకింతసేపటికివాఁడు నాయుండుకోటరంబునొద్దకుఁ జేరి కాలపాశసమానములగు నంగుళులచేనొప్పుచుఁ గాలసర్పంబనందగిన తన యొడమ చేతిని లోనికింజొనిపినన్నుంబట్టుకొని వెలికిదిగిచెను. అప్పుడుచేయునది లేక మృత్యు ముఖంబునంబడినదానివలె నఱచచ్చియున్న నేనుమరణభయంబుచే రెక్కలుతటతటఁ గొట్టుకొనుచుఁ గుండెలదరుచుండఁగా నెక్కుడుదుఃఖావేశంబునంబొగులుచుంటినిగాని నోరెత్తియొకమాటయైనను బల్కినవాఁడనుగాను. సహచరియగుచతురికకుంగూడ నీదుర వస్థసంభవించునేమోయని దానింబిలువనైతిని. నాకుంగలిగినదురవస్థంగాంచెనేని చతు రికయు మున్నె ప్రాణంబులువదలును; అట్లయినరాజపుత్రికి మహావ్యసనంబు సంభవిం చును. ఇట్లు సర్వనాశంబగుసమయంబు సంప్రాప్తమాయెఁగదాయని యనుకొనుచు నూరకయుండునన్నుంబట్టి చిక్కంబులోబెట్టుకొనిచెట్టుదిగి యాబోయవటికొన్నిపాద పంబులపైకెక్కి నావలెనె నేక విహంగమంబులంబట్టికొని తనయింటిదారింబట్టిపోయెను. అటుపోయి యాకిరాతుండు నొక్కొక్కదానిని చిక్కంబులోనుండి వెలికీడిచి రెక్కలు విఱిచి యిలపయింబెట్టుచుండె. వానిచేతికందక కొంతసేపుతప్పించుకొనియుండుదుదకు నాదురవస్థకేనును బాత్రముకావలసివచ్చె. అట్టిసమయంబున నేనువానింగాంచి మనుష్య వచనంబులనిట్లంటిని. ఓయన్నా యిప్పుడునన్నుఁ దిన్నంతమాత్రమున నీయాఁకలియడం గదు. నేనొకయుపాయంబుసెప్పెద ఆప్రకారంబు నీవొనరించెదవేని మహాధనాఢ్యుఁ డవై నీసుతసతీబంధుజనంబులతోడ సుఖంబనుభవింపంగలవు. ‹‹యుక్తియుక్తంనచో

గ్రాహ్యం బాలాదపి శుకాదపి" బుద్ధిమంతులు తిర్యగ్జంతువుల వచనములని యనాదరణ చేయక యుక్తియుక్తంబులగునేని వాని వచనములు పరిగ్రహింతురుగదా? అని చెప్పిన నా వచనములకు మనంబున నచ్చెరువొందుచు నా బోయ యోచిలుకా నీవు చెప్పినదేమి యనిన నేమను ఓయన్నా నన్ను గొనిపోయి యొక రాకన్నియ కమ్ముము. ఆ కొమ్మ వలన నీకపరిమితధనంబులందీసి యిచ్చెద. వానితో నీవు సుఖంబున నుండంజనును. వేగిరంబ లెమ్ము. ఏదియేనొక నగరంబునకు రమ్ము అనఁగా నతఁడు సంతసించి కృతాభ్యవహారుండై కొన్ని పండులఁగొని తెచ్చి నాకిచ్చి యవి భుజియించిన యనంతరము స్వాదూదకంబులు గొని తెచ్చి పోసినఁ దత్పానపరితృప్తిపావిశేషుండనైన నన్ను నొక పంజరంబున నిడుకొని సమీపముననుండు నొక నగరంబునకుం జని యా రాజవీధి నరుగుచుండఁగా నంతకు సమీపమునుండి పురకాంతలు నా సౌందర్యంబుం గాంచి యచ్చెరువందుచు నిది మన రాజపుత్త్రి చూచెనేని యీ చిలుకను విడుచుకొనక మానదని యొండొరులను కొనుచు నాతనిం బిలుచుకొని రాజకన్యకసమీపమునకుం బోయిరి. తన సఖీజనంబువలన నావృత్తాంతంబు నెఱింగిన యా రాజకన్యక యతికుతుకంబున నచ్చటికివచ్చి నన్నుందీసికొని నా పలుకులకు ముదంబొందుచు నీ సకలజనవిలోభనీయంబగు సౌందర్యంబును ఈ మనోహరములగు వచనములు చెప్పు చాతుర్యంబు నితరకీరములయందెందైన లేవు; దీనిం గొని తెచ్చి యిచ్చిన యీ బోయకుం గావలసిన ధనములన్నియు నా జనకునితోఁ జెప్పి యిప్పింపుఁడని యాజ్ఞ చేసిన నొక కాంత వానిం దోడ్కొనిపోయి రాజువలన నపరిమితధనంబులిప్పించి వానిం దనిపివేసెను.

చంద్రసేనా వృత్తాంతము.

ఓ మదనమాలా యీ బాలారత్నము సౌభాగ్యమేమని చెప్పంగలను.

సీ. పరిణీతకాంక్షి నా భామాశిరోమణి రతియే యనుచుఁ జెప్ప మతముగాదు
కమలవాసినిగామిఁ గాంతావతంసంబు భార్గవియే యని పలుకరాదు
భూమినుండుటచేతఁ గామినీతిలకంబు శచియని శపథంబు పలుకరాదు
కచ్ఛపీయుత పాణిగామిఁ చంద్రానన భారతియే యని పదురరాదు.

గీ. కాని సౌందర్యలక్ష్మి సోఁ గాంతిసుషమ । భోగభాగ్యంబు వైదుషీపూర్ణతయును
రతిరమాంద్రాబ్జనేత్రి భారతులకంటె । నధిక మని చెప్పనొప్పు నయ్యబ్జముఖికి.

సీ. రంభావిభాసురరామణీయకమెల్ల తొయ్యలిరుటపుఁ బెందొడసియంద
హరిణీప్రభా మనోహరవిలాసంబెల్ల కోమలి బెళుకుఁ గన్గొనలయంద
హేమానుపమకాంతి కామనీయకమెల్ల కలకంఠకంఠి యంగకములంద
తారా సుసంగతోదారవైఖరి యెల్ల కల్కి పాదాగ్ర నఖంబులంద.

గీ. లలితశశిలేఖలక్ష్మి ఫాలంబునంద । యామదాలసగరిమయుయానమంద
యడఁగియుండును గాననాయబ్జముఖికి । సాటియని చెప్పఁగూడదచ్చరలనైన.

ఆ మనోహరాంగి పేరు చంద్రసేన. జనకుని పేరు దీర్ఘబాహువు. ఆ దేశము కళింగదేశము. అనిక్రమక్రమముగ నెఱింగితిని. నేనాయతివ చేతికి దొరకినది మొదలు నాకు మనోహరములగు ఫలంబులు భుజియింపఁజేయుటయు, శీతజలంబుల నాయొడలు గడుగుటయు మనోహరములగు నంగకంబుల దువ్వి యనేకాభరణంబుల లంకరించుటయు నిటువంటి మత్సంబంధములగు కార్యముల చేత నా రామామణికిఁ బ్రొద్దుక్రుంగుటయు నుదయమగుటయుం దెలియకయుండె. ఎల్లకాలము నా మనోహరములగు వచనములకు సంతసపడుచు వినుచుండును. ఇట్లుండ నొకనాఁడా కాంతాతిలకంబుతోఁ గన్యాంతఃపురోద్యానపాలకి యగు కపోతిక యనునది యిట్లనియె. ఓ చంద్రసేనా యీ కలకూజిత మను శుకంబు దొరకినది మొదలు నీకత్యంత ప్రేమపాత్రంబులై యుండును పవనలతా వితతులమఱచి యావలనికైన జూడరావు. మొదటినుండి నీవు నీ ప్రాణములతో సమానముగా స్వాదూదకంబులను గొజ్జంగినీటను జెఱకురసంబులను చందనపంకంబులను తానే పెనిచిన లలిత యనువాసంతీలత నవార్తసం ప్రాప్తిచేఁ బుష్పిణియయ్యె. ఇది నీకు మహోత్సవకాలంబు కావున నెఱింగించితిని. అని చెప్పఁగా నా చంద్రసేన సంతసం బంది యో కపోతికా మన లలిత పుష్పిణియయిన తోడన వనభూషణ మను నశోకపాదపరాజముతోఁ గూర్చి పరిణయమహోత్సవంబుఁ జరిగింప నేను మహోత్సుకత్వమును జెందియున్నదానను. ఈ దినము సంధ్యాసమయంబున నమ్మహోత్సవంబు నిర్వర్తింపవలయు. ఇంతలో పల నాయుద్యానమునం బల్లవతోరణంబులు గట్టించి చందనోదకంబులను పవనతరువీధి కానికరంబుల సువాసితంబులొనరించి చీని చీనాంబరంబుల నిర్మించిన ధ్వజపటంబు లుద్యానపాదపంబుల పైకెత్తించి యా లలిత యుండిన భూషణమునుండు చోటం బూలపందిరి వేయించి ముత్యాల ముగ్గులు తీర్చి సర్వమంగళవస్తువులు నచ్చట సిద్ధముచేసి యుంచవలయును. ఈ నగరమున నాకుం జెలికత్తియలగు కన్నియల నమ్మహోత్సవంబునకు రమ్మని పిలువవలయును. ఇది నీ చేయుంపని అని యాజ్ఞ చేసి దాని నంపించెను. అది మొదలా చంద్రసేన మహోత్సవాంబున నయ్యా మహోత్సవ కార్యంబులు తానె జరిపించుచు సూర్యాస్తమయసమయముం గాంక్షించుచుండెను. అప్పుడు.

క. చటులరవితురగవరఖుర । పటుఖట్టనదళితచరమపర్వతసాను
స్ఫుటధాతుధూళులనఁగా । నటఁదోఁచెను జరఠభాస్వదాతపకాంతుల్,

అట్టి సంధ్యాసమయమున నా చంద్రసేనయుఁ బరిజనసమానీతంబగు నందలంబు నెక్కి యనేకపరిజనంబులు గొలువంగ దలి నన్నుం దనతోఁ గూరుచుండం బెట్టుకొని యా

యుద్యానవనికరిగి దాని పురఃప్రదేశమున నొకతెఁ గాషాయంబుధరియించుకొని
స్ఫటికమయమగునక్షమాలఁజేఁబూని నిమీలితనేత్రయై బ్రహ్మాసనంబునఁ గూరుచున్న
దానిం గాంచి భయసంభ్రమంబులతో నా రాజపుత్త్రి పల్లకిఁదిగి యా యోగినికి నమ
స్కరించి యోభగవతి మీరలెవ్వరో? యేదేశమునుండి యిచ్చటికేగుదెంచియున్న
వారో? ఇచ్చటనుండుటకుం గారణంబేమి? నాయందుం దయయుంచి యానతిండని
ప్రార్థించిన నాయోగిని చంద్రసేనం గాంచి యోకన్యకామణీ యేను వసియించుచోటు
సంసారులకగమ్యమయినయది. ఇంతకు సమీపమున నుండు నుజ్జయనియందు మహాకాలు
నిందర్శించి ఆకాశమార్గంబునం బోవుచు నీయుద్యానవనసీమ సర్వాలంకారాలంకృతం
బైయుండుటం గాంచి వినోదంబు సూడందలంచి యిచ్చటికిం దిగితిని. ఇంతమాత్రమె
కాని నేనిక్కడనుండుటకుం గారణాంతరంబు లేదు. అనిన నాకన్యకయు మహామోదం
బుతో నోభగవతీ జన్మాంతరకృతంబులగు పుణ్యవిశేషంబులు ఫలప్రదానోన్ముఖంబు
లౌటవలనఁగదా మీఁబోటి తపస్విస్థులదర్శనంబు మాకుంగలుగును. మాయందుం గరు
ణించి యీరేయి యిచ్చటనుండి మాచేయు నాతిథ్యంబుం బరిగ్రహించి మమ్ముం గృతా
ర్థులం జేయవలయు. అని ప్రార్థింపఁగా నాయోగినియు నోచంద్రసేనా నీభక్తికి జాల
మెచ్చితిని; నిన్ను విడిచిపోవ నాకు మనసు రాదు; అందు కనుగుణముగ నీవును బ్రార్థించు
చున్నావు గాన నిలిచెదను. అని చెప్పఁగా రాజకూఁతురు సంతసముతో నాయోగినికిం
గైదండ యిచ్చుచుం బాదచారిణియై లలితావనభూషణము లుండుచోటికిం దోడ్కొని
పోయి యచ్చట నమర్పంబడియుండు బూఁబందిరిలో నవరత్నమయంబయి మధ్యదేశ
మునఁ జేర్పఁబడియుండు మక్కలిపీటపయిం గూరుచుండం బెట్టి పాదంబులుగడిగి కంద
మూలఫలంబు లాహారంబుగా నిచ్చి పూసురటీలు చేఁబూని విసరుచుండ నట్లు కొందఱు
కాంతల కాజ్ఞచేసి యొకింతసేపు పాదసంవాహనాదికృత్యంబులు సలిపి తదనుజ్ఞాతయై
పరిణయమహోత్సవ కార్యంబులు ప్రవర్తింపం జేయుచుండె. వీణావేణుమృదంగాది
తూర్యవాద్యంబులు కాంతామణులు వాయించిరి. సర్వాలంకారాలంకృతంబై యా
నగరకాంతాజనంబును మహావైభవంబుతో నమ్మహోత్సవంబుం గాంచ నేగుదెంచె.
కార్యనియుక్తలగు పరిచారికలు వారి వారిని తదుచితస్థలంబులం గూరుచుండం బెట్టి
చందనపంకంబు దేహంబులకుఁబూసి సుమమాల్యములు కొప్పులకుం జుట్టి యనేకవిధము
లగుఫలములను ఇక్షుఖండంబులును దూర్వాదళంబులును మంగళాక్షతలును గానుక
లిచ్చి యుపచరించుచుండిరి. అగురు ధూపధూమంబులు దిక్కులయందంతటనిండి
ఘుమఘుమాయింపుచుండె. నానావిధాభినయచతురంబగు వారకాంతాకదంబంబు కల
[illegible]వాదనిపుణలగు కంఠధ్వనులు చెవులపండువులు సేయం బాడుచు నర్తనంబు
[illegible]లగు కొందఱు కాంతలు చాటుపద్యంబులు రచియించి తక్కినబోటుల

కుంజేర్పుచుండిరి. కొందఱు పరిహాసచతురలు నానావిధహాస్యరచనా చమత్కారంబులు కనఁబఱచుచుండిరి. ఇట్లు మహోత్సవంబు ప్రవృత్తంబుకాఁగా నాచంద్రసేనయుం మనంబున సంతోషముప్పొంగం గొందఱు చెలికత్తియలతోఁగూడ నాలలితాలతనుదనకరంబులంబట్టి యెత్తి వనభూషణపుశాఖాహస్తంబులం జేర్చి యాయశోకంబుంగాంచి యిట్లనియె.

సీ. ఎండకన్నెఱుంగక యుండఁగాఁబెంచిన లేనునుతీవె యీమానసీయ
గాలిపైసోకిన కంపంబునొందుచు సుడివడు మిళుల నీసుందరాంగి
హితసరసోపఘ్న యంటిఁబ్రాఁకకుండిన వ్రాలును భూమి నీవర్ణనీయ
సమావాసచతురలు జాగ్రతపడకున్న లోన వాడుచునుండు లోకవినుత.
గీ. దీని శాఖాకరంబుల దిద్ది పట్టి । యంగుళీపల్లవంబుల నప్పళించి
యేలుకొనుచుండు మెప్పేళ లీలమెఱయ । పుష్పిణిని రక్తపల్లవభోగరతుల.

అనియిట్లు చెప్పఁగా దానిరసవ్యంగ్య మనోహరము లగువచనములకు నచ్చోటనుండు వారలెల్ల సంతసించి యాచంద్రసేనంబొగడిరి. ఇట్లు లలితావనభూషణములకుం బరిణయ మహోత్సవంబు నిర్వర్తింపంబడియె. ఆ చిత్రంబేమని వర్ణింపగలను, అదియదృష్టశ్రుతచరము. ఆచంద్రసేన తనచేతంబట్టి యాలలితయనుమాలతీలతను ఆశోకవృక్షముపయింబెట్టగానే యాలత యొకకాంతాతిలకంబయి నిలిచెను. అప్పుడు

సీ. కులుకుమిటారంపుగుబ్బచన్నులదాని కొమరొప్పునలముంగురులదాని
ఎలరారుచేరెడఁలేసి కన్నులదాని ముద్దులుగుల్కు నెమ్మోముదాని
నంసనతంబులైయమరుబాహులదాని తోరంపురుటపుఁ బెందొడలదాని
నూనూఁగునూఁగారుజానుమీఱెడుదాని నకనకలాడు లేనడుముదాని.
గీ. కంబుసుందర మంగళగళముదాని । పల్లలితనవ్యమందహాసంబుదాని
జూచియాశ్చర్యమగ్నలై సుదతులెల్ల । పొలతిలావణ్యగరిమంబుఁబొగడిరంత.

ఉ. భూరుహరాజ మప్పు డలపొల్తుక లచ్చెరుపంది చూడఁగా
మారసమాన విగ్రహరమాధరుఁడైనవిలాసియై మహో
దారత నావిలాసవతిఁ దాఁకి కరాబ్జము పట్టి నిల్చెనా
చారునికుంజమధ్యమునఁ జాననుగూడినకంతుకైవడిన్.

అప్పుడు వారలంగనియచ్చెరువునొంది కన్నియలుగావునఁ బరపురుషసన్నిధింగలుగు లజ్జాభయంబులచేఁ దొట్రుపడుచు నచ్చోటువాసిచన నుద్యోగించుచుండ నాసన్న్యాసినివారలంగాంచి యోకన్నియలారా మీరలీదంపతుల నిప్పుడు విడనాడిపోవుట యుక్తంబుకాదు. మీరుచేసిన మహోత్సవంబునకు మనంబునలరి వసంతుండునువనదేవ

తయుం డిట్లు ప్రత్యక్షమయిరనితోఁ జెడిని; ఉత్సవంబునఁ బూర్ణంబు సేయుండు. అని చెప్పిన నొక్క-కెర్యైవవారల సమీపమునకుం బోవనొల్లకయుండ నంతలో నాకసంబుననుండి యతివేగమున,

సీ. సురపారిజాతవిస్ఫుటవాసన ల్గుభాళించుకీల్జడలతోఁ మించువారు
అనిమేషచంచలాయతసుందరము లైనగొప్పకన్నులతోడ నొప్పువారు
భూస్థలినంటకపోలుపారు మృదుపాదపద్మతలంబులఁ బరగువారు
స్వేదాదిసంయుక్తిఁ జెందని క్రొమ్మించుమించు దేహముల దీపించువారు,

గీ. సారసౌందర్యచారుసంచారభూము । లభినవోద్భూతయౌవనప్రభవసుభగ
లమృతకరరేఖలకుదీటులై నివార । లచ్చరలు వేనవేలుగా వచ్చిరటకు.

అట్లువచ్చిన యచ్చరమచ్చకంటులంగని యిదియేమి విచిత్రం బేయని యొకరితో నొకరనుకొనుచు నాశ్చర్యరసమగ్నమానసలై చూచుచుండ నావేలుపుంబువ్వబోడులు.

సీ. కమనీయమణిదర్పణములు గైకొని కొంద ఱెదురుగా నిల్చిరి యిందుముఖులు
పల్లవోశీరసంభావితవ్యజనాళిఁ గొందఱు వీచిరి మందయాన
లభినవపారిజాతాదిమాల్యంబులు కొప్పులఁ దుఱిమిరి కొంద ఱబల
లనుపమనవరత్నహారముల్ గైసేసి రం దణుమధ్యలు కొంద ఱెలమి.

గీ. కొంద ఱతివలు బూసిరి చందనంబు । కోర్కెఁ బన్నీరు జల్లిరి కొంద ఱందుఁ
గొంద ఱింతులు సుందరీసుందరులకు । సలిపి రప్పుడు లలితోపచారవిధులు.

అది యెట్లనిన!

గీ. నవ్యమణిమయసింహాసనంబుమీఁద । నిందువదనను వేడుక సుందరాంగు
నెదురెదురుగాఁగఁ గూర్చుండ నేర్పఱిచి మహాముదంబున బలసియాయతివలెల్ల

శృంగారములకుఁ బూఁబంతులును చందనకుంకుమంబు నిండియుండు వజ్రంపుగిన్నియలు, నడపంబులును, కపురంపుఁబరిణెలును, పటవాసిపెట్టెలును, అత్తరుపుప్పెలును, జవ్వాజికడ్డీలును, మొదలగుమంగళవస్తువుల నాదంపతులనడుమనునిచి యందుం గొందఱు చతురలగు కాంతలు మొగంబులం జిఱునగ వంకురింప నాసరసునిం గాంచి యిట్లనిరి.

సీ. మహిళాక్షి కుచకుంభమంజరు లనియెంచి యంది యీపూఁబంతులాడుమయ్యా
ఇందుబింబంబునఁ గందమైనట్లు తిలకంబు మొగమున దిద్దుమయ్యా
చందనగంధి యీసౌరసాక్షి యనంగ గంధంబు మేన నలందుమయ్యా
చవిలగన నీయింతి చాలునో చాలదో సమ్మతి వీడె మొసంగుమయ్యా,

గీ. పాటలాధరవిరహతాపం బడంగ। జల్లనైమించుపన్నీరు జల్లుమయ్య
నీవు వ్రేటులకునుదాళనేర ననుచు। సుదతికీల్జడకును బూలు సుట్టుమయ్య.

అనుచుం గంధంబుమొదలగునవియందిచ్చుచు నతనినిర్బంధింప నావలకాఁడును గించిల్లజ్జాభాసురముఖారవిందుండై యట్లుచేయుట కొల్లకయుండుటం గాంచి మఱి యొకతె కించిదంకురితమందహాసంబుతో నిట్లనియె.

సీ. పూఁబంతులంటఁగాఁబోలదు బాలతో విరహులనేచెడిమరుశరములు
ఇందుబింబంబునఁ గందులేకుండిన నందంబుగాదటే మంజుయాన
సుమగంధియపటకుఁ గ్రమముతోఁ జదుగదే చందసంబలఁదినఁ జంద్రవదన
సంకల్పరతములఁ జవిఁజూచియున్నది శంకయేలనె నీకు సారసాక్షి.

గీ. రతిపరిశ్రమజస్వేదరసమునందు। తడియయుండిన నడఁగునే తాపభరము
కీలుజడవ్రేటులకు నోర్వఁ గృతియె యితఁడు। వలదువలదిప్పు డితని కీవట్టివనులు.

అనిన నందు మఱొక్కతె యిట్లనియె.

సీ. పడతిచన్బంతులుబట్టఁగోరెడివాఁడు పూఁబంతులంటునే పువ్వుబోణి
వలరాచపనులందువనితదిద్దెడువాఁడు తిలకంబు సూటిగాఁ దిద్దలేఁడె
కుచకోరకంబులఁగోరిగంధములంద నేకాంతమే యిది యిగురుబోణి
వీడియంపుంజవి వెలదుక కేలనే నునుమోవిచవిఁజూపుఘనుఁడె వీఁడు.

గీ. వాక్సుధాపూరమునఁ దాపవహ్నినడచు। వాఁడు పన్నీరుజల్లునే వనితపైన
నబలజడవ్రేటులకు నోర్వనపు డితఁడు। వనితపాదాబ్జములపైన వ్రాలలేఁడే.

అని సపరిహాసంబుఁగాఁ బల్కఁగా నందుకుం బెదమందయాన యొక్కతె యక్కలకతింగాంచి చతురత్వంబున నిట్లనియె. ఓసీ! నీవు చెప్పినది యొప్పదు. ఏలనన.

సీ. చనుబంతులనుబట్టి నవ్వునేర్చెడివాఁడు విరిబంతులనుబట్టి విడువవలదా
ఏణాంకముఖిఁజూడ నెలమిగల్గినవాఁడు కులుకులాడి కిడండె తిలకరేఖ
చందన మబల కలందఁడే నెటులోర్చు చందనాచలవాయుసాహసంబు
కామదేవుని భక్తిఁ గానఁబూనెడివేళ తాంబూలమొసగక తప్పునటవె.

గీ. సకియమీఁదను బన్నీరు చల్లకున్న। విధుమికిరణంబు లిఁక వీని వేచవటవె
బాలకీల్జడవ్రేటులఁ బడలకున్న। కామదేవునిమన్నన గల్గునటవె.

అని యిట్లాయచ్చరలు పరిహాసచతురంబుగా నాదంపతులం బల్కుటలువిని చంద్రసేనాప్రముఖులగుకుమారికలు మనంబునసలరుచుచూచుచుండు నెడ;

సీ. తనదేహకాంతి చెంతలనుండువారిని దప్తహాటకవిభాభములఁ జేయ
తనవాలుగన్నులధాళధళ్యంబులు క్షమయెల్ల క్షీరసంద్రముగఁ జేయ
తనమందహాసకాంతశ్రీలు సవిధోర్వి చంద్రకాంతస్థలీసమితిఁ జేయ
తనవాక్సుధారలు వినువారిచెవుల కానందంబు సృష్టి సేయ.

గీ. కనకనూపురములు ఘల్లుఘల్లనంగ। సరసకాంచ్రకమణి ఝల్లుఝుల్లనంగ.
చెలియ కీనీటు చెల్లుచు జెల్లుననఁగ। రంభ వచ్చెను నాట్యసంరంభయగుచు.

ఇట్లువచ్చినయారంభ వెనువెంటనె మృదంగతాళవేణువీణాదివాద్యవిశేషంబులతో.

చ. అభినవమన్మథాకృతు లహస్కరతేజులు పద్మపత్రస
న్నిభనయనద్వయుల్ కనకనిర్మితచేలులు దివ్యమాల్యసౌ
రభవిభవాధివాసికధరాతలదిగ్వలయాంతరిక్షులుఁ
శుభు లగుదేవగాయకులు సొంపెలరారఁగ వచ్చి రంతటన్.

వారలంగాంచి యాచంద్రసేన తనతోనుండెడుకుమారికామణులతో లేచి యీ పురుషులసన్నిధానంబుననుండంగూడదని ప్రియసఖులకొనరుకొనుచు నావనముదాటి పోవనుద్యుక్తయయిన నాకన్యారత్నంబుం గాంచిసన్యాసిని యిట్లనియె

చ. తమకమువాన మామురుము తక్కినవారలఁ బాసి యుండఁగా
రమణులు వారిసన్నిధికి రాఁజనదందురుగాని కామినుల్
సుమహితమంగళోత్సవవిశోభితకాలమునందు నిందరీ
క్రమముగనుండ గాయకని కాయము గానముసేయఁజూడరే.

చ. ద్విజవరసన్నిధానమున దేవతపస్విగురుస్వబంధువుల్
విజయముచేసియున్నయెడ వేడుక గాయకగాయకాంగనల్
నిజపరిచారకుల్ భటులు నిండినచోటుల రాణివాసముల్
స్వజనముతోడ నుండుటలు సాజము నింద్యము గాదు దేరికిన్.

కాన నిప్పుడు మంగళసమయమునం బాడవచ్చినగాయకమాత్రులకై నీవు తొలఁగి పోనక్కరలేదు. ఇప్పు డీక్రొత్తగావచ్చినయచ్చరకాంతలనాట్యంబువిలో కించి యుల్లంబు రంజిల్లఁజేసికొనవలయు. అనిచెప్పఁగా చంద్రసేనాప్రభృతులునుగూరు చుండిరి. ఇంతలో నప్సరోరంభ యరువున.

క. మురజంబులువాయించుచు। సురగాయకసమితి పాడ సుస్వరములతోన్
మెరుగఁ జెలఁగుఞ్జుమువలె। సరవిందదళాక్షి నాట్యమాడం దొడఁగెన్.
[illegible] సౌందర్యమంగళమైనగళమునఁ జిలిబిలిపాట మున్నులునటించు [illegible]విమాస్తము లగ్గబాతంబుల నభినయించు.

ఖంజనచయకాంతిభంజనం బగుకన్నుఁగవను భావంబులు గ్రాలుచుండ
కల్హారకమనీయకాంతిరంజితము లౌపదములు తాళానుబంధ మొనయ.

గీ. తాళములుదీర్చుచోఁ దనంతట నెకదలు। వజ్రతాటంకకాంతులు వరలి చెక్కు-
టద్దములఁ దోఁచి తద్దయు ముద్దుగుల్క। మోద మిగురొత్త నాడె నమ్ముద్దుగుమ్మ.

అట్టిసమయంబున,

చ. కనకమయంపుఁగుడ్యములు గారుడరత్నకవాటకోటులున్
దినమణితుల్య వజ్రమణిదీపితచత్వరముల్ విచిత్రకే
తనములు సత్ప్రవాళముల స్తంభములుం గలదివ్యవైభవో
న్నతసుసౌధమై వెలిగెఁ బంజరి యంతయు విస్మయంబుగన్.

ఉ. అందొకచోటఁ గేళిగృహ మచ్చెరువై శుకశారికావళుల్
క్రందుకఁ బల్కుచుండఁ నది గన్పడె మంచము నిల్వుటద్దముల్
గందపుఁగిన్నె ప్రాసురటి కమ్మనిగారపుజాలవల్లికల్
క్రొందళుకుంబసిండితబుకు ల్వెలుగొందుచునుండెనచ్చటన్.

మఱియునందు భోగోపకరణంబులనేకంబులు నిండియుండుటం గాంచి చంద్రసేన మొదలగువార లాశ్చర్యమగ్నమానసలై యుండ నాయచ్చర లాదంపతులం బడకటింటికంపుఁ బ్రయత్నంబులతో వారలనచ్చోటనుండి తోపిన లజ్జాకులితయై యందుం జొరఁబోక యీడిగిలంబడుచు సఖియలపురుగున నిలిచి ముందరికడుగులిడనీకులుకులాడిం గొందఱు మందయానలు బోదివి సరసాలాపంబుల నిట్లనిరి.

సీ. తమికొద్దిబిగువుగుత్తపుగుబ్బ లదిమినఁ బగులునో యని భయపడియెదో కో-
మోహంబుకోలఁది తేమోవినొక్కిన తేనియలు గారిపోనని తలఁచెదో కో-
వలపుకొద్దిగ రతివ్యాయామమున మించి నలుపు మైదీఁగె నంచులుకెదో కో-
బాలిమైఁగెళలంటి పలుమరు సొలయించి యలయించు నని వెఱపందెదో కో-

గీ. సహజలజ్జాసఖీమణి సరసనుండ। నెట్లు పతిఁగూడనౌనని యెంచెదో కో-
గానిచోఁ బ్రాణనాథునికడకుఁబోక। యిచటఁ దలఁపంచుకొనియుండె దేల బాలా.

అనివ నందు మఱియొకతె వచ్చి యాబాలికామణిని సందిటంబట్టికొని యోగోలా యేలనేయిట్టిభయము? నీ ప్రాణనాయకుని కేను కొన్నిహితంబులు పల్కి నీకీజంకు వదలించెదను రమ్మా అని చెప్పుచు వెనుక కీడిగిలంబడునాయింతిని మెల్లన ననువుతోఁదిగిచికొనిపోయి యాసుందరాంగుని సరస నిలువంబెట్టి యిట్లనియె.

సీ. తాఁకినగందునీతన్వితనూలత వలపుతోఁ గౌగిళ్లనలపఁబోకు
మీఁటినవిచ్చునీబోటికుచంబులు గట్టిగాఁ గరముల బట్టఁబోకు

లేనెలఁ దెక్కుడు దీనిఁ జేనివాతెఱయందుఁ జెంపుతోఁ బలునొక్కు లుంపఁబోకు
పాలుగారెడుదీనిబంగారుచెక్కిళ్లు పలుమాఱుముద్దులఁ గలఁచఁబోకు,

గీ. యౌవనము నిండి నన బోడి ప్రాపు మెలికి । దొరకటారి తెఱంగునఁ దోఁచుదనుక
కుసుమసుకుమారదేహను గూడి గాఢ । రతుల గాసిలఁజేయఁగరాదు వినుము.

అనిచెప్పి యాచెలువకేలువట్టి యాతనిహస్తంబునఁబెట్టి యందఱు నచ్చోటు వాసి వెలికివచ్చిరి. ఇంతలో నొకప్రక్కనుండి మహాగద యొకటి మాపునధరియించి యతిభయంకరంబులగు దీర్ఘదంష్ట్రికాంతులు మేదఃపంకసంకలితంబయి యుండ నురంబున నొలయ నొకమహాకాయుం డగురక్కసుండు సనుదెంచి యాకేళీగృహప్రాంతంబున నున్న కన్నియలు తన్నుంజూచి భయసంభ్రమాక్రాంతలై చెదర నతిరయంబున నావంపతులుండు చోటుసొచ్చి పచ్చవిలుకానిములికియనందగునట్టి యామచ్చకంటిని బట్టుకొని యిట్టట్టు గదలనీయక తనయంకతలంబున నిడుకొని.

సీ. విరిజాజిపూసరుల్ పీడియల్లలనాడ మగువకొప్పొకచేతఁ బిగియఁబట్టి
తళుకుఁజెక్కులను బత్త్రములు మాయఁగ వేగ మోముమోమునఁ జేర్చిముద్దుబెట్టి
గాఢనఖక్షతాక్రాంతమై సొగసేదఁ జన్నారిచనుగవ చిక్కఁబట్టి
యార్ద్రిదంతక్షతు లంతట గలయంగ సుమపోవి మొనపండ్ల నొక్కిపట్టి,

గీ. అసదుకోకొను నులియంగ నానిపట్టి । ప్రీతి నూరుద్వయంబును బెనగఁబట్టి
కంపమందంగ నంగంబుఁ గౌఁగిలించి । రక్కసుం డాకృశాంగిని రతికిఁ దిగియ!

క. బలుమార్జారముచేతం । జెలువరఁగాఁ దగులుకొన్న చిలుక తెఱఁగునఁ
గలకంఠి చేయునదిలే । కలయుంచు వెతగూరుచుండె నందఱుసూడన్.

అట్టిసమయంబున నాసుందరుండును మహాక్రోధంబుతోఁ లేచి ఖడ్గంబొరవెరికి యారక్కసుం డగ్గతి యోరీరాక్షసాధమా యిదేలిన్ను నీకన్నియకుం బ్రీతిగా మన్ను పథంతికిఁ బలివెట్టెదఁ జూడుమని బాహువైకెత్తి ప్రహరింపంబోవుఁడు నాకసంబున నీరక్కసునిఁ జంపవలదు చంపవలదని యొకమాటవినంబడియె. ఆ శబ్దంబు వినంబడు దిక్కున కెల్లవారును జూచుచుండ మహాఘోరరూపిణి యగునొకరాక్షసి యాచోటికి వచ్చి తొల్లివచ్చియున్న యారాక్షసునిజుట్టుపట్టుకొని వంగదీసి వీఁపునఁ బిడిగ్రుద్దులు గ్రుద్దుచు వోరీ నీకెప్పుడు నిట్టి దుర్బుద్ధియేకదా? నన్నుంగాక యన్యకాంతం జూడవల దని నేఁజెప్పియుండ లేదా. నాకెఱుక పడకుండ యెప్పుడు తప్పించుకొని యి[illegible] డంచితివో. హా హా! అని గ్రోసిన నారక్కసుడు [illegible] నల్లఁ ద్రొక్కుచుఁ డిల్లపడిగిఱగిఱందిరిగి ప్రాణంబులు విడిచెను. అది [illegible] రాక్షసకాంత [illegible]త్తి పోదుకొనుచు అయ్యో నాముగఁడు [illegible] ఇఁక నేమి

సేతును. మఱియు లేక యొకనిమిత్తంబైన భూమిపయి నుండఁగూడదు. ఈ క్రూరుఁడగు రక్కసుండు వచ్చినసేమి? ఈచోట నుండు చక్కనిసామిం దగులుకొని దర్పకబాధఁ దొలఁగించుకొని పోదనని యాతని మాయఁ జిత్తుకొని యాకాశమార్గంబున నరుగ జనియెను. అది గాంచి యాసుందరి యచ్చటనుండు గంధర్వులపాదంబులపయింబడి యేడ్చుచు నా నాథుని విడిపించి నన్ను రక్షింపుఁడని యాక్రోశింప వారును గడంగి శక్తితో మరల ముసల ముద్గరాద్యాయుధంబులు ధరించి యా రాక్షసుఁడుండుచోటికేగని దానిం జంపి యా సుందరునిం గొని తెచ్చి యాకాంతకిచ్చిరి. గంధర్వనిహతయగు నా రక్కసి యొడలు భూత లంబునం బడి చెల్లాచెదరై రక్తబిందువులు గ్రక్కుచుండెను. ఒక్కొక బిందువునకొక్కొక రక్కసుఁడుగాఁ గోట్లకొలంది పొలసుదిండులా దేవగాయకులం బట్టికొట్టి నిగతప్రాణులం జేసిన నాసుందరాంగుఁడు నొఱవెలికిన ఖడ్గంబుం గొని మండలభ్రమణంబులు సేయుచు నా క్రవ్యాదుల నెదిరించెను. వారి కతిభయంకరంబగు మహాయుద్ధంబయ్యె. అప్పు డామనోహరుండు తనకాంతాతిలకంబును చంద్రసేనయొద్దనుండ నియమించి శౌర్యం బున విజృంభించి శత్రులం జంపనుంకించి యాకసంబున కెగసెను. ఒకింతసేపటికి భూమి మీఁద నా రక్కసుల శిరంబులు వడగండ్లపగిది రాలుచుండెను. కబంధంబులు యుద్ధరం గంబు నిండి పర్వతాకారంబులయిన గుంపులు గుంపులుగఁ గనఁబడెను. ఇంతలో బల వతితేజోవంతంబయిన యాసుందరాంగుని శిరంబు నేలపయింబడఁ గాంచి యందఱు శోకాకులితచిత్తులైరి. ఆతనిభార్యయు మిగుల వగచుచు నో చంద్రసేనా యిఁకనేమి సేయంగలనే! నా భర్తప్రాణంబులు వాసె; ఇఁక నీరక్కసులచేతికిం దొరకకుండఁ గాపాడుమని వేడుకొనఁగా చంద్రసేనయును నేమియుం దోచక యుండ నన్న్యాసిని యా దానితో నో కన్యకా శరణాగతులవిడనాడుట పాడిగాదు. నీజనకునికిం జెప్పి యంపి వీర భటులరప్పించి యీరక్కసులం జంపించి యీ కాంతం గావుము. అనఁగా నా చంద్రసే నయు నచ్చోటనుండు నొకదాసికం బిలిచి యిక్కడ జరిగిన యీ వృత్తాంతము విన్నవించి చతురంగబలసమేతుండై నా జనకుని యుద్ధసన్నాహముతో రమ్మని చెప్పుమన నదియుం బల్లె యని యచ్చోటు వదలి కదలిపోయెను. మఱియు నొకముహూర్తకాలంబునకు దీర్ఘబా హువు చతురంగబలసమేతుండై వచ్చి యచ్చటి రక్కసులనతికట్టి యుద్ధభూమికిం బలి పెట్టిన నందొక్కరుండా దీర్ఘబాహువుం బట్టి రథంబుతో నింగితలంబునం గొట్టిన నాతండు తనరథంబుతో డమట్టెలోనం గలసె. అదిగని చంద్రసేన మహావ్యసనాక్రాంతయై తనజన కుని మరణంబునకు వగచుచు నా రక్కసులు తన్నుం బట్టికొననుంకించి పైకిరాఁగా భయముపడి యాసన్న్యాసిని మఱుగుఁ జొచ్చెను. మఱియు నా రక్కసులు పుడమి యీనిన చందంబున నెక్కుడం జూచిన తామును యా సైనికుల నురుమాడి హాహాకారంబులు సేయుచు నొక్కొక్కరొక్కరుఁగా నా యచ్చరలనందఱ నుందగుబు కొని సురాపానం

టులు సేయుచు నున్మత్తకంబయిన కైపున నొడలు దెలియక యాడుచుం బాడుచునుండ నం దొక్కరుని కాయచ్చర మిగిలియుండమి నాచంద్రసేనం బట్టుకొన నతివేగంబున రాఁగా రాజకన్యక యో భగవతి నన్ను రక్షింపుము ; నీకంటె రక్షకు లెవ్వరును లేరు ; ఈ రాక్షసుని సంహరింపుమని వేఁడుకొనుచు దాని గళంబు దృఢంబుగఁ గట్టికొన నదితటాలున నగిరి యాకాశమార్గమున బహుదూరంబు చని యొకచోట దానిం దించి యోదార్చి యో చంద్రసేనా నాయోగబలంబుచేత నిన్నా రాక్షసభటునకు దొరకనీయక రక్షించుకొని యిచ్చటికిం దెచ్చితి. నీతండ్రి మొదలగువారు నాతపోబలంబుచే మరలఁ గొంత కాలంబునకుఁ బ్రతుకగలరు. అందుకుఁ జింతింపకుము. ఇచ్చట నాతపోవనంబునకుం జని కొన్ని దినంబు లుందము. నన్ను నీవు తల్లికిని తండ్రికిని మారుగా భావింపుము అని చెప్పి యొకపర్వతగుహాముఖంబున దానిం దీసికొనిపోయె. నేనును దానితో నంతవరకు వచ్చియుండియు మీఁద నలబ్ధమార్గుండనై యచ్చోటికి సమీపమునం దిరుగుచు నీనగరముం జేరితిని. కొన్ని దినములు స్వేచ్ఛం దిరుగుచుండి యనతిచిరకాలంబునన నీ మేడమీఁద వ్రాలిన నీవు నన్నుం గాంచి పూర్వస్నేహంబున నాదరించుచున్నావు. అని యా కలకూజితము తనవృత్తాంతంబుఁ దెల్పెనని మదనమాల చతురికకుం జెప్పె. ఓ మంత్రికుమారుఁడా యిది నీకుం గథాసందర్భానుగుణంబుగ వచియించితి. అనఁగా మంత్రికుమారుండును రాజకీరముం జూచి ఓ కలకూజితమా యనంతర మా మదనమాలా రాజకుమారుల వృత్తాంతం బేమయ్యె నదియెఱింగింపుమన రాజకీరము మంత్రికుమారుఁడా నేనిచ్చోటికి వచ్చి బహుకాలంబయ్యె. ఒకనిమిషంబైన నన్నుం జూడక యుండు నేని యా మదనమాల యేమియుం దోఁచక పరితపించును. ఆహారంబైన నొల్లదు. విన్నదనంబుతో మిన్నక యుండును. ఆకన్నియకు మోము సూపి యెన్ని కార్యంబులున్నను విన్ననువునఁ జక్క బెట్టి పన్నుగ మరల నేతెంచి వృత్తాంతంబు విన్నవించెదనని చెప్పుచుం దిరిగి చూచి ససంభ్రమంబుగ నక్కటా మనకమలవతి భయసంభ్రమంబులతో నతిత్వరితగతి నేతెంచుచున్నయది. ఇందుకుం గతంబేమియుండునో? రాజకుమారుని రహస్యవృత్తాంతంబు ఘాటితంబై యందువలన నేమైనఁ జెట్ట సంభవింపనున్నదో, హృదయంబేమియుం దోఁచక తత్తరించుచున్నది యనునంతలోఁ గమలవతియు నతిత్వరితగతి నేతెంచి హృద[illegible]నియుదర నడుగులు తడంబడ బిట్టు నిట్టూరుపులు నిగుడ్చుచు హృదయనిహితకరాబ్జాతయై దైన్యంబున గాకరంబైన మొగంబుతో బయలు వెడల లేని వచనంబుల నిట్లనియె. ఓయమ్మా మన కళావతిం గాంచితిరే? అది యిచ్చటికి వచ్చియుండెనే? భగవతి సాంఖ్యాయని యిప్పుడు తన పర్ణశాలనుండి సితచంద్రసౌధంబునకుం జని రాజకుమారునిం గాంచి విచారించ బయలు వెడలినయది. రాజకుమారుండు మదనమాలాసహితుండై మధుమంతోద్యానమున నున్నవాఁడు. సితచంద్రముం జేరనో చేరఁడో?

యెఱుంగను. సాంఖ్యాయనిగాంచునప్పుడు సితచంద్రంబునం గుమారుండు లేనిచో మహాప్రమాదంబు సంభవించు. ఆభగవతికిం గోపంబువొడమెనేని భూమియెల్ల వడవడ వడంకు. పర్వతంబులును బగిలి బ్రద్దలువాఱును. ఆకసంబును విఱిగి భూమిపయింబడు. అమరులెల్ల భయభ్రాంతులై పరువులిడుదురు. కట్టా యెట్టిచెట్ట సంభవింపనున్నదో యెఱుంగ. నాకప్రతివిధేయంబైన యీ కార్యంబునం గళావతికింగాక యితరులకుం జేయునది లేదు. కళావతియుం గనంబడదు. కుమారుండు సితచంద్రంబునం గనంబడండేని తక్షణంబున శంసయాపన్నమానసయై యోగచక్షువుచే భూతంబగు వృత్తాంతంబరయు! ఆమహనీయచరిత్ర దివ్యజ్ఞానంబున కందని వృత్తాంతంబులు లేవు. ఏదైన నొకకారణంబు వొడమినంగాని యోగజ్ఞానంబుచే నెల్లవృత్తాంతంబులరయంబూనదు. అట్లుకాంచెనేని మదనమాలా మందారమాలావృత్తాంతంబులును రాజకుమారునిదుర్నీతియును భగవతిహృదయంబున కవగతంబుకాకమానదు. ఏమిసేయనగును. గరుడగామికృపావిశేషంబునంగాక యిదియితరులకు సమాధాతవ్యంబుగాదు. అనిచెప్పిన నాకమలవతిం గాంచి మంత్రికుమారుండు ప్రియసఖీ! కళావతి యింతకుమున్న వచ్చి యీపంజరంబుతో నీచిలుకనిచ్చోనునిచి నాతో నేమియు మందలింపక యతిత్వరితగతి సితచంద్రంబునకుంబోయె. ఆకళావతిచని యొకజాముకావచ్చినది. వేకువకుముహూర్తముకలదనంగా నిటకువచ్చినయది. ఇంతదనుక మరలిరాలేదు. అనిచెప్పినవిని కమలవతి యొకించుక సంతసంబంది యహా! కళావతి యతిచతుర! సాంఖ్యాయనిసితచంద్రంబునకు వచ్చునని యూహించియె తానచ్చోటికిం జనియున్నది. రాజకుమారుండు నచ్చోటికి వచ్చియుండు. మనము భయపడవలసినది లేదు. అనిచెప్పి కమలవతియు నచ్చోటన యొకయాస్తరణంబుపై నుపవిష్టయయ్యె. కలకూజితయును వారలవీడ్కొని మదనమాలయుండు సాగరధవళంబునకుం జనియె.

తృతీయతరంగము సమాప్తము.

శ్రీ రాధాకృష్ణపరబ్రహ్మణేనమః.

చమత్కారకథాకల్లోలిని.

చతుర్థతరంగము.

క. సత్యాజాంబవతీయుత
నిత్యశ్రీయుక్త రుక్మిణీప్రియ కృష్ణా
దైత్యారి దేవకీసుత
భృత్యాయితరాజమౌళి ప్రీతి న్వినుమీ.

ఇట్లు కమలవతి సుఖాసనంబునయింగూరుచుండి యనేక ప్రస్తావవశములగు మాటలుమాటలాడుచుండం గొంతతడవునకుఁ గళావతియచ్చోటికివచ్చి సంతోష వికాసభాసురముఖాబ్జాతయై యెదుటనిలిచిన నాకాంతంజూచి కమలవతి యిట్లనియె. ఓప్రియసఖీ నీమందహాససుందరంబగు ముఖారవిందంబుంగాంచినమాత్రమునన భగవతి సాంఖ్యాయనికి మదనమాలామందారమాలా రాజకుమారులవృత్తాంతంబు విదితంబుగా లేదని యెఱింగితిమి. అయిన నీమంగళంబు నేటికిమనకు సమకూరినందుకై మనమెంతయు సంతసంబున నీప్రొద్దుగడపవలసియున్నది. కాన తదాశ్రితంబగు కథాసందర్భంబును నాలకించుచు నాయుత్సవమును పూర్ణముగావింతము. మొదటినుండివృత్తాంతము విశదీకరింపుము. మంత్రి కుమారుఁడును తచ్ఛ్రవణకుతూహలాక్రాంతాంతరంగుఁడైయున్నవాఁడనఁ గళావతియు సుఖోపవిష్టయై కమలవతీమంత్రికుమారులతో నిట్లనియె.

ప్రియసఖీ కమలవతీ యఘటితఘటనాపటీయసుండగువిధాతశక్తి యచింత్యము. అపరిమేయము. అవార్యము. అప్రతివిధేయము. అనంతము. అతఁడు మొదట దుఃఖముల సమకూర్చినట్లుకూర్చి యాదుఃఖంబులసుఖంబులంజేయంగలండు. తొలుత మిన్ను విఱిగిపైబడవచ్చినట్లు దుఃఖంబులుసంభవించు; నట్లు సంభవించినకష్టంబులు ఏటినీరు తీసిపోయినట్లు గతించు. ప్రియసఖీవినుము. మధుమంతమనుద్యానమున మదనమాలా రాజకుమారులు సుఖంబునవసియించుచుండఁగా వేకువజామున నేనచ్చటికింజని రాజకుమారునిసితచంద్రంబునకును మదనమాలనుసాగరధవళంబునకుంబనిచి తద్వృత్తాంతంబీ

మంత్రికుమారునికిం దెల్పం దలంచి మందారమాల రాజపుత్త్రాపహృతమానసాజ్ఞాతయై యుండుటం జేసి కలకూజితమున నుపచారంబులు సలుపం బ్రయత్నపడదుగాన దీనినస్వగృహంబునకుం గొనిరాందలంచి దానిని పంజరంబుననునిచి కొనివచ్చుచుండంగా నడివీథిలో తరళిక యెదురయ్యెను. దానిం గాంచి యో తరళికా యెక్కడనుండి వచ్చెదవు తెల్పుమని యడిగితిని. భగవతి సాంఖ్యాయని యుటజమునుండి వచ్చుచున్నాననెను. అందుకు నేను తరళికా భగవతి యిప్పుడేమి సేయుచున్నదియని యడుగంగా నది యో కళావతీ సాంఖ్యాయని యింతకుముందర మనుపనీతంబు లగుశుద్ధోదకంబులం బార్వతీపత్యభిషేకంబులొనరించి యితరపరిచారికోపనీతంబులగు ఫలపుష్పాక్షతల నాదేవునర్చించి హృదయపుండరీకంబునం గొంతతడవు తదీయదివ్యమూర్తిని ధ్యానించి బ్రహ్మాసనంబుననుండి లేచి యిప్పుడ సితచంద్రంబునకుం జనుచున్నది. ఆమె తన్మార్గానుసారిణియగుచు నేనిటు వచ్చుచున్నాను. అనంగా నేనును నామనంబున కటకటా సితచంద్రంబునకు సాంఖ్యాయని ప్రవేశించునప్పుడు రాజకుమారుండు లేకుండెనేని యామె తనదివ్యజ్ఞానంబునం గాంచి వృత్తాంతంబుల నరయు. అందుచే బహుకష్టంబులు సంభవించు. కాన నామె సితచంద్రంబుం బ్రవేశించకముందర నేనచ్చోటికిం జని రాజకుమారుని కెచ్చరిక పలికి యుండనగు. కాలవిళంబం బయ్యెనేని కార్యంబు చెడు. అని యాలోచించి యా తరళికతో నేమియుం బలుకక యతిత్వరితగతి నేతెంచి యీ మంత్రికుమారునితోంగల కూజితమునకు నంగసంస్కారాదులు నాహారాదులు నిర్వర్తింపుమని చెప్పి యతిత్వరితగతి సితచంద్రంబునకుం జనితి. అప్పటికి సాంఖ్యాయని సితచంద్రమునకించుక దూరంబున నేతెంచుచుండె. నేను నామె చక్షుఃపథంబునకుం దగులక యా సౌధపు నుద్యానమార్గద్వారముగుండ లోపలం బ్రవేశించితి. అప్పుడ రాజకుమారుండు మధుమంతమునుండి వచ్చుట కేర్పఱచంబడి యుండు గూఢమార్గముఖమునుండి బయలు వెడలుచుండె. ససంభ్రమం బగు మదాగమనంబున నాతండు సంభ్రాంతుండై మన్నివేదితంబగు సాంఖ్యాయనీసమాగమనంబు విని యపరిమితంబగు భయంబుచేతం గూడ నాకాలంబున స్నాతుండై ధౌతాంబరంబులు ధరియించి సూర్యోపస్థానంబు చేసి సాంఖ్యాయనీసమాగమనంబునకుం బ్రతిదినమును బ్రతీక్షించుచుండవలసిన జపశాలకుం జని తదాగమనంబునకు వేచి యుండెనుగాని కాంతాసంభోగచిహ్నంబులతో నొప్పియుండు తన దేహమున నీటం గడిగి మాఱు వేషంబు ధరియించుటకవకాశమును వీలును లేనివాండై యుండెను. అతండా శాలయందడుగిడునప్పుడు భగవతి సాంఖ్యాయనియుం నచ్చోటికిం జనుదెంచె. అట్లు చనుదెంచిన సాంఖ్యాయనికి రాజకుమారుండు దూరమునుండియె భక్తిపురస్సరంబుగ నమస్కరించి లేచి యధోముఖుండై యేమియుం బలుకక యూరకుండె. అప్పుడు.

సీ. ఆర్ద్రీదంతక్షతు లంకెటఁగలసినసొగసు మీఱినమోవి చిగురువాని
నఖసాంకలక్షచోటులై జాగరకషాయకాంతి మించెడివిప్పుకనులవాని
కుచకుంభచందనకుంకుమ చిహ్నంబులొప్పులొల్కెడు వక్షమొప్పువాని
కామినీభుజలతాకలితకంకణ చిహ్నకమనీయబాహుయుగ్మంబువాని
గీ. వాసనామాత్రశేషమైవన్నెకెక్కు। ఘుమఘుమాయించుమైపూఁతకొమరుమిగుల
మృదితభావంబుగన్పట్టుహృదయహారి। తనువుగలవానిఁగనియెభూధవకుమారు.

ఇట్లు గాంచి భగవతి సాంఖ్యాయని యించుక సంశయించి కించిదంకురితరోషారుణితముఖాబ్జాతయయి నిరూపించిచూచునప్పుడు నాహృదయంబు భయసముద్రంబునమునింగి యితికర్తవ్యజ్ఞానశూన్యంబై వృత్తిరహితంబగుచు మూఢంబైయుండె. భగవతియు నాకుమారునిం దిలకించి యోకుమారా తొల్లి నేనిచ్చోటి కేగుదెంచునప్పుడు నీవు పరిపూతుండవై స్నానం బాచరించి సంధ్యోపాసనంబుచేసియుందువు. ఈ దినం బట్లుగాక కేవల మమృదితములగునంగములతోను, నిద్దురమబ్బునిబ్బరంబై యుండుకనుదమ్ములతోను, కుచకలశకుంకుమచిహ్న ముద్రితంబగువక్షంబుతోను, అత్యలసంబగు గమనంబుతోను, అసౌష్ఠవంబగుశరీరంబుతోను, అధికంబగునిశ్వసితంబుతోను, గనుపట్టుచున్నావు. లోకంబునం గందర్పునియాజ్ఞ యఖిలజంతుసంతానవంచనాచంచువై వెలయుచున్నది. అందుకు నానా వికారవిహారస్థానం బగుయౌవనంబును తోడై ప్రవర్తించుచుండు. అతిలలితంబు లగునా యా భావంబులును పురుషులధైర్యంబువ్రేత్తుగ నపహరించుచున్నయవి. ఇన్నియుండెరి నప్పుడు లజ్జయనునది నిర్జితంబగు [illegible] యొకమూలనడంగు. వినయమువినివారింపం బడినచందంబున నావలికేఁగును. ధైర్యమున్మథితంబైనరీతి క్షోభంబునొందు. వివేకము విశసితంబై నపడఁపునవినష్టంబగును. ఇప్పుడు నిన్నుంగాంచిన రతిరమణబాణగోచరత్వంబు నందినవిధంబుగ నాకుందోచెడిని. నీవెవరివిషయంబున నపరాద్ధుండవైతివో? ఈసుందరీ మందిరంబుననుండుమందయానలు నాకుఁబ్రాణసమానలు. మఱియు నాకుం దనూజాతలనందగిమద్రక్షితలై యున్నవారు. వారలెల్లపాతివ్రత్యభూషణలుగాని సాధారణలుగారు. నీవును మహాకులప్రసూతుండవుగాని కేవలుండవుగావు. నీచకృత్యములయందు నీమనంబు చొరదని నేఁదలఁచియుందు. అదియట్లుండనిమ్ము. నాకురోషంబుత్పన్నంబగునేని చరాచరంబులుగడగడవడంకు. త్రిమూర్తులునుభయభ్రాంతులై తమతమకృత్యంబులఁ దడబడుదురు. సూర్యచంద్రులు తమతమగతులుతప్పి యొప్పుచెడుదురు. అనియిట్లు సాంఖ్యా[illegible] రోషరూక్షంబుగఁబల్కుచుండ నేనునామనంబున నోహో యీసాంఖ్యాయని [illegible]ని యాకారవేషంబులు గాంచి యితఁడెవ్వతెనో కాంతామణిం దగిలి

కొని దాని ప్రాతివ్రత్యాదులను చెరిపెనని తలంచినయది. ఈమె మనంబునంగల కోపము శాంతిపఱుప నెవ్విధియుం జూపట్టదు. ఏమిసేయుదు. అని యించుకసేపు చింతించి సంతప్తహృదయంబుతో నిట్లువక్కాణించితిని. ఓభగవతీ నీదివ్యజ్ఞానంబున కెఱుకపడనిది పదునాలుగులోకంబులను గనంబడదు. నీ తపశ్శక్తిచే సకలజంతుసమూహంబులమనోగతంబులఁగూడ నీవెఱుంగుదువు. అట్టినీయుండుచోట మనంబుననైనం దలంపరానియిట్టి సాహసకృత్యంబులఁజేసి భవదీయకోపానలజ్వాలల వేగంగమకించఁగల వాఁడెవ్వండును లేఁడు. భవదీయతపోవిశేషంబునంజేసి జాతివైరంబులుగల మృగంబులుగూడ తమతమసహజవైరంబులెడబాసి పరస్పరమైత్రితో జరించుచున్నవి. ఒక జంతువైన కామాతురంబై కనుపట్టదు. కేవల శమప్రధానంబై వెలయుచుండు నీనగరంబున భవదాజ్ఞలేక తృణమైననల్లాడదు. అట్టి నీ యాజ్ఞావశవర్తియగు పరిజనము ఇట్టి కట్టిండికృత్యంబున కొడిగట్టుననుటయెట్లు. వినుఁడు. ఈరాజకుమారుండు చంద్రచూడ చరణకమలధ్యానధురీణుండు. అనవరతమీసితచంద్రంబున నేకతంబవర్తించుచు సంధ్యాత్రయంబునను సావిత్రి జపియించి సాంబమూర్తిదివ్యమంగళవిగ్రహంబు ధ్యానించుచుండు. నిన్న చతుర్దశియగుటంజేసి సాయంసంధ్యోపాసనానంతరము చంద్రమౌళి దివ్యమూర్తినిదర్శింపనెంచి నాతో మందలించె. నేనుమనంబున నీతని భక్తికిమెచ్చి యింతకుం జెంతనున్న భవానీమందిరంబునకుం దోడ్కొనిపోతిని. అచ్చో నాజగన్మాతను నమస్కరించి విరచితాంజలియైస్తుతియించుచుండనక్కడకొకసిద్ధపురుషుండేతెంచి కుమారునింగాంచి యితనివృత్తాంతంబువిచారించి మించినప్రీతిచే నాయోగి భవభావానీదివ్యాంగంబుల దేవతాకల్పితంబులగుభస్మమును హరిద్రాపంకంబునుగొని కుమారుని కరంబుననిడి యిదిదేవప్రసాదంబు; దీనినిధరియింపుము మేలుగలుగును; అనిచెప్పిన కుమారుండునట్లధరియించి మఱియొకింతసేపాదేవాలయంబునం గలుగువిశేషంబులం గాంచుచుండి యింతలోపలనవేకువకాఁగా నాతోఁగూడనిచ్చటికివచ్చె. ఈకారణంబున నీతనికినిదురలేదు. భస్మోద్ధూళనంబుచే శరీరమించుక పాండురంబై కనఁబడుచున్నది. దేవీ ప్రసాదరూపంబుగ లభియించినహరిద్రారసంబువక్షంబుననుఫాలంబునను ధరించికొనియె. ఇదియెవృత్తాంతంబని చెప్పుచుండఁగా నొకయోగీశ్వరి యొక వజ్రమయమగుపెట్టియను చేతధరియించుకొని నాగబెత్తంబుమఱియొండుకరంబునందమల్చి యంధకారపటలసమం బగుజటాభారంబు సమీపస్థలంబులకుతమాలకాంతారప్రభలనావహింప నాకాశయానంబుననేగుదెంచి సాంఖ్యాయనికినమస్కరించిన నాభగవతియు నిరువదివత్సరంబులునిండక యుండునాయోగినీకన్యకను హస్తములు సాచిశివశక్తి కౌగిలించుకొని యానందబాష్పధారలనాదలఁదడుపుచు వత్సే కామందకి నేమమేనా? సౌదామినినేమంబుగనున్నదే? మాయెడలనేర్చినయోగవిద్యల

నిర్విఘ్నంబుగ ననుష్ఠించుచున్నదియే? ఆయమయొద్ద నీవు ననుకూలత్వమున యోగవిద్యాభ్యాస మొనరించెదవే? నిన్నుం జూచినంతన మాకుమా ప్రియశిష్యయగు సౌదామినిం గాంచినంతసంతసము మనంబునం గలిగె. మిగుల సంతోషభరితాంతరంగనైతిని. అని యనేకవిధంబులుగ నాసాంఖ్యాయని యుపచారోక్తు లుపచరింప నా కామందకియు వినయభయభక్తులతో నిట్లనియె. ఓభగవతీ మీదివ్యకృపాకటాక్షమునకుం బాత్రులైన వారలకు నెందునైన నేమంబునం గొఱంతయున్నదే? తమ ప్రియశిష్యయగు సౌదామిని యీవజ్రపుంబెట్టియను మీయొద్ద నొప్పగించుమని యాజ్ఞ చేసినన్నంపె. ఇది మీహస్తంబున కప్పగించితిని. మఱియొకవృత్తాంతంబును అషట్కర్ణంబుగా విన్నవింపుమని చెప్పి పంపినయది. కానన ది యవధానదానంబునం జేసి యంగీకరింపుఁడు. అనఁగా సాంఖ్యాయనియు నట్లకానిమ్మనిన నా సౌదామినిసమీపంబునకుం జని యామె చెవిలో నేదో యొకింత సేపు వచియించినయది. అది వినినతోడన యాసాంఖ్యాయనికి హర్షమును, వ్యసనంబును, భయమును, మనంబునముప్పిరిగొనియున్నవి యాని తత్తత్కాలజనితముఖభావంబులచే బరిజ్ఞాతంబులగుచుండె. నేను ఆబాలయోగినిం గాంచి దానిరూపరేఖావిలాసంబుల కచ్చెరువంది మహాభోగార్హంబై మృదుతరంబగునీయంగకంబును ఈబాల యిట్లు యోగనిష్ఠలచే గాసిపఱచుటయేలకో? ఆహా. దీనియంగసౌష్ఠవంబుం గాంచిన లోకసార్వసార్వభౌమపతికుమారుని జెట్టపట్టి పట్టభద్రయై యుండందగునని తోచెడిని. ఇది యట్టులుకాకకేమి యోగినియైయుంగను; అని తలంచుకొనుచుంటిని. ఆయోగినియు సాంఖ్యాయని చెవిలో వృత్తాంతంబు చెప్పి యామెను వీడ్కొని యాకాశయానంబునం జనియె. సాంఖ్యాయనియు నావజ్రపుంబెట్టియను దెఱచి యందులోనున్న హారంబులను రెంటిని తనచేతంబైకెత్తెను. అందొకటి నవరత్నమయంబును అనర్ఘరత్నప్రభాపుంజపింజరితదశదిశాంతరంబునై వెలుంగుచుండె. మఱియొండు అతిరుచిరవర్తులముక్తాళిగ్రథితంబై శేషభోగిభోగసంకాశంబుగఁ బ్రకాశించుచుండె. ఇటు పైకెత్తిన నవరత్నహారంబుం గాంచిన రాజకుమారునికి జలజల బాష్పబిందువులు త్రుటితంబగు ముక్తామణిసరంబువిధంబుగఁ గన్నులనుండి యిలకుం జాఱె. అతిగంభీరప్రకృతి గాన [illegible] నిరుద్ధంబగుచుండుటం జేసి యత్యావేగంబున నధరనాసాపుటంబుల స్ఫురియింపం జేయుచు శోకవేగంబు హృదయకుహరంబున నతిశయించుచుండె. కొంతతడవునకు ధైర్యంబవలంబించి రాచకుమారుండు నానిలువంబడియె. అప్పుడు సాంఖ్యాయని యాతని తీరుం గాంచి యోకుమారా కానిపింపు ఈహారంబుం నినది మొదలు పూర్వానుభూతంబుం గాంచిన హానివలె [illegible] చూచుచుంటివి. నీకుం బ్రాణప్రియంబగునది యొకటి దీనిం జూచినమాత్రమున [illegible]కిం దగులకుమతో చెడెని. ఈహారముం దాల్చు నీవతనుదివసితో చెడెని; ఇది [illegible] గానే భక్తిపురస్సరంబుగఁ బరిగ్రహించి ధరింపకొనుము. అని చెప్పి యామెకు

మఱనికొసఁగి మఱియొండుహారంబును తాఁజేతనెత్తికొని మందారమాలాగృహంబునకుం జనియె. ఆహారంబు కంఠదేశంబునధరించినందున నారాజకుమారుండు నభినవోద్భూత మనోహరకాంతియై నక్షత్రమాలికచేఁ బూర్ణచంద్రునిపగిదిం దోతెంచె. సాంఖ్యాయనియచ్చోటువాసిపోయినయనంతర మారాజకుమారునిచే నాహారము జీవంకరణనామకంబనియెఱింగితిని, ఈ హారంబు చేతికందినదాదిగా నాహారంబునుగూడ నా కుమారుండు గైకొన నిష్టపడఁడనితోఁచెడిని. మహానుభావప్రకృతియగుటంజేసి చెప్పనొల్లఁడోయని నేనుదానివృత్తాంతంబునడిగినదానంగాను. క్రమక్రమముగగాని తెలిసికొన ననువుపడదు. ఈమణిహారప్రస్తావవశంబుచే నాయసత్యవచనంబులం బాటించక యాసాంఖ్యాయని యంతకుముందు మందారమాలానిరీక్షణకౌతుకితాంతరంగయై తదాగారంబునకుం జనియె. పూర్వమునం బ్రస్తూయమానంబగువృత్తాంతంబు మఱచిపోయెనని తోఁచెడిని. రాజకుమారుండును స్నానగృహంబునకుంజనియె. నేనిటకువచ్చితిని. ఇదియె వృత్తాంతంబనిచెప్పినఁ గమలవతియు మంత్రికుమారుండును జీవంకరణహారవృత్తాంతంబును మఱియొక హారవృత్తాంతంబును దెలిసికొన మనంబులఁ గోరుచుండిరి. ఇట్లు కొన్నిదినంబులు జరిగె.

ఆసుందరీమందిరంబునకు రాజ్ఞియున్నచంద్రసేనాభిఖ్యం డొకనాఁడు తత్పుర సమీపవనంబులవేటాడంజని కొంతసేపాఖేటకావిహారంబునసలిపి మరలివచ్చుచు నెండకు బడలి యాపురబాహ్యోపవనంబునందుం బ్రవేశించి యదియమధ్యంబునంగనుపట్టు శైత్యసారమను పుష్పనికుంజంబునం బ్రవేశించి డాసినడుమ నుండుశిలాఫలకంబుపైఁబరుండియుండెను. మంత్రికుమారుండును తద్వనమునకువినోదార్థంబుగ నానాఁడుదయమునం జని రాజపుత్రుండు డాసలతాగృహమునకుం బ్రక్కన నుండుమఱియొకనికుంజంబునం గుసుమస్తబక సుందరం బగుతమాలంబు క్రిందంగూరుచుండి చందనానిలాంకురంబుల సేవించుచుండె. అప్పుడచ్చటికి రెండుచిలుకలు మనోహరాకారంబులు సనుదెంచి యానికుంజంబులకు రెంటికిని సంబంధపడుచు వానినడుమనుండు నతిరమ్యంబగు మాకందంబుపయింగూరుచుండి యలఁపుఁదీర్చుకొని యొకింతసేపటికి సమీపస్థలమునునుండు బింబఫలంబులఁగొన్నింటింగొరికి భుజియించి జంబూఫలరసం బాస్వాదించి మించిన మోదంబునఁజనుదెంచి యికిలించుకయేని సూర్యకిరణంబులఁజొరనీయక నిబిడితలతానివహానీరంధ్రంబై యనవరతనిపతితమకరందబిందుబృందసురభిశీతం బగునారసాలపాదపంబుశాఖపయింగూరుచుండె. ఇట్లుకూరుచుండి యాశుకీశుకంబులు పరస్పర ప్రేమరసార్ద్రింబులగు హృదయంబులతో నొండొంటినిముద్దుగొని సరసాలాపంబులుపలుకుచు మహానందంబునం దేలుచుండు నందొకచిలుక యిట్లనియె. ప్రాణనాథా మధురరసమూ నేనొకవృత్తాంతంబు నిన్నడుగవలయునని యున్నదానను. అందుకవకాశమీదినంబున

నిప్పుడు దొరికినది. అదియేమంటివేని? మనరాణి యగుమందారమాల కొన్నిదినముల నుండి బహుదుర్బలంబు లగునవయవంబులతో నీషత్పాండురంబగులవలీతా సౌందర్యంబుఁ గోల్పోవుచున్నయది. దానింగాంచిన నాకునదియొకమహాపురుషునియందనురాగభరితయయి యీవిధం బవగతంబగుచున్నయది; అనిన మఱియొక చిలుక పలుకుచున్నది. ప్రాణనాయకీ కలాలాపా ఆ మహాపురుషుండెవండని నీవునమ్మియున్నావు.

కలాలాపము. నాథా వచియించెదవినుు; ఆమహామహుండు మనయారనుండెడి సితచంద్రసౌధవాసియగురాజకుమారుండని యూహించెదను.

మధురవము. కలాలాపా నీతర్కము సుసంగతంబయియున్నది. నిక్కువమే! తొల్లియాపల్లవపాణి మధుమంతోద్యానంబున నొకపూఁబోదరింటఁ దనప్రియునిం బొందియు నసంపూర్ణమనోరథయైయెడబాసియనవరతంబును తదీయసమాగమసుఖంబు మనంబునంగోరుచు మగుదగావున మనోగతంబన్యులకెఱుకపడనీక మెలఁగుచుండు.

సీ. చిలుకకు పద్యంబుఁ జెప్పనొల్లదు బాల పువ్వులు ముడువదు పువ్వుఁబోడి
జలకంబులాడదు జలజాతలోచన యాహార మానదు హంసగమన
సఖులతోఁ గ్రీడింపఁజనదు చంద్రానన వెన్నెలబయిటికి వెడల దబల
మలయానిలమునకు మది భీతిలును చాన శుకపికారావముల్ సుదతి వినదు

గీ. మది భరింపగలేనట్టిమదనబాణ । జాలనిర్ఘాతపతనసంజాతవేద
నావివాస్తితధైర్యయైనళినసేత్రి । కరధృతకపోలయై దైన్యగతిఁ జెలంగు.

కలాలాప. ప్రాణనాథా నీవువచించినదివాస్తవమే. ఒకనాఁడామందారమాల సఖియలు కమలవతియుఁ గళావతియుం నీయమను గుఱించి మాటలాడునప్పుడు కళావతింగాంచి కమలవతి యిట్లనియె. అదనేనువింటి.

శ్లో. నబరీభరీతి కబరీభరే స్రజో నచరీకరీతి మృగనాభిచిత్రకం
విజరీహరీతి నపురేవ మత్సరో వివరీపరీతి నచ విప్రియంసఖీ.

[ఓకళావతీ మనసఖియగు మందారమాల తొలుతటివలెఁ గనఁబడదు. ముందు పువ్వులంగాంచినచో నత్యాసక్తిఁదీసికొని తానెముడుచుకొనును. సఖులువచ్చిముడుచు నంతవఱకాలస్యముసహింపదు. అట్టిది యిప్పుడు మనముగాఁ గొప్పునఁబూలుదుఱిమి నను భరించుటకు శక్తిలేదనితీసివేయుచున్నది. ముందుతనయొడలిలో మకరికాపత్రములు తిలకమును నొకయెడ యొకింతమాసిపోయిన నప్పుడుదిద్దనఁగాని మనస్సమాధాన [illegible] యింతిమకరికాపత్రంబులను వ్రాయించుకొననొల్లదు. మంగళార్థంబుగఁ [illegible] మాత్రము ధరియించుకొనునంతియకాని చిఱుచెమటం గఱంగిపోయె

నేని మరలఁజక్కనోత్తదు. ఇందుకుముందు మనమెల్లకయుండినను వనవిహారాదులకుఁ దానెనిర్బంధించి కొనుపోవుచుండుఁగదా. అట్టిదియిప్పుడు మనముపిలిచినను క్రీడించుటకురాదు. అదియట్లుండనిమ్ము; తనమనంబునకుం దోచినప్రియాప్రియంబులు తక్షణమనాతో మందలించకయుండదు. అట్టి దిప్పుడు నేనుపలువిధములనడిగిబతిమాలుకొనినను ఒకమాటయైనం బలుకదు.]

ఇట్లు మందారమాల వర్తించుచున్నదియని కమలవతి చెప్పుచుండఁగా వింటిని అందు కనుగుణంబుగ నీవునుపల్కుచున్నావు. మధుమంతమునందు మందారమాలకుం గలిగిన ప్రియసమాగమంబునకుం గారణభూతయై సర్వసహాయంబులొనరించినది కమలవతియని విందు. అట్టిది యాకాంతకు రెండవహృదయంబై యుండనగునుగదా. ఇప్పుడాకమలవతి కింగూడమనసియ్యక నిగూఢహృదయయైయుండుటకుం గతంబే మింకో.

మధుర. కలాలాపాయదియధీరయు ముగుదయుఁగాన మధుమంతోద్యానమునం దనకుంగలిగినపరిభవంబునకుభయపడి కమలవతి యతిచతురయగుటంజేసి తొలుతటివలె నింకేమేమియనర్థంబులకుం బాలుపడఁజేయునోయనితలఁచి దానినిముందటివలె నండఁజేర్పకయున్నది. తనకు ప్రొద్దుపోనికాలంబున మదలేఖయనురాజపుత్రికఁబిలిపించి లోకవృత్తాంతంబు మాటలాడుచుండు. మఱియుఁదనమగండైనచంద్రసేనునిందలంచియతికంపితచిత్తయైయులుకుచుండు.

కలాలాప. ప్రాణనాథా చంద్రసేనునికిని మందారమాలకును పరిణయంబు జరిగినదా? చంద్రసేనునికి మందారమాలయందుఁ ప్రేమవిశేషించియుండునుగదా?

మధుర. ప్రాణనాయకీ సాంఖ్యాయనిసమక్షంబునం బాణిగ్రహణంబు జరిగినది. మందారమాలయందు చంద్రసేనునికిం బ్రీతియతిశయించియేయుండు. ఇరువురును సమానవయస్కులు. సమానరూపరేఖావిలాసభాసురాంగులు. అత్యుత్తమవంశప్రసూతులు. అట్లుండఁ బరస్పరానురాగంబునకుం గొఱంతయేమియున్నది. మందారమాలయష్టాదశవర్షీయయయిన యనంతరము చంద్రసేనునితోఁగూర్చి సుందరీమందిరపట్టాభిషేకోత్సవముజరుపవలయునని సాంఖ్యాయనిపలుమరు తనశిష్యసంఘములో వాక్రుచ్చియున్నది.

కలా. ప్రాణనాథా యట్లుండ నీమందారమాల సితచంద్రసౌధవర్తియగు రాజపుత్రినియం దనురక్తయయినవిధంబు ఆత్మనాయక ప్రపనాపరాయణత్వంబునం గాదియనువక్తమయియున్నయది.

మధుర. కలాలాపా! మనకందునం గలకిలెఱుంగుటకు శక్యంబుగాదు. అతిబుద్ధిచతురులకుంగాని యీసందర్భచాతుర్యంబుమదకెంబట్టదు. అట్లుండఁ దర్భగాతిసులభమాధ్యుల మగు మనకొయెఱుంగనగును!

కలా. నాథా అతిదురూహంబగు విషయంబునం బ్రవర్తించి మానస వృత్తినేల శ్రమపెట్టుకొనవలయు. ఇప్పుడు మందారమాలవృత్తాంతంబు నీ కెఱుకపడినదనుక వినిపింపుము.

మధుర. కలాలాపా కొన్ని దినంబులకుముందు సాంఖ్యాయని యొక తారహారంబు గొనివచ్చి మందారమాలకిచ్చిన నాసుదతి దానింగాంచి పూర్వానుభూతంబులందలంచుకొన్న దానివలె వ్యసనాక్రాంతయై యడంపరాని శోకవేగంబునం బెదవులదర కనుదమ్ముల నుండి బాష్పబిందువులు చనుకట్టుపయింబడి చెదరి సమీపస్థలంబుల నార్ద్రంబులు సేయ నొకింతసేపు దుఃఖించుచుండె. అయ్యవసరంబున నేనాకాంతామణిం గాంచి యోమందారమాలా యీహారంబు పేరేమియని యడిగితిని. అదియు నీహారంబు భోగంకరణం బనంబరగుచుండునని నాకుత్తరంబొసంగె; అంతట నేను నాకన్యకశోకావేగంబణంగిన యనంతరము తద్వృత్తాంతంబు విచారింతమనియుంటిని గాని యవకాశంబు దొరకమి మరల విచారింపనవుపడకయపోయె. మఱియు మఱియు విరహతాపంబాకన్యకకు నానాటి కధికంబగుచువచ్చె. అందుకుం గారణంబిట్టిదియని తెలిసికొన నేరికిందరంబుగాక యున్నది. మందారమాలయు నెల్లప్పుడును గరకలితకపోలతలయై యాలోచించుచుండు నంతియ కాని సఖులతో మాటలాడుటయు నలంకరించుకొనుటయు నాహారంబుగొనుటయుం బూర్తిగావదలి విరహవేదనా విషణ్ణచిత్తంబుతోఁ బరితపించుచుండె.

కలాలాప. ప్రాణనాథా యిట్లు పరితపించుటవలన నేమిఫలంబు వాటిల్లునో యా పాటలాధరకు?

మధురరవము. ప్రాణనాయకీ వినుము. ఇట్లనవరతవిరహవేదనాదోధూయమాన మానస యగు నామందారమాలం గాంచి మదలేఖయను రాజపుత్రిక మనంబున వితర్కించి యొకదినికభిమతనాయకసమాగమంబు సమకూరనినాఁడు ప్రాణంబులుండవనితోఁచెడిని. దీనిహృదయగుహాంతరాళవిలీనుండగుపురుషసింహు నేలాగు గానవగు.

శ్లో. ఔదుంబరాణిపుష్పాణి శ్వేతవర్ణంచ వాయసం
మత్స్యపాదం జలేపశ్యేన్న నారీహృదయస్థితం.

అన్నట్లు అత్తిపూలు తెల్లకాకి నీటియందు మత్స్యపాదము కనఁబడవు. ఒకవేళ వానిని జూచినను జూడవచ్చునుగాని స్త్రీహృదయంబున నుండు విషయంబు నెఱుంగుట దుర్లభము. కానిమ్ము చేతనైనంతదనుక ప్రవర్తించి చూతము'' అని నిశ్చయించుకొని యొకనాఁడు మందారమాల యుండుపడకటింటికింజని యందొక చిత్రఫలకంబున నొక్కమనోహరాకారుని వ్రాసియుండుటం గాంచి యానందపూరవీచికానిచయంబులం బొలయ వీక్షణంబుల నాతని ననిమేషదృష్టి నిరీక్షించుచుండు మందారమాలం గాంచి

ప్రియసఖి యీనవమన్మథుం డెవఁడు? ఈమాన్యుం డుండుచోటు నీకవగతంబగునే?
ఈమానినీమన్మథుని పేరును కులశీలంబులును నీకువిదితంబులయినవియె? అనియడిగెను.
అందుకు మందారమాల లజ్జావనత ముఖాబ్జాతయై యేమియుం బలుకకయూరకున్న మద
లేఖయుం దనకరాంగుళీయకంబులచాని మొగంబుపైకెత్తి యో ప్రియసఖీ లోకంబున
నెవ్వరైనను పంచశరబాణగోచర హృదయులు కానివారలు లేరు; నావృత్తాంతంబెల్ల
నప్పుడప్పుడు ప్రసంగవశంబున నీకెఱింగించియున్నానుగదా? నీవునట్లు నీవృత్తాంతం
బుందాచక నాతోఁ దెల్పుము. నీప్రాణవల్లభుం డెచ్చోటనున్నవాఁడు? ఇంతమాత్ర
మెఱింగింపుము; అని యనేకవిధంబుల వేడికొన నామందారమాలయు సిగ్గుచే నేమియుం
మందలింపలేక బహుకాలముసంతపించి తునకునీవడుగుమనోహరాంగుండు సితచంద్ర
సౌధవర్తి యగు రాజకుమారుండని యుత్తరమిచ్చెను. ఇట్లుండ నొకనాఁడు మద
లేఖయు మందారమాలయు నిరువురును సాయంతనమజ్జనంబు నిర్వర్తించికొని ధౌతాం
బరంబులు ధరియించి వెన్నెలబయట గొంతతడవు సంచరించుచుండిరి. అప్పుడు నేను
మందారమాల స్నానసమయంబునందిడి తనమెడనున్న భోగంకరణం బను ముక్తాహారంబు
నచ్చట నొకచిలుకకొయ్యకుం దగిలించియుండుటంగాంచి తిర్యగ్జాతిసులభచాపలంబు
నంజేసి యాచిలుకకొయ్యనుండు హారంబును ముక్కునంగరచుకొని యాకసంబునకెగిరి
తిని. అదిచూచి యామందారమాలయు నతివేగంబునం జనుచుం జక్కెరయుం దాడిమీ
ఫలబీజంబులును బింబఫలంబులం గొనుచు నావెనువెంట నన్నుం బతిమాలుకొనుచు నొం
టిగవచ్చుచుండె. నేనాయింతి యెంతబతిమాలుకొనినను హారంబియ్యక నాకన్యక
చేయలంతినన వర్తించుచు దానికింజిక్కక కొంతదూరంబుచనుచుంటి. తత్సౌధసమీప
వర్తి యగుమధుమాచితం బనురసాలకాననంబునం బ్రవేశించి నేను నాసుందరియుం గొంత
దూరంబరిగితిమి. దానిమధ్యంబున నతిసంకులశుకపికారావమనోహర మగులతానికుం
జంబుచెంతనుండి యొకవిలాసి మందారమాలయుండుచోటికభిముఖుండై వచ్చుచుండె.
నేను నతం డెవ్వఁడో కనుగొననగునని సమీపించి యోహో సితచంద్ర సౌధవర్తియగు రాజ
కుమారుండుగదా యనియంటిని. ఆమాటవిని మందారమాల సిగ్గునుభయంబును పెనం
గొన నేమియుం దోచక యవనతముఖాబ్జాతయయి యుండం గాంచి యాపంచశరాకా
రుండు కించిదంకురితమందహాససుందరముఖారవిందుండయి ప్రాణనాయకీయని సంభో
ధించి యిట్లనియె.

శ్లో॥ గాఢాలింగనగండచుంబనకుచస్పర్శాదిలీలాయితం
సర్వం విస్మృతిమేవ విస్మృతవతో బాలే ఖలేభ్యో భయాత్
సల్లాప స్త్వధునా సుదుర్ఘటతర స్తత్రాపి నాతివ్యథా
య స్త్వద్దర్శన మప్యభూ దసులభం తేనైవ దూయే భృశం.

[తా॥ ఓ బాలారత్నమా మనము మధుమంతోద్యానమునందు గూడినప్పుడు నిన్ను నేసరహాస్యముగ బిగికౌఁగిటం జేర్చుకొనుటయును నీ చెక్కిలులు ముద్దుగొనుటయును నీకుచకోరకంబులను గరంబుల స్పృశించుటయు మొదలగు క్రీడావిశేషంబు లెన్నియో జరిగె. ఖలజనంబులవలని భయంబునం జేసి మనమప్పుడె యెడబాసితిమి. అందుచే నవి యన్నియు జన్మాంతరానుభూతంబులయిన చందంబున విస్మృతిం జెందనేచెందెను. ఇప్పుడు నీతో సల్లాపము గూడ మిగుల దుర్ఘటమై యున్నది. అందును నాకు మనంబు వ్యథపడదు. మఱి యెందుకు సంతపింతువనఁగా నిన్నుఁ గంటంజూచి నీ ముఖచంద్రబింబమునుండి వెడలు స్మితసుధామధురకటాక్షములకు క్షణకాలమైనను పాత్రుండను గాకయున్నాఁడనను టకు మిగుల వగలం బొగులుచున్నాఁడను.]

అని వక్కాణ నా మందారమాలయు నేమియు ననక యూరకుండె. అంతనా కాంతుం డంతరంగంబున నుప్పొంగుచు నో ప్రాణనాయకీ నీవు మాటలాడక పోయెదవేని పొమ్ము. నా మాట యొకటి విని నన్ను బహూకరించి యీ లతానికుంజంబున నుండు చంద్రకాంతశిలాఫలకంబుపయి యొకింతసేపు నాతో సహవాసంబంగీకరించి యనంతరం బేగుము. నా యదృష్టవిశేషంబు ఫలోన్ముఖంబై యీ దినంబీ నిర్జనభూమికి నిన్నును నన్ను నేకతంబ దైవంబు సమకూర్చినయది. నిన్నెడబాసినది మొదలు నేను క్షణంబులు గడియలుగను గడియలు యామంబులుగను యామంబుల నహోరాత్రంబులుగను అహోరాత్రంబులు యుగంబులుగను గడపుచున్నాఁడను. వేయేల? సర్వకాలసర్వావస్థలయందును నీమీఁది తలంపునను న్నవాఁడఁగాన మఱియొండు దలంప. అని యిట్లనేకవిధంబుల ననునయించినం గన్నియయు వన్నెకానిం గాంచి కించిదంకురితమందహాసంబుతో నాథా యిట్టి కట్టిఁడి చెయ్వులకొడిగట్టుట మీకుం దగునా? నా మగండు మహాపరాక్రమశాలి. ఇది యించుకేని యాతని చెవిఁ గెక్కెనేని యందఱకును మహాసంకటంబు సంభవించు. భగవతి సాంఖ్యాయనియు దుర్ధర కోపావేశగాఁ గనుపట్టు. మన యిరువుర మనోరథంబులు దరిద్రమనోరథంబుల తెఱంగున మానసంబునన లీనత్వంబునొందవలసియున్నవి యంతె కాని ఫలవంతంబులెన్నటికిని కానేరవు.

శ్లో॥ ఆత్తాతురోత్కంఠితయోః ప్రసిద్ధ్యతా సమాగమేనాపి రతిర్న మాం ప్రతి
పరస్పరప్రాప్తినిరాశయోర్వరం శరీరనాశోపి సమానురాగయోః॥

అని చెప్పంబడియున్నట్లు ఆతురుఁడు నుత్కంఠితయుఁ గాని పురుషునికిని కాంతకును సమాగమమ్ము కలిగియు రసావహంబుగాదు. మఱి పరస్పరానురాగంబు విశేషించి [illegible]నాది నిర్బంధమునం జేసి యొండొరులకు ప్రాప్తికలుగక తత్సుఖలాభమునందు నిర[illegible] యాశాయుతులైనను షడ్వవేదనకుం దాళంజాలక శరీరంబుఁ దొఱంగుటయు

రసావహంబై యుండుఁగాన నిదివనంబుననుంచుకొనుము అనిన నాకాంతుండా కాంతా మణి సమీపంబునకేతెంచి తనకరంబామహిళారత్నంబుకరంబునంగీలించి మఱియొకకర పల్లవంబున దానిచుబుకంబుపట్టియెత్తి ముద్దిడుకొని యనేకములగుచతురాలాపంబుల దాని సిగ్గును భయంబున వనయించి మెల్లననానికుంజాంతరంబునకుం దీసికొనిపోయె. అట్లిరువురును దాని యంతరంబునకుంజని సరసాలాపంబులాడుచు నందు మందమారు తాభిరామంబగు చంద్రకాంత శిలాఫలకంబుపయింగూరుచుండిరి. ఇట్లుకూర్చుండి యా రాజకుమారుండు మందారమాలం గౌగిలించుకొని తదీయమనోహరాంగసంగమ సుఖంబునకు పరమానందంబునొందుచు మెల్లన.

సీ. తలిరులశయ్యకుఁ జార్చి మోహానగాత్రి మోము మోమునఁ జేర్చి ముద్దుగొనుచు
పడఁతివారములు చిక్కడలించునెపమునఁ గులుకుచన్నుంతులఁ గొసరితాకి
సుమములుదురిమెడుసొంపు గాన్పించుచుఁ గొప్పొకచేత బాగొప్పఁబట్టి
మచ్చటల్ జెప్పెడిమురువు దోపించుచు మోవి చురుక్కన మొనసినొక్కి.

గీ. పోకముడిజార్చి యచ్చునఁ బోలతియూరు। కాండములకును తమి మీఱఁ గరముసాచి
యున్నతం బగు కటిసీమ నునికిజేసి। రతులఁ గరఁగింపసాగె నారాజముఖిని.

ఇట్లు సమరతింగొంతతడవు సుఖాంబుధిం దేలిన బాలామణియుఁ దత్కాలశం బర సూదనాభ్యస్తసురతవిద్యాపాటవంబునఁగ జేతి ... మునిమసమత్తగజంబుచందంబు ననుసులుచు ముసిముసినగవుల పసందనమోముదామరకు అసమానకాంతిసంభవింపఁ దత్కాలసముపజాతకాంతకరసంక్రమేషత్క్షుభితకళావిశేష సుఖకరవశసుకుమారాం గంబులతో నాయకునింబైకొని.

చ. కామిని సొంపుమీఱుపలుగంటులునిండినలేతమోవితో
సామియురంబుపైనఁ బెలుచ న్నటియించెడుజాఱుకొప్పుతోఁ
గోమలమానఖాంకములు గూడి వెలింగెడియంగవల్లితో
శ్రీమహితంబుగా నలిపెఁ జేడియ తా మగబాడి ప్రౌఢయై.

చ. కాముకుఁ డాపరానితమిఁ గ్రక్కున తేనునుమోవినొక్కఁగా
భామిని యోర్వలేక కరపంకజనాళముల న్విదిర్పఁ ద
త్కోమలకంకణక్వణనగుంభితవైఖరు లందుఁ బర్వి ని
స్సీమముగా వినంబడియెఁ జెంతల నుండెడివారి కర్ణతన్.

ఆ వినోదంబులువర్ణింప నవసరంబుచాలదు. ఇట్లారసికులు మహానందాంబుధిం దేలుచుండు నవసరంబునం దత్సమీపస్థలంబున నొక శ్లోకంబు వినంబడియె.

శ్లో. దష్టం బింబధియా ధరాగ్ర మరుణం పర్యాకులో ధావనా
ధమ్మిల్ల స్తిలకం శ్రమాంబుగళితం ఛిన్నా తనుః కంటకైః

ఆ॥ కర్ణజ్వరకారికంకణఝణాత్కారం కరౌ ధూన్వతీ
కిం భ్రామ్యస్యటవీశుకాయ కుసుమా న్యేషా ననాందా గ్రహీత్.

[అవతారిక. రాజకుమారునితో జారరతి సేయుచున్న మందారమాలకుఁ దాని సంభోగచిహ్నంబులను అన్యవిధంబుగనైనవిగా సమర్థించి దానివదినగారికిఁ దెలుపుచు సంశయంబుగలు[illegible] జారరతిసక్తయగు మందారమాలికను "నీ వదిన వచ్చుచున్నది జారపురుషుని బాసి చిలుకను వెదకు నెపంబున పాతరలాడుచుండు" మని హెచ్చరికె సేయుచున్నది.

టీ. ఓకాంతా! అరుణంఅధరాగ్రం = ఎఱ్ఱనగు నీ పెదవికొన, బింబధియా = దొండపండని భ్రమసిన (చిలుకచే) దష్టం=కొఱకఁబడెను. ధావనాత్ = పరుగులిడుట చేత, ధమ్మిల్లః = కొప్పు, పర్యాకులః = చెదరిజాఱిపోయినది. తిలకం = నొసటిబొట్టు, శ్రమాంబుగళితం=శ్రమవలనఁగలిగినజలముచేతఁగరఁగిపోయె. తనుః=నీశరీరము. కంటకైః=ముండ్లచేత, ఛిన్నా=చీల్పఁబడినది. ఆః = కటకటా, కర్ణజ్వరకారికంకణఝణాత్కారం=చెవులకు వినఁగూడక బాధగలిగించుచున్న రత్నకంకణములఝణాత్కారము బయలుపడునట్లు, కరౌ = హస్తములను, ధూన్వతీ = విదిలించుచున్న దానవై, అటవీశుకాయ = అడవియందుఁ దిరిగెడు చిలుకకై, కిం భ్రామ్యసి = ఏల పరిభ్రమించెదవు. ననాందా = నీమగనితోఁబుట్టువగు నీ వదినెగారు, ఏషాకుసుమాన్యగ్రహీత్ = పుష్పములుగోయ నిదె వచ్చుచున్నయది.

తా. ఓముగుదా నీవేల యీయడవిచిలుకను బట్టికొనసమకట్టి యిట్టికష్టంబులనుభవించెదవు. నీయెఱ్ఱనియధరంబునుజూచి యీచిలుక దొండపండనిభ్రమియించి మాటిమాటికిఁ గొఱికెఁగదా! ఆక్షతంబులుగాంచినచోఁ బరపురుషకృతంబులనిసంశయింపరా? ఆచిలుకతోఁ బరుగెత్తుటంజేసి నీకొప్పుజాఱిపోయినది. కస్తూరీతిలకము శ్రమాంబువుచేతఁ గరఁగిపోయినది. మఱియు నీ శరీరమున నచ్చటచ్చటఁ బూబొదలలోఁ దూరుటంజేసి ముండ్లుతగిలి గీచ్చులుగల్గినవి. కటకటా నీవు చెవులకు చీదరపుట్టునట్లు కంకణఝణాత్కార ముఖరంబుగఁ జేతులువిదిర్చుచు నీ యడవిచిలుకకుగా నేలతిరిగెదవు. నీవదినగారు పువ్వులుగోసికొనుటకు వచ్చుచున్నది. అది నిన్నుఁగాంచి యన్యథాగా సంశయించునుగాన మరలిరమ్ము.]

అనియిట్లు వినంబడిన మందారమాల తనకెచ్చరికపలుచుచున్న విధంబుందెలిసికొని తన వదినగారు తన సమీపమున కేతెంచుచుండుటకు భయపడుచు రాజపుత్రు వెడబాసి తటాలున నానికుంజంబుం దాటి తన భోగంకరణం బను తారహారంబు నెత్తి[illegible]చున్న నన్ను వెంబడించివచ్చునట్లుగఁ బాతరలాడుచుండె. ఇంతలో చందన[illegible] చంద్రసేనుని చెలియలును మదిరేఖయు నికుంజసమీపంబున కేతెంచిరి. అప్పు

డా చందనలేఖ మందారమాలను నిరూపించి చూచి “యిది తనకిష్టుండగు జారపురుషునితో సంబంధపడినవిధంబు దీనియొడలు తెలుపుచున్నయది. ఇది నాకెఱుకపడునని యీమదనలేఖ యన్యవిధంబుగ సమర్థించినది. ఔరయీమదనలేఖాచాతుర్యంబు మెచ్చందగినదియే. ఇంతలోపల నాజారపురుషుండు నీనికుంజాంతరంబుం బాసిపోవం జాలండు ఎవ్విధంబుననైన వెదకి కనిపెట్టవలయును” అని తలంచి యాచందనలేఖ యానికుంజాంతరంబుం జొచ్చి యచ్చటచ్చట వెదకుచుండ నందొకయెడ మూర్తీభవించిన మన్మథుని చందంబున వెలుంగు రాజకుమారునిం గాంచి తదీయసుషమా విశేషంబుం గాంచుటచే మనంబునచ్చెరువు ననురాగంబును విచ్చలవిడి నాక్రమింప ఱెప్పవేయక చూచి కొలయూచి యాచంచలాక్షీమణియు తనమనందలి దౌర్జన్యంబునకుఁ గోపగించుకొనుచు నిట్టియనవద్యరూపరేఖావిలాసవంతుండగు పురుషపుంగవునిం గన్న కన్నులు మనంబునను బాధలకోర్వంజాలుదురే? ఇది మందారమాలయపరాధంబుగాదు. వీని సౌందర్యంబె యింపపరాద్ధంబై యున్నది. అని తలంచుకొనుచు మదనలేఖతోగూడ నయ్యారణ్యంబునం గొన్ని పువ్వులుగోసికొని తనయింటికిం జనియె. మదనలేఖ కొంతదూరంబు చందనలేఖతోఁజని యాకాంతను వీడ్కొని మందారమాలయింటికేతెంచి చిన్నబోయిన వదనారవిందంబుతో నున్నయావన్నెలాడిం గాంచి ప్రియసఖీ మందారమాలా వెఱవకుము చందనలేఖవలన నీవృత్తాంతంబు బయలుపడునని భయంపడితివేమొ? అదియట్టిది కాదు. రాజకుమారునింజూచి తానునున్మత్తయయి యున్నయది. అట్లు కాన దీని బయలుపఱచదు. ఇప్పుడు తన ప్రియునికేమున్నెగ్గు పాటిల్లునోయని విశదీకరింపదు. అని యిట్లూరార్చి మదనలేఖ యా నారాత్రి మందారమాలతో స్నానభోజనాదులు నిర్వర్తించి సుఖంబుననుండె. నేను భోగకరణంబును హారంబును గొనిచని మందారమాలచేతికిచ్చితిని. అందుకు మందారమాల సంతుష్టాంతరంగయై నాకు ననేకభూషణంబులు బహుమతిగనిడి చక్కెరలువెట్టి ముద్దుకొని లాలించె.

కలాలాప. నాయకా యా రాజకుమారునితోఁ బొందు గోరియుండు మందయానలు మందారమాలయు, మదనలేఖయు, మదనమాలయును, చందనలేఖయును. వీరలిప్పుడెవ్విధంబున నాతనింజేరంగోరి ప్రయత్నంబులొనరించియున్నవారు.

మధుర. కలాలాపా వినుము. మదనలేఖయు మందారమాలయు నీదినము నుదయకాలంబున నేకతంబ రాజకుమారానురక్తకథాలాపంబు లొనరించుచుండిరి. అప్పుడే ను మేలుకనియుండియు నిద్రించువాని తెఱంగునం దోచుచు వారల భాషణంబులు వింటిని. ఈ దినము సూర్యాస్తమయానంతరము రాజకుమారుండు కుసుమాకరోద్యానభూమి మధ్యసంబద్ధం బగు సముద్రగృహంబునకు వచ్చునట్లును, అచ్చటికి మందారమాలామదనలేఖలు పోవునట్లును అచ్చట మనుష్యసంచారంబు రాత్రిలేకుండ నుండుటం జేసి స్వేచ్ఛాను

సారంబుగఁ గొంత తడవు కామినీకాముకులువిహరించి గూఢమార్గంబుగ తమతమ యిండ్లకుంబోవునట్లును, ఇందుకుందగినవెరవు కమలవతికింగాని యితరులకెఱుకపడదు గాన నాకాంతామణింగొనియె ప్రవర్తించవలయుననియు నీవిషయంబువారలప్రసంగంబున నవగతం బయ్యె.

ఆనిచెప్పుచుండఁగా నావృత్తాంతంబును లతానికుంజంబునందాగియుండి వినుచుండిన చంద్రసేనుండు తనచేతనున్నదాని నొకకశను బహుదీర్ఘసూక్ష్మదండాగ్రసంయోజిత సూత్రంబగుదాని నతివేగంబునం బైకివిసరినం దానిసూత్రముఖంబున విలిప్తంబైయుండు బంక యాచిలుకల ఱెక్కలనంటుకొనిన రాజకుమారుండు దక్షిణంబున నాకశ బట్టి యీడ్చెను. అప్పుడాచిలుకలురెండును కశాసూత్రసంసక్తంబులయి రాజకుమారుని చేతికింజిక్కి చేయునదిలేకయుండఁగా నతఁడు వానిరెంటినిం దనయుత్తరీయంబునంగట్టి కొని యతి త్వరితంబుననచ్చోటువాసి తనయింటికింజనియె. మంత్రికుమారుండునున్నట్టుండి ప్రసంగము చిలుకలునిలుపుటకుం గారణంబేమనియాలోచించి సమీపస్థలంబులకుదృష్టులు నిగుడించినఁ జంద్రసేనుని చేతికిఁజిల్కలుదొరకికొనుటయు నతండు కోపారుణముఖకమలుండై వికటగమనంబునం జనుచుండుటయు నెఱుకపడఁగా దనమనంబున నిట్లువితర్కింపసాగె. ఈచిలుకలు దంపతులుగాఁజేరి వివిక్తదేశంబని యిచ్చటికివచ్చి లతానికుంజంబునం జంద్రసేనుఁడు దాగియున్నాఁడని యెఱుంగక తత్పత్ని యగుమందారమాలా వృత్తాంతంబుసర్వంబును బ్రసంగవశంబునం దెల్పె; అది విని కోపాక్రాంతుండై చంద్రసేనుండు తనకిదియెఱుకపడినవిషయంబు దెలిసికొని యీచిల్కలు సముద్రగృహంబునం జరుగంబోవుజారభావంబున కంతరాయంబు గల్పించు. ఆకైన రాజకుమారమందారమాలలను బట్టి శిక్షించుటకు వీలు కాదు. అంతవరకు వీనింబట్టి తనయింటిపంజరంబున నునుచుట మంచిదనియెంచి యీపులుగులంబట్టుకొనియె. ఇది మనరాజపుత్రుని కనర్థాంకురంబు వొడముటకు మూలంబగు. ఎదిజరిగిననేమి? కాముకులు ప్రాణములనైనఁ బరిత్యజింతురు గాని ప్రాణనాయకీసందేశంబు నిరాకరింపరు. ఇప్పుడు సముద్రగృహంబునకుం బోవలదన్ననో రాజకుమారునికి మనోవ్యాకులత్వంబు గలుగకమానదు. ఏమిసేయనగును. అని చింతించి చింతించి కొంతసేపటికి రాజకుమారుండువోవునప్పుడు శరచాపంబులు ధరియించి ఖడ్గఖేటకంబులతో జనునట్లుమాత్రముసేయనగు. నేనునంతకుం జెంతలను పొంచి పొంచి వసియించియుండి సమయమువచ్చినప్పుడు సహాయపడనగుననితలంచి యచ్చోటువాసి తనయింటికింజని యానాఁడుసాయంసమయమున సితచంద్రసౌధంబునకుం బోయి, రాజకుమారుని చేఁ దనమనోవృత్తిప్రకారము శరచాపంబులను ఖడ్గ

ఖేటకంబులు ధరియించి సముద్రగృహంబునకుం జనునట్లు ప్రతిజ్ఞ చేయించుకొని యచ్చోటువాసి రాజపుత్రుఁడు పోవుటకుముందె సముద్రగృహసమీపస్థలంబునకుం జని యొక సంకుచితస్థలంబున డాగియుండె. చంద్రసేనునాజ్ఞావశవర్తులై కొందఱు రాజభటులు సహస్రసంఖ్యులు మాఱువేషంబులు ధరియించుకొని వచ్చి యచ్చటచ్చట పొంచి పొంచి డాగుచుండిరి. బహుకాలంబుజరిగె. అప్పుడు కలకూజితంబునుచతురికయును ఈరేఁడుచిలుకలునుంగలసి సముద్రగృహమునుండి వెలుపలికివచ్చి తత్సమీపవర్తి యగునొక రసాలవృక్షపుగొమ్మపయిం గూరుచుండి యనురాగపేశలంబుగఁ గొన్నిభాషణంబులుసలిపి యొండొంటిని ముద్దుగొనుచునుపగూహనంబు సలుపుచు ననేకవిధచుంబనంబులాచరించి యొండొంటితో మాటలాడుచున్నవి.

కలకూజితము. ప్రాణనాయకీ చతురికా కంటివే సందర్భచాతుర్యంబు. కమలవతీ కళావతులసామర్థ్యంబు లేమనిపొగడందగును. ఈదినము మధ్యాహ్నము కళావతిమదనమాల యుండుసాగరధవళసౌధంబునకువచ్చి తనయిచ్ఛవచ్చినట్లు లోకాభిరామంబుగ మాటలాడి “మదనమాలా తొల్లిమధుమంతోద్యానమునందు నీతోనొకించుక సుఖమనుభవించిన సితచంద్రసౌధవర్తి యగురాజకుమారుండు భవదీయసమాగమంబుంగోరి పలుతెఱంగుల పరితాపపడుచున్నవాఁడు. అతనియవస్థలంగాంచినచో మావంటికఠినచిత్తలకును మనంబుగరంగుచున్నయది. నీవంటిరసికవతంసురాలదిగనె నేని యతనికిదాసియై సర్వంబునతనికి వశగతంబు సేయుకమానదు. ఈదినమతండు కుసుమాకరోద్యానమధ్యవర్తి యగుసముద్రగృహంబునకేకతంబ సనుదెంచు. అక్కడకునీవును చనుదెంచెదవేని సర్వంబుననుకూలంబగు” ననిచెప్పిన మదనమాల యంతకుమున్న రాజపుత్రసమాగమంబునకువ్విళులూరుచున్నదిగాన నందుకుసమ్మతించి సిగ్గుచేఁ దలవంచుకొని ముసిముసినగవులునగుచుండె. ఆ సన్నయెఱింగి కళావతియుఁ గొంతతడవు తత్సంబద్ధాలాపంబులఁ బ్రొద్దుపుచ్చి సాయంసమయంబున నా కాంతామణికిఁ బన్నీటంజలకంబాడించి చలువవలువధరింపంజేసి సమస్తాభరణంబులలంకరించి చందనకుసుమతాంబూలంబులొసంగి తానును యథోచితాచారంబుగ నలంకరణాదుల నిర్వర్తించుకొని మదనమాలను వెంటబెట్టుకొని సాగరధవళమునుండినిర్గమించి యింతకుముందుఁ దనకుఁగూడ నపరిచితంబైయుండు నొకగూఢమార్గమునుగుండ సముద్రగృహంబునకు వచ్చుచుండె. ఏనును వారలవెనువెంటవచ్చుచుంటిని. ఇట్లాగూఢమార్గమునం గొంత దూరంబరిగి కళావతీమదనమాలలు సముద్ర గృహమునంతరంబున నుండు సురంగమున నిర్గమించిరి. నేనునువారలంబాసి యాగృహమధ్యవర్తి యగు రసాలపాదపంబుపై కెక్కితిని. అందొకచోరాజకుమారుండును మందారమాలయును నొకపొన్నమ్రానిక్రిందం గూరుచుండి సరసాలాపసుధాధారలం గ్రోలుచుండిరి. అప్పుడు కళావతి వెను

కకునొడిగి దూరంబుననిలువంబడిన మదనమాల యభ్యంతరస్థలంబునకుంజనియె. అప్పు డా రాజకుమారుండు ప్రేమాతిరేకంబునం దనకంఠమునుండి జీవంకరణం బను హారంబును మందారమాలా కంఠంబునవైవ మందారమాల తనగళంబున నుండు భోగంకరణ హారంబును వానికంఠంబుననిడి యాహారసౌందర్యంబును కన్నులు చల్లపడంజూచుచుం గౌఁగిలించి కుచకుంభయుగంబున నాథునియురంబు నొద్దుగొనుచుండె. అకర్కాతో కుపతం బగు తదాగమనంబున మందారమాల యొడలు ఝల్లనందిరిగిచూచి భయసంభ్రమంబులతో నచ్చోటువాసి మఱియొండుచోటికిం జనియె. మదనమాలయుఁ దననాయకుం డితరకాంతంగూడి యుండుటం గాంచినదిగాన మనంబున నీర్ష్యాతిశయముజనియించి నాథుని మొగంబుంగాంచనొల్లక బొటనవ్రేల నేలవ్రాయుచు నవనతముఖాబ్జాతంబున గేలధరియించినిలువ నదిగని రాజపుత్త్రుండు మదనమాలయొద్దకువచ్చి యాకాంతామణిహస్తంబు తనహస్తంబునందిముల్చి యనేకవిధానునయాలాపంబులు పల్కుచు నిట్లనియె.

శ్లో. శేతే శీతకరోంబుజే కువలయద్వంద్వా ద్వినిర్గచ్ఛతి
స్వచ్ఛా మౌక్తికసంహతి ర్ధవళిమా హైమీం లతా మంచతి
స్పర్శా త్పంకజకోశయో రభినవా యాంతి స్రజః క్లాంతతా
మేషా త్పాతపరంపరా ప్రియతమే జీవస్పృహాం కృంతతి.

[టీ. ప్రియతమే=ఓ ప్రాణనాయకీ, శీతకరః=చంద్రుఁడు, అంబుజే=కమలమునందు, శేతే=పరుండి యున్నాఁడు. కువలయద్వంద్వాత్=నల్లకలువలజంటనుండి, స్వచ్ఛా=ధవళమగు, మౌక్తికసంహతిః=ముత్తియంబులసమూహము విర్గచ్ఛతి=బయలువెడలుచున్నది, ధవళిమా=తెల్లందనము, హైమీంలతాం=బంగారపుదీవియను అంచతి=పొందుచున్నది. పంకజకోశయోః=తామరమొగ్గలయొక్క, స్పర్శాత్=స్పర్శమువలన, అభినవాః స్రజః=క్రొత్తపూలమాలికలు, క్లాంతతాంయాంతి=వాడిపోవుచున్నవి. ఏషా త్పాతపరంపరా=ఈయుత్పాతములవరుస, జీవస్పృహాం=ప్రాణములయందలియిష్టమును, కృంతతి=గిల్లివేయుచున్నది. లోకమున నెవ్వనికుత్పాతములు వరుసగాఁగనంబడునో వానికి మరణకాలముసమీపించుటంజేసి జీవస్పృహచెడిపోవునుగదా. అట్లు నాకు నుత్పాతపరంపరలు కనంబడుటంబట్టి యిఁక నే బ్రతుకుటదుర్లభమనితలంచెదను. చంద్రుఁడు తనకువిరోధ మగుకమలంబుపై బరుండుచున్నాఁడు. తెల్లనిముత్యములగుంపు శుక్తికలంగలుగుట సహజమై యుండ నల్లగలువలనుండి వెడలుచున్నది. బంగారుదీఁగె యెల్లకాలమెఱుపుమీఱినదిగానే కనఁబడుచుండు. అట్టిదానికిం దెల్లఁదనంబు [illegible]నుచున్నది. పుష్పములను దాకినచో పుష్పములు వాడిపోవుట యిదివరకుఁ [illegible] క్రొత్తపూదండలు తామరమొగ్గలపైఁదాకి వాడుచున్నవి. ఇవియు

న్నియుం నుత్పాతముల పరుసలు. ఇట్టియుత్పాతములం గాంచితినిగాన నిఁక నేను ప్రాణముల నిల్పుకొననోపను అని తాత్పర్యము. కమలమునందుఁ జంద్రుఁడు పరుండెననఁగాఁ గరమునముఖము ధరింపఁబడియున్నది; కువలయద్వయమునుండి స్వచ్ఛమగు ముత్తెపుంగుంపు వెడలుచున్నది యనఁగా శోకవేగంబుచేఁ గన్నులనుండి బాష్పధారలు గుంపులుగుంపులుగాఁ గారుచున్నవి; బంగారుతీవియకుఁ దెల్లందనము కలుగుచున్నది యనఁగా నొడలు తెల్లబాఱుచున్నది. తామరమొగ్గలు తాకి క్రొత్తపూమాలికలు వాడుచున్నవియనఁగా దీని స్తనకుట్మలములయందు వియోగజ్వరంబు పెచ్చుపెరిగియుండుటం జేసి యవి తాకగానే యిప్పుడు క్రొత్తగా నిడినపూలమాలికలు వాడిపోవుచున్నవి. ఈ వియోగజ్వరమునుజూచి నా ప్రాణంబులు నిల్వవు. అనిభావము.]

అని చెప్పిన మదనమాలయు నించుక కోపంబుతో మరలిచూచి సమీపంబునఁ గళావతి యున్నదని యనుకొని యో కళావతీ ఈ రసికశేఖరునికిం బ్రాణంబులకంటె ప్రియతమయగు మందారమాల సమీపంబుననుండఁగా నా పదుపాల్లంగాంచి ప్రాణంబులుమానుట యొకయక్కజంబుగాదే! అదియునుం గాక యీతని ప్రాణంబులును శరీరంబును తదధీనంబులైయుండ ప్రాణంబులువదలుట కీతని కేమిస్వాతంత్ర్యమోయుంగము. అని కోపరూక్షంబుగాఁ బల్కు రాజకుమారుండును దాని మొగంబు తనకరంబునం బట్టి యెత్తి మరలనిట్లనియె.

శ్లో. చక్షుర్జాడ్య మపైతు మానిని ముఖం సందర్శయ శ్రోత్రయోః
పీయూషస్రుతిసౌఖ్య మస్తు మధురాం వాచం ప్రియే వ్యాహర
తాప శ్శామ్యతు మే ప్రసాదశిశిరాం దృష్టిం శనైః పాతయ
త్యక్త్వా దీర్ఘమభూతపూర్వ మచిరా ద్రోషం సఖీదోషజం.

ఓ ప్రాణనాయకీ నన్ను సఖీజనము నిర్బంధించుటచేత నిప్పుడ యిట్టిదోషంబు నాయందు సంభవించెను. ఇట్టియపరాధం బింతకుముందు నేఁ జేసినవాఁడఁగాను. ఇందుకై నీవు దీర్ఘకోపంబుధరించితివి. ఓమానినీ యిది మాని నీప్రసాదసుముఖం బగు ముఖంబుం జూపుము. నాకుం గన్నుగవం గలిగియున్న జాడ్యము నివర్తించిపోవుగాక. మఱియుం నమృతవర్షము వర్షించుటవలనం గలిగిన సౌఖ్యమబ్బునట్లు అతిమధురమగు వాక్యము నాతో మందలింపుము. నీకరుణారసశీతలంబులగు కటాక్షంబులు మెల్లన నాపైఁజల్లుము. నావిరహవేదనాయాసంబున నైనజ్వరతాపము చల్లారి నాకు సౌఖ్యంబు గలుగుఁగాత యని వేడికొనుచుండె. అట్టిసమయంబున నా సముద్రగృహమధ్యదేశంబున నించుకదూరదేశంబున నిరువురుకాంతలు పరస్పరము మాటలాడుకొనుచుండు విధంబువినంబడిన నేనును నాదిక్కునకు మిగులవ్యాపించియుండు నారసాలశాఖకు

మఱియొకదానికిందాటి వారియాలాపంబులువింటిని. అందొకతె. ఓ తరళికా యా పురుషపుంగవుండు ఈదినము రాత్రి యీసముద్రగృహంబు నలంకరించునని నీకెట్లు తెలిసె. తరళిక. ఓ ప్రియసఖీ చందనరేఖా యీ దివముసాయంసమయమున నేను సాంఖ్యాయనికిం బూజాద్రవ్యంబులుసమకూర్చి యాభగవతి చంద్రచూడపూజావిధానంబునకుపక్రమింపఁగా నది ముగియునంతలో మరలరావచ్చెదనితలంచి నీయన్నయగుచంద్రసేనుఁడు వేటాడివచ్చుటంజేసి శ్రమాతులుండైయుండును గాన వేగిరంబ సాయంతనస్నానమునకు శీతోదకంబులు పాటలీపున్నాగోశీరకాశ్మీరచందనమ్ముందారాదివాసితంబులుగావించి స్నానశాలకుంగొనిపోవఁ బరిచారికలకునాజ్ఞయిడి యున్నదానఁగాన నదిపరీక్షింపనెంచి యతిత్వరితగతి రాజసౌధంబునకుంజనుచుంటి. అప్పుడు కమలవ[illegible]యొకనవరత్నహారంబుంగొని సితచంద్రసౌధంబునకుం బోవుచుండి మధ్యమార్గంబున సమ్ముఖాగత యగుకళావతింగాంచి నిలిచినయది. అపుడు కళావతియును సమీపంబునకేగుదెంచి యోకమలవతీ యీ నవరత్నహారమెవరిదిఎక్కడకుం గొనిపోయెదవు అనియడిగె. కమలవతియు నిది జీవంకరణమనుపేరంబరగు హారము. సాంఖ్యాయని రాజకుమారునికిం బ్రేమపురస్సరంబుగనిడినది. ఈ దినముదయమున మంత్రికుమారుండు దీనిని తనకురెండవహృదయంబనం దగునాచేత నతనికంపినవాఁడాయె. మంత్రికుమారుండు ఈ హారముంగాంచి యిదిదివ్యమణి నిర్మితంబుగాన మహాప్రభావసంపన్నంబు; ఈ హారంబుభరియింప రాజకుమారుండర్హుఁడగును; అని చెప్పి మరల నాచేత రాజకుమారుని సన్నిధికంపించియున్నాఁడు. ఆ రాజకుమారుండు నీ దినము సాయంతనక్రియలు ముగింపుచేసికొని వేగమెయొంటరిగ కుసుమాకరోద్యానమునందు సముద్రగృహంబునకుంజనఁ బ్రయత్నపడుచున్నవాఁడు. ఇది ధరించికొని తానచ్చటకుంజన మదాగమనంబునకు వేచియుండు. త్వరితగతింజననగునని చెప్పి వేగంబ చనియె. కళావతియును మనమున్నట్లుండు సాగరధవళంబునకుంబోయె. నేను వారు [illegible]టోట శోకకదళీతరుపున్నాగుల నిలిచి యిదివింటిని. ఓచందనరేఖా నీవు మధుమాసితోద్యానమునకుంజని మరలివచ్చినది మొదలు నిన్నస్వాద్భుతఁగాఁదలంచుచున్నాను. ఒకవేళ సితచంద్రసౌధవర్తిరాజకుమారుండు నీకుం దృష్టిగోచరుండై[illegible] కాదేని యింతలోపలన యీ మానితాపంబును ఇంచుకింతుక గనంబడ్డ[illegible]యంతటి చిత్త[illegible]త్వంబును గలుగుటయెట్లు? విశ్వసంబుగ నాతండవీషనోవర్తియైయుండునని నిశ్చయించుకొనుచు రాజసౌధమున కుంజని పరిచారికలు తమ తమ కార్యములయందు జాగరూకలైయుండుటంగని యీసందర్భము నీకువిన్నవింతు[illegible] సౌధంబునకేగుదెంచితిని. నా పునంబువందోచినపనిది నీవునుదద్[illegible]

చందనరేఖ. తరళికా యీసముద్రగృహంబునకుం గలగూఢమార్గంబు నీకు విదితంబైనతెఱంగెట్టిది? చతురిక. ఓచందనరేఖా నేను ఎల్లకాలమును సాంఖ్యాయనికిసమీపంబుననుండుదానంగానా? ఆభగవతి యొకనాఁడొకశిల్పికి సముద్రగృహనిర్మాణపుస్తకంబు వ్రాసి చూపుచుండఁగా నేనచ్చోటికొకకార్యవ్యాపృతనై యరిగి దానం గొంత భాగంబుఁ జూచితిని. ఇంతలోపల నా కుమ యీపుస్తకంబుం గాచుకొని నా కార్యంబు సేయువిధంబు నెఱింగించి నన్నచ్చోటు వాపె. ఇందుం గలనొకమార్గంబు నాహృదయంబున నదిమొదలు విదితంబై యున్నది. ప్రియసఖీస్నేహంబునం జేసి నిన్నచ్చోటికామార్గంబునం దీసికొనివచ్చితి.

ఇవ్విధంబుగ తరళికాచందనరేఖలు మాటలాడుచునుండుట లోననుండు మదనమాలయును గళావతియును విని భయసంభ్రమంబులు పెనంగొనం దత్తరింప రాజపుత్రుండు వారలభయంబు డిగి యతిత్వరితగతి నచ్చోటు వాసి చందనరేఖ యేతెంచు మార్గముపట్టి యాకాంతకెదురునడిచి సమీపించుచుండె. రాజపుత్రుని రాకయెఱింగి చతురిక వెనుకకు వెనుకకునొదిగి మెల్లమెల్లనదవ్వయిపోయెను. రాజపుత్రుండును చందనరేఖం గాంచి యనురాగబంధురంబుగ; శ్లో. క్వ ప్రస్థితాసి కరభోరు ఘనే నిశీథే. (కరభములవలె మీఁదబలిసినదై అడుగున సన్ననియైయునగు తొడలుగల యోకాంతామణీ ఈ మహానిశీథమందు నీవెక్కడికిఁ బోవ బయలువెడలితివి) అనియడుగఁగా నాచందనరేఖ గుం. శ్లో. ప్రాణేశ్వరో వసతి యత్ర మనః ప్రియో మే. (నామనః ప్రియుండైన ప్రాణనాయకుం డెక్కడ వసించుచున్నాఁడో యక్కడికిఁ బోవ బయలువెడలితి) అని యుత్తరమిచ్చెను. అదివిని రాజపుత్రుఁడు, శ్లో. ఏకాకినీ వద కథం న బిభేషి బాలే. (ఓ కాంతా నీవు పసిదానవు. నీవెట్లు భయపడక యొంటిగా వచ్చితివు) అని యడుగఁగా నాయింతి. శ్లో. నన్వస్తి పుంఖితశరో మదనస్సహాయః. (మన్మథుఁడు తన ధనుస్సు నెక్కువెట్టుకొని నాకు సహాయుండై యుండలేఁడా) అని యుత్తరమిచ్చెను. అప్పుడు రాజకుమారుండు దానిచాతుర్యంబునకు సంతసించి యామానాక్షిం గాంచి.

శ్లో. బాలే తవాధరసుధారసపానకాలే చేతో మదీయమభివాంఛతి శేషభావం
ఆలింగనే తవ విలోచనపాత్రభావ మాశ్లిష్టలత్వ మఖిలాంగనిరీక్షణేషు.

[ఓబాలామణీ నీచాతుర్యంబ న్యాదృశంబు. నీయొక్క సరసాలాపసుధారసంబుం గ్రోలి మహానందంబునొందితి. ఇఁక నీమనోహరమగు మోవినొక్క సుధాధరామృతముం గ్రోలుటకుగా నామనంబున నాదిశేషుండనై యుంటినేని వేయినాలుకలచేఁ గ్రోలనగునుగదా యీయొంటినాలుకచే నాస్వాదింపసాధ్యంబు కాదని తలంచుచున్నాఁడను. మఱినిన్నాలింగనముచేసికొనుటకుగా బాణుండనై యుండక పోతినే యని తలంతును. వేయికరంబులున్నచో నన్నింట నీమనోహరాంగంబుల నాలింగనంబొనరించుకొని

యంగుపం గలిగినయానందంబు ననుభవింపగలనేయని యీ మనోరథించెదను. నీప్రత్యవ యవనిరీక్షణంబునందుకు జడీయసుపమావి శేషంబుంగనుంగొన నీనయనద్వయంబుచాల దని సహస్రనయనుండగు నింద్రుండనుగానుంటకపోతినేయని తలంచెదను.]

అని కల్యాణాపంచనలేఖయను నానీచతురభాషణంబులకు లోనమెచ్చుకొనుచు నేమియుంబల్కక నపరసముఖకనులయయినిలుచుండె. ఓచతురికా నీనన్నప్పుడ నాయొండుచోటికింజనదెంచితివి. మనమిరువురమునచోటుదాని యీతియ్యామామిడి గున్నపైకి వచ్చితిమి.

చతురిక. ప్రాణనాథా ఇదెమాడు కమలవతి యిక్కడకేగుదెంచుచున్నయది. అనియిట్లు మాటలాడుచుండగా గమలవతి యాసముద్రగృహపుదేహళీప్రదేశంబునకు సనుదెంచె. ఇంతలోఁ గళావతియు నాకాంతామణితోఁగలసికొని ప్రియసఖి కమలవతీ! నీవియ్యెడఁగనఁబడుచుండుటంజేసి మందారమాల రాజపుత్రుని మనోరథంబు పూర్ణంబుగావింప నేతెంచినయదియని యెంచెదను.

కమల. మెల్లగాఁబల్కుము. ఔను. నీవేలయిచ్చటికేతెంచితివి.

కళావతి. ప్రియసఖి నీవుజీవంకరణహారంబెత్తికొనిపోవుచునన్ను సంధించి రాజపుత్రుండు సముద్రగృహంబునకరుగుచున్నని చెప్పితివి. మందారమాలవచ్చెడివృత్తాంతంబెఱింగింపక కార్యవ్యాపృతవై వేగిరంబయరిగితివిగాన నేనుమునుమంత్రోద్యాన సమాగమంబు మొదలుకొని యామదనమాల యనుభవించునతిదుస్సహవిరహవేదనాయాసంబుఁ బ్రతిపదంబుఁగాంచుచు నతిచిరకాలంబునన కాంతసమాగమంబు సమకూర్పవినాడు దీని ప్రాణంబులుండవనినిశ్చయించుకొని సమయంబువేచియున్నదానంగాన నందు కిదియ యదనని యాకాంతం దోడితెచ్చితిని.

కమలవతి. భయసంభ్రమంబులతో నెదుటంగాంచి, ఓకళావతీ యేమియీ వింత. ఆకసంబున మేఘంబులులేకయ మెఱుపులు తళతళలాడుచున్నయవి.

కళా. నిరూపించిచూచి, శరీరంబుగడగడనడంక, కమలవతీ యాతళతళలాక సంబునంగలిగినవి కావు. మనకుసమీపప్రదేశంబునం బొడసూపుచున్నయవి. మరలదృష్టిసారించి, అక్కటా రాజభటులు ఒరలువెలికినకత్తులతో నిశ్శబ్దముగ నీసముద్రగృహంబును ముట్టడించుచున్నవారు. ఈకత్తులతళతళలు మనకు మెఱుపులఁగలవలెఁదోచినయవి. ప్రియసఖీ యేమియనర్థకంబు. స్త్రీబుద్ధిచే సులభంబులుగఁజేసినటను [illegible]కుమ ప్రాణహానికరములైవచ్చినవి? యింగుకుం బ్రతివిధేయం బేమియు [illegible] మందారమాలా మదనమాలల నీయెడరునుండి తప్పించుటయెట్లు (అనుకొనుచుం [illegible] సముద్రగృహంబులోనుండు రాజకుమారుండు వారలపలుకులువిని ససంభ్రమం

బుగ వారలకడ కేతెంచి యశోకమలవతీ యశోకళావతీ మీరలు భయపడకుఁడు ; రాజభటులైనను యమభటులైనను మదీయచాపనిర్ముక్తంబు లగునారాచంబులం దలలు తరిగి యిలకుం బలిపెట్టెద. మీ ప్రియసఖు లగు కుసుమావతీ సుందరమాలల కొకించుకయైన చెఱుగు కలుగనియ్యను. నా బాహుసాలంబునం దాగియుండుండు నాయందు రాజయూనల దేవదానవసంఘములైనం దలయెత్తి నాడలేవు. అని వికటాటోపంబునం బరిక్రమింప లోపలనుండి మఱికొందఱు భటులు ఖడ్గంబులను శరచాపంబులుఁ గొనితెచ్చి రాజకుమారునిచేతి కందిచ్చె. ఆవి దాల్చి యతఁడు మహాదృఢసన్నద్ధుండై నిలిచిన రాజభటులందఱు నొక్కుమ్మడి నాతని నెదిరించి పటుతరబాణపరంపర వరలం బఱపిన రాజకుమారుండును కోదండంబు నెక్కుపెట్టి పైపై శరవర్షంబు గురియించిన నా శరంబులు దాఁకి రాజభటులు తలలు నొగిలియు, కంఠంబులు కుంఠితంబులయ్యు, బాహువులు ఖండితంబులయ్యు, పాదంబులు విఱిగియు, డొక్కలు చెక్కంబడియు, ముక్కులు నిక్కత్తంబులయ్యు, చెవులు తెగియు, చాపంబులు జాఱియు, శరంబులు విడిచియు, కవచంబులు చూర్ణంబులయ్యు, నడుములు తునిఁగియు, వీపులు విఱిగియు, శిరంబులు ప్రగ్గియు, శౌర్యంబులు సృక్కియు, ధైర్యంబు లేమఱియు నిల్లునెఱవిధంబుల జీకాకుపడి చెల్లాచెదరైరి. అప్పుడు చంద్రసేనుండును తనబలంబులు రాజకుమారుని బాహుబలంబున కోడిపోవుటం గాంచి కోపంబు హెచ్చ వరసన్నద్ధుండై యుద్ధమునకు వచ్చి నిలిచి నరిసారించి కన్నుల నగ్నికణంబులు రాలుచుండ గర్జించుచు నతనిపై శరంబులు గురియింప నుద్యుక్తుండగుచునుండె. ఇంతలో మదనమాలయు రాజపుత్రుని సమీపంబునకు వచ్చి ప్రాణనాథా మీరు నాతో సరసాలాపంబు లాడునప్పుడు మీ కంఠంబునం దుండు నీజీవంకరహారంబును నా కంఠంబున వైచితిరి. అంతలోపల మదనమాల యిప్పుడు విచ్చేసి యుప్పొంగుచుండఁ జేసి సేనాభ్యంతరంబునఁ జిక్కిన మీరు దమరచి మదనమాలాచంద్రసేనలతో మాటలాడుచు యుద్ధప్రసంగంబు తటస్థించినది మఱచితిరి. ఆ విమలకంఠహారంబు లేనినాఁడు మీకు పరాజయంబు వాటిల్లుఁ గాన మీరది గ్రహించి గళంబున ధరియించికొని యుద్ధంబున జాగరూకతతోఁ బ్రవర్తింపవలెనని వేడుకొనియెద ; అని చెప్పి యాహారము నతనిగళమున కలంకారంబుగా నుంచి పురప్రదేశమునకు దృష్టులు నిగుడించి చక్కగాఁ జూచి భయంబును సిగ్గును గదురఁ దనలో నక్కటా నాయపరాధంబు కన్నులార నామగండె యున్నవాఁడు నా చే; నింకేమి కావలయును ! ఇదె నా మగండు చంద్రసేనుండు ధనుర్ధరుండై పరసైన్యంబున వెలుంగుచున్నవాఁడు. నేను రాజపుత్రుని కంఠంబున హారంబిడుట గాంచి ప్రత్యక్షముగఁ గాంచినవాఁడయ్యె. ఇఁక నన్ను శిక్షింపక మానఁడు. స్త్రీలు స్వల్పబుద్ధులు గాన మీఁదటుఁగక తీవియ లుపఘ్నంబు లైనయుం బ్రాకిన తెఱంగున సమీప వస్తుల నవలంబించి లెచ్చువారితో బెనంగ తుమరుగురుజనంబుల చేతఁ గంజపుకొన యుపాయమున దూరుపడు

దురు. నాగతియునిట్టులయ్యె. ఇదియంతయు నీకమలవతివలననైనదిగదా ! దానినేల దూషింపఁబోవలయు. నాబుద్ధి యప్పుడు పెడతలఁబట్టెఁగదా ? ఇప్పుడు ప్రాణంబులువోవుటకు భయపడను. మానంబువోవుటకుం జింతించెదను. అనుకొనుచుండఁ జంద్రసేనుండుదానింగాంచి సటలువెఱికినసింగంబుపగిదిమండిపడి యోసీతొత్తా మందారమాలా నీపాతివ్రత్యంబునేఁడువెల్లిదంబయ్యె. నీప్రాణనాయకునియెదుట నిన్నుఁ గత్తికొకకండగాఁగోసి యిలకుంబలిపెట్టెద. ఇట్టిజారిణులు నగరంబుననుండుదురేని తక్కినవారలఁనుచెడుదురు, అనిచెప్పి రాజపుత్రునింగాంచి యోరీ నరాధమా నీప్రాణనాయికలునీప్రక్కనయున్నవారు. వారియెదుట నిన్ని యుద్ధరంగంబునకుంబలిపెట్టి యనంతరము నీతోఁగూడ నీజారిణులను శమనలోకంబునకనిచెదను, బహుదినంబులుగ జరుగుచుండు నీదొంగతనంబు నేటికిబయలఁపడినది. వీరలతోఁ బరలోకంబునంగాని యీలోకంబునసుఖించుట నీకనువుపడదు. అని వీరాలాపంబులువల్కఁగా రాజపుత్రుండును కోపంబుతో. కం. మొగమునమీసముకలిగిన। మగవాఁడైతేకడిందిమగటిమిచేతం। దగబడి పోట్లాడవలెక । బిగువేమిరరాచములుచవిడుతుసెనిచ్చుక, అని చెప్పుచు శరసంధానంబుంజేసి బాణంబులుప్రయోగింపంబూని యందుకుంజేతులాడక తనమనంబులోనిట్లువితర్కించె. ఇందులకేమియో కారణంబెఱుంగను. ఇతనిపైబాణంబులుప్రయోగింపం జేతులాడవు. మనంబీతనిగాంచినదిమొదలు శృంగారాయత్తంబయి వీరరసావేశంబుందొరఁగుచున్నయది. ఈకనికటాక్షంబు లతినీలంబులై హృదయమర్మంబు భేదించుచున్నయవి. ఈరాజపుత్రుఁడు ప్రయోగించినబాణములు పుష్పబాణములపగిది నాకుశరీరమర్మంబుభేదింపక హృదయధైర్యంబు వగులఁగొట్టుచున్నయవి. ఇదిచింతింపంజింతింప మనంబునకచ్చెరువై తోఁచుచున్నయదిగాని హేతువు స్ఫురియింపకున్నయది. అనియనుకొనుచుండఁగాఁ జంద్రసేనుండును కోదండంబెక్కపెట్టి కోట్లకొలఁదిబాణంబులు రాజపుత్రునిపయింబఱపిన నతండువానికన్నింటికోర్చుకొని యనువుఁగని చంద్రసేనునిచేత నున్నధనువును తుత్తునియలుగనతికి యిలపయింబడఁద్రెయఁ గోపోద్దీపితుండై చంద్రసేనుండు ఖడ్గఖేటకంబులుధరియించివిజృంభించి రాజపుత్రునిపైకినడిచి యనేకవిధమండలభ్రమణంబులం దననేర్పుసూపుచుఁగడంగి చండతరభుజాదండంబున మండలాగ్రంబుంద్రిప్పుచు వైరిశిరంబుఁ దెగవ్రేయఁగమకించి యంప్పరంబునకెగసి దెప్పరంబునఁగత్తివిసరిన రాజకుమారుండు నతనివ్రేటునకుం దప్పించుకొని యొప్పిదంబుచెడ నాచంద్రసేనునిహస్తంబున నుండుఖడ్గంబు భూమిపయింబడఁగొట్టిన నతండు దంష్ట్రిలువెఱికినం జేయునదిలేక రోజుచున్నభుజంగంబు చందంబునఁదోఁచుచు భూమిపయి నిలువంబడియె. అదిగని మదనమాలయుం మదరేఖయుం మొదలగుకాంతలునవ్వెరి. చంద్రసేనుండు నాడువారలనడుమ తనకుంగలిగిన

యవమానంబునకు మిక్కిలి యక్కసించుచుం జేయునది లేక యుండ రాజపుత్రుండు చంద్రసేనునిం జూచి ముసిముసినగవులు నగుచు నిట్లనియె. ఓకుమారశేఖరా నీవు నన్నుం బట్టి శిక్షించెదనంటివి. ఇప్పుడు శరచాపంబులు నష్టంబులయి ఖడ్గఖేటకంబులు వదలి విఫలమనోరథుండవై యున్నాఁడవు; ఈరెంటియందు నీసామర్థ్యంబుం గంటి; నింక బాహుయుద్ధంబున నించుక సేపు వినోదింప నీకిష్టంబయ్యేనేని యదియు నుపక్రమింతువు గాక. అందు నీకేమియుం దెలియదేని జితోస్మి యని చెప్పి యీసుతనువుల మందహాసంబు నకుం బాత్రుండవై యింటికేగుము అని యిట్లు ధిక్కరించి పలికిన విని చంద్రసేనుండు కోపోద్దీపితుండై తనహృదయంబున «ఇప్పుడు నేనూరకయుంటినేని యింకనన్నెవ్వరు నీయూరం గౌరవింపరు; ఇప్పుడీకాంతా సమూహములు చేతులు తట్టి నవ్వును; ఈయవమానంబు సహించుట మహాదుస్తరంబు. కాన నిప్పుడు చేతనైనంత దనుక నీతనితోఁ బోరాడి చూచెదను అని నిశ్చయించుకొని రాజకుమారునిం గాంచి హుంకరించి యోరీ నీవతిప్రగల్భత్వమున మాటలాడెదవు. నాసామర్థ్యం బీబాహుయుద్ధంబునం జూడుము. అని బాహువులప్పళించి ముష్టాముష్టిం బెనంగ నుపక్రమించినఁ బరస్పరహస్తసంస్పర్శంబున నిరువురకును మేనంబులకలును సర్వాంగంబుల స్వేదసలిలంబు నుద్భూతంబులు కాఁగా నదివదలి యిరువురును బెనకువకుందలఁ బడితిగిచియుం ద్రోచియు నెగచియు గౌగిలించియు నెత్తియు మొత్తియు సరిగాఁ తగిలి యలఘుపాటవంబునం బోరి యొండొరులు మెడలంటం బట్టుకొని ఘట్టించినం బరస్పరాంగసంశ్లేషంబునం బొడము సుఖవిశేషంబునకు మనంబులు సొక్క తొడలు తొడలతో భుజంబులు భుజంబులతో మోము మోముతో వక్షస్థలంబు వక్షస్థలంబుతోఁ జేర్చి యారాజకుమారులు మహానందంబు నొందుచు నదివెలికి దోపింపక యొండొరుల విడువనొల్లక పెనంగుచుండిరి.

సీ. ఉరముతో నురము భాసురరీతిఁ గదియించి పిడరు బహుచిత్రవేల్లనముల
మోముతో మోము సమ్ముఖముగాఁ గదియించి యొత్తుదు రలఘుధైర్యోద్ధతముగ
నూరువు లూరులఁ జేరిచి మెలియించి సారెకు నెదురెత్తి చౌకళింతు
రొండొరు చేతుల నొండొరు బిగియించి పాయరు దృఢబంధపాటవముల
గీ. రసికవరు లీవిధంబుగ వెసనియుద్ధ। కాంతిఁ బెనకువ సలుపుటఁ గాంచఁ గాంచ
నుల్లములఁ దోచె సుమశరమల్లయుద్ధ। రీతి సవిధోర్వి నుండు నారీతతికిని.

అప్పుడు బాహుయుద్ధంబున నారాజకుమారులు పరస్పరాంగసంశ్లేషంబు లేని యితరాంగంబుల నకృతార్థంబులఁగాఁ దలంచుకొనుచు మిథ్యాకోపంబభినయింపుచు వీరరసావేశంబునం బోరుచుండు వారి తెఱంగునం దోచుచు శృంగారరసావేశంబుఁ జరితార్థంబు సేయుచుండిరి. అట్టిసమయంబున సాంఖ్యాయని తరళికాముఖంబుగ వృత్తాంతంబు విని మహాకోపావేశంబున నయ్యెడకరుదెంచినం గాంచి రాజపుత్రులిరువురును

మల్లయుద్ధంబు సాలించి యాభగవతికిం బాదవందనాదులునిర్వర్తించి యధోముఖులై నిలువంబడిన నా యోగిని వారింజూచిమండిపడుచు రాజకుమారునిసంభోధించి యోరీ నిన్నింతదనుక ధర్మచింతాపరుండవనియు పరదారపరాఙ్ముఖుండవనియు శీలసంపన్నుండవనియు నెంచిమించినరాగంబునఁ గుమారునిగ నెంచి పోషించుచుంటి. ఓయా ఘహృదయా యదియైన నెనరునసుంచకపోతివి. మాయోపాయంబుల మందారమాలాది కన్యకలకుఁ గన్యావ్రతహానిఁగావించితివి. స్త్రీలఁగోరుట, వేటాడుట మొదలగునవి సప్త వ్యసనములనంబడుఁ; నట్టివానియందుందగులుకొన్నవాని మొగంబుఁగాంచినను పాతకంబు సంభవించు. నీ మొగంబుం గాంచి వేయిమాటలుచెప్పవలసినది లేదు. నిన్నిది మొదలు కారాగారబద్ధునింజేసి యుంచవలసినదిగాన నీవందుకొడంబడవేని యిప్పుడీనాతపోగ్నిచే నిన్ను భస్మంబుసేయకమాననని చెప్పిన రాజకుమారుండును వినయభయభక్తులుదోఁప భగవతిసాంఖ్యాయని యిది నీకు స్వాధీనంబగుజనంబు. నీవిందెవ్విధినొనరించినను సరే. తప్పునకుఁ దగినదండనంబొనరింపవలసినది గురుజనులకుం దగవు. దాసజనంబునకు నొడఁగియుండుట మేలు. అనివిన్నవించుకొనఁగా సాంఖ్యాయని యోరిదొంగా చేసినపనులు చేసి పైపైమాటలాడెదవా యిట్టివాఁడీయూరనున్న నెట్టిదిట్టలైనం జెడుదురు. ఈకాంతాతిలకంబులం గలంచినందుకై నిన్నును, నీతో సంగరంబుసల్పినందుకై యీచంద్రసేనుని నీతోఁజేరి తమతమపాతివ్రత్యంబులు గోలుపోయినందుల కీమందారమాలా మదనమాలా చంపకలేఖలను, మీకు సహాయంబులొనరించి మిమ్మీవిధంబుగఁ జెఱిచినకారణంబునంబట్టి యీకమలవతీ కళావతీ మదలేఖలనుబట్టి కారాగారనిబద్ధులంజేయ నిట వచ్చియున్నదానను. అనిచెప్పి యచటనుండు రాజభటులం గాంచి యోరి వీరినిరువురం బట్టి పాతాళగృహంబునం బెట్టుఁడు. మదనమాలాదికాంతలను చెఱసాలనుంచి యాయాస్థలంబుల స్త్రీజనంబులఁ గాఁపుంచందగునని వారినిరువురను రాజభటులుపట్టుకొనిపోయిన యనంతరము తరళికాదికాంతలచేత మందారమాలాది స్త్రీలను జెఱసాలం బెట్టించి మించినకోపంబున రాజసౌధముననుండె. మంత్రికుమారుండును తనస్నేహితునికిని మదనమాలాదికాంతలకు సంభవించిన దుర్దశావిశేషంబునకు మనంబునదుఃఖించుచుం దన యింటికింజనియె.

మఱునాఁడు భగవతి సాంఖ్యాయని యొకభటునిచేత మంత్రికుమారుని రప్పించి చంద్రసేనునిచేత నుండు రాజముహరుగలయంగుళీయకంబుం దీసికొని మంత్రికుమారుని చేతికిచ్చి సర్వపరిజనులంబిలిచి యిప్పుడు సుందరీమందిరాధిపత్యమునుండి చంద్రసేనునిం దొలంగించి యాచోట మంత్రికుమారునునిచితినిగాన నిఁకనందఱు నీతనిరాజాగా భావించుకొనుచుఁ దదాజ్ఞావశవర్తులయి ప్రవర్తించుచుండనగునని యాజ్ఞయిడి మంత్రికుమారునిం గాంచి యోకుమారుఁడా యాధిపత్యంబుగల్గెనని గర్వింపఁబోకు. ఎవ్వరెవ్వరి

యెడ నేయేవిధముగఁ బ్రవర్తింపవలయునో యక్కయెఱింగి ప్రవర్తింపుము. పరిజనుల యందు మిగులదయతో మెలంగుచుండుము. రాజ్యకార్యములయం దప్రమత్తుండవై నడువుము. పాతాళాగారంబుననునిచిన రాజకుమారులఁ బాటించుచు మందారమాలాది కాంతల కష్టసుఖంబులు చేటికాముఖంబుగ విచారించుచుండుము. బుద్ధిచాతుర్యం బుతో మెలంగుచుండెదవేని మేలుగల్గునని వచించి రాజ్యకార్యములన్నియు నతనికొప్ప గించి తాఁ దపోవనంబునకుజనియె. మంత్రికుమారుండు తనకాధిపత్యంబుగల్గుటకు సంతసింపక తనకుం బ్రాణమిత్రుండగు రాజకుమారుని గావవలయుఁగదా యని మనంబున మనోరథించుచుండె. తనకుం బ్రియురాలగు వారలంగొని రాజపుత్రుని కన్న పానస్నా నానులేపనాదుల నాపాతాళగృహంబునను నిర్వర్తింపించుచుండె. మందారమాలాదు లకు నెవ్విధమగుకొఱంత లేకుండ సమస్తవస్తుసంభారంబుల నాయత్తపఱచిపంపి పశ వర్తినులగు పరిచారికలవలన సమస్తోపచారంబులు జరిపించుచుండె. ఈతనియధికారము నందు రాజపుత్రాదులకుఁ దమయిచ్చవచ్చినచోట్లం దిరుగుటకువీలుపడక యొకచోట నుండవలసిన నిర్బంధ మొకటిగాకతక్కినకష్టం బేదియును లేదు. ఇట్లు రెండుదినములు జరిగినయనంతరము మూడవనాఁడు కొందఱు పరిచారికలు రాజపుత్రులుండు పాతాళ గృహంబుఁ దెఱచి యందుం జంద్రసేనునింగానక సంతపించుచు నాగృహంబెల్ల వెదకి చూచి యెచ్చటనుగానక యపరాధినిబోవిడిచినందుకు మంత్రికుమారుండు కోపగించు కొనకయుండు నేయని భయపడుచు రాజకుమారునియొద్ద కేగుదెంచి చంద్రసేనుం డెక్కడకనియడిగిననాతండును ఓ పరిచారికలారా మీరువచ్చినప్పుడిక్కడనయుండె ఎటకేగెనో యెఱుంగనని యుత్తరము చెప్పెను. వృత్తిపండబుద్ధులుగాన నదిసత్యమని యెంచి చంద్రసేనుఁడు లేమికివిచారగ్రస్తలయి యచ్చోటువాసిచని చంద్రసేనుఁడు కారాగృహంబునుండి తప్పించుకొనిపోయెనని మంత్రికుమారునికిం దెల్పిరి. మంత్రి కుమారుండు వృత్తాంతంబువిని యిట్లువితర్కించె. భగవతి సాంఖ్యాయని యనతి చిర కాలముననె నాకు రాజ్యంబప్పగించినయది. పాతాళగృహమునుండి యపరాధియగు వాఁడు తప్పించుకొనిపోయెనను ప్రసంగము చెవికెక్కెనేని నాపైయాగ్రహింపక మానదు; ఏవిధంబుగనైన నాచంద్రసేనునింబట్టుకొని తేఁ బ్రయత్నపడవలయు'' అని వితర్కించి పలాయిత చోరగ్రహణాధికారంబుననున్నవాని నొక్కనిరప్పించి వానికి “నీవు చంద్రసేనునిం గాంచియున్నావుగదా? తదాకారసదృశంబు లగుభావచిత్రం బులు గలపటంబు లనేకంబులు వ్రాయించి సమస్తదేశాధీశులకుం బంపవలసినది. ఆ పటంబులందెల్ల సుందరీమందిరాధిపతి చంద్రసేనుండు అపరాధియై పరువిడిపోయె నతని యాకారం బీపటంబున వ్రాయంబడియున్నది. కనుగొన్నవారతనింబట్టియుంచి మాకుఁ దక్షణంబ తెలుపవలెను అని వ్రాసియుండవలెను. ఇట్లతిశీఘ్రంబునంజరిపింపుము'' అని

యాజ్ఞసేయ నాయధికారియునట్లుచేసి చంద్రసేనునిపటంబు లనేకదేశాధీశులకుంబంపె. క్రమక్రమంబుగ నీపటంబొక్కటి కళింగదేశాధిపతి యగుదీర్ఘ బాహువుహస్తంబు నందె. దీర్ఘబాహువును బహుకాలమునుండి పుత్రికావిరహంబుచేఁ బీడితుండైయున్న వాఁడుగానఁ దదాకారం బమరియుండుచిత్రపటంబును బ్రీత్యుత్ఫుల్లలోచనుండై కని తనమనంబున నిట్లువితర్కించె. ఇప్పుడీపటాంతరవర్తి రాజకుమారునియాకారంబు చక్కగానిరూపించి చూచినం బురుషాకారంబుగాదని నిర్ణయింపఁజనును.

సీ. ఉరమున వక్షోజగిరు లించుకించుక యుత్తరీయముపైకి నుబ్బుసూపె
షామోదరమనోజ్ఞ నీచు నూనూఁగారుచాయ పొల్పెసలారుచంద మొదవె
నధరంబు పక్వబింబానూనరాగంబుఁ గొల్లలాడుచునున్న కుదురు సూపె
బాహువుల్ నవలతాశ్రీహారత్వము నొంది సరసమృణాళసచ్ఛాయఁ దనరె.
గీ. చిత్రరూపంబుఁ బరికింపఁ జేడె యనుచు । దోఁచుచున్నది యందు సంస్తూయమాన
చరితయైనమదాత్మజ చంద్రసేన । యిదియె యని చెప్ప నొప్పగు నెంచిచూడ.

అదియునుంగాక నాతనూజాత యగుచంద్రసేన తనకుం బ్రాణప్రియం బగులలితాలతకును వనభూషణంబునకును బరిణయంబు సేయించుట కుపవనమునకుంజని మరలి రాదయ్యెను. తత్పరిణయోత్సవంబునకువచ్చియున్న తారకన్యాకదంబంబు గంధర్వమరణంబున సంత్రస్తంబైపరుగిడి చంద్రసేనాగతియిట్టిదయ్యెనని యెఱుంగకయయున్నది. చంద్రసేన నపహరించుకొనిపోవవచ్చి యాభిక్షుకిచేసినయింద్రజాలం బదియని తోఁచెడిని. తుదకదియ దానినపహరించియున్నదియని నిర్ణయించెదను. ఈ సుందరీమందిరంబునం జంద్రసేన దొరకుటకు సందియంబేమియునుండదు. నేను చతురంగబలసమేతుండనైచని సుందరీమందిరంబు ముట్టడించితినేని వృత్తాంతము వెల్లిదంబగు. అని యెంచి యా పటముదెచ్చినవాని కపరిమితధనంబులిచ్చి యా నగరంబునకుంబోవు మార్గంబుఁదెలిసికొనిసకలసైన్యసమేతంబుగాగదలి కతిపయ ప్రయాణంబుల సుందరీమందిరంబుంజేరి యానగరంబు ముట్టడించెను.

ఇట్లు కళింగదేశాధిపతి సుందరీమందిరనగరంబు ముట్టడించి జనులకుమాత్రము విరోధము చేయవలదని సైనికులకాజ్ఞచేసి రణభేరివాయింపంబంచిన నప్పుడు ప్రళయకాలభైరవునిచేత నుండుఢక్క పదునాల్గులోకంబులు నతలకుతలంబులౌనటులు కఠోరధ్వనులు వెలయించుచందంబున సైనికకరవాదితం బగురణభేరి ప్రళయకాలమేఘగర్జాధ్వనుల నాకసంబునంబఱప నుపక్రమించె. ఇట్లుతన సైనికుల యుద్ధసన్నద్ధులఁగానుండఁబనిచి యాదీర్ఘబాహువు ఒకదూతంబిలిచి కొన్నిసంగతులు సుందరీమందిరాధికారికిందెల్పునాజ్ఞయిడి యాతనియొద్దకుంబనిచినదూత మంత్రికుమారునకుఁ జేతులుమొగిడ్చి

యిట్లు దెల్పుచున్నాఁడు. ఓ మంత్రికుమారుఁడా కళింగదేశాధిపతి దీర్ఘబాహువు తన కూతు రగుచంద్రసేన యీనీనగరంబున నుండుట యెఱింగి దాని విడిపించుకొనిపోవ సమకట్టి యుద్ధసన్నద్ధుండై సుందరీమందిరమును ముట్టడించి యిప్పు డీవృత్తాంతంబు నీకుం దెల్ప నన్నంపియున్నవాఁడు. చంద్రసేనను సమర్పించితివేని ప్రాణంబులతో నుండ గలవు. అట్లు చేయవేని నీనగరం బెల్లగించి నిన్ను బట్టి వధియించి తానువచ్చినకార్యంబు నెఱవేర్చుకొనువాఁడు. చంద్రసేనను సమర్పించినను సరే! యుద్ధమునకు వచ్చినను సరే! యిది మాయధిపతి చెప్పిపంపిన వృత్తాంతంబని చెప్పి దూత యందుకుత్తరం బేమియు నొసంగని మంత్రికుమారుని వీడ్కొని తనరాజునొద్దకుం జనియె. మంత్రికుమారుండును సాంఖ్యాయని యాజ్ఞావశవర్తియయి యుద్ధంబునకు వెడలి దీర్ఘబాహువుతోఁ బోరుసల్ప నుపక్రమించి తనవిక్రమంబు కళింగదేశాధిపతి కెఱుకపడంజేయుచు నొక్కరుండ యశ్వారూఢుండయి యుద్ధరంగంబున నంతకాలకృతాంతునివగిది నొక్కదినంబునన యాతనిసైనికుల నెల్లఁ జంపి కళింగదేశాధిపతి ననేకరీతుల నవమానపఱిచి యాతనిని మాత్రము వదలిపెట్టి విజయలక్ష్మీవిభాసురుండై తన నగరంబునకుఁ జనియె. అమితపరాక్రమశాలి యగు కళింగాధిపతిం జయించిన మంత్రికుమారుని శౌర్యంబు సకలజనంబులును పొగడుచుండిరి. అంతనవమానితుండై దీర్ఘబాహువు నిరువుర దూతలం బిలిచి వారితో మీరు మహాజవంబు లగునశ్వవరంబుల నారోహించి యొకండు చిత్రకేతనపట్టణంబునకును మఱియొకండు కాంపిల్యనగరాధిపతి యగు జయవర్మ కడకును జని మత్సహాయార్థంబు దోడుకొని రావలయునని యాజ్ఞ చేసి పంపిన దూత లట్లు చని దీర్ఘబాహువు వృత్తాంతంబుం దెలుపఁగా చిత్రకేతన కాంపిల్యనగరాధిపతు లగు శత్రుంజయ జయవర్మలు బహుసైన్యసమేతులై దీర్ఘబాహుసహాయార్థంబుగ సుందరీమందిరప్రాంతంబున నుండు నతనియొద్దకు వచ్చి చేరిరి. ఇటు బలవంతు లగురాజులు సుందరీమందిరంబును ముట్టడింపఁగా ననవరతంబు గజఘటాఘీంకారంబులును శూరనట శింజినీటంకారంబులును ప్రజవహయ హేషావిరావంబులును, అనవరత తాడిత భేరీపటహాఢమఢమధ్వానంబులును బెరసి దిశాగజంబులకుం జెవులుచీదరబుట్టింపుచు బ్రహ్మాండంబు బ్రద్దలు వాపుచుండె. మరల సమరాయత్తుండై మంత్రికుమారుండు నమ్మువ్వురం గాఁకె బాహుపరాక్రమంబున నోడించి వారల సైన్యంబులం బెక్కింటిని రూపుమాపిన శత్రుంజయుండును దీర్ఘబాహువును జయవర్మయు నొకయెడఁ జేరి యిట్లు చింతించిరి. సమస్తదేశవిఖ్యాతకీర్తులమగు మన బాహువీర్యంబును పరాక్రమంబు నొకకుమారునియొద్దఁ గుంఠీభూతంబులై చెడిపోవుచున్నవి. ఆకుమారుండు నమితసాహసవంతుండని యుం వీని నెదిరించి జయించుట మనకు సాధ్యంబుగాదనియుఁ దోఁచెడిని. ఇందుకొక యుపాయము గలదు వీనిని జీవగ్రాహంబుగఁ బట్టికొనుట మనకుఁదగవు. అదియెట్లంటిరేని! మనమాకుమారునితో సఖ్యంబుగోరినట్లు

నటించుచు నతని నిచ్చటకురప్పించి మనయెడల విశ్వాసంబునొంది వర్తించుచు నాయుధవిహీనుండై యుండునపుడు పట్టుకొని కారాగారనిబద్ధుం జేసి యనంతరము సుందరీమందిరంబునం బ్రవేశింపఁదగు. అనియాలోచించి యందుకుందగినదూతలను బనిపిన వారు మంత్రికుమారునొద్దకువచ్చి శత్రుంజయుండును జయవర్మయును దీర్ఘబాహువును నీపరాక్రమంబునకుమెచ్చి నీతో సఖ్యంబుఁబాటించియుండుటకుం గోరికవొడమి యది మీకువిన్నవింపుచున్నారనిచెప్పఁగా మంత్రికుమారుండును వారిమాటలనువిని సాంఖ్యాయనునికిం జెప్పిపంపి తదాజ్ఞాప్రకారంబుగ సఖ్యంబునకొప్పుకొనియె. మంత్రికుమారుండు నిష్కపటహృదయుండై వారలుండుపటకుటీరంబులకుంజనుచువారలతో సరసాలాపంబులుసేయుచు వారలమిగులగారవించుచు వారలతో నిష్టగోష్ఠీవిహారంబులు సలుపుచు విశేషప్రీతియోగంబున రాజ్యవిచారణకాలంబుగాక తక్కినసమయంబులందు వారుండుచోటుల వర్తించువాఁడయ్యె. ఇట్లుండి యొకనాఁడు జయవర్మయు శత్రుంజయుండును దీర్ఘబాహువును మంత్రికుమారునితో రమణీయంబగునొకమామిడిచెట్టుక్రిందం గూరుచుండి లోకవృత్తాంతంబులు మాటలాడుచుండ నొకచెంచువాఁడచ్చోటికేతెంచినం గాంచి నీయొద్ద నేమేమివస్తువులున్నవియనియడుగఁగా వాఁడు తనయొద్దనున్నపచ్చికస్తూరియును, పులిగోళ్లును, వరాహములముండ్లును, మొదలగువానిం జూపెను. అప్పుడా చెంచువాఁడిచ్చినకస్తూరి మొదలగువస్తువులను గాంచిశ్లాఘించుచు శత్రుంజయాదులు మంత్రికుమారునికిం జూపుచుండిరి. కొంతసేపటికా చెంచువాఁడొక చూర్ణంబును చూడుమని మంత్రికుమారుని చేతికియ్యనతఁడది గాంచుచుండ వాయువుచే దానిపరాగములు నాసికారంధ్రమూలంబు బ్రవేశింప నొడలెఱుంగక భూమిపయిం బడిన నందఱుఁజేరి యతనింబట్టుకొని దృఢతరపాశంబులచేఁగట్టి యొకకారాగృహంబునం బెట్టిరి. ఇట్లు మంత్రికుమారుండు తమచేఁబట్టువడిన మహాసంతోషముతో శత్రుంజయాదులు జయభేరివేయించి తమతమసేనాసముదయంబులతో సుందరీమందిరనగరంబునం బ్రవేశించి యాపట్టణ రామణీయతకు మనంబున నచ్చెరువొందుచు నిందు స్త్రీప్రాయజనంబులు వసించియున్నారు; ఏలకో పురుషులుతఱుచుగ గనంబడరు, అని వితర్కించుచు పౌరులకేమియు బాధచేయకుండునట్లు సైనికులకునాజ్ఞాపించి ప్రతిగృహంబునందుం బ్రవేశించిచూచుచు రాచనగరునంజొచ్చి విచ్చలవిడి సర్వప్రదేశంబులనిచ్చమెయింజూచి యొకచోటం బాతాళగృహంబును కారాగృహంబునుం గాంచిరి. అందు దీర్ఘబాహువు పాతాళగృహంబుతలుపుతాళంబులు పగులఁగొట్టించి యందుంజొచ్చి.

సీ. రతితోడఁ బేర్మి సంగతి సేయుచుండినయభినవమన్మథుం డనఁగనొప్పి
లక్ష్మితో గూడి లీలలఁ దేలుచుండెడుశ్రీవత్సధరునిసుశ్రీలఁ దెగడి

రంభతోఁ గూడి సంరంభంబుతో నొప్పు ధనదపుత్రునికాంతిఁ దస్కరించి
పౌలోమితోడ సౌభగరీతి సుఖియించు దేవనాయకుచాయఁ దేజరిల్లి.

గీ. రామణీయకనిధియైన రాజవదన । యొకతె జనలోకలోభనీయోద్యదతుల
యౌవనమనోజ్ఞ సరసనయుండ దానిఁ । గూడి వెలుఁగొందువాని రాకొమరుఁ గాంచె.

ఇట్లు దీర్ఘబాహువు వారలం గాంచి యందు కందర్పసుందరీసౌందర్యంబున ధిక్కరించు రూపరేఖావిలాసంబుల నొప్పు సుందరయానను చక్కఁగ నిరూపించి చూచి యది తన కూఁతురు చంద్రసేనయని నిశ్చయించుకొని యది తనకుం దొరకినందుకు సంతసించియు నది పరపురుషహస్తగత యగుటకు మనంబున నొచ్చుకొనుచు నారాజకుమారునిం గాంచి యోరీ మూర్ఖ నీవు నా కూఁతుఁ జంద్రసేన నపహరించుకొని వచ్చి పరులెవ్వరును బ్రవేశించరాని యీనగరంబునం బాతాళగృహంబునం డాఁగి యీ సత్కులజాతయెడ ననుచితం బాచరించుచున్నాఁడవు. ఇప్పుడు నిన్నుం బట్టి వధియించి నా కులంబునకుం గలిగిన కలంకంబుఁ బోగొట్టికొందును. అని చేతనున్న ధనువు నెక్కిడి యతిరోషావేశంబున బాణజాలంబులు పఱప రాజకుమారుండును కించిదంకురిత మందహాససుందరముఖారవిందంబుతో నతని యంపజడి తన దేహంబునకుం దాఁకకుండునట్లు మండలపరిభ్రమణంబులఁ జేయుచుఁ దప్పించుకొనుచుండ దీర్ఘబాహువు కొంతతడవునకుఁ దన సైనికులం బిలిచి యీ రాజకుమారునిం బట్టికట్టుండని యాజ్ఞసేయ వారందఱు నొక్కపెట్టున నందలపడి తనపైకి రాఁగాఁ గుమారుండు నుప్పరంబునకు లంఘించి సైనికుల నడుమ దూఁకి యొకనితల తన కరతలాఘాతంబున సంబటియలుగావించి వాని ఖడ్గంబును ఖేటకంబును దీసికొని విజృంభించి తన్నుం బట్టుకొన సమకట్టు సైనికులం గొందఱం దలలు వఱిగి దీర్ఘబాహువుం దఱిసి యతని చేతిధనువును తుత్తునియలు చేసి శిరంబు దెగ వ్రేయఁ గరవాలంబు సారించు నంతలో చంద్రసేన యతని సమీపంబునకు వచ్చి ప్రాణనాథా యితనికిఁ బ్రాణదానం బొసంగుఁడు. ఇతఁడు నా తండ్రి యగు దీర్ఘబాహువు. నిన్నెఱుంగక నన్నపహరించుకొని వచ్చితివని యెంచి యుద్ధంబునకుం గడంగె. నిన్నెఱింగెనేని నా తండ్రి యపరిమితసంతోషంబుఁ జెందునని చెప్పిన రాజకుమారుండు నతనిం జంపు తెంపుడిగె. ఒండుచోట జయవర్మయు శత్రుంజయుండును కారాగృహంబుల తలుపులు వగులఁగొట్టించి లోనం జొరఁబడిరి. అందు మదనమాలం గాంచి జయవర్మ యోసీ యనేకకపటోపాయంబులు చేసి నీ చెలియ యగు మోహనవతి నతి చతురత వివాహమండపంబునకంపి నీవు నా నగరు దప్పించుకొని పరుగిడితివి. ఆహా స్త్రీలజాణతనంబె మెచ్చందగినది. నేను మోహనవతిం గూడ బెండ్లాడవలయునని యుంటిని గాన నప్పుడు తత్సమాగమంబు నాకిష్టంబయ్యె. భవదీయవిరహంబు మనంబునకు మిగుల నమ్ములికంబుఁ గల్పించుచుండె. నీవు నితరపురుషసహాయంబు లేక యింత దూరంబు రాఁజాలవు. అందునదుష్టవయ్యు నీ మీఁది ప్రేమభరంబున

నిన్ను నా యింటిదాసిగానైన నుంచుకొననెంచెద. రమ్ము నాసన్నిధానంబునకు. అని బిట్టదలించి పలుక నచ్చటి కాంతలు దుఃఖాక్రాంతలై తమకుం గలిగిన క్రూరదశకు సహింపలేక యందఱు నొక్కపెట్టున నేడిచిరి. వారల రోదనధ్వని విని రాజకుమారుండు చంద్రసేనను వెంటం దీసికొని కారాగారంబునకుం జనియె. అప్పుడు జయవర్మ మందారమాలసమీపంబునకుం జని యోసీ! యింక నీవు తప్పించుకొనుట యెక్కడిది. నిలువుము అని దాని చేయి పట్టుకొనం బోవుడు నది వానిం జూచుచుం జూచి రాజా పతివ్రతలగు కాంతల నన్యులు స్పృశింపం జనదు. కులకన్యకాజనంబులు ప్రాణంబులకంటె మానంబును మిగుల పాటింతురు. అని చెప్పి యుపలకుం జనిన దాని వెంటనంటిపోయి బలాత్కారంబున దాని చీరెలంగుం బట్టుకొనియె. అది రాజకుమారుండు గని మహారోషావేశంబున వానికడ్డంబు సని యోరీ పురుషాధమా యిట్టిపనులు క్షత్రియులకుం దగునటరా. అన్యకర్తయగు కాంతం బట్టికొనుట పరువుగలవారి కుచితంబగునటరా. ఇప్పుడా కాంతచెఱంగు పట్టినందుకై నీహస్తంబును రెండుఖండంబులుగ దెగవ్రేయక మానను; అని యాతని పైకిం గవిసిన జయవర్మకును రాజకుమారునికిని చండతరంబగు మల్లయుద్ధంబు ప్రవృత్తంబయ్యె. అప్పుడు రాజకుమారుండు దృఢముష్టిం బట్టి జయవర్మ నొసటం బొడిచిన నతండు ఫాలంబుననుండి రక్తధారలు గార నిలపయిం బడి మూర్ఛవోయి కొంత తడవునకుం దెప్పిరిలి రాజకుమారుని పైకిం గవిసి దండతాడితంబగు భుజంగంబు చందంబున రోజుచు నశనిసమానంబగు పిడికిట రాజకుమారు నురంబునడచిన నాసరకుగొనక యతండు జయవర్మం గాంచి యోరీ నీపిముష్టితో యమలోకంబుం గాంచెదవు; చూడుము నా పిడిగుద్దునం గల బలము. అని ముష్టితో శిరంబు వగులనడువం బోవుడు మదనమాల సత్వరంబుగ వచ్చి రాజపుత్రుని చేయి పట్టుకొని యార్యపుత్రా యితండు నా చెలియలి మగండు; ఇతండు మృతి జెందెనేని నా సోదరి యనుభవించు వైధవ్యంబు చూడ నసహ్యంబు గాన నన్నుం గాంచి యితనిని విడిచిపెట్టుండు; అని చెప్పంగా శత్రుంజయుండు తన మిత్రునికిం గలిగిన చేటుపాటునకుం గనలి రోషావేశంబున రాజకుమారుని పైకి సైనికులం బురికొల్పుకొనుచు వచ్చి యనేకవిధముల పరశుముద్గరభిండివాలముసలాద్యాయుధంబులం బ్రయోగింప నన్నింటికిం దప్పించుకొని యా రాజకుమారుండు సింహంబు చందంబునం బరాక్రమించి యా సైనికులం జంపి శత్రుంజయుని పైకి నడిచి యతని శరచాపంబులు ఖండించిన శత్రుంజయుండు మఱియొండు చాపం బెత్తికొని బాణసంధానంబు సేయునంతలోనన దానిని రెండుఖండంబులుగావించి నిరాయుధునిం జేసిన నప్పుడు ససంభ్రమంబుగ సాంఖ్యాయని యచ్చోటికి వచ్చి కుమారునిం జూచి యోరీ నీకిట్టిపనులుం దగునా? గొప్పవారిం బట్టి యవమతించుట నీకు ద్రోహవహంబుగాదా? గురుజనంబుల నధిక్షేపించి ధిక్కరించుటం జేసి నీయొనర్చిన పుణ్యయంబెల్ల మన్నుం గలసిపోదా? నీకిది తగదు. ఊరకుండుము. అని యతనిని

యుద్ధమునుండి వారించి శత్రుంజయునింగాంచి యోమహారాజా యీ కుమారుఁడు పసితనంబునంజేసి నీయెడలనపరాధుండయ్యె. ఇతఁడు మిమ్మెఱుంగక యొనరించిన వినయవిహీనతకుంగనలక నన్నుంగాంచి క్షమియింపుము. నేను నిన్నమహాప్రదోషసమయంబని యీయూరికొకించుక దూరముననుండు గిరిసుతాపతికినమస్కరింప నేగియుంటిని. ఏనొకింతసేపులేనిచో నిట్టిచెట్టలీయూరికి సంభవించుచుండును. గౌరవ్యులగువారు బాలభావంబున నెఱుంగక చేసినతప్పు మనంబునందలంచక దీనులయెడ దయారసంబునం బ్రవర్తింతురుగదా? ఈదినంబునాచేయునాతిథ్యంబు నంగీకరించి యిచట వసియించి మీపట్టణంబునకుంజననగు. మీరలుదీర్ఘబాహువునకు సహాయముచేయవచ్చియున్నారనివింటి. అయినను తపోసిద్ధమీయుద్ధకువచ్చుటకభ్యంతరమయ్యె. పార్వతీపతిసన్నిధిబాసివచ్చినయప్పుడె పరిచారికాజనంబులవలన మీయుదంతంబువిని యిదెవచ్చితిని. అనిచెప్పఁగా శత్రుంజయుండును సాంఖ్యాయనింగాంచి నమస్కరించియిట్లనియె. ఓభగవతీయీకుమారుండెవ్వండో? ఈశౌర్యరాశింగన్నమన్నతేఁడోనరించినపుణ్యంబునకు మేరలేదనితోఁచెడిని. ఈమహాపురుషునియందవర్తించుటంజేసి సార్థకంబయియున్న నామధేయంబునందగిలి గౌరవమును వహించినయక్షరంబులెవియో? ఈతనింజూడఁజూడ నాహృదయంబు ప్రేమార్ద్రంబై వాత్సల్యంబుచేద్రవించుచున్నయది. ఇతఁడు నాపైప్రయోగించిన బాణంబులెల్ల నాయంగకంబుల సమీపంబునకువచ్చి యిలపయింబడెనంతియకాని యొకటియైననామేనంబాకినదికాదు. ఈచతుస్సముద్రముద్రితధరామండలంబున నింతదనుక నాచేతనుండుచాపంబు ఖండించిన యఖండశక్తింజూపలేదు. ఈబాలకుండతిచతురత రెండుమారులెత్తిన ధనువునుఖండించె. ఇతనికరలాఘవం బపరిహార్యంబైయున్నది. వీనింగాంచి నదిమొదలు ఎప్పుడెప్పుడాలింగనము చేసికొందుమా యనియున్నదిగాని వీనిపైశరంబులు వేయమనంబురాదు. ఇందుకుంగారణంబేమియోయనియడిగిన సాంఖ్యాయనియు మహారాజా యిదియేకథాతారామైత్రియుచక్షూరాగంబని (ఒండొరులమొగములుచూచుకొన్న వేళయనితెలుగునవాడుక) యాలంకారికులుచెప్పుదురు. తొల్లింటిసౌహార్థంబులు భావస్థిరంబులైయుండి వారలుగనంబడినచోనబోధపూర్వకంబుగ నౌత్సుక్యాదులంగలుగఁజేయుచుండునంతియకానివేఱుకాదు. అనిచెప్పి కలహానివృత్తులగు శత్రుంజయదీర్ఘబాహుజయవర్మాదులంగొనిచని యాతిథ్యంబుగావించి సంతృప్తులంజేసె. ఇట్లుసత్కృతులై యారాజులుమహోల్లాసంబున నాదినంబుగడపి సూర్యాస్తమయానంతరంబుభుజించి సాంఖ్యాయనిచేనుపనీతంబు లగుచందనకుసుమతాంబూలాదులస్వీకరించి తన్నిర్దిష్టంబగు నొకమనోహరరంగమండపికాభ్యంతరంబున నమర్పంబడియుండెడు మహామంచంబులపయింగూరుచుండిరి. అప్పుడుకాపాలికియచ్చటకువచ్చి యా

మహీపతులారా భవద్వినోదార్థంబుగ నొకమనోహరరూపకంబభినయింపవలసినట్లు భరతకులంబున కాజ్ఞ యొసంగియున్నదానంగాన సావధానమతులరై యీనాటకంబు నిరీక్షింపుఁడు. అనిచెప్పి తానురంగమంటపంబులోనికింజనియె.

మందారమాలా చరిత్రము.

నాంది.

క. శ్రీరుక్మిణీమనఃప్రియుఁ । డారూఢఖగేశ్వరుండహస్కరతేజుం
డూరీకృతార్తరక్షణుఁ । డారూఢింబ్రోచుగాతనందఱనెమ్మిన్.

నాంద్యంతంబునసూత్రధారుండు రంగంబుఁబ్రవేశించి. నలుప్రక్కలుగాంచి. ఆహా నాభాగ్యం బేమనివర్ణింపుదు. అఖిలభూమండలాధిపతులును ఒక్కచోటంజేరి యున్నారు. నేపథ్యంబుంగాంచి. నటీయేలయింకనురంగస్థలంబునకు రాకయుండెదవు. నటిప్రవేశించి. ఆర్యమిత్రా యిదెవచ్చితి. కరణీయంబునిరూపింపుఁడు. సూ. నటీ ప్రస్తుతంబగు ఋతువునవలంబించి యించుకవర్ణింపుము. నటి. ఆర్యమిత్రా! అట్లయె

కం. పల్లవలసమానములై సల్లలితామోదపర్వసంయుక్తములై । యుల్లసిలుచున్న విప్పుడు । మల్లియలుంజారిణులును మధుమాసమునన్. సూ. నటీ, నీవుఁడివినపద్యంబుచే రూపకార్థంబు సూచనంబునకవగతంబయ్యె. అనివారు రంగస్థలంబుఁనుండి నిష్క్రమించిరి. ప్రస్తావన.

చేటికలిరువురుప్రవేశించిరి ఒకతె. పరభృతికా రాజపుత్రి యగుమందారమాలకు వీణాసంవాహనంబు నేయుటమానుకొంటివో? కాదేని నీకించుకయైన తీరుబాటు గనుపట్టదుగదా? పరభృతిక. ఓకలకంధరా నీవునన్నడిగినపని మానుకొన్నదాననుగాను. మందారమాలతల్లి రత్నావళి యనవరతముం దనకూఁతున కభినయవిద్యావిశేషంబులం గఱపించుచున్నది. వీణావాదనంబునకు సమయంబుదొరకదుగాన నాకొకించుకవిశ్రాంతియబ్బెను. కలకంధర. పరభృతికా రత్నావళికిం దనకూఁతునభినయవిద్యాపారంగతం జేయవలయునని యేలయిట్టిపట్టుదలగలిగె. పర. కలకంధరా తన చవతికూఁతునకంటెఁ దనకూఁతురుసమర్థురాలుకానిచో నోర్పుకల్గునేయింతులకు కల. ప్రియసఖి చవతికూఁతురువసంతసేనగాదా? అదియభినయచతురయనియు నిదివీణావాదన చతురయనియుసివిప్రసిద్ధంబులే. రత్నావళిచవతియగుమదయంతిక యూరకున్నదాయేమి? పర. అదియుందనకూఁతునసమానవయోవిలాసభాసురాంగి నభినయతత్త్వవిత్తమంజేయుచున్నది. కల. ప్రియసఖి యభినయవిద్యయందింతసామర్థ్యము గలిగి బోధింపంగలగురువులెవ్వరో. పర. ఓసి యవంతీనగరమునుండివచ్చిన రాజదత్తుండనువిప్రవర్యునింగొని రత్నావళియు ధారానగరసమాగతుం డగువివేకదత్తుండను

బ్రాహ్మణునింగొని మదయంతికయు విద్యలు నేర్పుచున్నవారు. కల. ప్రియసఖి యెది మొదలుకొని వీరికిట్టిపట్టుదలగల్గెనో? పర. సౌదామినియను కాపాలిక యీయూరం గొన్నిదినములనుండి వసియించుచున్నదిగదా. అదిమొదలుకొని రత్నావళీమదయంతి కలకుం బరస్పరము హృదయంబున నాగ్రహముకల్గియున్నది. రాజగు పరంతపుండును వీరిభావంబులింగితంబులనెఱింగి తత్తదుచితాలాపంబులం బ్రవర్తించుచున్నవాఁడు. ఇది యితరులచెవికెక్కనేని సంకటంబుగలుగుంగాన హృదయంబుననయుండనిమ్ము. కలకంధరా నీవిప్పుడెక్కడకేగెదవు. కల. పరభృతికా ధర్మకవచునికూతురు కళావతి నాకుం బ్రాణసఖి. దానింగాంచంజనియెద. పర. ధర్మకవచుఁడు పరంతపుని ప్రధానమంత్రిగదా? కల. ఔను. ఆతనిభోగపత్నికిం జనియించినది కళావతి. అని యిరువురును రంగస్థలంబుం బాసిపోయిరి.

పరంతపుఁడును రత్నావళియు మదయంతికయు సౌదామినియుం బ్రవేశించిరి. రత్నావళి. ప్రాణనాథా యీమదయంతికతనకూఁతురగు వసంతసేనతో నభినయవిద్యయందు మందారమాల సరికాదనిమాందలించుచున్నదిగదా. ఇప్పుడాయిరువురను రప్పించిపరీక్షింపుఁడు. తారతమ్యము దెలిసికొనవలె. మదయంతిక. అసూయ దోపకొంచెమునవ్వుచు. ఓరాజా యీరత్నావళి తనకూఁతుకింత నేర్పినను వసంతసేన కాలిగోటికైనదీటుగాదు. రంభోర్వశీమేనకాదులు ఒకవేళయభినయంబున సరిపోలంగలరేమొ? యెఱుంగము. ఈవృథాగ్రహంబిదియేలవహించుకొనుచున్నయది. సౌదామిని. ఓదేవిమదయంతికా నీకూఁతుకట్టియభినయచాతుర్యంబుండినను నీవంతగర్వపడుట యుత్తమంబుగాదు. ఇప్పుడు మందారమాలయు నభినయవిశేషంబులం బెక్కింటి నెఱింగియున్నదిగాన వసంతసేననతిక్రమించుననియుందోఁచెడిని. మదయంతిక. అట్లయ్యెనేని నేనీరత్నావళికి దాసినయ్యెద. మందారమాల వసంతసేననతిక్రమింపదేని యీరత్నావళి యేమగునోయడుగుము. రత్నావళి. ఓభగవతి మందారమాల వసంతసేననతిక్రమింపదేని నే నీమదయంతికకుం జేటినై దేవీపదంబుంగోలుపోయెదను. ఇప్పుడయిరువురను బరీక్షింపవలసినది. పరంతపుఁడు, తనలోపల. కటకటా యీయిరువురకును విరోధంబు వెరిగి దారుణతరంబుగ ప్రతిజ్ఞలుసలుపుకొనిరి. వలదనియెంతవల్కినను వినరు తక్కినవిషయంబులందు విధేయలై ప్రవర్తించెదరుగాని యీవిషయంబు ప్రసక్తంబగునపుడు ఒండొరుల మొగంబులనైనం గాంచుకొనక యెంతకంతకు వగదిగుచు యుక్తాయుక్తపరిజ్ఞానంబులేక ప్రవర్తించుచున్నారు. ఈయాగ్రహంబిప్పుడారోపితంబుగాని వీరలకుస్వాభావికంబుగాదని తోఁచెడిని. ఇది మందారమాలావసంతసేనలను పరీక్షించి సామర్థ్యాసామర్థ్యంబు తేర్పఱచినంగాని తీరదు. ఏమి సేయవచ్చు. అని ఆలోచించి. ప్రకాశముగ. ఇది పరీక్షించుట నాకు నిష్టమే

భరతశకళారహస్యవేది యగుమధ్యవర్తియెవఁడో తెల్పుఁడు. రత్నావళి. ప్రాణనాథా వేఱొక్కనిమధ్యవర్తిగనేల ప్రార్థించి కొనినావలె. మీరును ఈ సౌదామిని నుమాధ్యస్థ్యమంగీకరించి పరీక్షింపుఁడు. అప్పుడప్పుడీభగవతితోడ నీభార్య లనకూఁతురుసామర్థ్యంబు స్తుతించుచుండు. మదయం, సగర్వముగ, ఓ రాజా నాకూఁతునభినయకళాకుశలత్వంబుం బరీక్షించుటకు మీరలు సమర్థులుగారు. ఎప్పటికిని మాధ్యస్థ్యమంగీకరించువారు పరీక్షకులకంటె నతిచతురత్వంబు గలిగియుండవలయుఁగదా? సౌదా. ఓ రాజా యీమదయంతిక చెప్పినవి గర్వోక్తులుగావు. నిక్కవంబులే. ఇందుకుం దగిన భరతశాస్త్రకుశలు నొక్కనిం దేఁగడంగవలయును. పరంతపుఁడు, భగవతి నీవు బాల్యము మొదలు సంసారవిరక్తవై భూప్రదక్షిణంబు సేయుచు సమస్తనగరములను పల్లియలును గాంచి వానియందుంగల పండితుల నఖిలశాస్త్రతత్త్వవేత్తలం బరిశీలించియున్నదానవు గదా. మందారమాలావసంతసేనలంబరీక్షించి వీరి తారతమ్యముం దెల్పందగువాఁడు గలఁడేనిం దెల్పుము. సౌదా రాజా వినుము. శ్లో. భరతాగమతత్త్వజ్ఞాః త్రయో విఖ్యాతకీర్తయః। భరతర్షిర్నందికేశో రోచనశ్చ జగత్త్రయే. [ముల్లోకములందును భరతశాస్త్రతత్త్వజ్ఞులు భరతఋషియు నంది కేశ్వరుఁడు రోచనుండు అనువారు మువ్వురు జగద్విదితముగుకీర్తిగలవారు] అను పద్యమింతదనుక నీ చెవికెక్కినదికాదా? సకలకళావిశదులుం బండితులు పెక్కండ్రు అసమానబుద్ధిచాతురీ విలాసభాసితులగువారుగలరుగాని రోచనునివలె సాహిత్యకళారహస్యం బెఱింగినవాఁడుగనంబడఁడు. అందామహనీయుని కింగలచతురతయట్లుండ భరతాగమపరిజ్ఞానంబు సకలరసికజనహృదయమోదావహంబై యున్నయది. అతండయీవివాదంబుఁ దీర్పంగలవాఁడు. పరంతపుఁడు. భగవతి ఆ మహనీయుండెక్కడనున్నవాఁడో? ఆతని నిక్కడకెట్లు రప్పింపనగునో? అందుకేమి ప్రయత్నంబులు సేయంజనునో యెఱిగింపుము. ఆతనిరప్పించి వీరివివాదంబు నడంతము. సౌ. రాజా ఆ కుమారుండిప్పుడుదయాదిత్యునినగరంబున నున్నవాఁడు. ఆతనిబోటాడక యెరనిమిషంబైన నాతఁడు ప్రాణములుధరియించుకొనలేఁడు గాన నతనిన్నంపఁడు; ఆయుదయాదిత్యుఁడు నీకుబహుదినములనుండి శత్రువైయున్నవాఁడు. కపటోపాయంబులంగాని రోచనునిరప్పించుటకు అనువుపడదు. రాజు. ఓ భగవతి యట్లయిన నాతనింద్రప్పించుటకు తగినయుపాయంబులున్న గూఢచారులంబనిచెదను. సభాస్థలంబున ననేకపౌరులు తమతమవివాదంబులం జెప్పుకొన వేచియున్నవారుగాన నచ్చటికిప్పుడేగవలయు. ఓరత్నావళీ ఓమదయంతి కా మీరుమీమీకూఁతుల కుపాధ్యాయులచే శిక్షింపఁజనలేక విద్యాపరిశ్రమంబు సేయింపం బ్రయత్నపడుచుండుఁడు. అనిరాజు లేచి పోవఁగా సౌదామినియు రాజపత్నులును లేచిపోయిరి.

ప్రథమాంకము సంపూర్ణము.

మాయామంథరుఁడు ప్రవేశించి, తనలో మనరాజు పరంతపుఁడుదయాదిత్యుని నగరమునకున్న లోచనుం గపటోపాయంబునం గొనిరా నాజ్ఞ యొసంగియున్నవాఁడు. తద్వశవర్తినై యిచ్చోటికి వచ్చియున్న నాకు నించుమించుగ రెండునెలలు గతించిన వియ్యే. కార్యాంశంబున నేమియు ననుకూలత గానంబడదు. మహానుభావ ప్రశస్తి యయుఁ దేజస్వి యగు నాలోచనకుమారకుండు కపటోపాయంబులకు సాధ్యపడండని తోఁచెడిని. రాజగుపరంతపుఁడు నన్నంపునప్పుడే కాంతమున నోకేగూఢచారుని ప్రయూమాయామంథరుండవ వగుటని కుర్వం జేసి యీకార్యంబు సమకూర్పంగలవు అని చెప్పినమాట [illegible] బాయకున్నది. ఇందుకేమి సేయనగు. అని చింతాక్రాంతుండై యాలోచించి. తనయెదుటికి దృష్టులు నిగుడించి. మనమేమి తిలేని చింతాక్రాంతహృదయుల మై యున్నారు అనుకొంటిని. మనకంటెం జింతావ్యాకులుం డొక్కఁడుండిచ్చటంగూరుచుండి యేకాగ్రచిత్తుండై చేసఁగు వేచియుంచుకొని చంపుబున ధ్యానించుచున్నవాఁడు. వీనివంటి బలం గాంచిన ఘనంబగు కార్యంబు నెఱవేర్చుకొనం గోరి వచ్చియున్నవాఁడని తోఁచెడిని. మంచిది. ఇతనివృత్తాంతంబు విచారింపక పోఁగూడదు. ప్రకాశముగ. ఓయన్నా యీ తటాకంబు గట్టునం గూరుచుండి కపటకౌశికుని విధంబున నాలోచించెదవు. ఏమి యీ విచారము. కపటకౌశికుఁడు. ప్రవేశించి ససంభ్రమముగ. ఓయన్నా కపటకౌశికుండ నేనని యెట్లెఱింగితివి. మాయా. తనలో. ఆహా నేను వీనిని కపటప్రధానుండగు విశ్వామిత్రునిం బోల్చి పల్కుటచే వీఁడు కపటకౌశికుఁడను పేరు గలవాఁడని యెఱుకపడియె. మంచిది. ఈనెపంబున నితనివృత్తాంతంబెల్ల నెఱుంగుదుంగాక. ప్రకాశముగ. ఓయన్నా నేను పెక్కండ్రు సిద్ధపురుషులకు సేవచేసి దృష్టిమాత్రమున నెదుటివారి నామగోత్రాదులు చరిత్రాదులు నెఱుంగు విద్యనభ్యసించితిని. దాననే నెఱుంగుదు. కపట. తనలో. ఔర యీతనిమాహాత్మ్యం బేమని వర్ణింపుదు. ఇతని సహాయంబున మనకార్యంబు సాధించుకొనంగు గాని వేఱువిధంబున సాధ్యంబుగాదు. ప్రకాశముగ. ఓయన్నా తమ నామధేయంబు వినఁ గోరియున్నాఁడను, సీనులకువిందొనర్పుము. మాయా. ఓకపటకౌశికా నన్ను మాయామంథరుండని జనులు వాడుకొందురు. కపట. ఓయన్నా నీకుపదివేల నమస్కారములు. బహుదినములనుండి నిన్నుఁ జూడం గోరియున్నవాఁడను. మాయామంథరుండు మాయామారీచుడనియెడు జనులు వాడుకొందురు. ఏను పాపాకరంబను నగరమునను ండు ధనలుబ్ధునికిం గూఢచారుండను. ఈనగరమునను దయాదిత్యునికి ంబ్రియమిత్రుండగు లోచనునిభార్య మధులేఖయనునది యసమానరూపవయోవిలాసభాసురాంగియని యూ పేహాటి విని దాని నెవ్విధినైన వంచించి కొనిరమ్మని నన్నిచ్చటికంపియున్నవాఁడు. నేనుచువచ్చి రెండునెలలు గడచినవి. ఇదిరవకుం దదనుకూలప్రవర్తనంబు ఫలియించినది కాదు. నాయందనుంగరుణించి యూ [illegible]

ర్యంబు నమకూర్చుకొనునుపాయం బొక్కటి కచింపుము. మాయా. మిత్రమా యట్లే కానిమ్ము. సమయంబు వేచియుండినఁగాని కార్యంబు చేకూరదు. నీతోఁగూడ మదలేఖా నైపథ్యంబు ధరింపఁగలవాఁడున్నాఁడా తెల్పుము. కప॥ అన్నా నాతమ్ముఁడు కృతకైతవుండనువాఁడు నాతో వచ్చి దాసీవేషధారియై రాజాంతఃపురంబుం జొచ్చి పనులు చేయుచున్నాఁడు. రాణికిఁ గపటంబు విదితంబు గాదు. అసంఖ్యాతంబులగు దాసీజనంబుల నడుమ నితఁడు నొకతెయని యెంచియున్నది తిరుగా నిరూపించినది కాదు. అట్టుండి యొకనాఁడు రాణిచే విందుకై పిలువంబడియుండు మదలేఖం గాంచి దాని వేషభాషా చతురత్వంబభ్యసించియున్నాఁడు. మా॥ ఓమిత్రమా అట్లయిన నేనొక్కయుపాయంబుం జెప్పెదను. ఈ రాత్రి మదలేఖావేషంబు ధరించుకొని కృతకైతవుండు లోచనుఁడు రాజసభనుండి యింటికిఁ బొయ్యెడి త్రోవలో నిచండికాలయమున వేచియుండవలయు. అచ్చటికి లోచనుండు తప్పక యరుగుదెంచును. వానికి వలపుగొలుపుచు నతినైపుణ్యంబు నందీసికొని యతని చేతికిఁ జిక్కక యచ్చటి నగరపుత్రోవం బట్టియరుగుచుండవలయును. అతఁడు నిర్ముక్తుండయ్యెనేని మదలేఖ సులభసాధ్యయగును. కప॥ అన్నా నీవు చెప్పినది యుక్తియుక్తమే. ఇది నా తమ్మునికిం జెప్పి యీ కార్యంబునందు జాగ్రత్తగలిగి యుండునట్లు జట్టుపఱచి యిదె వచ్చెదను. ఇక్కడనే యుండుము అని వెడలిపోయెను. మాయా। తనలో। ఇప్పుడు నా మాయామంథరత్వంబు సార్థకంబయ్యెఁగదా. ఇంచుకేనియుం గ్రమములేక కార్యంబనుకూలంబగు. కృతకైతవుఁడు మదలేఖావేషధారియై వంచించి లోచనుని మననగరమగు నుజ్జయినికిఁ గొనిపోవును. అచ్చట నియుక్తులగు గూఢచారులు రాజకుమారునిం గనిపెట్టి రాజునొద్దకుం గొనిపోవుదురు. ఇట్లయ్యెనేని నా కార్యంబు అనుకూలంబగు. కపటకాళికుని కార్యం బెవ్విధి నెఱవేర్పంబడునో తెలియదు. ఇట్లు తలంచుచుం గూరుచుండె. కపటకాళికుండు ప్రవేశించి। ఓయన్నా నీ చెప్పిన యట్ల కృతకైతవునికి మదలేఖావేషంబు వేసి చండికాలయంబునకంపి కార్యంబుగతి వానికిం దెల్పి యిదె వచ్చియున్నాను. మాయా। మిత్రమా నీచేసినపనికి సంతసంబయ్యె. ఇంతలో నొక్కరుండు ఖడ్గంబు కేలం దాల్చి యక్కడికి వచ్చి। ఓయయ్యా కపటకాళికా నీయానతిరీతి కృతకైతవుం డచ్చోటనుండ లోచనకుమారుండు వచ్చి దేవికి నమస్కరించి క్రిందఁ దనిచిన యీచంద్రహాసంబు మఱచి పోఁడవచ్చిన దాసికతో నతిత్వరితగతిం జనియె. ఇదె యీ చంద్రహాసము. ఇది మీకెఱుకపడం జేయఁ గృతకైతవుఁడు నన్నంపె. ఇఁక జరుపఁగల కార్యములకు భవన్నియోగంబుం బ్రతీక్షించుచున్నాను. కప॥ ఓరీ మంచిది యీచంద్రహాసంబు నాచేతికిచ్చి నీపనిలో జాగ్రతగానుండుము. వాను [illegible] ఖడ్గం బాతనిచేతికిచ్చి నిలుచుండెను. మాయా। మిత్రమా యాఖడ్గంబు దొర [illegible] దీనిం దాల్చి నీవు లోచనవేషధారివై యాగుడిలోనం బ్రవే

శింపుము. ఖడ్గంబునకై మరల రాచకుమారుండు చనుదెంచు. అదిలభింపమి నిక్కడం గొంతసేపు వెదకుచుండి మదనరేఖా వేషధారియగు కృతకైతవుని చేత నపహృతమానసుండై రోచనుండు బహుదూరంబరుగు. రాజపుత్రవిరహంబుం దాళలేక యెుకింతసేపటికి మదనరేఖయు నక్కడికి రాఁగలదు. అప్పుడు నీవు దానికగపడి తీసికొనిపోవచ్చును. ఈ పనులలో నీపరిజనులు బహుజాగ్రతతోఁ బ్రవర్తించుచుండవలెను. ఓమిత్రమా నీవు మదనరేఖం బట్టుకొనిపోవుటకు ఏమి తెచ్చియున్నావు. కపట. నేను దారుమయంబైన బొ నొకటి తెచ్చియున్నాను. మాయా. ఓరీ దాసినాగుడ కుత్సితపువానికి దీనిం గదురుగా దెరిచి పెట్టుకొనియుండమని నీభటునకాజ్ఞచేసి దానియందా మదనరేఖ ప్రవేశించినతోడన తలుపులు బిగియించి యెత్తించుకొనిపోవునట్లు నీ ప్రధానభటునికిం జెప్పి నీవు రోచనుని వేషంబు ధరించి ఆలయంబు ప్రవేశింపుము. నీవెనువెంట నేను వచ్చెదను. ప్రచ్ఛన్నంబుగ వచ్చెద. వేగిరంబ పొమ్ము. కపటకోశికుండు నిర్గమించెను. మా॥ తనమనంబులో॥ నేనిప్పుడీయత్యున్నతంబగు గోపురంబుపైకెక్కి గుడిలో జరుగువృత్తాంతంబు కనుంగొనియెదను. అని యాలోచించి గోపురంబెక్కి తిరిగి చూచి॥ ఇదె రాజకుమారుండు రోచనుండతిత్వరితగతి వచ్చి తొల్లి ఖడ్గంబుంచిన తావునం జూచి యది లేమి సంశయించుచున్నవాఁడు॥ మఱియుండుచోఁ [illegible] దృష్టాంతసుగుడించి॥ భళా యీకృతకైతవుని చాతుర్యంబేమనవచ్చునో॥ [illegible] వినిపించుచున్నవి. వీఁడును రాజకుమారుని యుక్తిని పట్టుచున్నాఁడు. ఔరా యేమి యీరాజపుత్రునికి మదనరేఖయందుండు ప్రేమాతిశయంబు. చూచితిననుమిత్రమున సమీపమున కేగి ప్రాణవల్లభా [illegible] వచ్చితివి యనుచు యడిగి [illegible] నామదనరేఖా నీవో నత [illegible]బున వచ్చెదనని చెప్పి యిప్పుడు నన్నిందుకై కోపగించితివా? నేనేమి చేతు. నాచంద్రహాసంబు గానకపోయె. అని చెప్పఁగా నామదనరేఖా వేషధారియగు "ప్రాణనాయకా వింటివా యీ [illegible] తుప్పసిద్ధియగు. నన్ను వదలి నీవు రాగానే నలువురు రాజభటులును ఇరువురు దాసికలును మనయంతఃపురంబునం బ్రవేశించిరి. అపుడు నేను భయంబందుచు నొకమూల దాగియుండ నందొకఁడు ఈమదనరేఖా మారాజుపయోనిధిచంద్రుఁడు ఈనయంతఃపుర కాంత [illegible] రేఖాదులు విని నిక్కము [illegible] సమ్మతింపనగ్రహణంబునకుం జెప్పనిది. రాజకుమారుండేదేసమాటంకెంబుగ [illegible] అని యుక్తిచేసి యున్నాఁడు. తెమ్ము [illegible] అని చెప్పఁగా నవ్వాలకు [illegible] నాకును రాజా పైవరులుకలదు. బహుజనములనుండి రాజభోగంబునకు [illegible] దాను. ఇదె సర్వాభరణభూషితనై వచ్చెను. నిక్కడనుండుమని చెప్పి యలంకారశాలకేకతంబయరిగి యచట నమర్పంబడియుండు గూఢయంత్రంబున వలుపడి యుండెద.

తలనరికి యనివార్యగతి బుద్బుదంబులతో కంఠంబునుండి వెడలు రక్తప్రవాహంబును దనచేతి తలపుఱ్ఱెలోనికిం బట్టుకొని చండికాదేవికి నివేదనంబుచేసి యాకాశగమనంబునరిగెను. కపటకాళికుని మొండెమును తలయును ఆయాలయంబునంబడి తన్నుకొనుచుండెను. మాయామంథరుండు ఈవృత్తాంతంబుం గాంచి తనమిత్రునికిం గలిగిన చేటునకు మనంబునదుఃఖించుచుండ మదలేఖయు లలితాసఖితోఁగూడఁజొచ్చి యామొండెంబులు తనభర్త వియనినిశ్చయించి వానిపైబడి మూర్ఛనొంది కొంతతవునకుం దెలిసి ప్రాణంబులు విడువయత్నించి యాయాలయపు నుత్తరద్వార సమీపంబుననుండు కొలనిలోబడి శరీరంబువిడువ నిశ్చయించి యాద్వారసమీపంబున కుంజనియె. మాయా॥ చూచి॥ కటకటా కటికిచీఁకటిగాన నేమియుం దెలియక యుత్తరద్వారముగుండ కోనులోనికిం బ్రవేశించిన మదలేఖను కోనుతలుపులు బిగియించి యనేక పురుషులు నిశ్శబ్దముగనెత్తుకొని పాపాకరపట్టణపుం ద్రోవంబట్టుచున్నారు. హరిహరీ యీకన్యారత్నంబుగతి యేమయ్యెనో చూచితివా. అన్ని యనర్థకంబులుఁగల్గుట కేను గదా మూలంబు. రాజాజ్ఞ అనతిపాత్యము. ఏమిసేయనగును. ఇకమనముజ్జయినీ నగరంబునకుంజని రాజపుత్రుని పరంతపుని యొద్దనొప్పగించి బహుమతులంబడయుదుమని యాగోపురంబుదిగిపోయెను.

ద్వితీయాంకము సంపూర్ణము

చేటికలిరువురు ప్రవేశించిరి॥ ప్రథమ॥ ఓకేళికా నేను రాజనియుక్తనై యీదిన ముదయము మొదలు మాయామంథరుం డుదయామాత్యుని నగరమునుండి కొని తెచ్చిన రోచనకుమారునికిం బరిచర్యసేయుటకుం బోయి తన్నికటంబునన యుండి యిప్పుడ యిచ్చటికివచ్చితిని. గానఁ దెలియక మందలించెదను. ఈనాట్యశాలరమణీయ పరిష్కార రాజితంబై చందనోదకంబులుచల్లి యగరుధూమధూపితంబై వెలయునట్లిప్పుడు రచియించుటకుం గారణంబేమియో? విశేషకారణంబులేక యింతయలంకారంబొకనాఁడైనఁ జేసియెఱుఁగము. దానంజేసి యడిగెదను॥ ద్వితీయ॥ ఓమరాళికా యీదినమందు రోచనకుమారునింగొని మందార మాలావసంతసేనల యభినయవిద్యావిచక్షణత్వంబు పరీక్షింపంబడును. అందుకై యీ యలంకారంబు సల్పంబడియున్నది. మరాళిక॥ అటులైనసరే! మఱియొకరహస్యంబు నిన్నడిగెదను. ఆరోచనకుమారుండు సాక్షాత్కరించిన నవమన్మథునింబోలి వెలయుచున్నాఁడు. మందారమాలావసంతసేనలును అభినవయౌవనవిభూషితలై యున్నవారు. అతనింగాంచినప్పుడ యీయిరువురకు ననురాగంబుగల్గకపోదు. అట్లయిన ననేకానర్థంబులు సంభవింపకమానవే. కేళిక॥ ఎన్నెన్నియనర్థంబులు సంభవించకయె యీచపలిపోరు శాంతించెదునా? ఇందుకు

మనము చింతించి చేయున దేమియు లేదు. మనము నారాచకన్నియలకుం దగిన నాట్యోచిత నేపథ్యంబులు సిద్ధపఱచి యుంచవలయుఁ గాన నంతయు జాగరూకులమై యుందము. అనుచు నిష్క్రమింతురు. ప్రవేశకము. నాట్యశాలయందు యథోచితాసనంబులపైఁ గూర్చున్నట్లు పరంతపుఁడు లోచనుఁడు సౌదామినియు ప్రవేశించిరి. సభలో గూరుచుండియున్న శత్రుంజయుఁడు లోచనునిం గాంచి యానందబాష్పంబులతో. ఓరీ కుమారకా మదనమోహనా యిన్నిదినములనుండి నీ వెక్కడెక్కడఁ దిరిగితివో ? ఏయే కష్టంబుల ననుభవించితివో ? నీ ముఖారవిందంబుం గాంచి పెక్కుదినంబులయ్యెనే ? నీవిల్లు విడిచి పోయినది మొదలు నీ తల్లి యాహారంబు వదలి యనవరతము నీ సేమమునకై భవానికిం బూజ సేయుచున్నది. నేను నమలు నీ మొగంబుఁ జూడంగోరి ప్రాణంబులు ధరించుకొనియున్నాను. అంతియకాని వేఱు లేదు. నిశ్శంక నాలింగనంబు చేసికొని యాదలమూర్కొనక నాప్రాణంబులు నిలువవు. అని తనయాసనంబు విడిచి లేచుచున్నాఁడు. సమీపముననుండిన బుద్ధిసాగరుండను మంత్రి. ఓ మహారాజా యిది నాటకము. మీరు పుత్రవాత్సల్యంబుచేత నేమియుం దెలియక ప్రవర్తించెదరు. ఓర్చుకొనుఁడు. శత్రుంజయుండు కూరుచుండెను.

సౌదా. రాజా ఏల తామసించెదవు. నాట్యం బుపక్రమింప నానతియొసంగుము. పరంత. ఓ భగవతి తొలుత నేకన్యావిద్యావైశారద్యంబుం బరీక్షింపనగు. సౌదా. రాజా నీకుం బ్రియపుమహిషీ పుత్రిక కాన మందారమాలయే తొలుతఁ బరీక్షిణీయయగు. పరంత. అట్లయినసరే. ప్రతీహారిం బిలిచి. ఓసీ నీవుచని మందారమాలా నాట్యాచార్యుండైన రాజహంసుం గాంచి తొలుత భవత్ప్రియశిష్యనాట్యంబు పరీక్షణీయంబు గాన నతివేగంబున రమ్మనుమని చెప్పుము. ప్రతీహారి యట్లయగుం గాక యని పోయి నాట్యాచార్యునితోఁ బ్రవేశించి మహారాజా యిదె యాచార్యుండు వచ్చియున్నవాఁడని చెప్పి చనియె. రాజును లోచనుండును రాజహంసునకు నమస్కరించి సమీపాసనంబునం గూరుచుండం బ్రార్థించి యతండు గూరుచున్న వెనుక తా ముపవిష్టులైరి. రాజా. ఆచార్యోత్తమా మందారమాల తమచే నుపదిష్టంబు లగునర్థంబులం గ్రహింప సమర్థురాలై యున్నదియె. రాజహంసుఁడు. రాజా వినుము. శ్లో. యద్యత్ప్రయోగవిషయే భావికముపదిశ్యతే మయాతస్య । తత్తద్విశేష కరణాత్ప్రత్యుపదిశతీవ మే బాలా॥ అన్నట్లు నేను అభినయప్రయోగవిషయమందు ఏయే భావమును పదేశించుదునో అది యప్పుడియనేకవిధముల విశేషింపఁజేసి నాకు ప్రత్యుపదేశము చేయునట్లుగానున్నది. నేపథ్యమున మృదంగధ్వని వినం బడుటయు లోచనుఁడు తనమనంబులో.

క. నవజలధరపటలావి । ర్భవదతిగంభీరనినదభావ్యంబగుచున్॥
నవమురజమధ్యమస్వర । మవగతమై యుల్లమునకు హర్షంబొసఁగెన్॥

ఇట్లనుకొనుచుండ నచ్చటి యవనికాభ్యంతరమునుండి.

కం. జలధరపటలి వినిర్గత । విలసచ్ఛంపా ప్రభాళి వెల్గొలుపుచా ।
యలివేణి వెడలెఁ గలువల । విలుకానిజయాస్త్రమనుచు విబుధులు తలఁపన్ ॥

ఇట్లు వెడలివచ్చిన రాచకన్యకం గాంచి రోచనుఁడు మనంబునందు ఈ నవమోహనాంగినాట్యాలంకారంబు నాకు మిగుల మనోవినోదంబుఁ గల్పించుచున్నది.

సీ. నుదుటఁగట్టిన మొల్లకుసుమ్ముచుక్కలవైన ముత్తియంపుసరాలు హత్తుపఱచి
బంతెంపుఁదొడలను బాఁకుమీరెడు నట్టి యర్ధోరుకంబుఁ బానాఁడొడిగి
బటువులౌ పిఱుఁదుల పైజాళ్వమించురతనంపు మొలనూలుఁ జెహిధరించి
మెత్తనియడుగుల నత్తిమిల్లుఁ గగ్గులొకాలందియల్ బాగుగాఁ బొందుపఱచి.

గీ. చూచువారలహృదయము కలఁ చూడఁగా నిడి మొలకనవ్వులు మోమున మరుపుగుల్క
జగముఁగెల్వఁగ వచ్చెడు శంబరారి । విజయలక్ష్మియనందగి వెలఁది యొప్పె.

ఇట్లు ప్రవేశించి మందారమాలయును తనయాచార్యునికి నమస్కరించి సౌదామిని పాదంబులకెరఁగి జనకునికి వందనంబు నాచరించి కించిదంకురితలజ్జావికాసభాసురమందహాససుందర ముఖారవిందయగుచు రోచనకుమారుని గ్రేగంటం జూచుచు సంగీతంబు సేయువారికి మున్నుగా నిలిచియుండెను. రాజపుత్రుఁడు ॥ భగవతి సౌదామిని యభినయింపంబగు వస్తువొక్కదాని నిరూపించిన నదియభాశక్తిసూచింపంబడును ॥ సౌదా ॥ పూర్వము అగ్నిమిత్రుని యెదుట మాళవి యభినయించినది లయమధ్యంబును చతుష్పదంబై యుండునట్టియ యిప్పుడును సూచనీయము. మందారమాల గానము చేయుచున్నది.

ప్రాకృతము. దుల్లహో పిఓ మే తస్సింభవహియయణిరాసం
అంహో అపంగఓ మే పరిప్ఫురయి కింపి వామో
ఏసో సో చిరదిట్ఠో కహం ఉపణయిదవ్వో
ణాహ మం పరాహీణం తుయి గణయ సతిణ్హం.

[మే = నాకు, పిఓ = నాయకుఁడు, దుల్లహో = దుర్లభుఁడు. హియయ = ఓ హృదయమా, తస్సిం = అతనియందు, ణిరాసంభవ = ఆశలేనిదానవగుము. అంహో = ఔరౌర, వామో మే అపంగఓ = నాయొక్కయెడమ కడకన్ను, కింపి పరిప్ఫురయి = ఏమో అదరుచున్నట్లున్నది. ఏసో సో చిరదిట్ఠో = ఇతఁడో ! బహుకాలమునకుఁ గనంబడియె. కహం = ఎట్లు, ఉపణయిదవ్వో = చెంతఁజేర్చఁదగినవాఁడగును. ణాహ = ఓనాథ, పరాహీణం మాం = పరాధీననైననన్ను, తుయి = నీవిషయమందు, సతిణ్హం = ఆశతోనుండుదానిని గా. గణయ = తలంచుము.]

అనియథాభావముగ నభినయించుచున్నది. మందారమాలయభినయించినవెంటనె వసంతసేనయు నభినయించెను. రోచనుడు ॥ ఓమహారాజా మీరునన్ను మధ్యస్థత్వమున నునిచియుండుటంబట్టి వీరలయందుగలతారతమ్యంబు వచింపవలసియున్నది. నీయొక్క ప్రథమతనూజ యగుమందారమాల అనతిచిరకాలాభ్యస్తనాట్య విద్యగానితోచెడిని. ద్వితీయతనూజ యగువసంతసేనబహుకాలాభ్యస్తవిద్య. ఇదియ తారతమ్యంబుగాని మఱి యొండు తారతమ్యంబు లేదు మృదువైనయభినయమందు నిరువురునుచతురలే. ఆయభి నయమును అనువర్తించి వికల్పించుటలో నీమందయానలకు సాటియగుబోటులు లేరు. తక్కినతాళలయాదులందును ఈకాంతలువిశేషశిక్షితలు. పూర్వవిషయంబుంబరిత్య జించి విషయాంతరంబుస్వీకరించునప్పుడు పూర్వభావాపనోదనంబుచేసి భావాంతరం బభినయించుచో మఱికొన్ని యాశాస్త్రరహస్యంబులు సూచితంబులుకాకయున్నవి. ఆరహస్యంబులు దేవతానుగ్రహంబున నిప్పుడునాకును పూర్వంబునబృహన్నలయగు నర్జునునికింగాని యితరమనుష్యులకెఱుకపడునవి కావు. పరం ॥ అట్లయిననవియు నాత నూజలకభ్యస్యంబులే. ఓమందారమాలా ఓవసంతసేనా నాసమీపమునకురండు. మీ మీతల్లులు తమతమ కూఁతులధికురాండ్రని పరస్పరము విరోధించుకొనుచున్నారు. ఇరువురును మీరు సమానలేయని తీర్మానింపంబడినది. ఇట్లువారికి స్పర్ధకల్గుటకు కారణమేనఁగా నొకసాఁడు మీతల్లులిరువురునుండగా నేను మీమీకూఁతులయభినయ విద్యాపాటవంబెట్లున్నది యని యడిగితిని. అందుకువారు సమస్థురాలికి మీరిచ్చుబహు మానంబెట్టిదియో తెలుపవలయునని నన్నడుగఁగా నేను వారింగాంచి। మనమందార మాలావసంతసేనలలో నెవ రభినయవిద్యాచతురయో దానినొకచక్రవర్తికిఁబట్టమహి షిగా రెండవదానిని రెండవదిగా నొసంగుదునని యంటిని. అందుపై మీతల్లులకీ యా గ్రహంబుగల్గె. ఇఁకమీరు నాయభిప్రాయంబుమేరకు నీరాజపుత్రునియొద్ద నాట్య విద్యారహస్యంబులభ్యసించితిరేని మిమ్మిరువుర నీమనోహరాంగునికిం బరిణయంబు సేయించియిత్తు. నావచనంబులప్రకారంబ ప్రవర్తింపుఁడు. మందారమాలా వసంత సేనలు ॥ సిగ్గుతోఁగ్రేగంట రాజకుమారునింగాంచుచు తండ్రియొద్దకువచ్చి ॥ ఓయయ్య యట్లయె తమయాజ్ఞాపరిపాలనంబుసేయుచుండెదము. అనిచెప్పి నిష్క్రాంతలైరి. తక్కినవారును సభవిడిచిపోయిరి.

తృతీయాంకము సంపూర్ణము.

కేరళికామరాళికలు ప్రవేశించిరి ॥ మరాళిక ॥ ఏడుచుచు ॥ ఓయక్కా మన రాజు ఇంతకఠినచిత్తుండనియెఱుంగకపోతిమిగదే? కనుపుత్రుంబుట్టినకూఁతులు చేసిన తప్పొకటైన క్షమింపంగూడదటే ॥ కటకటా యొక్కకట్టెడివానికైన నిట్టి క్రూరకృత్యంబు గూడునటే । కేరళిక ॥ ఓసీ ఎవరికైననసరే తప్పుచేసినవారిని తాశిక్షింపక వదలుటవలన వినిరేని కోపంబధికంబయెను. అందువలనగూడ వంచనావిప్రునివేషంబుదాల్చివచ్చిన గూఢతక్షకునితమ్ముఁడు రాజకర్కోటకునివచనవిషంబులనే వ్యాకులీకృతమానసుండై కదా పరంతపుఁడిట్లుచేసెను ॥ మరాళిక ॥ ఓయక్కా వానికి మరియనక్కర్కోటకునకుఁగోపముగల్గుటకుం గారణంబేమొకో? ॥ కేరళిక ॥ ఓసీగూఢతక్షకుండు మనయూరనుండు పసిబాలుర దొంగిలించుకొనిపోయి కాళికిబలియిచ్చుచు రాజునకుదొరకక యీ యూరియొద్ద నుండుమహారణ్యంబునదాగియుండెను. ఇది యెల్లవారు నెఱుంగుదురుగా? ॥ మరాళిక ॥ ఔను నేను నెఱుంగుదును॥ కేరళిక॥ ఒకనాఁడీవృత్తాంతంబువిని రోచనకుమారుండు గూఢతక్షకుండుండునడవికి వేటకుఁబోయి వానితో మహాఘోరయుద్ధంబుసలిపి వానిని బంధుపుత్రమిత్రవర్గంబులతో సంహరించివచ్చినందుకు మనరాజు రాజకుమారునిపరాక్రమంబుంగని సంతసించి సౌదామినీసమక్షంబున నిట్లనియె. ఓభగవతి యీ రోచనకుమారుండు నా యిరువురకూఁతులకుభర్తయని మున్నెవక్కాణించి యుంటింగదా. ఇప్పుడు నా రాజ్యంబునకుంగూడ యీతండెభర్తయగుఁగాక. నేను పురుషసంతానహీనుండనై యున్నవాఁడను. ఇఁక రెండుమూఁడుదినములలోఁ బరిణయ ముహూర్తంబు నిశ్చయించి నాకన్యకలనిచ్చి పెండ్లిచేసి పట్టాభిషేకంబును సేయంగలను. అని చెప్పి పరిణయకార్యంబుల నెఱవేర్పఁగార్యనియుక్తులకాజ్ఞయొసంగెను. అట్లుండమరు నాఁడుదయంబున నారాజకుమారుండు నగరంబునలేకపోయె. ఆదినముదయమున నొక సన్న్యాసి రాజునగరు చేరవచ్చెను. రాజునుప్రత్యుత్థానాదులబహూకరించి యాదినంబు తనయింట భుజియింపుమని ప్రార్థింప వాఁడందుకొల్లక రాజుతోనోరీ నీవుపరిశుద్ధుండవైనను నీ తనూజలు పరిణయము కాకనుండ రాజపుత్రునింగలసినవారు. వారినింటనుంచుకొని యున్నావుగాన నీకుదోషంబుగలదు. వారిఁబరిత్యజించువరకు మావంటివారలు నీయింటం గుడువరు అనిచెప్పి తనయిచ్చంజనియెను. వాఁడు కాలకర్కోటకునిపోలికయుఁ గల్గియున్నాఁడు. వాఁడుపలుమరు భిక్షుకవేషంబుధరియించుకొని యీనగరంబు నిండ్లవాకిళ్ల బిచ్చమెత్తఁగా నేను గాంచియున్నదానను. ఆ కపటసన్న్యాసిమాటలువిని తన కూఁతులయందుఁ దనకుంగలాసక్తి చెచ్చెర ద్వేషబుద్ధియుంచి వారునిదురించుచుండఁగా మంచంబులతో గొనిపోయి యడవియందొండొరులకెఱుకపడనిచోటులవిడిచిరండని తన భటులకాజ్ఞసేయ వారు నిస్సహాయలయట్లు జేసిరి ॥ మరాళిక ॥ ఓ కేరళికా మొదటనె వారు రాజపుత్రునికిం బ్రదత్తలైరి. ఇకనవరకు

సంప్రాప్తయౌవనలునుగారు. వీరివిషయంబున నిట్టిదురపవాదంబు చెప్పిన వానిమాటలు రాజు ఎట్లు విశ్వసించెనే ॥ కేరళిక ॥ ఓసీ రాజులహృదయములు వజ్రములకంటె కఠోరములు. కుసుమములకంటె మృదువులుగదటవె. కేవలముకీర్తికళంకములేకుండఁ జేసికొనుటయె వారి క్రమము ॥ మరాళిక ॥ ఈ దినము మొదలుకొని కమలవతీకళావతులును మన యాధారంగానముగదే. అందుగమలవతి మనరాజునకు భోగపత్ని యగు శృంగారవతి కూఁతురుగనుక తనకు సహోదరీభావంబు పాటించుకొని మందారమాల యందతి ప్రేమతోఁ బ్రవర్తించుచుండు. అదియతిచతుర. మఱియుఁగళావతియనునది ధర్మకవచునికూఁతురు మందారమాలతో స్నేహంబుఁ బాటించుచుండు. వీరిరువురు వారలతోఁగూడ రాజకుమారునొద్ద నాట్యవిద్యాభ్యాసంబు చేయుచున్నవారు ॥ కేరళిక ॥ వారి వృత్తాంతంబు దెలియదు. మనము మనపనులకుం బోదముర ॥ అని నిష్క్రమింతలైరి ॥ ప్రవేశకము ॥ కమలవతి కళావతియుఁ బ్రవేశించిరి. మంచంబుపైఁబరుండి నిదురగూరుచుండు మందారమాలం గాంచి ॥ అక్కటా! యీముగుద తనయంతఃపురంబను కొని యీ ఘోరాటవియందు నిదురగూరుచున్నది. రాజభటులు తన్ను దెచ్చి యిక్కడనుంచి పోయిరనియెఱుంగదు. నిదుర మేల్కాంచి యెవ్విధింబరితపించునో? మందారమాలా ॥ మేల్కాంచి ॥ నలుగడలం బరికించి ॥ ఏమి నేను రాత్రి నాయుపవనంబునం బరుండితినే? కానిచో నాయంతఃపురమున నేలలేకపోతిని ॥ కమలవతీ నేను ఒకవేళ పరాకుపడి యుపవనమందు నిద్రపోయినను మీరలైన నిదురలేపకూడదటే. ఏమే నేనిట్లు అనాథవలె నిదురింప నాతల్లి యూరకుండెనటవే ॥ శయనంబు విడిచి లేచి ॥ కటకటా యిది నా యుపవనంబు కాదు. ఉపవనంబైనచో మయూరంబులును శుకపికంబులును లతానికుంజంబులునుండవా? ఒకకాననంగానమే యిక్కడ. ఆదియునుంగాక నాయంతఃపురంబు సమీపంబున లేదే. ఈ స్థలంబున కెన్నడును నేను వచ్చినదానంగాను. ఈ కంటక కంటకితంబులగు చెట్లును భయంకరారావముఖరితంబులగు క్రూరమృగంబులను నేనెప్పుడును గాంచినదానంగాను. నామనంబున బహుభయంబుగలుగుచున్నది ॥ కమలవతి ॥ ఓముగుదా నీతల్లికిని నీయందుదయ లేకపోయెఁగదే యని పైటచెఱంగు మొగంబుపై వేసికొని యేడ్చుచున్నది ॥ మందారమాల తాను నేడుచుచు ॥ ప్రియసఖి సంగతియేమే ॥ కమల ॥ ఓసీ మనకు సంగతులేవియు లేవు. గతిలేనివారమైతిమంతేనే ॥ మందార ॥ ఓసీ యేలయట్లనియెదవు. నా జనకుండును నాజననియు మొదలగువారల కేదేని కీడు సంభవించెనో? ॥ కమలవతి ॥ వారలకేమియుం లేదు. మఱివారలచే మనకు ॥ మందార ॥ సశోకమ్ముగ ॥ ఏమియిది. వారు బాగుండఁగా నాకు శోకకారణంబేమి? కళా ॥ ఓకమలవతీ యేలనిట్లు శోకించెదవు. ఈ దుఃఖంబు చెప్పక తీరునటవే ॥ ఎంతసేపీవిధముగ సందిగ్ధపుమాటలాడెదవు ॥ అనిచెప్పి ॥ మందారమాలతో రాజు దానివిషయంబునం జేసినయవ

కారంబుం దెల్పెను ॥ మందారమాల భూమిపయింబడి మూర్ఛపోయె. ॥ ఇంతలో కాలకర్కోటకుండు ప్రవేశించి యతివేగంబున వచ్చి మందారమాల నెత్తికొని దురవగాహంబగు నరణ్యపుమార్గము గుండం జని సమీపమున నుండు నొక కొండపేటు పైకెక్కెను. కమలవతీకళావతులు ఎంత ప్రయత్నపడియు నక్కడి కెక్కలేక విరమించుకొని యామందారమాలకుం గలిగిన దుర్దశావిశేషంబునకు మిగుల సంతపించుచుం జేయునది లేక యా కొండచరియలోంబడి ప్రాణంబులు వదల నిశ్చయించుకొని యందులో దూకుటకు ఒక యున్నత ప్రదేశంబు నిరూపించి దాని పైకెక్కి దూకిరి ॥ నిష్క్రాంతలైరి.

కాలకర్కోటకుఁడు ఆ కొండపేటు మీఁద నొక పలకరాతిపైన మందారమాల నునిచి తట్టి లేపిన నా కన్యక లేచి యో కమలవతీ యని పిలిచినఁ గాలకర్కోటకుండు ఓ పిల్లా కమలవతి లేదు. ఇది కాలకర్కోటకుఁడు వసించు తావు. పెబ్బులిచేతం జిక్కికొన్న చిన్ని లేడి చందంబున నైతివి. ఇఁక దప్పించుకొన నీకుం దరంబుగాదు. లెమ్ము. ఇచ్చటికి సమీపమున నొక భైరవాలయంబు వాకిటఁ బఱచి యుండు పలకరాతిపై "నీ భైరవుని యడుగున, నొక పెట్టియ యందు రెండు హారంబులున్నవి. అవి దేవతానిర్మితంబులు. అవి కావలసినవారొక సర్వలక్షణోపేతయగు కన్యక సమర్తాడఁబోవు దానిం గాని భైరవోపాసనాసిద్ధపురుషునిం గాని బలియిచ్చి నం దీసికొనవచ్చును" అని వ్రాసియున్నది. అందుకై బహుదినంబులు భైరవోపాసన చేసి నేను నిన్ను దీసికొనివచ్చి బలియియ్యఁదలపెట్టుకొనియుంటిని. ఇందుకై బ్రాహ్మణవేషంబు ధరించి మీ తండ్రి పాలికి వచ్చి మిమ్ము విడనాడఁ జేసితి. ఈ నెపంబున నీ మగండు నా సహోదరుని జంపిన పగయుఁ దీర్చుకొందును. ఈ దినంబు నాతపంబు పండె. అని చెప్పిన మందారమాల భయంబున నేమియుం దోఁచక యేడుచుచున్నది. ॥ ఇంతలోపల చెట్లసందుననుండి రోచనకుమారుండు ప్రవేశించి ॥ మందారమాలం గాంచి సమీపమునకు వచ్చి ఓ మందారమాలా యని పిలచెను. రాజపుత్త్రియుం గన్నులు దెరచి ససంభ్రమంబుగ ప్రాణనాథా యని యార్చుచుం బరువిడి యాతనిం గౌఁగిలించుకొనెను. రోచనుఁడు మెల్లగ దానిం బుజ్జగించి యో ప్రాణనాయికా యిప్పుడు నే నీకుం జేయవలసిన యుపకారంబేమి తెల్పుమన మందారమాల రాజపుత్త్రా నీవేమియు విచారింపక యిప్పుడ ఈ క్రూరునిం బట్టి తల తెగఁగొట్టి యీ భైరవునికిం బలిపెట్టుము. తక్కిన విషయంబు లవ్వలఁ దెల్పెదనని రోచనుండట్లయని తన్నుం గని చెట్లసందున బరుగిడిపోవు నా కాలకర్కోటకుని వెంటనంటి కొప్పు పట్టి తిగిచికొని తెచ్చి తల తెగగొట్టి భైరవునికిం బలిపెట్టెను. అంత మందారమాల ప్రాణనాథా యీ భైరవుని క్రింద నవరత్నహారంబులున్నవట. ఆవి గ్రహంబుం బెరికి యవి గ్రహించుకొనవలయును అనఁగా నా ప్రకారంబుగ భైరవునిం బెరుకఁగా వజ్రమయంబగు పెట్టియను రెండు హారంబులుగనంబడియె. అవి యెత్తుకొని రోచనకుమారుండు మహో

ముదంబునంది యామందారమాలా యీ రెండుహారంబులును దేవనిర్మితంబులనుటకు సందియంబులేదు. ఇవియెవ్వరెవ్వరెట్లు ధరియింపవలయునో తెలియదు. క్రమంబు దప్పిధరించుకొన్న నేమేమికీడువాటిల్లునో యేమియుం దెలియకయున్నదే యనఁగా మందారమాల ప్రాణనాథా ఆ విషయంబుంగూడ నీయాలయంబున నెందైన వ్రాసి యుండకపోదు. పరిశీలింతము అని యా భైరవాలయకుడ్యంబులం జూచుచుండిరి. అందొకచోట "భోగంకరణహారము రాజకన్యక ధరించుకొనందగునది. అది నియమముతో ధరించునది చతుస్సముద్రముద్రితధరామండలాధిపత్యంబు వహించు నొకరాజకుమారునికిం బట్టపుదేవియై యనేకవత్సరములు భోగంబులనుభవించును. జీవంకరణమనుహారము రాచకొమరుఁడు ధరించుకొనవలసినది. ఇది ధరించుకొన్నవానికి సకలశత్రుజయంబును అపరిమితధనసంపదయుంగలుగు" అని వ్రాసియుండెను. ఇట్లు వ్రాసియుండుటంగాంచి మహాసంతోషాంబుధిం దేలి యాయిరువురును తమరొండొరులం బెండ్లిచేసికొనవలయునని యెంచి యది చెప్పుకొనలేక సిగ్గుపడుచుఁ గొంతతడవు గడుపుచుండ నందు రాకొమరుండు భోగంకరణహారంబును మందారమాలకంఠంబుననిడి హర్షోత్ఫుల్లముఖారవిందుండై యా బాలికామణి మొగంబు ముద్దుగొనియెను. జీవంకరణహారంబును లోచనుండు తానుధరించుకొనినయనంతరము మందారమాల ప్రాణనాథా మీరిచ్చటకు వచ్చుటకుం గారణం బేమి. నన్నుఁ గాలకంటకుని బారినుండి తప్పించుటకై దైవము మిమ్ము ప్రేరణచేసెనోకో? అనుపమమునభవత్ప్రాప్తిచేత బంధుజనవిరహదుఃఖంబెంత మాత్రము నాకుఁదోచదు. అనియనఁగా లోచనుఁడు ప్రాణనాయికా నీతండ్రి గూఢతక్షకునింజంపినందుకు సంతసించి యుజ్జయినీనగరంబునకు నన్ను రాజుంజేయందలంచి తనభావంబు బయలుపడుచుటంజేసి యదియేనొల్లక సకలదేశవిలోకనోత్కంఠచేత నెవ్వరికెఱుకపడకుండ నానగరంబునిర్గమించి యీయరణ్యంబునం జొచ్చినడుచుచు నేఁడిదినముదయమున నీకొండచరియయొద్దకుం జేరి నీచేయు రోదనధ్వని వినంబడఁగా నిచ్చోటికివచ్చితిని. భవల్లాభంబువలన నపరిమితానందంబునొందియున్నవాఁడ. ఇంతకంటెఁగావలసినది యధికంబేదియును లేదు. భరతవాక్యము ॥ కం ॥ మునిజనుదినమానందము । వనజాతదళాక్షుదయనువర్ధిలుఁగాతన్ । ఘనములువర్షించిజగం ॥ బును గాచుచునుండుఁగాత భూమిసురులకై ॥ అని యందఱును నిష్క్రమింతురైరి.

చతుర్థాంకము సంపూర్ణము.

నాటకము సమాప్తమైనయనంతరము శత్రుంజయుండు తనమంత్రి యగు విచారసారునితో నో ప్రధానశేఖరా యీ నాటకమందు నాకుంబరమమిత్రుఁ డగు పరంతపుని కూతురగు మందారమాలా కన్యకచరిత్రంబు నిరూపింపబడియె. రోచన కుమారుండనువాఁడు నాతనయుఁ డగుమదన మోహనుండేయనితోఁచెడిని. లేనిచో వానికి దుఃఖమువచ్చినప్పుడు నాకుదుఃఖమును వానికిసుఖము సంభవించినప్పుడు నాకు మహా మోదంబునుఏలగల్గు. ఆరోచన కుమారుండెవండు? ఆభైరవాలయంబు నొద్ద నుండు రోచనుండును మందారమాలయు నేమైరి. వృత్తాంతంబును పూర్ణముగావిన నామనమత్యుత్కంఠతోనున్నది. అనియడుగఁగా మంత్రియు సాంఖ్యాయనిం బిలి పించి రాజడిగినవిషయంబు విన్నవించిన నామెయిట్లనియె. సింహాచలంబుపై తపంబు సేయుచున్న మణికంఠుండను సిద్ధుండొకనాఁ డుజ్జయిని క్షేత్రంబు దర్శింపవచ్చి మహా కాలదర్శనానంతరం బాకాశ యానంబునఁబోవుచుండి యమూల్యరత్నప్రభాప్రజ్వాలి తంబు లగునీహారంబులు రాజపుత్రుల కంఠంబులం బ్రకాశించుటంగాంచి యా భైర వాలయసమీపంబునదిగి యొక బ్రాహ్మణ వేషంబుధరియించుకొని వారిసమీపంబునకుం జని ప్రాణములుపోవు వానివలెవిలపించి యేలయేడ్చెదవని వారడిగినమీదట యా కపట విప్రుండిట్లనియె. ఓ రాజపుత్రా నేను బీదబ్రాహ్మణుఁడను. మీయొద్ద యా చించి యేమైన సంపాదించుకొనం బ్రయత్నపడి వచ్చుచుండఁగా నీ యుదయంబున మహాసర్పం బొకటి నాత్రోవకడ్డమై యమదంష్ట్రిలంబోలిన తనకోరల విషంబు గ్రక్కుచు నన్నుంగరచి వేగంబ పారిపోయినది. నేనిదివరకు ప్రాణంబులుబిగ బట్టు కొనివచ్చితిని. ఇఁకనాశరీరము నీయధీనము అని భూమిపయింబడి విలవిలఁదన్నుకొని విగతప్రాణుని చందంబుననుండె. రోచనుండును తనలో నావిప్రుని బ్రతికించు నుపా యంబుంగానక తనహారము జీవంకరణంబని చెప్పంబడునుగాన నిదియితనిని బ్రతికించు ననితలంచి తటాలున తనమెడనుండు హారంబునుదీసి యాతని కంఠంబునవైచెను. ఒకింతసేపటికి వాఁడిటునటుంబొరలెను. అదిగాంచి సంతసంబున మందారమాల తన హారంబు భోగంకరణంబుగాన నీతనికి సౌఖ్యము సేయునని తలంచి తన మెడనుండు హారంబు నాతనికంఠబునవైన నంతలో నాసిద్ధుండు నవ్వుచు లేచి యాకాశ యానం బున నెగరిపోయె. అది మొదలు వీరుబుద్ధి చాంచల్యంబుఁగల్గి యొండొరులతోఁ జేరక యొడబాసిపోయిరి. క్రమక్రమముగ రాజకుమారుండు పాపాకరపట్టణంబుం బ్రవేశిం చెను. ఏనుభూత భవిష్యద్వర్తమానంబుల నెఱింగిన దానంగాన మందారమాల గతి యెఱింగి యది రాజకుమారు నెడబాసినవెంటన యదియుండుచోటికింజని దానినీ యారికింగొని తెచ్చితిని. మందారమాలను విడిచి పెట్టినరీతి వసంతసేనను గూడ నట్టడవియందు రాజువిడిచి పెట్టఁగా సౌదామిని యచటికింబోయి దానిం గొనిచని

శ్రీపర్వతంబునం దనయాశ్రమంబున నుంచుకొనియున్నది. ఆవసంతసేన ప్రౌఢ వోకను కామందకియను పేరుతో యోగంబభ్యసించుచున్నది. మణికంఠుం డీ హారంబులం దాల్చి శ్రీపర్వతంబున సౌదామినీతపోవనంబున కరిగి యామె యడుగఁగా నాహారంబులు తనకు దొరికినమార్గం బంతయుం జెప్పె. అంతట సౌదామిని యీ హారంబులు తనకిచ్చి పొమ్మనియడుగఁగా తప్పించుకొనిపోలేక తదీయతపోవిశేషంబునకు భయపడుచు నామెకు సమర్పించెనియె. ఆ సౌదామిని యాహారంబులు గొనుచు భైరవాలయంబునకువచ్చి యచ్చటమందారమాలా లోచనులు లేమికిదుఃఖించుచు నాగుడి కలయం గాంచునెడ నొకచోటం బూర్వోక్త ప్రకారములు వ్రాసి యుండుటయు మఱియొకచోట ‘‘ఈహారంబులు శూద్రతపస్విచేతంజిక్కెనేని హారస్వాములకు చిత్తచాంచల్యంబున పరస్పరవిరోధంబును సంభవించును; అని యును ఈ హారంబులు మరల బంధుజనంబుల యొద్దజేరనేని తమయొద్దనున్నరీతి మహా లాభకరములవగును అని వ్రాసియుండుటంగాంచి సంతసించి తన్నతపోవనంబున కేంజనియె. లోచనుం డీపురంబునకువచ్చి యున్నాఁడనివిని వసంతసేనచే వానిని కొన్నిదినంబులకు ముంద యిచ్చట కుంబంపినయది. వసంతసేనం దోడ్కొని యీదినం బిచ్చటికివచ్చునట్లు సౌదామినికి వృత్తాంతంబుం దెల్పియున్నాను. ఇప్పుడిచ్చోటికి వచ్చును. ఈ దినము నీతోయుద్ధము చేసినవాఁడె నీకుమారుం డైనమదనమోహనుండు. ఇతని కుదయాదిత్యుని నగరంబున లోచనుండనుపేరుగల్గె. మీరు మోసముగఁబట్టి బంధించిన వాఁడె కృతబుద్ధియనునీ విచారసారునికుమారుండు. దీర్ఘబాహునికూతురు చంద్రసేనయే చంద్రసేనుండను పేర సుందరీమందిరాధిపత్యము వహించుచుండెను. కమలవతీ కళావతులు కొండచఱియలోదూకి ప్రాణంబులువాయ యత్నించి దూకగా నందొక పొదరింటిపయింబడి దేహంబుల నొకించుకేనియుం క్షతిలేకయుండ నేనచ్చటికేగి వారలంగొనితెచ్చి మందారమాలకు దాసికలంగాఁ జేసియున్నదానను. అనిచెప్పఁగా శత్రుంజయుండును దీర్ఘబాహువు మొదలగువారును ఆసాంఖ్యాయనీ ప్రభావంబున కత్యాశ్చర్యంబునొంది యామె పాదారవిందములకు నమస్కరించి యోతల్లీ యిట్లు కారుణ్యవత్సలతం గాపాడిన నీప్రేమను మేమేమని వినుతింతుము. కరుణించి కుమారుల రప్పింపుమ్ము అని వేడుకొనఁగా సాంఖ్యాయని భటులచేత మదనమోహనుని కృతబుద్ధిని కారాగారములనుండి విడుదలచేయించి రప్పించి ముందుగవచ్చి తన కుంబ్రణామంబుచేసి నిలిచ్చినకృతబుద్ధిసహితుం డైనమదనమోహనునిం జూచి ప్రమోదంబుతో ఓ మహారాజకుమార కాయని యాదలమూర్కొని నాయనా నిన్నొక కారణంబుచే కారాగారంబున బంధనంబు సేయవలసివచ్చె. ఇదితప్పుకాదు. నీమనంబున నుంచు [illegible] ఇదనీతండ్రి శత్రుంజయ మహారాజు వచ్చియున్నవాఁడు. నిన్నుం

గాంచ నత్యుత్కంఠతో నున్నవాఁడు. ఆతనిచరణ కమలంబులకెరగుము. అనఁగా
మదనమోహనుండు భయభక్తులతోఁ దండ్రిపాదార విందంబులకు వందనం బాచరిం
పఁగా శత్రుంజయుండు ఆనందబాష్పంబులఁగుమారు నౌదలతడుపుచు బాహువులు
సాచియెత్తి నిండుకవుఁగిటంజేర్చుకొని డగ్గుత్తికతో నేమియుం బలుక లేకయుండ
మదనమోహనుండు బుద్ధిసాగరుని చరణంబులకు నమస్కరించి యాతనిచే గౌరవింపం
బడి నిలుచుండె. కృతబుద్ధియు తండ్రికి నమస్కరించి రాజునకు నెఱఁగిన నాతని
రాజు కౌఁగిలించుకొని నాయనా మనుష్యునిబాయని నీడబోలె రాముని బాయని లక్ష్మ
ణునివలె రాజకుమారుననుస రించుకొని యనేకకష్టంబులను భవించితివి. లోకంబున
స్నేహధర్మంబు నీవలన నిలుపంబడియె. అనిపల్కఁగా సాంఖ్యాయని కమలవతీ కళా
వతీ తరళికా ప్రముఖులచేత మందారమాలాది కాంతలను రావించి నమస్కరింపం
బనిచి యందు మందారమాలంజూపి యిదియె యుజ్జయినీపతికూతురు. దీనిపేరె మం
దారమాల. ఇదిపట్టమహిషీ పదంబునకుందగినయది. అని మదనమాలం జూపి ఇదిమదన
మాల, నీకత్యంత మిత్రుండైన ధరావంతనగ రాధిపతి యగుశూరబాహుని కూతురు.
అని చంద్రసేనంజూపి యిది కళింగ దేశాధిపతి యగునీ దీర్ఘబాహునికూఁతురు. ఇది
లతావివాహ ప్రస్తావమునఁనుండఁగా నే నచ్చోటికింజని కొన్ని యింద్రజాలంబులు
చూపించి భీతంజేసి యిచ్చటికిం గొనివచ్చి నీకుమారునికిం బత్నిగాఁ జేసియున్నాను.
అని మదనలేఖంజూపి యిది నేపాళదేశపురాజధాని యగుచంద్రభాగ నగరాధిపతి యైన
ధర్మపాలునికూఁతురు. అని చందనలేఖ జూపి ఇదినాకుం బ్రియశిష్యం డగుసింహ
దేశాధిపతి ధృతకీర్తివనితనూజ. నీకుమారునికి వివాహయోగ్యయని యారాజుతోఁ
జెప్పి తెచ్చి చంద్రసేనునికిం జెలియలివరుసగా నేర్పఱచియుంటిని. ఈ యైదుగురును
నీకుమారునిచే గాంధర్వ వివాహంబునం బరిణీతలైయున్నవారు. అని చెప్పుచుండఁగా
సౌదామినియు వసంతసేనం దోడితెచ్చినంగాంచి సాంఖ్యాయని తనయొద్ద నుండుపరి
చారికాజనంబుచేత దానితపస్వి వేషంబుం బాపి రాజకన్యకావేషంబును ధరింపంజేయ
నాజ్ఞయిడి వారలట్లుచేయ నౌరవతికి చికిలిచేసిన పంచబాణుని బాణంబురీతి వెలుంగు
నాకన్నియనుజూపి దీనిని యాఱవ కోడలినిగాఁ బరిగ్రహింపుమని చెప్పినవిని శత్రుంజ
యుండిట్లనియె. ఓభగవతీ నీయాజ్ఞ మీఱకుజరుగుట కాటంకంబులేదు. అయినంజెలి
యక యడిగెదను. సంసారంబువదలి సన్యాసవృత్తిలో నుండుతమ కీసంసారప్రవృత్తి
యేలగల్గె; తెల్పుమి అనఁగా సాంఖ్యాయని యిట్లనియె. ఓమహారాజా యీ విచార
సారుఁడు నాకు బాల్యస్నేహితుఁడు. మేమిరువురము బ్రహ్మవిద్యాభ్యాస మొకగురువు
నొద్దనయొనరించితిమి. ఇతఁడొకనాఁడు నాతపోవనంబునకువచ్చి నమస్కరించి
యోభగవతీ! నాయందు శిష్యవాత్సల్యంబుంచి యొకకార్యంబు నిర్వర్తింపఁ బ్రార్థించె

దను. మారాజకుమారుఁడు మదనమోహనుఁడు పరకీయాపరాయణుండగునని జ్యోతిష్కులు వచియించిరి. వారలమాట లసత్యంబులుకావు. పరదారపరాయణుండు రాజగునేని రాజ్యంబు చెడునని రాజు భయపడుచున్నాఁడు. ఇందునుందగిన వెరవూహింపవలసినభారము నీది అనిచెప్పెను. అందుకు నేను సమ్మతించి లోకంబునం గన్యకలను తమతమ తండ్రి మొదలగువారు కన్యాదానము చేయవలయు. అట్లుచేయక కన్యకతే తమకిష్టుని వరించిరేని వారుకన్యక లనంబడుపర కీయలగుదురు. "కన్యాయాః పిత్రాద్యధీన త్వేసతిపరకీయతా" అనియున్నదిగదా? కాన పిత్రాద్యనుమతి లేకయే తమకుతామె కోరి యీతనివరించిరేని యితనికి పరకీయాగమనంబునుసిద్ధించు. ధర్మశాస్త్రప్రకారమిది విరుద్ధమునుగాదు. శ్లో॥ గాంధర్వేణవివాహేన బహ్వ్యోరాజర్షికన్యకాః। శ్రూయంతేపరిణీతాస్తాః పితృభిశ్చాభినందితాః॥ అన్నట్లు శకుంతలాదులగు రాజకన్యకలు గాంధర్వ వివాహమున భర్తలనువరియించి యుండుటంబట్టి దోషావహమును కాదని యితనికి పట్టమహిషీ పదంబునకుం దగిన రాజకన్యకల నారసి నాశిష్యలగు మందపాలకి సౌదామిని మొదలగు వారలంగొని యనేకోపాయంబుల నిచ్చటికి రప్పించి వారికి పరస్పర స్నేహముకల్గునట్లు లోనరించి యీసుందరీ మందిరంబునం గాపాడుచుంటిని. ఇందొక్కొక్కరినిం జేర్ప ననేక శ్రమములను భవించితిని. ఈనగరము మదీయతపోబలంబుచే నితరుల కగమ్యస్థలంబునం గట్టిన పట్టణము. అనిచెప్పఁగా శత్రుంజయుండు తన మంత్రిబుద్ధికి మిక్కిలి సంతసించి సాంఖ్యాయనితో వోభగవతి నాకుమారునికింతటితో జ్యోతిష్కులు చెప్పిన దోషముపోయినదా యనియడుగ సాంఖ్యాయనియు ఓరాజా యీ సుందరీమందిరంబున నీకుమారుండీకాంతలకై పడిన ప్రయాసము పరదారలకై తిరుగువాఁడును అనుభవింపలేఁడు. మందారమాల చంద్రసేనునిపత్నియని యిందీవరకెల్లవారును దలంచియున్నారు. ఇతఁడును చంద్రసేనునిపత్నితో వ్యభిచరించుచున్నాననియె కదా యెంచిప్రవర్తించెను. అందుతో నా దోషమును సమాప్తంబయ్యె. ఇతనికిందగిన నాయికలు ఈ భూలోకంబునవీరలే కాని యితరలు లేరు. వీరలంగాక యన్యలనిఁక మనంబుననైనం గోరఁడు. వీరలు కులరూపవయోవిద్యాదుల నీకుమారునికి సమానలు. అనిచెప్పఁగా శత్రుంజయుండు ప్రమోదమేదురహృదయుండై భగవతి యింత ప్రియంబుచేసిన నీకు మేమేమి ప్రియంబుసేయంగలము. కొండంతదేవునికిం గొండంతనైవేద్యముపెట్టలేముగదా యన్నట్లు మాయొద్దం గలుగు ప్రియకార్యంబొకటి నెరవేర్చుకొనుమని ప్రార్థింపఁగా సాంఖ్యాయని యోరాజా నాకుం బ్రియంబుచేసెదవేని ఈ కన్యకలజనకులరావించి యీ సుందరీమందిరంబునన్న మంచిముహూర్తంబునందు వివాహంబుజరుపుము. కన్నులు జల్లవడంజూతు నిది యన్నాకుం బ్రియంబనిచెప్పఁగా శత్రుంజయుండును జయవర్మంగాంచి మదనమాల

శండ్రియగుశూరబాహువును అతనికుమారులను కారాగార విముక్తులంగావించి నీభార్య యగుమోహనవతితోడ నెల్లిసాయంకాలమున కిచ్చటికి వచ్చునట్లు వేగవంతంబులగు గుఱ్ఱంబులుగల భటులను తత్క్షణంబపంపుమని నతండు నట్లయొనర్చెను. ఉజ్జయినీపతి యగుపరంతపునికిని సింహదేశాధిపతియగు ధృతవీర్యునికిని, చంద్రభాగ నగరాధిపతి యగు ధర్మపాలునికిని వృత్తాంతంబు విశదంబుగ వ్రాసి కల్యాణపత్రికలు తాను శత్రుంజయుండుపంపించెను. సకలబంధుజనంబులును వచ్చిచేరిరి. చిత్రకేతనపట్టణమున కతివేగవంతంబులగు గుఱ్ఱంబులెక్కి కొందఱుభటులుచని కుమారుని వృత్తాంతంబుదెల్పి కల్యాణంబు శ్రుతపరచఁగా మదనమోహనునితల్లి మణిమాల మహాప్రమోదంబునొంది మరునాఁడుదయంబునకు సుందరీమందిరంబునకువచ్చి చేరి కుమారునింగని సంతసపడి కోడండ్రువచ్చి నమస్కరించినందీవించి యందఱుంగౌగలించుకొని మహానందాంబుధిం దేలుచు పెండ్లిపనులు నిర్వర్తించుచుండె. దేశంబులంగలవిప్రముఖ్యులును రాజులును వైశ్యులు శూద్రులును పరిణయ వీక్షణకౌతూహలంబుతో నానగరంబునంజేరి యిష్ట మృష్టాన్నంబులచే బరితృప్తిపడసిరి. శత్రుంజయుండును సాంఖ్యాయనీనిర్దిష్టంబగు శుభ ముహూర్తంబునందు మంగళ వాద్యంబులు మ్రోయ విప్రముఖ్యులు వేదంబులుసదువ గాయకులు వీణావేణుముఖ్యములగు సంగీతంబులు వాడ అప్సరసలకుసమానలగువారకాంతలు నర్తనంబులుసలుప మహాసంతోషంబునంగుమారునికి మందారమాలాదిక్రమంబుగఁ బరిణయంబునిర్వర్తించెను. ఇట్లయిదుదినంబులు మహామదంబుగఁ బరిణయంబుజరిగిన యనంతరము శత్రుంజయుండు సాంఖ్యాయనిం బ్రార్థించి చిత్రకేతననగరంబునకుంగొని చని తన్నిదేశంబున సకల బంధుసముత్కంబున పౌరులును బంధువులును సంతసంబంద మదనమోహనునికిం బట్టాభిషేక మహోత్సవంబు రచియించి మంత్రిపదంబునం గృతబుద్ధి నునిచి తాను విచారసారుండును నిర్భరత్వంబుతో భగవంతుని ధ్యానించుచు సంతోషంబుననుండిరి.

కం॥ మదుపజ్ఞంబుగఁజేసితి । నిదినీవంగీకరింపుమెలమి సెలంగన్
మదనజనక సరసులకును । హృదయాహ్లాదావహంబు హితమయివెలయున్.

ఇది శ్రీమదనగోపాలచరణారవిందవందనాభిలాషియగు, చిలకపాటి. వేంకట రామానుజశర్మచే రచియింపంబడిన చమత్కారకథాకల్లోలినియందుఁ

జతురతరంగము సర్వంబును సంపూర్ణము.

శ్రీ చిలకపాటి వేంకటరామానుజశర్మగారిచే విరచితమైన

గ్రంథముల జాబిత.

	రూ.	అ.
వినోదకథాకల్పవల్లి	3	0
చమత్కారకథాకల్లోలిని, ప్రథమభాగము	0	12
డిటో ద్వితీయభాగము	0	12
కాళిదాసచరిత ప్రకరణము	1	8
శ్రీతులస్యుపాఖ్యానము [అచ్చగుచున్నది.]	0	8
ఆంధ్రభోజచరిత్ర ,,	1	0
,, కాలిక్కో ,,	1	8
సుమనోవినోదభాణము ,,	0	4
శ్రీరాధికాపరిణయమును శ్రీగోపీకథాకౌముది ,,	1	0
ఆంధ్ర తనిశ్లోకి ,,	1	0
ఆంధ్రకల్కిపురాణము పద్యకావ్యము ,,	1	0
శ్రీమదాంధ్రవచన బ్రహ్మవైవర్తపురాణము ,,	3	8

* ఇతర సంస్కృతాంధ్ర గ్రంథములకు క్యాటలాగు కోరిన పంపబడును.

విలాసము:—

1. చిలకపాటి - వేంకటరామానుజ శర్మ అండ్ సన్,
నెం. 16 పెరుమాళ్ కోవిల్ తోట వీధి.
సాహుకారిపేట పోస్టు, మదరాసు.

2. పిడుగు - వేంకటకృష్ణారావు పంతులు,
2/40. పెద్దినాయని వీధి,
మద్రాసు.